అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఫిరవ మూడవ రోజు)

సోమవారం, 20 మార్చి, 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

ప్రశ్నలు-వాటికి మౌఖిక సమాధానములు.

లంకపల్లి వద్ద బుడమేరుపై హైలెవెల్ వంతెన

211-

*10227-శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) :- రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలియపరచగలరా :

(అ) కృష్ణా జిల్లా, తేలప్రోలు-ఉయ్యూరు రోడ్డులో 11 వ కి. మీ. లంకపల్లి వద్ద బుడమేరుపై హైలెవెల్ వంతెనను నిర్మించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

(ఆ) ఐనచో, పని ఎప్పటికి చేపట్టబడును.

(ఇ) ఈ విషయంలో స్థానిక శాసన సభ్యుని నుండి విజ్ఞప్తి ఏదైనా అందినదా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ ఎ. రాంనారాయణ రెడ్డి) :-

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఇ) అవునండి.

శ్రీ యం. బాలకృష్ణారావు:- అధ్యక్షా, అది ఒక మండల కేంద్రం దాదాపు 70 వేల జనాభా వున్న మండలం అది. అక్కడ దాదాపు 10, 12 గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది. వర్షం వచ్చినప్పుడల్లా బుడమేరుకు వరద వస్తుంది. అక్కడ సబ్‌మర్జబుల్ బ్రిడ్జ్ మాత్రమే ఉన్నందువల్ల ఆ మండలంలోని గ్రామాలకు కమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగి నిత్యావసర వస్తువులు కూడా చేరని పరిస్థితి ఉంది. ఆ గ్రామాలలోని విద్యార్థులు ఏమైనా సర్టిఫికేట్స్ కావాలంటే మండల కేంద్రానికి రావాలన్న

* An asterisk before the name indicates confirmation by the Member.

పోతున్నారు. అందువల్ల అక్కడ ఒక హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని గత సంవత్సరం నేను మంత్రివర్యులకు విజ్ఞప్తి చేసినప్పుడు ఇవ్వడం జరిగింది. అయినా ఇప్పటికీ ఆ ప్రతిపాదన లేదంటున్నారు. ఇప్పుడైనా వెంటనే ప్రతిపాదన పంపి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. రాంనారాయణ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు గౌరవ సభ్యులు 5-1-1988 వ తేదీ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. లెల్ల ప్రాలు మంచి ఉయ్యాలకు పోయే రోడ్డులో బుద్దమేరు నదిపై కాజ్‌వేకు బదులు హైలెవల్ బ్రిడ్జి కట్టాలని వారు విజ్ఞప్తి చేయడం జరిగింది. అందుకు సంబంధించిన ఎస్టిమేట్స్ తయారు చేయమని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది. వారు దాదాపు 110 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పరంగా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా అక్కడ పన్నెండు రోజులు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని అడగడం జరిగింది. సంపత్సరానికి 4, 5 దఫాలు ఎక్కువ వర్షాలు పడ్డప్పుడు ఈ కాజ్‌వే పై కొంతవరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న మాట వాస్తవమే. అయితే కేవలం వర్షాలు పున్నప్పుడు తప్ప మిగతా సైడులో ట్రాఫిక్ సాగానే వీలున్నది. ఇప్పుడు పున్నట్లయితే సంస్థలను బట్టి హైలెవల్ బ్రిడ్జ్ వచ్చే విషయం ఆలోచించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

క్రిష్ణయ్యను మరి ఇద్దరిని చిత్రహింసలు పెట్టినందుకు ఎస్. ఐ., సి. ఐ.లపై చర్య.

212-

*10082-(జె)- సర్వశ్రీ ఎల్. రవీంద్రనాథరెడ్డి (ఎంజుర్ల), బి. బాల్ రెడ్డి (కారవాన్), ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయం పేట), హమీద్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి):- ఆంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1-6-1988నాడు మహబూబ్‌నగర్ 1టవున్ పోలీసు స్టేషనులో శ్రీ క్రిష్ణయ్యను మరి ఇద్దరిని చిత్రహింసలు పెట్టిన విషయం వాస్తవమేనా,

(ఆ) పోలీసు ఎస్. ఐ. మరియు సి. ఐ. కి వ్యతిరేకంగా మహబూబ్‌నగర్ ప్రజలు 2-6-1988 నాడు ఊరేగింపు చేసిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) దోషులైన పోలీసు అధికారులపై తీసుకున్న చర్య యేమి?

ఆంతరంగిక శాఖా మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి) :-

(అ) లేదండి.

(ఆ) శ్రీ కృష్ణయ్య మరియు యిద్దరి మీద పోలీస్ యస్. ఐ. మరియు సి. ఐ. దురుసుతనముగా వ్యవహరించారన్న ఆరోపణపై వారికి వ్యతిరేకముగా సుమారు 50 మంది 2-6-1988న మహబూబ్‌నగర్ పట్టణంలో ఒక ఊరేగింపుగా వెళ్ళి జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా పోలీస్ సూపరింటెండెంటు గారికి విజ్ఞాపన పత్రములు సమర్పించారు.

(ఇ) సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మీద ఏడ్ ఇన్‌స్పెక్టర్ మీద విచారణలో నమ్మదగు సాక్ష్యము లేదని బుజువైనది. అందుకని, వారిద్దరి మీద ఏ విధమైన చర్య తీసుకోలేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— అధ్యక్షా, లేదని సమాధానం వస్తుందని నేను మొదటే అనుకొన్నాను. ఒక విషయం మీ దృష్టికి తెచ్చుకొన్నాను. ఇంటికి దీపం ఇల్లాలు, ప్రజలకు రక్షణ పోలీసులు, దేశానికి రక్షణ సైనికులు. అయితే ప్రజలను రక్షించే పోలీసులే ప్రజలను చిత్రహింసలు పెట్టి భక్షకులుగా తయారైతే ఎవరికి మొర పెట్టుకోవాలి? లేదు అని చెప్పడం తప్ప. ఏ హోదాలో వున్న వ్యక్తి విచారణ చేయడం జరిగిందని అడుగుతున్నాను. ఎస్. పి. గారికి, కలెక్టరుగారికి విజ్ఞాపన పత్రాలు ఇస్తే వాటిపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం చాలా శోచనీయం. ఎవరు విచారణ చేశారో స్పష్టంగా చెప్పారు. ఇక ఇందులోని నిజాలు తేలాలంటే సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ వేడతారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అక్కడ వన్ టౌన్‌లోనూ, మిగతా టౌన్స్‌లోనూ ఆ ముగ్గురూ రౌడీ షీటర్స్‌గా వున్నారని గుర్తించడం జరిగింది. ఇక ఎస్. పి. గారు అక్కడి స్పెషల్ బ్రాంచి వారితో ఎంక్వయిరీ చేయించడం జరిగింది. అంతేకాక వాళ్ళు ప్రైవేట్ కంప్లెయింట్ ఇచ్చి కోర్టుకు వెళ్ళిన సందర్భంలో కోర్టు అక్కడి డి. ఎస్. పి. కి ఎంక్వయిరీ చేయించాలని డైరెక్షన్ ఇవ్వడం, షాద్‌నగర్ సి. ఐ. చేత ఎంక్వయిరీ చేయించాక ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని రిపోర్టు జరిగిందని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:— అధ్యక్షా, రౌడీ షీటర్స్ అని చెప్పారు. రౌడీ షీటర్స్ ప్రజలలో ఉండవచ్చు, పోలీసులో కూడా రౌడీషీటర్స్, రేపిస్ట్స్ కూడా ఉన్న సంగతి అందరికీ తెలుసు. అక్కడి ప్రజలు ప్రొసెషన్‌గా వెళ్ళి కలెక్టరుకు ఏ వినతి పత్రం ఇచ్చారో దానిపై ఎంక్వయిరీ జరిపామని చెప్పారు. దాని రిపోర్టు వినతిపత్రం సమర్పించినవారికి ఇచ్చారా? ఇస్తే ఎప్పుడు ఇచ్చారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— వినతి పత్రం ఇచ్చాక ఎస్. పి. గారు స్పెషల్ బ్రాంచ్‌వారిచే ఎంక్వయిరీ చేయించడం జరిగింది. ఆ రిపోర్టు వచ్చినవారైతే సభముందు పెడతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:— చూస్తున్నారు ఎవరైతే వినతి పత్రం ఇచ్చారో వారికి వినతిపత్రంలో పేర్కొన్న విషయాలు పోస్ట్ చేసి, లేక ఎంక్వయిరీ జరిపిస్తున్నామనో రిపోర్టు ఇచ్చారా.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— ప్రైవేట్ కంప్లెయింట్ వారిపై విచారణ జరపడం జరిగింది.

Sri Ch. Vidyasagar Rao: —Parvadan, after representation they have conducted an enquiry.

Mr. Speaker:— When a complaint is registered, then the police is bound to give a reply

Sri Ch. Vidyasagar Rao:— In the ordinary course, it is not necessary. ముఖ్యమంత్రిగారికి ఎవరైనా వినతి పత్రం పంపితే ప్రతి వినతి పత్రానికి మీరు పంపిన వినతి పత్రం మీద చర్య తీసుకోవడం జరిగింది ముఖ్యమంత్రి గారే ఇచ్చినప్పుడు పోలీసు అధికారులు ఇవ్వడానికి వీలులేదా? Because they have commited some mistake పోలీసువాళ్ళు తప్పు చేశారు కాబట్టి వాళ్లను ఎగ్జామినేట్ చేయడానికి, సేవ్ చేయడానికి ఎంతగానో సమాధానం ఇస్తున్నారు. ఇది చాలా దారుణమైన చర్య మహబూబ్‌నగర్‌లో జరిగింది. దానికి ఏ లా ప్రకారం కూడా జరిగింది కాబట్టి రిపోర్టును సభముందు పెట్టాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ చేయించండి. వాళ్లను రౌడీషీటర్స్‌గా చిత్రించి తప్పుదుకేసులు పెట్టింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— వారిని రౌడీషీటర్స్‌గా చిత్రించడం కాదు. 1979 లో కమ్యూనల్ మర్డర్స్ ఎన్నో జరిగాయి. ఆ సందర్భంగా 160 మందిని బైండోవర్ చేయడం జరిగింది. అందులో వాళ్ళు మాస్టర్లుకూడా ఉన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):— అధ్యక్షా, మహబూబ్‌నగర్‌లో పోలీసులు కొందరిని చిత్రహింసలు పెట్టి లాకప్‌లో హత్యచేయడం జరిగిందని బాల్‌రెడ్డి గారు ప్రశ్నవేశారు. ఇంతకుముందు మీరు మహబూబ్‌నగర్‌లో లాకప్‌డెత్స్ జరిగినప్పుడు హత్యకు గురైనవారిని రౌడీషీటర్స్‌గా చిత్రించడం జరిగింది. పోలీసువారిపై పోలీసువారితోనే ఎంక్వయిరీ జరిపిస్తే సరైన న్యాయం జరగదు. అందుకని వెరేవారిచే ఎంక్వయిరీ జరిపించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అది కాదు అధ్యక్షా, 1979 నుండి 13 మర్డర్స్ జరిగాయి. అందులో 160 మందిని రౌడీషీటర్స్‌ను బైండోవర్ చేయడం జరిగింది. ముగ్గురిని చెప్పడం జరిగింది. గౌరవనీయ సభ్యులు అడిగితే కావాలంటే సభ్యులకు రిపోర్టు అందించడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ఇంతకుముందు ఎన్ని లాకప్ డెత్‌లు జరిగాయి? ఎన్ని జుడిషియల్ ఎంక్వయిరీస్ జరిగాయి? ఎంక్వయిరీ రిపోర్టులో లాకప్‌డెత్‌కు ఎవరు కారకులని తేల్చడం జరిగింది? సంజీవరెడ్డి నగర్ పోలీసుస్టేషన్‌లో జరిగిన లాకప్‌డెత్‌తో ఇన్‌స్పెక్టరుకు సంబంధం ఉందని, సస్పెండ్ చేయాలని చెప్పడం జరిగింది. కాని, గవర్నమెంటు సర్మిషన్ ఇచ్చి నిజామాబాదులో ఏపాయింటు చేశారు. ఈ విధంగా పోలీసువారు ఎవరు అయితే లాకప్ డెత్‌కు కారకులుగా ఉన్నారో వీరందరిపై చర్య తీసుకోవడం లేదు. ఏమి న్యాయం జరుగుతుంది?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— సెపరేట్ క్వశ్చన్ వేస్తే బాగుంటుంది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:— సెపరేట్ క్వశ్చన్ వేసినా రావడంలేదు. రిజెక్టు అవుతున్నది.

మిస్టర్ స్పీకర్:— నా దగ్గరికి రండి...సెక్షన్‌లో కనుక్కోండి.....

Sri K. Prabhakara Rao (Amalapuram): As a Deputy Leader am asking a specific question through you sir.

హోం మినిస్టరుగారిని శ్రీ పి. జనార్దన్‌రెడ్డిగారు ఏమి అడుగుతున్నారంటే లాకప్‌డెత్ గురించి జడ్జిస్ రిమార్క్స్ పాను చేసినటువంటి ఆఫీసర్స్ మీద ఏక్షన్ తీసుకోకుండా, తిరిగి సర్వీసులో కంటిన్యూ చేయడం జరుగుతున్నది. ఇలా అయితే, ఆఫీసర్స్ మీద పబ్లిక్‌లో ఎలాంటి ప్రభావం ఉంటుందని అడుగుతున్నారు. ఇట్ ఈజ్ ఎ కంటిన్యూయస్ ప్రొసెస్...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— అది జనరల్ క్వశ్చన్ సార్ .....

Mr. Speaker- : I am not going to permit. How do you expect him to answer now?

మహిళలకు ఐ. టి. ఐ. లు మరియు

పాలిటెక్నిక్‌లు

213—

*10500—సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) జి. ఎస్. ఎస్. శివాజి (సోంపేట):— విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియపెదరా:

(అ) మహిళలకు ప్రతి జిల్లాలో ఒక ఐ. టి. ఐ. ని మరియు ఒక పాలిటెక్నిక్‌ను ప్రారంభించుటకు ఏదేని ప్రతిపాదన కలదా,

(ఆ) ఐనచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

విద్యా శాఖ మంత్రి (శ్రీమతి వై. సీతాదేవి):—

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):— అధ్యక్ష్యా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో మహిళా ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీ చదువులకు విద్యార్థినులు విశాఖపట్నం వెళ్లి చదవాల్సి వస్తున్నది. దీని వల్ల యీ రెండు జిల్లాలలో ఉన్న మహిళా విద్యార్థినులు ఆనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి, శ్రీకాకుళం జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లా అని గుర్తించిన ప్రాంతంలో ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలను స్థాపిస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:— బైది ఎండ్ ఆఫ్ 8 ప్లాన్ మొత్తం అన్ని జిల్లాలలో పాలిటెక్నిక్ కళాశాలలను స్థాపించాలని ప్రభుత్వ నిర్ణయం ఉన్నది. అదే విధంగా అన్నట్లుగా శ్రీకాకుళం విషయం పరిశీలనలో ఉంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. భద్రయ్య:— ఎప్పుడు ప్రారంభిస్తారు?

(సమాధానం లేదు)

డా. యు. వెంకటేశ్వర్లు (బాపట్ల):— రాష్ట్రంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి? ఎక్కడెక్కడ ఉన్నాయి? ప్రైవేటు యాజమాన్యం క్రింద ఏమైనా ఉన్నాయా? పోతే, సహకార రంగానికి చెందిన వారి యాజమాన్యం క్రింద యీ మహిళా పాలిటెక్నిక్‌లను ఇవ్వడానికి ఏమైనా అవకాశం ఉందా?

శ్రీమతి వై. సీతామహాలక్ష్మి:— అధ్యక్షా, మొత్తం 73 ఉన్నాయి. 53 ప్రభుత్వానివి. 23 ప్రైవేటువి ఉన్నాయి. సహకారం సంబంధించి మొత్తం రాష్ట్రంలో 8 ఉన్నాయి.

డా యు. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, సహకార కళాశాలలో వాటిని ఇవ్వడానికి అవకాశం ఉన్నదా?

శ్రీమతి వై. సీతాదేవి: - అది పరిశీలించడం జరుగుతున్నది. ప్రపోజల్స్ డైరెక్టరేటుకు పంపడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— ఈ మహిళా పాలిటెక్నిక్స్‌లో గాని, ఇతర పాలిటెక్నిక్స్‌లో గాని, ఎటింగ్‌లో గాని బోధనకు అవసరమైన ఉపాధ్యాయులు ఉన్నారా? బోధనా పరికరాలు అన్నిచోట్లా ప్రైవేటు రంగంలోగాని, ప్రభుత్వం నడిపే వాటిలో గాని ఉన్నాయా? విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిఉన్న షెడ్యూల్ తరగతుల వారికి, లక్షలాదిమంది విద్యార్థినులకు ఐ.టి.ఐలో చదువుతున్న వారికి స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారు. స్కాలర్‌షిప్‌లను పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా? ఉంటే, పెంచి అమలు జరుపుతారా?

శ్రీమతి వై. సీతాదేవి:— అధ్యక్షా, మనం ప్రభుత్వపరంగా ఉన్న పాలిటెక్నిక్స్ అన్నిటిలోకూడా ఇక్విప్‌మెంటు లేదు. చాలా చోట్ల ప్రైవేటు పాలిటెక్నిక్స్‌లో తక్కువగా ఉండవచ్చు. వారికి ఫెసిలిటీస్ ఇచ్చి, లేన్ అప్ చేయాలని ఆదేశించడం జరుగుతుంది. వారు అన్నిట్లు స్కాలర్‌షిప్ పెంచే ప్రతిపాదనను సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు పంపడం జరిగింది. అది సోషల్ వెల్‌ఫేర్ సెక్రటరీ దగ్గర పెండింగులో ఉన్నది. అది రాగానే చెప్పకుండా పెంచే అవకాశం ఉన్నది.

శ్రీ పి. వెంకటపతి :— రూ. 10 స్టయిఫండు, రు. 70 స్కాలర్‌షిప్ ఉన్నది దీని ద్వారా ఏవిధంగా విద్యార్థులు చదువుకోగలరు? ఈ స్కాలర్‌షిప్స్ వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా? దీన్ని చూస్తే నవ్వు వస్తుంది. ఆ డబ్బు ఏమి అవుతుంది? దీనిని పరిశీలిస్తాము, ఆలోచిస్తాము అంటే ఏమిటి? స్పష్టంగా ఇంత పెంచుతామని చెప్పాలి.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—ఇదివరకు ఈ విషయంలో గౌరవ సభ్యులు ప్రస్తావించారు. అప్పుడు చాలా ఓపెన్‌గా చెప్పాను. ఇది ఈనాడు వచ్చిన జబ్బుకాదు. 56 పాలిటెక్నిక్స్ ఉంటే అందులో కేవలం 27 మాత్రమే ఎఐసిటియు రికగ్నయిజు చేసింది ఇంక 29 రికగ్నయిజు చేయాలి. వాటిలో లోపాలు ఉన్నాయని, కావలసిన ఇక్విప్‌మెంట్స్ —లేబరేటరీస్ ఇవన్నీ కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

శ్రీ పి. వెంకటపతి :— అదికాదు. అన్ని ఏర్పాట్లు ఉన్నటువంటి చోట్లకు సంబంధించి నేను అడుగుతున్నాను. స్కాలర్‌షిప్, స్టయిఫండ్ చాలా నామినల్‌గా

ఉన్నదని అడిగాను. ఇది ఏ. 40--70 ఉన్నదానిని పెంచాలని కోరాను. ఇది ఏమైనా ఆలోచనలో ఉందా?

శ్రీ ఎన్.టి. రామారావు :-దీని గురించి సమగ్రంగా ఆలోచిస్తున్నాము. బాలల మహిళా ప్రగతి ప్రాంగణాలను ప్రతి జిల్లాలో ఒకటి పెట్టాము.

(ఇంటర్వ్షన్)

దయచేసి వినండి. స్థలఫుంది విషయంలో ఆలోచిస్తున్నాము. జూనియర్ కళాశాలలు సహకార రంగంలో నడుస్తున్నాయి. I am very open to tell through you that we are trying to create the earning needs of the AICTU and our Government will make all the efforts very effectively to get the required standards. దీని విషయంలో అంతా సమగ్రంగా ఆలోచించి పూర్తిగా నిర్ణయం తీసుకోవాలి. 40--70 రూపాయలు ఎంత మాత్రం చాలదు, దయచేసి ఆలోచిస్తామని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—నేను అడిగింది తప్ప మిగతాది అంతా చెప్పారు. నేను, కందివప్ప ఉందా అని అడిగితే, పెసరపప్పు మంచిది ఉన్నది అంటే ఎట్లా ? స్కాలర్ షిప్ మరీ అన్యాయంగా ఉన్నది, దయచేసి పెంచండి అని అడిగాను. అది చెప్పలేదు. మిగతావి అన్ని చెప్పేశారు వారు.

మిస్టర్ స్పీకర్ :—వేరే ఇన్స్టిట్యూషన్స్ అన్నీ కలిపి సమగ్రంగా ఆలోచిస్తామని చెప్పారు.....

శ్రీ పి. వెంకటపతి :- విద్యార్థులు చాలా ఆందోళన చేస్తున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు :—వారికి సవిరంగా మనవి చేస్తున్నాను. Let them give a chance to the Government. We are thinking of earning while learning scheme. గవర్నమెంటు సర్వ సదుపాయాలను వారికి సమకూర్చడానికి ఆలోచిస్తున్నదని తమద్వారా మనవి చేస్తున్నాను. We will satisfy all of them.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :- జిల్లాకు ఒకటి ఐ.టి.ఐ., పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేస్తారా ? అని అడగడం జరిగింది. వాటి స్కాలర్‌షిప్‌లు అని అడుగుతున్నారు; మీరు ఎలా చేస్తున్నారు ; అది మీ డిస్కషన్ అయిపోయింది. ఇప్పుడు, శ్రీకాకుళం జిల్లాలో మహిళా పాలిటెక్నిక్ ప్రారంభించడానికి 1988–89లో బడ్జెట్‌లో పొందు పరచిన మాట వాస్తవమా ? ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తారా ? ప్రారంభించక పోతే కారణాలు ఏమిటి ?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, శ్రీకాకుళం విషయంలో, స్థలం సమస్య 8–50 ఉ. వచ్చింది. కలెక్టర్ ఇంకా నిర్ధారణ చేసి ఏంపిలేదు కాబట్టి ప్రపోజల్ అలాగే వుంది. పంపించిన తరువాత ఏప్రకుండా మొదటి వెడరాబిలి మనవి చేస్తున్నాను.

శ్రీమతి రజినా కుమణి (పళాసపట్నం-2) :—అధ్యక్షా, ఐ.టి.ఐ., పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులను కొన్ని యిండస్ట్రీస్‌కు

అప్రెంటిన్‌షిప్ కొరకు రికమెండ్ చేసి పంపిస్తున్నారు. ఈ విషయంలో మహిళలకు రిజర్వేషన్స్ ఏర్పాటు చేసి, అప్రెంటిన్‌షిప్ కొరకు వీరిని రికమెండ్ చేయడానికి ప్రభుత్వ పరంగా ఆదేశాలను జారీచేయడం జరిగిందా ? ఇప్పుడు అమల్లో వుందా ?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, ఆదేశాలంటూ ఏమీ జారీ చేయడం జరుగలేదు. ఆల్విన్ మొదలగుచోట్ల అప్రెంటిన్‌షిప్ కొరకు వారికి కూడా అవకాశం యివ్వడం జరుగుతోంది. వారి ప్రతిపాదనను పరిశీలించి, తప్పకుండా రిజర్వేషన్ సౌకర్యము కలుగజేస్తామని మనవి చేస్తున్నాను.

డాక్టర్ యన్. చంద్రమౌళి (చీరాల) :—అధ్యక్షా, ఏ జిల్లా నుండి అయినా మహిళా పాలిటెక్నిక్‌ల ఏర్పాటు కొరకు అప్లికేషన్స్ వచ్చాయా ? ముఖ్యంగా గర్లపాటి వెంకన్న చౌదరి పోలిటెక్నిక్ ప్రకాశం జిల్లాలో పెట్టడానికి అప్లికేషన్స్ యిచ్చారా ?

శ్రీ వి. నరసింహారావు (కొత్తూరు) :—అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ కలెక్టర్‌గారు స్థలసేకరణ చేయలేదని చెప్పారు. కలెక్టరు గారిని కనుక్కుంటే, 6 ఎకరాల స్థలాన్ని మహిళా పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. ల కొరకు సేకరించి నట్టుగా చెప్పడం జరిగింది. ఆ విషయం పరిశీలించి వెంటనే ప్రారంభిస్తారా ?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, ఐ.టి.ఐ, కొరకు స్థలం యివ్వడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో పాలిటెక్నిక్ కొరకు స్థలం నిర్ధారణ కాలేదు. చంద్రమౌళిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం. అప్లికేషన్లు ఏమీ పెండింగులో లేవు.

శ్రీ కె. ప్రభాకరరావు :— అధ్యక్షా, మహిళా పాలిటెక్నిక్‌ల ద్వారా ప్యాసైన విద్యార్థినులకు ఎంప్లాయ్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ద్వారా మన దగ్గర క్రియేట్ అయిన ఎంప్లాయ్‌మెంట్ పొటెన్సియాలిటి ఎంత ? స్పెసిఫిక్‌గా చెప్పగోరుతున్నాను. రెండు--వాళ్ళు సెల్ఫ్ సపోర్టింగ్‌గా వృత్తి చేసుకోవడానికి మీరు ఏనయినా ప్రత్యేకమైన ప్లాన్సు చేశారా ? ప్రభుత్వపరంగా ఏదయినా ప్రపోజల్ వుందా ? గర్ల్స్ పాలిటెక్నిక్స్ విషయంలో మీకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఏ విధమైన సహాయం వస్తున్నది ?

శ్రీమతి వై. సీతాదేవి :—వారు చేసిన మొట్టమొదటి ప్రతిపాదన విషయంలో అటువంటిది ఏదీ లేదని మనవి చేస్తున్నాను. రెండవ ప్రతిపాదన, బాలికలకు సంబంధించి ఏవైనా రిజర్వేషన్లు వున్నాయా అంటూ వారు అడుగుతున్నారు. పరిశీలించి అవకాశం వుంటే కల్పిస్తాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు రెండు జిల్లాలకు కలిసి ఒక మహిళా పాలిటెక్నిక్ పెట్టవలసిందిగా గైడ్‌లైన్స్ జారీ చేశారు.

శ్రీ కె. ప్రభాకర రావు :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వైపు నుండి ఏ విధమైన సహాయం వారు అందిస్తున్నారు ?

శ్రీమతి వై. సీతాదేవి :—అన్ని పాలిటెక్నిక్స్‌కు యిచ్చిన మాదిరిగానే యిస్తారు. ప్రత్యేకంగా ఏమీ లేదు. న్యూ కోర్సెస్ ప్రారంభించే విషయంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నుండి ప్రయర్ అప్రూవల్ తీసుకోవలసి వుంటుంది. తీసుకున్న తరువాతనే పర్మిషన్ యివ్వడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకర రావు :—అధ్యక్షా, ఏ రకంగా యిస్తారు ? ఎంత యిస్తారు ?

శ్రీమతి వై. సీతాదేవి :—నా దగ్గర వివరాలు లేవు. తరువాత యిస్తాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, రాష్ట్రంలో వున్న 20 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ లేకుండా వున్న విషయం మీ దృష్టికి వచ్చిందా ? 1988 ఆగష్టులోనే డిపిసి 20 ప్రిన్సిపాల్స్ యొక్క పేర్లు లిస్టును క్లియర్ చేసింది. అందుమీదట ఒక ప్రిన్సిపాల్ హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. దాని మీదట అప్పీలు చేయడానికి ప్రభుత్వం యిప్పటి వరకు ప్రయత్నం చేసిందా ?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, దానికి ప్రశ్నకూ సంబంధం లేదు.

శ్రీ కె. బాపిరాజు :—రాష్ట్రంలో 20 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ లేకపోతే వేరే ప్రశ్నకావాలా? ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకుంటే కూర్చుంటాను. ముఖ్యమంత్రి గారిని కోరేది ఏమిటంటే, ఈ రాష్ట్రంలో 20 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ లేరు. డిపిసి ఆల్‌రెడి సెలెక్టు చేసి 1988 ఆగష్టు నాటికే లిస్టును క్లియరైజు చేసింది. ఒక వ్యక్తి హైకోర్టుకువెళ్ళి స్టే తెచ్చుకోవడం జరిగింది. ఆ స్టే మీదట ప్రభుత్వం ఏమైనా లీగల్‌గా ప్రొసీడ్ అయిందా?

శ్రీమతి వై. సీతాదేవి:—ప్రభుత్వపరంగా కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేశాము.

శ్రీ కె. బాపిరాజు:— అఫిడవిట్ వేసిన డేట్ చెబుతారా ?

శ్రీమతి వై. సీతాదేవి :—వేరే ప్రశ్న వేస్తే వారికి కావలసిన వివరాలు చెబుతాను.

శ్రీ కె. బాపిరాజు :—ఎఫిడవిట్ వేసినపుడు ఏ డేట్ వాదు వేసింది చెప్పగలరా?

మిస్టర్ స్పీకర్ ;—ఎఫిడవిట్ డేట్ విషయంలో ఆమె సమాచారం తెలుసుకొని చెబుతారు.

శ్రీ కె. బాపిరాజు ;—అధ్యక్షా, మీరు శాటిస్‌ఫై అవుతే నేను శాటిస్‌ఫై అయిపోతాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) :—అధ్యక్షా, నెల్లూరుజిల్లా చిట్టేడులో 1987 లో మహిళా ఐటిఐని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది కదా. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన నిధులను కూడా వేరే విధంగా మళ్ళించి మహిళా ఐ టి ఐ వి యిప్పటివరకు చిట్టేడులో స్థాపించలేదు అన్నమాట వాస్తవమా? కేంద్ర ప్రభుత్వం ఎంత డబ్బు యిచ్చింది? రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాలు బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసి ఒక రూపాయి కూడా ఎందుకని ఖర్చు చేయలేదు? కేంద్ర ప్రభుత్వ నిధులను ఎక్కడికి తరలించారు? మహిళా ఐ టి ఐ ఎప్పుడు ప్రారంభిస్తారు? జీ వో యిచ్చి యిప్పటికి రెండు సంవత్సరాలు అయింది.

శ్రీమతి వై. సీతాదేవి ;— నా దగ్గర వారు అడిగిన వివరాలు లేవు. వారికి ఎఓగా పర్యవ్యాలేట్ చేస్తాను. వారికి ప్రొవైడ్ చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఇది రాష్ట్ర మంతటికి సంబంధించిన ప్రశ్న

మిస్టర్ స్పీకర్ :— మీరు యిప్పుడు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం కమ్యూనికేట్ చేస్తానని చెప్పారు కదా.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివాడ) :– అధ్యక్షా, విజయ నగరం జిల్లాలో కొంత మంది పాలిటెక్నిక్ కాలేజికి కావలసిన బిల్డింగ్స్, హాస్టలుకు కావలసిన బిల్డింగ్స్, ఉచితం గా యివ్వడానికి ముందుకు వచ్చారు. అక్కడ మహిళా పాలిటెక్నిక్ ప్రారంభించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీమతి వై. సీతాదేవి :– అధ్యక్షా. వారిని అప్లికేషన్స్ పెట్టమనండి. కార్పస్ ఫండ్ కూడా కట్టవలసిన అవసరం ఉంటుంది. ఎక్స్‌పెండిచర్ కూడా ఎక్కువే ఉంటుంది వారు మా ఆఫీసుకు వస్తే డిస్కస్ చేసి చెబుతాను.

శ్రీ ఆర్ రవీంద్రనాథ రెడ్డి :– అధ్యక్షా, గత సాంకేతిక విద్యా శాఖా మంత్రి గారు మార్చి 1, 2 తారీఖులలో విద్యార్థి నాయకులతో మాట్లాడినప్పుడు హైదరాబాదు కాకినాడ, అనంతపురంలలో వున్న జె యన్ టి యు కళాశాలల్లో డిప్లమా హోల్డర్స్ కొరకు పూర్తి స్థాయి, 3 సంవత్సరాల డిగ్రీ కోర్సును ఏర్పాటు చేస్తామనిచెప్పడం జరిగింది త్వరలోనే ఎడ్మిషన్స్ కొరకు నోటిఫికేషన్స్ గూడా జారి చేస్తామని అన్నారు. కాని ఒక సంవత్సరం దాటిన యింతవరకు నోటిఫికేషన్ జారీ కాలేదు. ఈ సంవత్సరం అయినా జారీ చేస్తారా? రెండు – కులీ కుతుబ్ షా డెవలప్‌మెంట్ సంస్థలో మహిళా పాలిటెక్నిక్ కాలేజి ఓపన్ చేస్తామని గత సంవత్సరం చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం అయినా ఓపన్ చేస్తారా?

9–00 ఉ. శ్రీమతి వై. సీతాదేవి : కులీ కుతుబ్ షా విషయం ఈ సంవత్సరం ప్రపోజల్‌లో ఉంది అనుకుంటాను. డిప్లమా హోల్డర్స్ ఎగ్జామినేషన్స్ విషయంలో మేము.....

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డి : హైదరాబాదు, కాకినాడ, అనంతపూర్ జె. యన్. టి. యులో డిప్లమా హోల్డర్స్ కోసం మూడు సంవత్సరాల డిగ్రీ కోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎప్పుడు చేస్తారు? గత సంవత్సరం విద్యా సంఘాల నాయకుల తో మాట్లాడినప్పుడు ఒక మాట చెప్పారు.

శ్రీమతి వై. సీతాదేవి :– పై మూడు ప్రదేశాలలోను ఆల్‌రెడీ పార్ట్‌టైం కోర్స్ ఉంది. గౌ: సభ్యులు చెప్పిన ప్రతిపాదన ఉంది. ఆల్ ఇండియా టెక్నికల్ కౌన్సిల్ వారి పర్మిషన్ రావాలి. రాగానే చేయడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):–అధ్యక్షా, మంత్రిగారికి తెలుసు. మహిళా కళాశాలలు పాలిటెక్నిక్ కాని, ఐ. టి. ఐ. కాని ఎక్కడయిన వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటు చేస్తారా? అంటే తప్పకుండా కన్సిడర్ చేస్తామని ఒకసారి చెప్పారు. ఇప్పుడు లేదు అన్నారు. ఈ రాష్ట్రంలో కల్లోలిత ప్రాంతాలున్నాయి. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా అందులో ఒకటి. మాది పూర్తిగా ఎస్. సి.' ఎస్ టి , ల ప్రాంతము, అందులోనూ మంథని, మహాదేవపూర్ ప్రాంతాలు వెనుకబడినవి, అక్కడ జూనియర్ కళాశాలలు లేవు, చదువుకోవడానికి మరొక మార్గం లేదు. దాంతో వారి మైండు డిస్టర్బ్ అయి మరొక మార్గంలో పోతున్నారు. మహిళలు కూడ జమ అవుతున్నారు, మంత్రిగారు కొంత హామీ ఇచ్చినట్లు, ఈ ప్రాంతాలలో ముఖ్యంగా మహాదేవ్‌పూర్, మంథనిలలో మహిళా పాలిటెక్నిక్, ఐ. టి. ఐ. లను ఏర్పాటు చేస్తే కొంత సాధ్యపడుతుంది. కల్లోల ప్రాంతాలలో, వెనుకబడిన ప్రాంతాలలో ముఖ్యంగా ఎస్. సి, ఎస్, టి, లు ఎక్కువగా ఉండేచోట్ల ఇటువంటివి ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి వై. సీతాదేవి :—పరిశీలిస్తాము.

మెట్ట భూములపై భూమి శిస్తు

214—

* 10735—సర్వ శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) ;—రెవెన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా :

(అ) భూమి శిస్తు నుండి మినహాయించిన మెట్ట భూములకు కూడా భూమి శిస్తు చెల్లించాలని వ్యవసాయదారులకు నోటీసులు జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) మెట్ట భూములపై భూమి శిస్తు రద్దు ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించిందా;

(ఇ) లేనిచో మెట్ట భూములపై భూమి శిస్తువసూలు చేయటానికి కారణాలేవి ?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి) ;—అధ్యక్షా,

(అ) లేదు
(ఆ) కాదు
(ఇ) తావు లేదు

శ్రీ ఎ. ధర్మారావు ;— అధ్యక్షా, మంత్రిగారు లేదని సింపుల్‌గా సమాధానం చెప్పారు. రాష్ట్రంలో మెట్ట, మాగాణి అనే విచక్షణ లేకుండ శిస్తులు వసూలు చేస్తున్నారు. ఖజానా ఖాలీ అయినప్పుడు, పూర్వం జమీందారులు, నవాబులు చేసినట్లు. వసూలు చేస్తున్నారు. మెట్ట భూములకు చిన్న హోల్డింగ్. పెద్ద హోల్డింగ్ అనే తేడాలేకుండా ల్యాండ్ రెవెన్యూ శిస్తు ఎంత వుంది? పూర్తిగా రద్దుచేస్తారా? చేశారా? ఇరిగేటబుల్ డ్రై అన్నది. మెట్ట పైరులు వేస్తే వేరే ల్యాండ్ రెవిన్యూ ఉందా? లేదా? తీసేసారా? మాగాణికి నీరు వాడుకుంటే, వాటర్ రేటు కాకుండా వెట్ ఎసెస్‌మెంట్ ఉంది. దానిలో ల్యాండ్ రెవిన్యూ కాంపొనెంట్ కలసి ఉందా? ఈ మూడు రకాల ల్యాండు రెవెన్యు ఎగ్జిస్టెన్స్‌లో ఉందా లేదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి;— 10-1-1984లో జి. వో. 33 ప్రకారంగా వారు అడిగిన మూడు అంశాలకు సంబంధించి కూడా స్పష్టంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలోని మెట్టభూములన్నింటికి కూడా శిస్తును మాఫీ చేశారు. మాగాణి శిస్తు కూడా 20 శాతం మెట్ట శిస్తుగా భావించి రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలలో మెట్ట భూములకు నీటి వనరులపై సెస్ విధించడం జరిగింది.

శ్రీ ఎ. ధర్మారావు;— ఎడ్యుకేషన్ సెస్ అని, హైడ్రో సెస్ అని వాటి పేరుతో నోటీసులు ఇస్తూ, గతంలో ల్యాండ్ రెవిన్యూ ఎంత వసూలు చేశారో, అంత వసూలు చేస్తున్నారు. ఈ పెద్దగా రచ్చబండలు పెట్టినా, ఎన్ని సార్లు పైరులు వేధిస్తున్నారు కనుక రద్దు చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి ;— ఇది భూమి సెస్ అని ఎసూలు చేయడం జరుగుతుంది. రు. 1/–లెక్కలో భూమి సెస్ ఎంత వస్తుందో వ్రాస్తారు. కానీ రైతుల నుంచి వసూలు చెయ్యరు. రు. 1కి 10 పైసలు వసూలు చేస్తారు. ఆ సెస్‌ని స్థానిక జిల్లా ప్రజాపరిషత్‌లకు, మండల ప్రజాపరిషత్‌లకు, గ్రామపంచాయతీలకు రేషియో ప్రకారం పంచుతారు. విద్యా సెస్‌ని కూడా వసూలు చేస్తున్నారు. దానిని కూడా ప్రభుత్వానికి జమ చేయడం జరుగుతుంది. దానికి సంబంధించి ప్రభుత్వం 1984 వ సంవత్సరంలో భూమి శిస్తు, విద్యా సెస్, స్థానిక సెస్‌లని తెలంగాణాలో ఉంది – దానికి సంబంధించి కూడా ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. 5 ఎకరాల మాగాణి లేదా 10 ఎకరాల మెట్ట లేదా రు. 10 వరకూ శిస్తు చెల్లించే వారికి రు. 1 కి 5 పైసలు వసూలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ ఎం. ధర్మారావు :— దానివల్ల వసూలు చేసే ఖర్చు కూడా గిట్టడం లేదు. రైతులను హెరాస్ చేయడమే జరుగుతోంది. ఆది రియంబర్స్ చేయవచ్చు కదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఆ ప్రకారం చేస్తే, ప్రభుత్వానికి అదనపు భారం పడుతుంది. ఆనవాయితీగా వచ్చే విషయం కనుక శిస్తులను తీసేసి, సెస్‌లను వసూలు చేయడం జరుగుతోంది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అనంతపూర్‌లో కలెక్టరేటు వద్ద ధర్నా చేస్తే 6 సంవత్సరాల సెస్‌నికూడా 2/3 వంతు వసూలు చేస్తామని చెప్పారు. వర్షాలు పడినా కానీ ఈ సంవత్సరం పంటలు పండలేదు. కనుక ఆ సెస్‌ని వసూలు చెయ్యకుండా మినహాయిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— కరువు ప్రాంతాలలో వాయిదా వేయడం జరుగుతుంది కానీ రద్దు చెయ్యడం జరగదు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— ఆ 2/3 వంతు అని కూడా ఎందుకు అన్నారంటే సి. ఎం. గారు లేరు. ఇంతకంటే ఏమీ చేయలేము అని కలెక్టరు గారు చెప్పారు. వర్షం పడినా కానీ వేరుశెనగ పంట పండలేదు. నిన్ననే తెలుగుదేశం ఎం. పి. కూడా చెప్పారు, వేరుశెనగ పంట బాగా పండలేదు. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సండిందని వ్రాశారు. ఎందుకు వచ్చిందో ఇటువంటి సమాచారం అని అన్నారు. దీనిపై కడప ప్లానింగ్ బోర్డులో రిజల్యూషన్ పెట్టి పాస్ చేయించారు. కనుక ఈ సెస్‌ని కూడా మినహాయించే అవకాశం ఉందా ? ఈ సంవత్సరం కూడా మినహాయిస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— శిస్తులను మాఫీ చెయ్యాలన్నా, రెమిషన్ చెయ్యాలన్నా, కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఆ పరిధిలోకి వస్తే స్పష్టంగా పరిశీలించి ఆదేశాలిస్తాము

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం మాత్రం మహదానందంగా ఉంది. కానీ వాస్తవంగా చాలా బాధగా ఉంది. ముఖ్యంగా మా మహబూబ్‌నగర్ జిల్లాలో ఏ ప్రాంతంలో చూసినా, ల్యాండ్ రెవెన్యూ సెస్ మాట పక్కకి పెట్టి, ల్యాండ్ రెవెన్యూ పేరిట 'బాజాప్తాగా, రెవెన్యూ అధికారులు వసూలు

నుంచి పన్నులు వసూలు చేస్తున్నారు. లోకల్ సెస్, లైబ్రరీ సెస్ అంటున్నారు. అవి వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ సెస్‌ల రూపంగా మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం వసూలు చేసిన మొత్తమెంత ? ల్యాండ్ రెవెన్యూ పేరిట ఎంత ? వసూలు చేసిన దానికి ముదరాయింపు చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు ? కట్టిన వారికి ఎడ్జస్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ సభ్యులు చెప్పినట్లు మహబూబ్‌నగర్ జిల్లాలో భూమి శిస్తు—మెట్ట శిస్తు వసూలు చేస్తుంటే, తత్సంబంధిత అధికారులపై చర్య తీసుకుంటాము. జిల్లా కలెక్టర్లందరూ ఆదేశాలు జారీ చేసినట్లు ముందే స్పష్టం చేశాను. మెట్ట శిస్తులు రైతుల నుంచి వసూలు చేస్తే, దానిని ఎడ్జస్ట్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, ఈ మెట్ట శిస్తు మీదగల సెస్ వాస్తవంగా నామక వసూలు అవుతోంది. దీనివల్ల లెక్కల గందరగోళం జరుగుతుంది. ధర్మారావు గారు చెప్పినట్లు దీనిని మాఫీ చేస్తే మంచిది. మంత్రిగారు ఆర్థిక భారం అంటున్నారు. చెట్టు మొదలు పోయింది, కొమ్మ ఎట్లా ఉంటుంది ? పన్ను లేకుండానే, పన్ను ఉన్నట్లుగా భావించి దానిపైన వసూలు చేసేకంటే, ఈ సెస్‌ని తీసేసి, అవసరమైతే మరొక రూపంగా ఆదాయం వసూలు చేయవచ్చు. భూమి శిస్తే లేనప్పుడు, ఉన్నదని భావించి దానిపై సెస్ వేయడం సూత్రప్రాయంగా కూడా సరికాదు. వాస్తవంగా దీని వల్ల ప్రభుత్వానికి పెద్ద ఆదాయం లేదు. ఖర్చుకే తక్కువగా ఉంది. కనుక వేరే పద్ధతులలో శిస్తు వసూలు చేసుకొని, ఈ సెస్‌ని రద్దు చెయ్యడానికి పూనుకుంటారా ? వసూలయ్యేది కూడా చాలా నామినల్.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ సభ్యులు అడిగిన దానికి సంబంధించి భూమి శిస్తు ఒక భాగం. సెస్ ఒక భాగం. భూమి శిస్తు వాస్తవం దృష్టిలో పెట్టుకొని దానిని అధారం చేసుకొని మాత్రమే సెస్‌లు వసూలు చేస్తున్నాము. భూమి శిస్తు వసూలు చేయడం లేదు. ప్రభుత్వానికి సెస్ తీసివేసే ఆలోచన లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— భూమి శిస్తు రద్దు చేసాము. పాత విధానాన్ని పోగొట్టడానికి. సెస్‌లు అభివృద్ధి కార్యక్రమాలు అక్కడ ఉండే విద్యా విశేషాలకు గానీ మరొక దానికి కానీ విధించే సెస్‌లు తప్ప భూమి పన్నులకు దానికీ సంబంధం లేదు.

శ్రీ పి. వెంకటపతి :— శిస్తు మీద సెస్ అనడంలో అర్థం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):—భూమిపైన పన్ను తీసి వేసామన్నారు. కానీ లోకల్ ఫండ్ ఇతర సెస్‌లు కలెక్టు చేస్తున్నామంటున్నారు. అసలు కంటే కొసరు ఎక్కువ ఉన్నట్లుగా కనపడుతోంది. ఏ ఉద్దేశ్యంతో ఈ సెస్ తీసివేసారో ప్రజలలో ఆ ఉద్దేశ్యం లేదు. ఈ రోజు పన్నులు తీసివేసికూడా మరలా కలెక్టు చేస్తున్నారనే భావం ప్రజలలో కలుగుతోంది. అందుకని ప్రభుత్వం ఆలోచించి సెస్ ఏదయితే ఉన్నదో దానిని కూడా తీసివేసినట్లయితే, ప్రజలు పూర్తిగా దానిని నమ్మడానికి వీలుంది. సెస్‌ను కూడా వసూలు చేసి పంచాయితీలకు, మునిసిపాలిటీలకు జమ కట్టవలసింది కట్టకుండా ప్రభుత్వమే వాడుకొంటోంది. దానివల్ల లోకల్ బాడీస్ ఆర్థిక పరిస్థితి చాలా దెబ్బ తింటోంది. దానిని వెంటనే జమ కట్టడానికి ఏమయినా ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు:–భూమి శిస్తు వేరు. సెస్సులు సెసు సంబంధించినంత వరకూ లోకల్ బాడిస్‌కు వెళ్లవలసినదే కాబట్టి ప్రభుత్వానికి కాదు. కాబట్టి అక్కడి అభివృద్ధి కార్యక్రమాల ప్రకారం వాళ్లే శిస్తులు వేసుకొని వాళ్లే సంతరించుకోంటారు తప్ప దానికీ ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. ఎక్కడయినా ప్రత్యేకంగా భూమి శిస్తు వసూలు అవుతుంటే మాకు తెలియజేయండి. దాని విషయం విచారించడం జరుగుతుంది. భూమి శిస్తు మాత్రం వసూలు చేయడానికి వీలు లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :– వసూలు చేసిన డబ్బు పంచాయతీలకు జమకట్టడం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :– నేను మనవి చేసాను కదా? సెస్‌లు కూడా లోకల్ బాడిస్‌కు వెళ్లాలి.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :– విజయనగరం జిల్లాలో డిమాండు నోటీసు లేకుండా వాటర్ సెస్, ల్యాండ్ రెవిన్యూ వసూలు చేస్తున్నాడు. వాళ్లకు అసలు డిమాండు నోటీసు ఎంత ఇవ్వాలో తెలియని అజ్ఞాన పరిస్థితిలో రెవిన్యూ సిబ్బంది ఉన్నారు. అలా కాకుండా మీరు డిమాండు నోటీసు ఇస్సించి కరెక్టు సెస్ వసూలు చేయించే ఏర్పాటు చేస్తారా? కోర్టు స్టే ఆర్డరు ఉన్నప్పటికి లాస్ట్ ఫ్రీ ఇయర్స్ నుంచీ ఎరియర్స్ కూడా వాళ్లు కలెక్టు చేస్తున్నారు. స్టే ఆర్డర్సు ప్రకారం, ఎరియర్సు కలెక్టు చేయకుండా కరంటు కలెక్టు చేయడానికి ఆర్డర్సు ఏమయినా ఉన్నాయా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :– డిమాండు నోటీసు లేకుండా ఈ రెవిన్యూ శాఖ వారు శిస్తులు వసూలు చేస్తున్నారన్న విషయం సభాముఖంగా మీరు అందరికీ తెలిసినదే. తమకు కూడా తెలుసు. డిమాండు నోటీసు అనేది సభాముఖంగా జిల్లా చేసేటప్పుడు ఇస్తుంటారు. ఈ విషయాన్ని కూడా సభలో చాలా మంది సభ్యులు ప్రస్తావన దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఎక్కడయితే సెంట్రిసిటి డిపార్ట్‌మెంటు తుపాకి డిపార్ట్‌మెంట్ను పంచాయతీలోనూ, మునిసిపాలిటీలోను డిమాండు ఈ విధంగా సున్నలు చెల్లించాలని ఇస్తున్నారో అట్లాగే భూమికి సంబంధించి డిమాండు నోటీసు ఇస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వ పరంగా పరిశీలన చేస్తాము. అదే విధంగా ఈ సంవత్సరానికే వసూలు చేయాలనీ, గత సంవత్సరంలోది వసూలు చేయకూడదు అనేది ఏమీ లేదు.

గుంటూరు సహకార పట్టణ బ్యాంకు ఉద్యోగులు వాడిన స్టాంపులను తొలగించుట

215–

*10855–సర్వ శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి (నాగర్ కర్నూలు), ఎం. ఏ. కృష్ణారావు (ఇచ్చాపురం) శ్రీమతి ఎ. భాగ్యమ్మ (విశాఖపట్నం–I) సహకారశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :–

(అ) గుంటూరు సహకార పట్టణ బ్యాంకు ఉద్యోగులు, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం ఉద్యోగులు కొందరు మధ్యవర్తులతో చేతులు కలిపి స్టాంపులను పాతరికార్డులను తొలగించి వాటిని ఆస్తి తాకట్టు పెట్టి ఋణములను పొందుటకు తిరిగి ఉపయోగించిన విషయం యదార్థమేనా;

(ఆ) ఐనచో, ఆ విషయంలో ప్రభుత్వం పొందిన నష్టమెంత. అందుకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమి?

సహకార శాఖ మంత్రి (శ్రీ జి. సూర్యారావు):—

(అ) గుంటూరు సహకార పట్టణ బ్యాంకు గుమస్తా శ్రీ ఎం. రామకృష్ణ మూర్తి 71 లుణబాండ్ల నుండి స్టాంపులు తొలగించినట్లు కనుగొనడం జరిగింది

(ఆ) ఈ విషయంలో ప్రభుత్వానికి వచ్చిన నష్టం రూ 17,740-00 గుమాస్తా శ్రీ ఎం రామకృష్ణమూర్తిని 24-1-1989 నుండి సస్పెండు చేయడమయింది.

డా ఎం. వి. కృష్ణారావు:—అధ్యక్షా ఇదే విధానం ఈ ఫ్రాడ్ రాష్ట్రంలో ఉన్న మిగతా బ్యాంకులలో కూడా జరగవచ్చు. ఈ విషయం ప్రభుత్వం పరిశీలించి ఏమయినా చర్య తీసుకొంటుందా?

శ్రీ జి. సూర్యారావు ఈ విషయం అక్కడ ఉన్నటువంటి గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి ద్వారా తనిఖీ చేయడం విషయం బయటకు రావడం జరిగింది. వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి మాకు సంబంధించిన ఇతర బ్యాంకులకు కూడా ఈ విషయం వారి దృష్టికి తీసుకు వెళ్ళి, కావలసిన చర్యలు పకడ్బందిగా చేయడం జరిగింది. ఈ రాష్ట్రం లో ఇంక ఎక్కడా ఇలాంటివి జరగలేదు

ఎ. పి. పి. ఎస్ సి గ్రూప్-I సర్వీసుల క్రింద ఉద్యోగాలు

216—

7858—సర్వ శ్రీ ఎన్ రాఘవరెడ్డి (నక్రెకల్) ఎ. చిత్తరంజన్ (ఆచంట) బి. వెంకటేశ్వరరావు (మధిర) ఎ. లక్ష్మినారాయణ (మిర్యాలగూడ):—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎ. పి. పి. ఎస్. సి. గ్రూప్-I సర్వీసుల క్రింద ఉద్యోగాలు యిప్పిస్తామని చెప్పి డబ్బు గుంజుతూ ఒక ముఠా కార్యకలాపాలు సాగిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో విచారణ ఏదైనా జరిపారా? ముఠాను గుర్తించి దోషులను నిర్బంధించినారా?

ముఖ్య మంత్రి తరపున, న్యాయ శాఖ మంత్రి (శ్రీ సి. ఆనందరావు):—

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఏ. చిత్తరంజన్:—ఈ గ్రూప్-I పరీక్షలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు అనేక అవకతవకలు జరుపుతున్నట్లు పత్రికలలో రావడం జరిగింది. దీనివల్ల ప్రతిభ గల అభ్యర్థులు నష్టపోవడం జరుగుతోంది. వచ్చిన ఆరోపణల మీద ఎంక్వయిరీ జరిపి చర్యలు తీసుకొంటారా?

శ్రీ సి. ఆనందరావు:–23 వ తేదీ ఏప్రిల్. 1987 న ఈనాడు దినపత్రికలో నర్సారావుపేట "నమక్ హరాం!" అనే శీర్షిక క్రింద ఒక ప్రచురణ వచ్చింది. దాని ప్రకారం భూపాల్‌రెడ్డి అనే ఒక క్యాండిడేట్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా సెలక్షను కొరకు తన తండ్రి యం. వి. స్వామిరెడ్డి ఇంకా కొంత మంది వచ్చి అడిగినప్పుడు, లక్ష రూపాయలు ఇచ్చేట్లయితే నీ కొడుకుని ఆర్. డి. ఓ. గా సెలక్టు చేస్తామని చెప్పినందున ఆ డబ్బు రిలేషన్ ద్వారా జమచేయించి, సెలక్షన్ ఇచ్చిన తరువాత ఇస్తామని చెప్పడం జరిగింది. అయితే ఆ క్యాండిడేట్‌కు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగా సెలెక్షను రాలేదు. మునిసిపల్ కమీషనర్‌గా సెలక్షను వచ్చింది. మునిసిపల్ కమీషనర్‌గా సెలెక్షను వచ్చింది కనుక ఆ డబ్బు నేను ఇవ్వను అని అనడం, హైదరాబాదు ఆయన వచ్చినప్పుడు అబ్జెక్టు చేసారు. తరువాత డబ్బు తీసుకొని విడిచిపెట్టారు. అని ఆ దినపత్రికలో ప్రచురించిన దాని పైన– దానిని పోలీసు ద్వారా ఎంక్వయిరీ చేయలచినప్పుడు అటువంటిది ఏమీ జరగలేదు. ఆ వార్త అబద్దం అని చెప్పడం జరిగింది. అతని స్టేట్‌మెంటే కాక పోలీసు వారు స్వంతంగా కొంత డిన్‌క్రీట్ ఎంక్వయిరీ చేసారు వాళ్ల ఎంక్వయిరీలో కూడా అటువంటిది ఏమీ జరగలేదని నిర్ణయం అయింది.

శ్రీ ఏ. లక్ష్మినారాయణ:–గ్రూప్–I సర్వీస్ ఉద్యోగం ఏదైతే ఈ ముటా వాళ్లు ఇప్పించే దానిలో 130 మార్కులు వస్తే 150 మార్కులు చేసి ఉద్యోగం ఇప్పించారని వార్తలు విన్నాము ఇది వాస్తవం అవునా? కాదా?

శ్రీ సి. ఆనందరావు: అటువంటి సమాచారం ఏదీ ప్రభుత్వం వద్ద లేదు

శ్రీ పి. వెంకటపతి:–ఇట్లా డబ్బు గుంజుతూ ఒక ముటా కార్యకలాపాలు కొనసాగిస్తున్న మాట వాస్తవమా అంటే ,కాదు అన్నారు. ఆనేక ముటాలు ఏమైయినా ఇటువంటి కార్యాకలాపాలు సాగిస్తున్నాయా? రాష్ట్రం అంతటా గోల గోలగా ఉంది. అనేక చోట్ల వసూలు చేస్తున్నారని చాలా మంది సభ్యులు చాలా సార్లు సభలో చర్చకు తెచ్చారు. ఒక ముటా అంటేకాదు ఆన్నారు చాలా ముటాలు ఈ వసులలో ఉన్నట్లు ఏమయినా సమాచారం ఉన్నదా? దాని మీద బాగా విచారణ చేయించారా? చేయించితే ఏమి తేలింది?

శ్రీ పి. ఆనందరావు :– అటువంటి ముఠాలు ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఎవరయినా ఏదయినా ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తే తగు ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ పి. వెంకటపతి :—ఆ ముఠాలో చేరాలి ఇక మీ దృష్టికి తీసుకు రావాలంటే అంతకంటే ఏమీ కనపడడం లేదు. ఎప్పుడు ఏ ఆరోపణలు చెప్పినా స్పెసిఫిక్‌గా తీసుకురమ్మంటారు. ఎట్లా? జనరల్‌గా చెబితే స్పెసిఫిక్‌గా కావాలంటే ఎట్లా?

శ్రీ సి. ఆనందరావు :— స్పెసిఫిక్‌గా చెప్పకపోతే ఎవరమయినా ఏం చేయ గలము? జనరల్ స్టేటుమెంటు అయితే మేము ఏమీ చేయలేము. వేరన్నమ కాపాడాలని ప్రభుత్వానికేమీ లేదు.

శ్రీ ఏ. ధర్మారావు :— రాష్ట్రంలో ఉన్న వ్యాయస్థానం మాదిరిగా సర్వీస్ కమీషన్‌కు కూడా ఎంతో ప్రతిష్ట, విజ్ఞాయితీ ఉందనే నమ్మకం. ప్రజలలో ఆ

ఉద్దేశ్యం పోయి ఇటీవలి కాలంలో ఆ రెప్యుటేషన్ చాలా దెబ్బతింది. సర్వీసు కమిషన్ గురించి రకరకాల కథలు చెప్పుకొంటున్నారు. ఉద్యోగాలు మంజూరు చేయించుకోవడానికి కొనుక్కోవచ్చు అంటున్నారు. వెంకటపతి గారు చెప్పినట్లు చాలా ముఠాలు పని చేస్తున్నట్లు వివాదాలు ఉన్నాయి. సర్వీస్ కమీషన్‌లో ఒకసారి ఎనౌన్స్ చేయడం, వాటిని తరువాత ఆపు చేయడం ఎక్కువ పోస్టులుంటే తక్కువ తీసుకోవడం తక్కువ పోస్టులు ఎనౌన్స్ చేసి ఎక్కువ నెంబరు సెలెక్టు చేయడం ఈ రకమయిన అనుమానాలకు ఎక్కువ అస్కారం కలుగజేస్తున్నారు. ఈ అనుమానాలకు ఎక్కువ అస్కారం లేకుండా ట్రిక్ట్‌ఎన్‌ఫోర్స్‌మెంటు చేసేట్లు చేస్తారా? పరీక్షలు ఎనౌన్స్ చేసిన తరువాత వాటిని ఆపకుండా, పోస్ట్‌పోన్ చేయకుండా, అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ సి. ఆనందరావు :— పబ్లిక్ సర్వీసు కమీషనకు స్వతంత్రమయిన ప్రతి త్తి రాజ్యాంగంలోనే కలుగజేయబడింది. వేకెన్సీలు ఎన్ని ఉన్నాయో అవి వారికి తెలియ జేయడం జరుగుతుంది. దాని ప్రకారం సెలక్షను జరుగుతుంది. వారు చెప్పినట్లు ఏ మాత్రం అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. దానిని స్పెసిఫిక్‌గా ఇచ్చినట్లయితే తప్పకుండా ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది.

Mr. Speaker : So, many candidates are required. So many candidates have been selected but they have not been absorbed and given appointment.

శ్రీ సి. ఆనందరావు :— అటువంటిదేమయినా ఉంటే తప్పకుండా చర్యలు తీసుకొంటాము. ఏదయినా పోస్టులో జరిగిందీ అంటే తెలుసుకొని చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :— గత సంవత్సరం 600 పోస్టులున్నాయని ఎనౌన్స్ చేసారు. 200 సెలక్టు చేసారు. మిగతా 400 ఏమయ్యాయో తెలియదు. దాని వల్ల ఫ్రెడ్ ఎక్కువజరుగుతోందన్న అనుమానాలకు ఆస్కారం కలుగుతోంది. ఇలాటివి ఎందుకు జరుగుతున్నాయి?

(సమాధానం లేదు.)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— గతంలో మంచి మెంబర్స్‌ను ఉ. 9–2
వేసిన తరువాత వారిలో లోపాలు మాత్రం బయటకు రాకపోయినా, అక్కడ పని చేస్తున్న కొంత మంది ఉద్యోగులు వారికి సంబంధించిన వారు మేము ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బు తీసుకోవడం, వారు గనుక దీనిలో విజయం సాధిస్తే మేము చేయించామని ఆ డబ్బులు వుంచుకోవడం, లేకపోతే కొంత ఖర్చులు మినహాయింపు చేసుకొని మిగతా డబ్బులు వాపసు ఇస్తున్న విధానం జరుగుతున్నదని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. సర్వీసు కమీషన్ మెంబర్స్ మీద ఆరోపణలు లేవు కానీ అక్కడ పనిచేస్తున్న సిబ్బంది మీద ఆరోపణలు వస్తున్నాయి. దీని మీద ఎలాంటి చర్య తీసుకొంటారు?

మిస్టర్ స్పీకర్ :—వెంకట పతిగారు అడిగి నముఠా అన్నది Some employees are deliberately doing.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— సర్వీస్ కమీషన్ మెంబర్స్ మీద అనడం లేదు. బయట ముఠాగా వ్యవహరిస్తున్నారో అది ఒక రాకెట్‌గా జరుగుతున్నది. అలాంటి రాకెట్‌ను అరికట్టడం కోసం ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :– పి. ఎస్. సి. ఎగ్జామినేషన్స్ గ్రేడ్ వన్ లో 500 పోస్ట్‌లకు ఇంటర్వ్యూ అయిన తరువాత కేవలం 300 పోస్ట్‌లకు రిక్రూట్‌మెంట్ వున్నది, మిగత 200 పోస్ట్‌లు లేవని అన్నారు. మంత్రిగారు హామీ ఇచ్చినారు. ఆ రిక్రూట్‌మెంట్ విషయంలో చర్య తీసుకుంటారా? We are in possession of that record also. రెండవది రాష్ట్ర వ్యాపితంగా అవినీతి ఎక్కడ వున్నదో అర్థం కావడం లేదు. పి. ఎస్. సి. పరీక్షలు అంటేనే రు. 25 వేలు, 50 వేలు, లక్షా అనే వ్యాపారం మొత్తం రాష్ట్రంలోనే జరుగుతూ వున్నది. అంతేగాకుండా పబ్లిక్ సర్వీస్ కమీషన్ మెంబర్స్ మీద కూడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేసిన మాట నిజమేనా?

Mr. Speaker :– Dont bring that here. That is a statutory body. Dont bring the names.

Sri Ch. Vidyasagar Rao :–Whether we are prohibited from discussing? It is a Point. If you say that.... ప్రొహిబిటెడ్ అని మీరు రూలింగ్ ఇస్తే మేము ఒప్పుకుంటాము. రికార్డ్ వున్నది.

Mr. Speaker : I feel it is not.....

Sri Ch. Vidyasagar Rao :— I am in possession of the record. I will take it to the honble Minister. Is he prepared to take action? 500 పోస్ట్‌లకు అనౌన్స్ చేసి, ఇంటర్వ్యూ తీసుకొని కేవలం 300 మందినే రిక్రూట్ చేస్తున్నారు. 200 పోస్ట్‌లు లేవంటున్నారు. మరి ఆ 200 మంది క్యాండిడేట్సు ఏమి కావాలి? I will wait till the Minister receives the information.

Mr. Speaker : You pass it on to Mr. Anandarao.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— మా దగ్గర రికార్డు వున్నది. వారికి ఇస్తాను. దాని మీద చర్య తీసుకొని వాళ్లకు రిక్రూట్‌మెంట్ లవకాశం కల్పిస్తారా?

శ్రీ సి. ఆనందరావు:— డిప్యూటీ తహశీల్దారు పోస్ట్‌ల విషయంలో 600 పోస్ట్‌లకు మొదట అనౌన్స్ చేసి తదుపరి 300 పోస్ట్‌లే తీసుకొన్నారని స్పెసిఫిక్‌గా క్వశ్చన్ 23 వ తేదీన హవుజులో వస్తుంది. వారు చెప్పే విషయం డిప్యూటీ తహశీల్దార్సుకు సంబంధించినది. దానికి జవాబు కూడా మేము స్పెసిఫిక్‌గా ఇస్తాము.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— రేపు ఏమి అవుతుందో నాకు తెలియడం లేదు.

Mr. Speaker :— He has given a specific answer to that specific question. It is coming on 23rd. On that, he will give reply.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :– అలాంటిది ఏమీ లేదు. వారు తీసుకొంటామన్నారు. వారి దృష్టికి తీసుకువస్తాము. తమరు కన్‌విన్స్ అయినారు గదా ! 500 మందిని ఇంటర్వ్యూకు పిలవడం .....

శ్రీ సి. ఆనందరావు :– అది కాలింగ్ అటెన్షన్ రూల్ 74 క్రింద వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఆ కాలింగ్ అటెన్షన్ 23వ తేదీన రానియ్యండి సార్. 500 మంది రిక్రూట్‌మెంట్‌కు అనవున్స్ చేసి ఇంటర్వ్యూ చేసివ

తరువాత ఇంకా 200 మందిని తీసుకోలేదనేది స్పెసిఫిక్‌గా నా దగ్గర ఎవిడెన్స్ వున్నది. అది మీ దగ్గరకు తీసుకువస్తాను. ఇన్‌క్రెస్పెక్టివ్ ఆఫ్ కాస్టింగ్ అలెవన్స్ ఏమయినా కానియ్యం. వారు వర్క్ తీసుకోమని ఇంతకుముందు ప్రామిస్ చేశారు. రిటన్‌గా ప్రామిస్ ఇస్తాను. చర్య తీసుకొంటామని హామీ ఇవ్వండి.

శ్రీ సి. ఆనందరావు :— ఒక్కొక్కసారి పోస్ట్‌లు ఇన్ని వున్నాయని కన్‌ఫర్మ్ చేయకముందే ప్రొవిజనల్‌గా ఇన్ని పోస్టులు వుండవచ్చని ఇన్‌ఫామ్ చేస్తాము. కన్‌ఫర్మ్ చేసిన తరువాత ఎన్ని వస్తాయనేది అనవున్స్ చేయాలి. డిప్యూటీ తహశీల్దార్స్ విషయంలో పి. ఎస్. సి. వాళ్ళు తొందరపడి అనవున్స్ చేసినప్పుడు ఇలాంటి ప్రశ్న వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఇంటర్వ్యూ అయిన తరువాత గత రెండు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారు. వేరే ఉద్యోగానికి పోకుండా ఎక్కడ అబ్జర్వ్ కాకుండావున్నారు. వారి తప్పువలన అభ్యర్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు.

శ్రీ సి. ఆనందరావు :— పి. ఎస్. సి. లో ఏమయినా అవకతవకలు జరిగినట్లు వుంటే చట్ట ప్రకారంగా మేము చర్య తీసుకొంటాము. కానీ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మీద చర్య తీసుకోవాలంటే ఆర్టికల్ 317 ప్రకారంగా మాకు అధికారం లేదు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వారు నిర్ణయం చేయాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— వారికి అధికారం లేదు కాని అరవున్స్ చేయవచ్చు. శాసన సభలో అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు కమీషన్ సభ్యులముందు రాష్ట్ర ప్రభుత్వం ఏదయితే నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపిందో వారు చెప్పడానికి అభ్యంతరం ఏమి వుంది? You must take action, because corrupt practices..... ఎంత హై లెవల్‌లో వున్నా మనం కండెమ్ చేయాలి.

Mr. Speaker :—Already lot of time is taken.

Sri M. Omkar (Narasaraopet):- There is a technical point in this, ఇప్పుడు ప్రభుత్వ విధానంలో మార్పు రావలసిన అవసరం వున్నది. ఇంతవరకు ఏమి జరుగుతున్నదంటే అయా డిపార్ట్‌మెంట్ వాళ్ళు మాకు ఇంత మంది అభ్యర్థులు అవసరం వున్నారు రిక్రూట్ చేయండని పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారికి తెలుపుతారు. అయితే ఈ పోస్టుల విషయంలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ దారి దగ్గరికి పోయేసరికి వాళ్ళు మా దగ్గర డబ్బులు లేవని పోస్టులు—శాంక్షన్ చేయడం లేదు. అక్కడే వైరుధ్యం ఏర్పడుతున్నది. కాబట్టి ప్రభుత్వం రెండు రకాలుగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అది డిపార్ట్‌మెంట్ హెడ్స్ పంపిన వివరాల మేరకు పబ్లిక్ సర్వీస్ కమీషన్ సెలెక్ట్ చేస్తుంది. వారందరికి ఉద్యోగాలు వచ్చేటట్లు చూడాలి. లేదా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారి ఆమోదం పొందిన ఎంతవరకే పోస్టులు శాంక్షన్ అయిన తరువాతనే వారు రిక్రూట్ చేయాలనే నియమం లేదా పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారికి యివ్వాలి. ఇది లేకుండా పూర్తయిన తరువాత ఒక వాతావరణం ఏర్పడింది. దానితో ఇబ్బంది వస్తున్నది. ఇది ఎలా చేస్తారో?

శ్రీ సి. ఆనందరావు :— వాటి అన్నిటిని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పరిశీలన లేకుండానే వేకెన్సీస్ నోటిఫైడ్ చేయడం జరగదు. కాని ఎంపికలు [illegible]

రుందంటే ఇన్ని వేకెన్సీస్ వున్నవని నోటిపై చేసిన కోర్టు ద్వారా స్టే లు రావడం వలన కొన్ని పోస్టులు ఫిలప్ చేయని పరిస్థితిలో అపాయింట్‌మెంట్స్ జరగడం లేదు. ఎందుకంటే మనం వేకెన్సీస్ నోటిపై చేయమన్నవి చేయాలి. సబార్డినేట్ ఆఫీసర్స్ మాకు ప్రమోషన్ రావాలి, డైరెక్ట్ రిక్రూట్ మెంటు వద్దు అని కోర్టులలో రిట్స్‌వేసి స్టే తీసుకొని వచ్చినప్పుడు ఇలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మనవి చేస్తున్నాను.

## ఒంగోలు వద్ద పాలపాడి కర్మాగారం

217—

*10751 — శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— అటవీ, పశుసంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియపెదరా:

(అ) ఒంగోలు వద్ద పాలపాడి కర్మాగారం నిర్మాణానికి అనుమతి ఇవ్వబడిందా:

(ఆ) భవన సముదాయ నిర్మాణానికి స్థలం ఎంపిక చేయకముందే 4 ''కోట్ల రూపాయల విలువగల యంత్రాలను, పరికరాలను కొన్నారా;

(ఇ) ఐనచో, జాప్యానికి కారణాలేమి?

అటవీ పశుసంవర్ధక శాఖామంత్రి (శ్రీ కె. సురేందర్‌రెడ్డి) :—

(అ) అవునండీ.

(ఆ) ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలంలో పర్నిమిట్ట గ్రామంలో 89 ఎకరాలలో ఫ్యాక్టరీని నిర్మించడానికి అనుమతి యివ్వడం జరిగింది. ఈ స్థలాన్ని ఎంపిక చేయడానికి ముందు 4 కోట్ల రూపాయల విలువగల యంత్రాలు పరికరాలను కొనుగోలు చేయడం జరగలేదు. స్థల సేకరణ 1–8–1986వ తేదీన జరిగింది. మొదటి విడత పరికరాలను 1987వ సంవత్సరంలో మనం తీసుకోవడం జరిగింది.

(ఇ) ఆలస్యం జరగలేదు. ఎన్. డి. డి. బి. వారు భవన నిర్మాణం కంట్రాక్టర్లు నిర్ధారించే భవన నిర్మాణ పనులను 28–10–1988వ తేదీ నుంచి చేపట్టి వున్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తి అగుటకు సుమారు 15 మాసాలు పట్టవచ్చు. తదుపరి యంత్రాలను ఆమర్చే కర్మాగారాలను ప్రారంభోత్సవం చేయడానికి 10 మాసాల నుంచి 11 మాసాలు పట్ట వచ్చును.

శ్రీ కె. ఆదెన్న :— ఒంగోలు వద్ద పాలపాడి ఫ్యాక్టరీ భవన నిర్మాణపు అంచనాలు ఎంత? 4 కోట్ల రూపాయల విలువగల మిషనరీ కొనలేదు. అని చెప్పారు. అసలు మిషనరీ ఎక్విప్‌మెంట్ కొన్నారా? స్థల సేకరణ ఇటీవలనే జరిగింది. భవన నిర్మాణపు ప్రారంభం కూడా మొన్ననే జరిగింది. అయిన మిషనరీ ఎక్విప్‌మెంట్స్ కోట్లాది రూపాయలకు కొన్నారు. ఎంతకు కొన్నారు? అవసలు కొన [illegible] నియోజకవర్గంలో ఆ ఫ్యాక్టరీ వున్నది. నేను స్వయంగా చూపాము.

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– యంత్రాలను కొనలేదనడం కాదు. 3.5 కోట్ల రూపాయల విలువగల యంత్రాలను కొనడం జరిగింది. గ్లోబల్ ఎన్. డి. డి. బి. వారు డైరెక్ట్‌గా కొనడం జరిగింది. స్థల సేకరణ చేసిన తరువాతనే కొనడం జరిగిందని చెబుతున్నాను.

శ్రీ కె. ఆదెన్న :– భవన నిర్మాణం ఇప్పటికి గూడా ప్రారంభం కాలేదు. 3 1/2 కోట్ల రూపాయల విలువగల మిషనరీ ఎక్విప్‌మెంట్స్ ఎండకు ఎండి, వానకు తడవడం జరుగుతున్నది. భవన్లనిర్మాణం ప్రారంభం కాకముందే ఎందుకు కొనవలసి వచ్చింది?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– స్థల సేకరణ చేయడం జరిగింది. భవన నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఎన్. డి. డి. బి. వాళ్లు డైరెక్టుగా కొంటారు. మన స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధం లేదు. మనకు 1988వ సంవత్సరంలో హాండోవర్ చేయడం జరిగింది.

శ్రీ కె. ఆదెన్న :–ఆ విధంగా అయితే నేను రాజీనామా చేస్తాను. ఇంతవరకు అక్కడ బిల్డింగ్ ప్రారంభం కాలేదు. 3 1/2 కోట్ల రూపాయలతో ఎన్. డి. డి. బి. వారు ఎందుకు కొన్నారు? దీని విషయంలో సమగ్రంగా దర్యాప్తు చేయిస్తారా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– 28–10–1988న పని ప్రారంభం అయింది.

Mr. Speaker :– Whether the machinery worth of Rs. 3 crores is purchased and lying there idle eventhough there is no building

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– అది గ్లోబల్ టెండర్‌కు పంపించడం జరుగుతుంది. దానికి సమయం పడుతుందని చెప్పి స్థల సేకరణ చేసిన తరువాత ఇప్పుడు 3 కోట్ల 50 లక్షల రూపాయల విలువగల మెషనరీని ఇంపోర్ట్ చేయడం జరిగింది. ఇది మనకు 28–10–88న ఇవ్వడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అక్కడ బిల్డింగ్ లేదు. మిషినరీ ఎరెక్ట్ చేసే సదుపాయం లేదు. అటువంటప్పుడు ముందుగా మిషినరీ ఇంపోర్ట్ చేసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? మనం ఉత్పత్తి చేస్తున్న పాలపొడి ఎంత, మనకు వున్న కెపాసిటి ఎంత? ఇప్పుడున్న చిల్లింగ్ సెంటర్స్‌కు పాలు అందక కొన్ని నడవడం లేదు. అటువంటప్పుడు పాలపొడి ఉత్పత్తి కేంద్రం ఎలా నడుపుతారు? ఉ. 9–30

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– ప్రకాశం జిల్లాలో పాల సేకరణ సమృద్ధిగా వుంది. కనుకనే పాలపొడి ఎక్కువ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టాము. ఎన్. డి. డి. సి వారు డైరెక్టు చేయడం వల్ల మిషనరీ కొనవలసి వచ్చింది, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేదు. ఆ బాధ్యత వారిది.

శ్రీ సి. నర్సిరెడ్డి :– ఉపయోగించుకోటానికి వీలు లేనప్పుడు డబ్బు చెల్లించి ముందే ఎందుకు కొనవలసివచ్చింది?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత టెండర్స్ పిలిచి మిషనరీ తెప్పించాలంటే ఆలస్యం అవుతుందనే ఉద్దేశ్యంతో

కన్‌స్ట్రక్షన్ పూర్తి అయిన పది మాసాలలో దీనిని ప్రారంభించాలనే సదుద్దేశ్యంతో తెప్పించడం జరిగింది.

శ్రీ పి. నర్సిరెడ్డి :– ఫలానా తేదిలోగా ఎరెక్ట్ చేస్తామని చెప్పగలరా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– 20–10–1988 న ప్రారంభించడం జరిగింది. అది పది మాసాల్లో పూర్తి అవుతుంది. అదికాగానే ఒక సంవత్సరంలో మిషనరీ ఎరెక్ట్ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :– కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యడం లేదని ముఖ్యమంత్రిగారు రోజూ పత్రికల్లో స్టేటుమెంట్ ఇవ్వడం జరుగుతున్నది. మూడున్నర కోట్లు ఖర్చు పెట్టి కొన్న మిషనరీ వేస్ట్‌గా పడి వుంది. అవసరం లేనప్పుడు ఎందుకు కొనవలసివచ్చింది. జంట నగరాలలో పాలకు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. చిత్తూరు జిల్లాలో పాలపొడి చాలా నిల్వ వుంది. అది ఇక్కడకు తీసుకువచ్చి ఇక్కడ పాలు సప్లయి చేసే చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు :– ప్రతిది రాజకీయంగా మాట్లాడటం దురదృష్టం. ఇండియన్ గవర్నమెంటుకు, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్‌కు సంబంధం లేదు. This is a separate thing. This is not a Government organisation. దానికి గవర్నమెంటుకు సంబంధంలేదు. నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను. The National Dairy Development Corporation is a separate organisation. It is a Statutory Board separately. ఇది కేంద్రప్రభుత్వ డబ్బు కాదు, అపోహ పడవద్దు, అపోహ పడవద్దు అని చెబుతున్నాము. గౌరవసభ్యులు సంతోషించాలి. రోజు రోజుకు పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని అందుకనే మిషనరీ కొని డబ్బును వృధా చేయకుండా ప్రభుత్వం రాయితీ చేసిందని మనవిచేస్తున్నాను. ప్రతిదీ ఒక ప్రశ్నగా తీసుకోకూడదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :– మీ పార్టీ సభ్యులు శ్రీ ఆచెన్నగారే రాజీనామా చేయమంటున్నారు. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎవరు?

మిస్టర్ స్పీకర్ :– ఇట్ ఈజ్ వాట్ కన్సర్నడ్ టు సెంట్రల్ గవర్నమెంట్ అని చెప్పడం జరిగింది. మీ దగ్గర ఆధారమేవైనా వుంటే చూపించండి. ఇవ్వడే పరిష్కారం కావాలంటే ఎలా? ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించినది కాదని చెప్పడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– ఎవరి కంట్రోల్‌లో వున్నది?

మిస్టర్ స్పీకర్:– కోఆపరేటివ్ సొసైటీలు ఎవరి కంట్రోల్‌లో వుండవు. ఇండిపెండెంటుగా వుంటాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :– జంట నగరాలలో పాల సమస్య తీవ్రంగా వుంటున్నది. చిత్తూరు జిల్లాలో కోట్ల రూపాయల విలువచేసే పాలపొడి నిల్వ వుంది. అది తెచ్చి జంట నగరాలలో పాల సమస్యను తీరుస్తారా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– అది పరిశీలిస్తాము. ఒంగోలులో రోజుకు లక్ష లీటర్ల పాలు ప్రొక్యూర్‌మెంట్ వుంది. మనకు పాలు సమృద్ధిగా వున్నాయి. కనుక

పౌడర్ చేయడంలో ఇబ్బంది లేదు. ప్రజలకు పాలకు ఇబ్బంది కలగదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) :— ప్రొక్యూర్‌మెంట్ రేట్‌లో తేడా వుంది. ఆంధ్రలో ఎక్కువ తెలంగాణాలో తక్కువ డబ్బు ఇస్తున్నారు. దీనిని రిక్టిఫై చేస్తారా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :— పరిశీలిస్తాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— నేషనల్ అంటే రాజీవ్‌గాంధి అని స్టేట్ అనగానే ఎన్. టి. రామారావుగారని అనుకోడం పొరబాటు.

## బూటకపు వైద్య ధృవపత్రాలపై ఉపాధ్యాయుల బదిలీ

218—

* 10902—సర్వశ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), సి. విటల్‌రెడ్డి (నర్సాపూర్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) :— పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ మండల ప్రజాపరిషత్తులోను, మెదక్ జిల్లా ప్రజా పరిషత్తులోను పని చేస్తున్నట్టి, శారీరకంగా దృఢంగా వున్నట్టి 50 నుండి 60 మంది ఉపాధ్యాయులు తాము వికలాంగులమని డాక్టర్ల నుండి పొందిన బూటకపు ధృవ పత్రాలను దాఖలు చేసి తమ స్వంత డివిజన్లలోని పాఠశాలలకు బదలీ చేయించు కున్నారని శాసన సభ్యుడు శ్రీ సి. విటల్‌రెడ్డి 3-10-1988 తేదీన ముఖ్యమంత్రిగారికి ప్రాసిన లేఖ ప్రభుత్వానికి అందిందా;

(ఆ) సదరు బదిలీల విషయంలో ఏదైనా విచారణకు ఆదేశించారా; అయినచో, దానికి బాధ్యులైన అధికారులపైన, అనధికారులపైన తీసుకున్న చర్య ఏమి?

పంచాయతిరాజు శాఖామంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్) :—

(అ) అవునండీ.

(ఆ) అవునండీ ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ సి. విటల్‌రెడ్డి :— 3-10-1988 న నేను ముఖ్యమంత్రిగారికి స్వయంగా లేఖ ప్రాశాను. వారు వెంటనే సి. బి. సి. ఐ. డి. కి దానిని పంపించారు. ఎన్. పి. వెళ్ళి సమగ్రమైన విచారణ జరిపారు. రిపోర్టు ప్రభుత్వానికి పంపారు. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీలో కూడా ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. 40 మందిని బూటకపు వైద్య ధృవ పత్రాలతో నేటివ్ ప్లేసెస్‌కు బదిలీ చేయడం జరిగింది. వీనిపై ఏమి చర్య తీసుకున్నారు? దానికి బాధ్యులైన అధికారులు మీద ఏమి చర్య తీసుకున్నారు?నివేదిక యిస్తే దాని మీద ప్రభుత్వం యింతవరకు ఏమి చర్య తీసుకున్నది? తరువాత లక్షలకు లక్షలు హ్యాండికాప్డ్ యింక్రిమెంట్సు అని తీసుకుంటున్నారు. సాంక్షను చేయబడుతున్నవి. ఎన్నో లక్షలు కాజేస్తున్నారు. అట్లా లక్షలకు లక్షలు

పాంక్షను చేసిన అధికారులపైన ఏమి చర్యతీసుకున్నారు? స్పష్టంగా మంత్రిగారు వివరాలనివ్వాలి. ఆ రిపోర్టు పైన ఏమి చర్య తీసుకోబోతున్నారు, ఆ జిల్లా పరిషత్ చైర్మన్ మీద ఏమి చర్య తీసుకోబోతున్నారు?

శ్రీ పి. చంద్రశేఖర్ :— విటల్ రెడ్డి గారు దరఖాస్తులో 50 నుండి 60 మంది డిజేబుల్డ్ అని చెప్పారు. కాని ట్రాన్స్‌ఫర్ అయిన డిజేబుల్డ్ 27 మంది మాత్రమే. 27 మందిని మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విటల్ రెడ్డి :— 42 మందిని బదిలీ చేశారు, 82 మంది సర్టిఫికేట్సు జిల్లాపరిషత్తులో వున్నవి.

శ్రీ పి. చంద్రశేఖర్ :— ట్రాన్స్‌ఫర్ అయింది 27 మంది మాత్రమే. వారు ఇచ్చిన లెటరును ఐ.జి.పి. (సి ఐ పి) కి యిస్తే వారు ఎంక్వయిరీ చేశారు. విటల్ రెడ్డి గారు యిక్కడ చెబుతున్నారు గాని అక్కడ రిటన్‌గా కంప్లేంట్ చేయమంటే చేయలేదట. ఓరల్‌గా చెప్పారు. అందువలన దానిని కన్సిడరేషన్‌లోకి తీసుకోలేదు. అయినా కూడా మెడికల్ బోర్డును కాన్‌స్టిట్యూట్ చేసి ఆ 27 మందిని పరీక్ష చేయమని చెప్పడం జరిగింది. దానిలో వారు ఒకవేళ బోగస్ అని తెలిస్తే తప్పకుండా చర్యతీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— అధ్యక్షా, ఇది చాలా సీరియస్ క్వశ్చన్.

Mr. Speaker :–If it is a serious matter, I will postpone it
(Question postponed)
Now, I am going to the next question

వెనుకబడిన తరగతుల జాబితాలో బొందిలి సమాజం

219--

*10421 – శ్రీ పి హెచ్. జయరాంబాబు (గుంటూరు) :— పాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) గతంలో బొందిలి సమాజాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చిన విషయం వాస్తవమేనా ;

(ఆ) సదరు సమాజాన్ని వెనుకబడిన తరగతుల జాబితానుండి తొలగించుటకు గల కారణము లేవి ;

(ఇ) సదరు సమాజాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

పాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. అప్పల సూర్యనారాయణ) :—

(అ) 29–7–1966 తేదీ గల విద్యాశాఖ ఎం ఎస్. నెం. 1880 జి. ఓ. క్రింద జారీఅయిన వెనుకబడినతరగతుల జాబితాలో చేర్చిన 112 కులాలలో బొందిలి ఒకటి.

(ఆ) 29-7-1966 తేదీగల విద్యాశాఖ ఎం ఎస్. నెం. 1880 జి.ఓ. ను హైకోర్టు కొట్టివేసింది. వెనుకబడిన తరగతుల జాబితాను ఈ జి. ఓ. క్రింద ప్రకటించడమయినందున ప్రభుత్వం ఈ జాబితాను రద్దు చేసి, ప్రమాణీకృత, చాలినంత బోగట్టా ప్రాతిపదికపై వెనుకబడిన తరగతుల జాబితాను తిరిగి రూపొందించడానికై 'ఆనంతరామన్ సంఘాన్ని' నియమించింది. ఆనంతరామన్ సంఘ సిఫారసులను అంగీకరిస్తూ 23-9-1970 తేదీగల విద్యాశాఖ ఎంఎస్. నెం. 1793 జి. ఓ. లో ఉత్తరువులు జారీ అయ్యాయి. 'బోంచిలి, కులాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చడానికి ఆనంతరామన్ సంఘం సిపార్సు చేయలేదు.

(ఇ) లేదండీ.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :— అధ్యక్షా, బుందేల్‌ఖండ్ నుంచి వచ్చిన బొందిలి కులం వారు మన రాష్ట్రంలో లక్షలాది మంది వున్నారు. 1970 కి ముందు వారు బేక్‌వర్డ్‌క్లాస్ కమ్యూనిటీ క్రింద వుండిరి. కాలేజీల్లో సీట్లు రాడం గాని వుద్యోగాలు రావడం గాని జరిగేది. వారు ఆర్థికంగా దెబ్బ తిని వున్నారు. నిఒాయిలు ఏవో చేసుకొని బ్రతుకుతున్నారు. 1969 లో ఆనంతరామన్ కమీషను వారిని బి సి జాబితా నుండి తొలగించాలని చెప్పారని మంత్రిగారు చెబుతున్నారు. దాని తరువాత వచ్చిన మురళీధర్ రావు కమీషను కూడ యీ కులం గురించి సమగ్ర విచారణ జరప కుండా వున్నందున, వారు బి.పి. లిస్టులో రాక నష్టపోతున్నారు. వందలసార్లు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి, మెమొరాండమ్స్ యివ్వడం జరిగింది. మురళీధర్ కమీషను విషయము కోర్టులో వుంది. వారు చేసిన సిఫారసులు అమలు చేయడానికి ప్రభుత్వం వెనుకాడుతుంది. అందుకని బి.పి. ల వెల్ఫేరు గురించి యింకొక కమీషనును వేసే ప్రతిపాదన వుందా? ఉంటే ఎప్పుడు ఆ కమీషనును ఏర్పాటు చేస్తారు?

శ్రీ జి. అప్పల నూర్యనారాయణ :— బొందిలి కులం గురించి అనంతరామన్ కమీషనులో ఏ మాత్రం వ్రాయలేదు. అయినప్పటికీ మురళీధర్ కమీషను దాని గురించి డిస్కస్ చేయడం జరిగింది. అయితే సోషల్ స్టిగ్మా ఆ కమ్యూనిటీకి లేదని, వారిని చేర్చడానికి అవకాశం లేదని మురళీధర్ రావు కమీషను ఫైండింగ్ యివ్వడం జరిగింది. మురళీధర్ రావు కమీషను సిఫారసుల ప్రకారము పర్సంటేజ్‌ను ఎన్‌హాన్స్ చేయడం జరిగింది. అది ఎలాగో స్ట్రక్‌డౌన్ చేశారు కాబట్టి కొత్త కమీషనును కూడ వేద్దామనే యాక్టివ్ కన్సిడరేషన్‌లో ప్రభుత్వం వుంది గాబట్టి అప్పుడు ఎవరైనా రిప్రజంటు చేస్తే దాని గురించి పరిశీలన చేయడానికి అవకాశం వుంటుంది మనవి చేస్తున్నాను.

బైరామల్ గూడ వద్ద రహదారి భవన సముదాయము

220-

*9528-సర్వశ్రీ ఎన్. వేణుగోపాలాచారి (నిర్మల్), కె. ఎర్రన్నాయుడు, జి. ఎన్. ఎస్. రాజు, కె. సత్యనారాయణ (ఇబ్రహింపట్నం) :— రవాణాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ట్రక్ ఆపరేటర్ల రహదారుల సౌకర్యాల సంఘంవారు ఒక సంవత్సరం క్రితం విజయవాడ-హైదరాబాదు జాతీయ రహదారిపై బైరామల్‌గూడ వద్ద 18 ఎకరాల స్థలంలో 15 లక్షల రూపాయలతో మొట్టమొదటి రవాణా భవన సముదాయాన్ని పూర్తిచేశారా;

(ఆ) ఐనచో, ఆ భవన సముదాయము నకు అత్యవసరమైన పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయుటకై రవాణా కమిషనర్ అనుమతించ వలసిన ఆ భవన సముదాయపు ప్రారంభోత్సవం నిలిచి పోయిందా;

(ఇ) ఐనచో, ఆ భవన సముదాయపు ప్రారంభోత్సవం ఎప్పుడు జరుగును?

రవాణాశాఖ మంత్రి (శ్రీ టి. సుబ్బారావు) :—

(అ) అవునండీ. పెద్ద అంబర్‌పేట వద్ద ట్రక్ పార్కింగు కాంప్లెక్సును నిర్మించడమయింది.

(ఆ) లేదండీ.

(ఇ) ఆ కాంప్లెక్సును 28-8-1988 లేదీన ప్రారంభించడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:—అధ్యక్షా, ట్రక్ ఆపరేటర్స్ ఎమినిటీస్ ఎసోసియేషన్ వారు పూర్తి చేసిన సముదాయానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఏమైనా డబ్బు మంజూరు చేసిందా? దానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహకారము అందిందా? అందిచే ఆ వివరాలు ఏమిటి? అంతేగాకుండా రాష్ట్రములో ఇటువంటి హైవేస్ ఎమినిటీస్ కాంప్లెక్సెస్ నిర్మించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

శ్రీ టి. సుబ్బారావు:—ఈ కాంప్లెక్స్‌కు రు. 29 లక్షల 19 వేలు ఖర్చు అయింది. దానికి కేంద్ర ప్రభుత్వం వారు రు. 8 లక్షల 19 వేలు యిచ్చారు. 18 ఎకరాల 14 కుంటలు రాష్ట్ర ప్రభుత్వ వాటా. నాగపూర్ టు హైదరాబాదు 20 కి.మీ మీటరు వద్ద బషీర్‌బాగ్ అనే స్థలం కూడ ఒకటి పరిశీలించడం జరిగింది. అక్కడ కూడ ఒకటి పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

Mr. Speaker:- *Question No. 176 (*10385) postponed at the request of the Members.

Short Notice Question No. 180-A (11057) postponed at the request of the Members.

## స్వల్పవ్యవధి ప్రశ్న—వాగ్మూల సమాధానములు

### శ్రీ వెంకటేశ్వర గృహనిర్మాణ సంఘంపై శ్రీ కృష్ణస్వామి విచారణ సంఘం

220—ఎ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 11061—పి. నర్సారెడ్డి (ఎన్. నరసింహారెడ్డి), సి. నర్సిరెడ్డి, డి. కె. సమరసింహారెడ్డి, పి.హెచ్. విద్యాసాగరరావు, సి. విఠల్‌రెడ్డి, ఎం. ఓంకార్, ముహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:—

(అ) శాసనసభ్యులకు చెందిన శ్రీ వెంకటేశ్వర గృహ నిర్మాణ సంఘంపై శ్రీ కృష్ణస్వామి విచారణ సంఘం తమ నివేదికను సమర్పించిన విషయం నిజమేనా?

(ఆ) అయితే, అందులో కనుగొన్న విషయాలు ఏమిటి?

(ఇ) శాసనసభ్యులు శ్రీ ఎన్. నరసింహారెడ్డి తదితరులు గల ఒక ప్రతినిధి బృందం ఆ సంఘం వ్యవహారాలపై 12-12-1988 తేదీన గౌరవ్య

కులైన ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించిన విషయంకూడా నిజమేనా?

(ఈ) అయితే దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

సహకార శాఖ మంత్రి (శ్రీ జి. సూర్యారావు): -

(అ) అవునండీ.

(ఆ) ముఖ్యాంశాలు సభా సంప్రదాయంలో ఉండడం జరిగింది.

(ఇ) అవునండీ.

(ఈ) సంఘంలోని కొందరు సభ్యులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేశారు. విచారణ అధికారి కనుగొన్న అక్రమాల వ్యవహారంపై తీసుకున్న చర్యలపై స్టే కోసం తాత్కాలిక ఉత్తర్వులను పొందారు. కౌంటరు అఫిడవిట్లను దాఖలు చేయడానికిగాను దానిని పదవసారి వాయిదా వేయడం జరిగింది. ఇప్పుడు ఈ విషయం కోర్టు విచారణలో ఉంది.

సభా సంప్రదాయంలో ఉంచిన సమాధానం.

విచారణాధికారి వెలిబుచ్చిన అభిప్రాయాలు క్రింది విధంగా వున్నాయి:—

(1) భూమి తాలూకు యాజమాన్య హక్కులను, స్వాధీనాన్ని సంఘానికి బదిలీ చేయడానికి ముందే అంటే 8-6-1982 తేదీకి ముందే 316 ప్లాట్లను సభ్యులకు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపు నియమ విరుద్ధమని, అందువల్ల ఆ ప్లాట్లను సంఘానికి తిరిగి స్వాధీనం చేయవలసివుందని విచారణ అధికారి అభిప్రాయపడ్డారు.

(2) నివాస గృహాలను నిర్మించుకోవడానికి నిలుగా సభ్యులకు ప్లాట్లు కేటాయించే ఉద్దేశంతో జూబ్లీహిల్స్ సహకార గృహనిర్మాణ సంఘం ముందు ఈ సంఘానికి 100 ఎకరాల భూమిని తిరిగి 24-6-1982 తేదీ రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 80 & జి.ఓ. తో పాటు 9-2-1982 తేదీ రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 176 జి. ఓ. లో ప్రభుత్వం కేటాయించింది. ప్లాట్లను న్యాయబద్ధంగా, సమానంగా ప్రజాహితరీతిలో సభ్యులకు కేటాయించవలసిందిగా ప్రభుత్వం తన ఉత్తర్వులో నిర్దిష్టపరచింది. ఇందుకు గాను బైలాలలో తగిన మార్పులను చేయాలని కూడా ఆ సంఘాన్ని కోరడం జరిగింది. కాని, సంఘం అధ్యక్షుడు మేనేజింగు కమిటీ ఆమోదం లేకుండా 57 ప్లాట్లకు అంటగట్టాలను తయారుచేయడానికి గాను మెసర్సు వి. వి. ఆసోసియేట్సును తమ సంఘం దారులుగా నియమించినట్లుగా తెలుస్తున్నది. మేనేజింగు కమిటీ పిటీలో 40 పనులను మాత్రమే ఆమోదించినట్లు తెలియచేయడం జరిగింది.

(3) ప్రజాపనుల శాఖ (రోడ్లు, భవనాలు) ఆమోదించిన రేట్లతో పోల్చి చూచినట్లయితే అంచనాల రేట్లు చాల ఎక్కువగా వున్నారని విచారణాధికారి తెలియజేశారు.

( " వి. వి. అపోసియేట్స్ వారికి రూ. 72,230–00 ల మేరకు ఎక్కువగా చెల్లింపులు చేయడం జరిగిందని విచారణాధికారి నివేదించారు. దీనిని తిరిగి వసూలు చేయాల్సి ఉంది.

(5) పనులను నిర్వహించడానికి, తగిన సాంకేతిక అభ్యర్థులను నియమించకుండా రోడ్లువేయడం, మంచినీటి సదుపాయాలు కల్పించడం, దుకాణాల సముదాయం నిర్మించడం మొదలైనటువంటి భూమి అభివృద్ధి పనులను సంఘం చేపట్టిందని తెలియచేయడం జరిగింది. అంతేకాకుండా సవివరమైన పనివారీ అంచనాలు తయారు చేయకుండా, పనులు నిర్వహించినట్లు తెలియచేసే కొంతలు పుస్తకాలు, మస్టర్ రోల్స్ వంటి రికార్డులు లేకుండా, పనులను అమలు చేయడం జరిగిందని కూడా తెలియచేయడం జరిగింది.

(6) అందువల్ల, సంఘం అమలుచేసిన పనితాలూకు వాస్తవ ఖర్చును తనిఖీ చేయడానికి రికార్డు ఏదీ లేదు.

(7) సంఘం చేసిన ప్లాట్ల కేటాయింపుకు సంబంధించి విచారణాధికారి వ్యక్తపరచిన ప్రధాన అభిప్రాయాలు ఇలా ఉన్నాయి:–

(ఎ) ముఖ్యంగా సంఘం మాజీ అధ్యక్షుడు, కార్యదర్శి, మాజీ మేనేజింగు కమిటీ, సభ్యులు కాని వారికి 161 ప్లాట్లను కేటాయింపు రిజిష్టరు చేయించారు. ఈ పనులను, కార్యనిర్వాహక సభ్యులు, వ్యాపార దృక్పథంతో ధనార్జన పరులై స్వార్థపూరిత ఉద్దేశంతో భూమి కేటాయింపును సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను అతిక్రమించి చేశారని విచారణాధికారి తెలియజేశారు. సంఘంలోని కొంత మంది పదోగ్యులతో యాజమాన్యం కుమ్మక్కై, కేటాయింపుదారుల దొంగ సంతకాలను చేసి ఒకపారి కేటాయించిన ప్లాట్లను కుట్రతోనూ, బలవంతంగాను ఇతరుల పేరిట రిజిష్టరు చేశారని కూడా విచారణాధికారి తెలియజేశారు. కొంత మంది సభ్యుల అమాయకత్వాన్ని, చదువురానితనాన్ని ఆసరాగా తీసుకొని వారికి తెలియకుండానే ప్లాట్లను ఇతరులకు బదిలీ చేయడానికి వీలుగా వారి నుండి ఖాళీ కాగితాలపైన, ఉత్తరాలపైన సంతకాలు కూడా తీసుకొన్నారు.

(బి) ఇది వరకే స్వంత ఇల్లు/ప్లాట్లు వున్న సభ్యులు కొంతమంది తమకు గాని, తమ భార్యలకు గాని, తమ మైనరు పిల్లలకు గాని, ఎలాంటి ఇల్లు/ప్లాట్లు లేవని తెలియచేస్తూ తప్పుడు ధ్రువ పత్రాలను సమర్పించినట్లు విచారణాధికారి తెలియజేశారు. అటువంటి తప్పుడు ధ్రువ పత్రాల ఆధారంగా సంఘం వారికి ప్లాట్లు కేటాయించింది.

(సి) సరైన ఓచర్లు, రికార్డులు నిర్వహించకుండా లైసెన్సింగ్ సంబంధమల్లం పించి, మాజీ అధ్యక్షుడు, మాజీ కార్యదర్శి రవాణాభత్యం, కరువు భత్యం, వివిధ ఖర్చులు, రవాణా చార్జీలు, అభివృద్ధి ఖర్చులు మొదలగు

(ఏ) రిజిస్టరు అయిన బైలాలోని 42 వ బైలాలో నిర్దేశించిన విధానాన్ని పాటించకుండా సంఘం, ప్లాట్లను కేటాయించిందనీ, ఫలితంగా, అనేక తీవ్రమయిన అక్రమాలు జరిగినట్లు గుర్తించి, నమ్మకద్రోహం అనే నేరానికి పాల్పడిందని విచారణ అధికారి అభిప్రాయపడుతూ, నేరస్థుల పై కేసులు పెట్టడానికి వీలుగా ప్లాట్ల కేటాయింపు, వాటి బదలాయింపుల విషయంలోను సంఘం నిధులను దుర్వినియోగ పరచిన విషయంలోను, సి. బి. ఐ. ఎ. డి., దర్యాప్తు చేయించవలసినదిగా విచారణ అధికారి అంతిమంగా అభిప్రాయపడ్డారు.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:— అధ్యక్షా, 1980 వ సంవత్సరములో అప్పటున్న చెన్నారెడ్డి గారి ప్రభుత్వం వంద ఎకరాల భూమిని డుండుల్ ఏస్. కోఆపరేటివ్ సొసైటీకి ఎలాటిమెంటు చేయడం జరిగింది. అప్పుడే ఎనిమిదిన్నర లక్షల రూపాయలు యీ సొసైటీ నుండి ప్రభుత్వానికి కట్టడం జరిగింది. తరువాత 28 లక్షల రూపాయలు డెవలప్‌మెంటు కొరకు యిచ్చారు, 10 లక్షలు వాటర్ వర్క్సుకు యిచ్చారు. ఒక లక్ష రూపాయలు ఎలక్ట్రిసిటీకి యిచ్చారు. అవి యిచ్చిన తరువాత రీసెంట్లీ 1988 లో రెండు లక్షలు రోడ్స్ వేయడానికి యివ్వడం జరిగింది మునిసిపల్ కార్పొరేషన్‌కు. వీటన్నిటి ప్లాట్సు ఎలాట్‌మెంటు జరిగింది. అప్పటి మునిసిపల్ మంత్రి నరోత్తమ్ పుల్లారెడ్డి గారి సమక్షంలో లాటరీ ద్వారా అన్ని ప్లాట్స్ ఎలాట్‌మెంటు చేయడం అయింది. అంతవరకు ఎవరికీ ఎక్కడ ప్లాట్సు వున్నవనే విషయం తెలియదు. లాటరీలో వచ్చిన నెంబర్సు తీసుకొని వెళ్లి చూశారు. ఇవాళ సొసైటీ పంక్షన్ గాకుండా యీ ప్రభుత్వం ఒక విధంగా ఎంక్వయిరీ అని పెట్టి—దాని మీద ఎవరో కంప్లయింటు చేశారని ఎంక్వయిరీ పెట్టి—పంప్లీటుగా జనరల్ ప్లాటు హోల్డర్స్‌కు కూడా పర్మిషను లేకుండా చేస్తున్నారు. కొంతమంది ఎక్స్ ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. ఎలు యిండ్లు కట్టుకున్నారు. వాటి మీదా వారికి కట్టుకోడానికి పర్మిషను యివ్వడం లేదు. తరువాత అది కోర్టుకు పోయిందనే నెపంతో పంప్లీటుగా పెండింగ్‌లో పెట్టారు. రెండు పార్టీ డివరల్ దాడి అయింది ఎం. ఎల్ ఏస్.బి—ఎక్స్ ఎం ఎల్ ఏదీ. దాని విషయములో మేము ముఖ్యమంత్రిగారికి కూడా ఒక మెమోరాండం యిచ్చాము—రీసెంట్లీ—ముఖ్యమంత్రిగారు చెప్పారు—గాడిదని గుర్రాన్ని ఒకే దగ్గిర ఎట్లా పెట్టారయ్యా, జనరల్ ప్లాట్ హోల్డర్సుకు ఎందుకు యివ్వలేదు వెంటనే జనరల్ ప్లాటు హోల్డర్సుకు రిలీజ్ చేయమని ముఖ్యమంత్రి గారు మా సమక్షములో వారి పి. ఎ. గారికి, వారికి, ఆదేశాలు యివ్వడం జరిగింది. అయినప్పటికి యీ రోజ వరకు ప్లాట్సు ఎవరికీ కూడా రిలీజ్ చేయ లేదు. 1980 నుండి యిప్పటి వరకు అంటే 1989 సంవత్సరము వరకు చూస్తే ఎంత కాస్ట్ పెరిగి పోయింది? ల్యాండ్ కాస్ట్ పెరిగిపోవడమే గాకుండా స్టీల్, సిమెంటు మిగతా అన్ని మెటీరియల్స్ కాస్ట్ పెరిగి పోయింది. ఇవాళ యిల్లు కట్టుకోవాలంటే అప్పటికి యిప్పటికి తేడాలను దయల్ అయిపోయింది. యిబ్బందికి గురి అవుతున్నారు. కాబట్టి యిప్పటికైనా దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. వారిని యిదివరకే ఎ సెప్ అయినాము. ఎవరో తే మానం పోరో వారిని మా

ఎ. 9—50

ప్రైడ్ చేస్తే వారిమీద కూడా యాక్షను తీసుకోండి. మా మీద యాక్షను తీసుకోకూడదని చెప్పి కేసులం వారే కోర్టుకుపోయి స్టే తెచ్చుకున్నారు. కనుక దయచేసి ప్రభుత్వం జెన్యుయిన్ ప్లాట్ హోల్డర్సుకు వెంటనే రిలీజుచేసి వారు ఇళ్లు కట్టుకొనడానికి పర్మిషను ఇప్పించి వారికి ప్రభుత్వం నుంచి–డిపార్టుమెంటునుంచి లోన్సు ఇప్పించి సహాయం చేయాలని కోరుతున్నాను. అప్పుడు మేము బెటర్‌మెంటు చార్జెస్ కూడా కట్టాము. అప్పుడు ఈ సొసైటీ తరపునుంచి బెటర్‌మెంటు చార్జెస్ క్రింద 28 లక్షల రూపాయలు కట్టడం జరిగింది. ఈ వేళ తిరిగి బెటర్‌మెంటు చార్జెస్ కట్టాలని అంటే మేము కట్టలేము. ఇల్లు కట్టుకోలేని పరిస్థితులలో మళ్ళీ బెటర్‌మెంటు చార్జెస్ కట్టాలని అంటే మేము వ్యాపారం చేసేవారం కాదు. ఈ విధంగా డబ్బులు అడిగితే మేము కట్టుకోలేము. ఇది వరకు బెటర్‌మెంటు చార్జెస్ కట్టాము కనుక ఇప్పుడు మరల బెటర్‌మెంటు చార్జెస్ లేకుండా అది రిలీజు చేసి కన్వర్షన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:– అధ్యక్షా, ఈ వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌసింగు సొసైటీ విషయంలో ప్రభుత్వం ఆలోచన పిద్దాంతపరంగా, న్యాయపరంగా సాగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ సొసైటీ విషయంలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. దాని రిపోర్టు పెద్ద వాల్యూం వచ్చింది. అది మీ టేబుల్ మీద ఇప్పుడే పెట్టబోతున్నాను. ఈ కుంభకోణంలో పెద్ద పెద్ద వారంతా ఉన్నారు, పేర్లు అక్కర లేదు. దాని విషయంలో కట్టుదిట్టంగా అమలు చేయడానికి మనందరియొక్క ఆదర్శం అవసరం. ప్రభుత్వపరంగా తీసుకున్నటువంటి ఈ సౌకర్యాలను దుర్వినియోగం చేసారు. పేద ప్రజల ఇళ్లకొర్కి కేసులం ఈవాడు రాజకీయపరంగా ఆ సొసైటీ నిర్వహించడం జరిగింది. దీని విషయంలో సరైనటువంటి, సమగ్రమైనటువంటి రిపోర్టు వచ్చిందని తమకు మనవి చేసాను. అది మీ టేబులు మీద పెట్టిస్తాను. దీని విషయంలో ఒక జడ్జిగారిని అప్పాయింటుచేయించి పూర్తిగా జుడిషియల్ ఎంక్వయిరీ క్రింద ఎవరికి ఏవిధమైనటువంటి న్యాయం జరిపించాలో అది పూర్తిగా జరిపిస్తానని తమద్వారా గౌరవ సభ్యులకు ఎంతసయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (నుజాతనగర్):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన వివరణలతో ఏకీభవిస్తూ కొన్ని జరిగినటువంటి కుంభకోణాల గురించి చెప్పదలచుకున్నాను. ఈ సొసైటీకి నేను పౌండరు సభ్యుడిగా చాలకాలం నుంచి ఉన్నాను. నాతో ఉన్నటువంటి సభ్యులు కొంతమంది ఏదోరకంగా బెనిఫిట్ పొందారు కాని మాలాంటివారికి సమయానికి డబ్బు లేనటువంటివారికి ఆ స్కీములో కొంత అన్యాయం జరిగింది. ఆ తరువాత మంత్రిగారు చెప్పినట్లుగా కమిటీని వేసారు, విచారణ జరిగింది. విచారణలో వ్యాయం జరుగుతుందని మేము కూడా ఆలోచించాము. ముఖ్యమంత్రిగారు విచారణ రిపోర్టు అధ్యక్షులవారి దగ్గర పెడతామని అన్నారు, చూసు కుంటాము. కాని చూసుకున్నంతమాత్రాన సమస్య పరిష్కారం కాదు. దీనిమీద గవర్నమెంటు ప్రాంప్ట్‌గా ఉండాలని మా కోరిక. విచారణలో మమ్మల్ని పిలిపించారు, మేము పోయాము. పోయిన తరువాత మీకు 164 వ ప్లాట్ ఉంది, దానివి ఎవరూ మ్యూటీక్ చేయుచేదని అన్నారు. ఆ విధంగా కుస్ సామి గారి రిపోర్టులో ఉంటే పరువా

లేదు, నేను చూడలేదనుకోండి. అంతకుముందు డబ్బు కట్టమని అన్నారు, డబ్బు లేక నేను తాత్సారం చేసాను. నేను ఇన్‌సిస్ట్ చేయడం లేదు కాని ఇందులో జరిగినటు వంటి కుంభకోణాలను బైటకు తీసుకొని రావలి. నాకు రాలేదనే సమస్య కాదు. నోరు లేదు, ఎవరికీ చెప్పుకోలేదు. ఇస్తామని అన్నారు, 164వ ప్లాట్ ఉందని అన్నారు. ఆ ప్లాట్ దగ్గరకుపోతే ఎవరో ఇల్లీగల్‌గా ఆక్రమించుకొని ఉన్నారు. ఇల్లు కూడా కట్టలేదు. ఆ రిపోర్టులో సరైన విచారణ జరిగి ఉంటే పరవాలేదు కాని ఆ విచారణలో కూడా కొంత మాల్‌ప్రాక్టీస్ జరిగింది. ఆలాగ జరిగి ఉంటే శ్రీ ఎన్. టి. రామారావు గారు చెప్పలేరు, మేమూ చెప్పలేము. దొంగనోట్లో వేలు పెడితే కొరికినట్లుగా ఉంది. ఆ 164వ ప్లాట్ దగ్గరకుపోతే ఎవరో ఉన్నారు, ఫిజికల్‌గా మేము వారిని తోసివేయలేము. గవర్నమెంటు ఏదో డిపెండ్ కావలసిందే. గవర్నమెంటు న్యాయాన్యాయాలను విచారించవలసిందేనని మనవి చేస్తున్నాను. శ్రీ నరసింహారెడ్డిగారు చెప్పింది అక్షరాల నిజం. నోరు లేనటువంటి వారికి అన్యాయం జరిగింది. ఇస్తామన్న వారికి ఆ భూమి మీద ఎవరో ఉన్నారు. మా సభ్యుల పేర్లతో కొంతమంది బినామీగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం జరిగింది. ఇక్కడున్నటువంటి స్టాఫ్ కూడా దీనిలో కుంభకోణం చేసిందని చెబుతున్నాను. ఆ స్టాఫ్‌ను మాతో కలిపారు. ఒక్కొక్కరు 4 ప్లాట్స్ తీసుకున్నారు. మా నోళ్లు కొట్టి అసలు వీరు తీసుకోవడం ఏమిటి? శాసన సభ్యులు అంటే అసాయకులా? ఒక్కొక్కరు 10 ప్లాట్లు తీసుకుంటే—వాళ్లు అంత మొనగాళ్లా? మేము చిన్న వాళ్లం. చిన్నవాళ్ల నెత్తిన పెద్దవాడు కొడితే, పెద్దవాడి నెత్తిమీద పెరునూళ్ల కొట్టినట్లుగా ఉంది. అసలు వీరందరూ తలా 5, 10 ప్లాట్లు తీసుకొని అసలు ఉన్నవాడినే కాలగర్భంలో కలిపే విధానం ఇది. ఈ వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో జరిగినటువంటి అన్యాయాలను బహిర్గతం చేయాలి. ఆ రిపోర్టుపైన పాలోఅప్ యాక్షను ఉండాలి. ఉండి దానిని ఎవరైతే ఇల్లీగల్‌గా ఆక్రమించి ఉన్నారో వారిని వెంటనే వెకేట్ చేయించాలి. దానికోసం గవర్నమెంటు పూనుకోవాలి. అప్పుడే మీ విచారణ కమిటీకి న్యాయం జరుగుతుంది. పొస్తవంగా ఎవరైతే అన్యాక్రాంతానికి గురైనారో వారికి న్యాయం చేకూర్చండి. శాసన సభ్యులలో ఉన్నవాడికి ఇవ్వటోకండి, సర్వేచేయించి, లెక్కచేయించి, వాడి స్థితిగతులు చూడండి—ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా. దీనిని ఆ విధంగా పరిష్కారంచేస్తే ప్రభుత్వానికి క్రెడిట్ ఉంటుంది. వేసినటువంటి కమిటి సార్థకం అవుతుంది, రిపోర్టు సార్థకం అవుతుంది. వెంటనే దాని పైన పాలోఅప్ యాక్షను కావాలి. దానిపైన గవర్నమెంటు ఏమోతుందో తెల్సి చెప్పడం మంచిదని మనవి చేస్తున్నాను.

ఉ. 10-0

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఇదివరకే మనవి చేశాను తమ టేబుల్ మీద పెట్టడం, అంటే—వారందరూ వివరాలు తెలుసుకోవచ్చు అక్కడ. వ్యాయవరంగా గానీ, ధర్మబద్ధంగా గాని దీని విషయంలో అమలు చేయడం జరుగుతుంది. తుచ తప్పకుండా అని మనవిచేశాను. ఎంతో కష్టం మీద ఆ కమీషన్ నిర్వహించడం—ఎంతో మంది పెద్దలు అందరూ కూడా మీ ప్రాణాలు తీస్తాం, అది తీస్తాం అని ఎనానిమస్ లెటర్స్ ఆ కమిషన్‌కు వ్రాయడం దినదినం ఆయన మృత్యు ముఖంలో ఎక్స్‌పోజ్ చేయడం ఎంతో ఉదాత్తంగా ఆయన నాకు రిపోర్టు సమర్పించారు మీ

టేబుల్ మీద పెట్టిస్తున్నాను కాబట్టి గౌరవనీయ సభ్యులందరూ దానిని పరిశీలించవచ్చు. ఒక న్యాయాధిపతిని దీనిని అమలు చేసే విధానంలో వేస్తానని మనవి చేశాను. మీకు ఏమన్నా అనుమానాలు ఉంటే రిపోర్టులు ఇవ్వవచ్చు. ఏమి అనుమానించ వలసిన అవసరం లేదు. వెంటనే అమలు చేసే బాధ్యత స్వీకరిస్తున్నాను ప్రభుత్వపరంగా అని వారికి వినయంగా తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :— ఎవరు ఎవరిని చంపుతారో, ఎవరికి ఎంత బాహు బలం ఉంది, ఎవరికి ఎంత శక్తి సామర్థ్యాలు ఉన్నాయి అనే విషయం తరువాత గానీ ముందు ఇల్లిగల్ ఎన్‌క్రోచర్స్ ఎవరైతే వున్నారో వారిని తొలగించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి—ప్రభుత్వం పని అది.

శ్రీ ఎన్. టి. రామారావు :— దీని విషయంలో పూర్తిగా వివరాలు నాలుగు వాల్యూమ్స్‌లో, ఉంది—ఒక సమ్మరి తమ టేబుల్ మీద ఇప్పుడే పెట్టిస్తాను—అమలు విషయంలో ఎవరికి అనుమానాలు అవసరం లేదు. ఎవరైతే ప్రభుత్వం తలపెట్టిన విధానాన్ని కేవలం స్వార్థంతో దురుపయోగం చేశారో వారిని బయటపెట్టించే బాధ్యత పూర్తిగా ఎవరైతే దురదృష్టకరమైన విధానాన్ని ప్రజాస్వామ్యంలో ఈ విధంగా ప్రజలను వష్టపెట్టారో వారందరి మీద న్యాయసంబంధంగా చర్య తసుకోవటం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ ఫోర్ వాల్యూమ్స్ కూడా ఇప్పుడే తమ దగ్గరకు పంపిస్తున్నాను.

(నాలుగు వాల్యూమ్స్‌ను స్పీకర్‌గారి దగ్గరకు పంపించారు)

శ్రీ నాకుని నరసింహారెడ్డి :— ముఖ్యమంత్రి గారు, వారే చెప్పారు మేము మెమోరాండం ఇవ్వడానికి వెళ్లినప్పుడు—గాడిదను గుర్రాన్ని ఒక బగ్గర ఎట్లా పెట్టారు అని, జినైన్ ప్లాట్ హోల్డర్స్‌కు వెంటనే రిలీజు చేయమని, మా సమక్షంలో మేము డెలిగేషన్ వెళ్తే చెప్పారు. ఈరోజు వరకు అక్కడ ఏక్షను జరగడం లేదు. దీని వెనక చాలా పెద్ద చేతులు ఉన్నాయి—ముఖ్యమంత్రిగారు ఏమో అనుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారు న్యాయంగా ఆలోచిస్తే జినైన్ ప్లాట్ హోల్డర్స్‌కు ఎందుకు ఇవ్వరు? నిన్ననే మంత్రిగారు చెప్పారు—400 ప్లాట్స్ జిలైన్‌వి ఉన్నాయని, 100—180 ప్లాట్లు బోగస్ ఉన్నాయని. వాటి మీద చర్య తీసుకోండి—జడ్జిని ఎవరిని అయినా పెట్టండి—ఫ్రాడ్ చేసిన వారి మీద ఏక్షను తీసుకోండి—ఏ కమిటీ సభ్యులు అన్యాయం చేశారో వారిపై చర్య తీసుకోండి. మేము ఏం పాపం చేశాం? —మా పరిస్థితి ఈ పదేళ్ల నుంచి ఎవరూ పట్టించుకోవడం లేదు. మేము డబ్బులు కట్టాము—నేను 9 వేల రూపాయలు ఎక్స్‌ట్రా కూడా కట్టాము. అవలు చెన్నారెడ్డి గారు హడ్కో స్కీము ద్వారా ఓన్ యువర్ హవుస్ క్రింద ఇళ్లు కడ్తామన్నారు—మా దురదృష్టమో, ఆయనదురదృష్టమో ఆయన వెళ్లిపోయాడు. ఆ స్కీము డివర్ చేసేసి ఎవరికి వారికి ప్లాట్స్ రిజిస్ట్రర్ చేసి ఇస్తామన్నారు. మాకు రిజిస్ట్రేషన్ అయిపోయింది — ల్యాటి ద్వారా ప్లాట్స్ ఎలాట్‌మెంట్ అయిపోయింది. అయ్యాక ఇవన్నీ — కుంభకోణాలు అన్నీ వచ్చాయని చెప్పారు కుంభకోణాలను మేము సమర్థించడం లేదు. వారి పైన ఏక్షను తీసుకోండి. — కటినాతికటినమైన చర్య తీసుకోండి. కానీ ఎవరికి న్యాయంగా ఎలాట్‌మెంట్స్ అయ్యాయో వారికి వెంటనే

రిలీజు చేయండి – ఇళ్లు కట్టుకోనివ్వండి. ఎవరైతే ఫ్రాడ్ చేశారో వారి మీద జడ్జిని వేయండి – న్యాయ విచారణ చేయండి – మాకు అభ్యంతరం లేదు. డెవలప్‌మెంట్ చార్జెస్ గురించి 28 వేల రూపాయలు కట్టాము – మళ్లీ ఇప్పుడు కట్టాలంటే ఎక్కడ నుంచి కడతాను? న్యాయం కాదుకదా? వాటర్ వర్క్స్‌కు 10 లక్షల రూపాయలు కట్టారు, ఎలక్ట్రిసిటీ బోర్డుకు లక్ష రూపాయలు కట్టారు సొసైటీ నుంచి ఎనిమిదిన్నర లక్షల రూపాయలు ప్రభుత్వానికి కట్టాము. రిజిస్ట్రేషను అయిపోయింది – అయిపోయాక ప్రభుత్వం కావాలని ఇన్ని ప్లాట్లు ఆపడం ముఖ్య మంత్రిగారికి న్యాయం కాదు. వారు ఇచ్చిన ప్రామిస్ ప్రకారంగా జినైన్ ప్లాట్ హోల్డర్సుకు ఎప్పుడు రిలీజు చేస్తారు? కోర్టు ఉందంటే బోగస్ వారి కొరకు– జినైన్ వారికి కోర్టు అడ్డం రాదు – కనుక జినైన్ వారికి ఎప్పుడు రిలీజు చేస్తారు? ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :— వరసింహారెడ్డిగారు రెండు విషయాలు చెప్పారు– ప్లాట్స్ రిలీజు చేసే విషయంలో ఇప్పుడే చెప్పాను – సమగ్రమైన రిపోర్టు తమ టేబుల్ మీద పెట్టించాను. వెంటనే దీని విషయంలో ఎవరైతే జినైన్ ఉన్నారో వారందరికి వెంటనే ప్లాట్స్ రిలీజు చేయడం జరుగుతుంది. కమిషన్ ఉండగా ప్రభుత్వం చొరవ తీసుకుని కొంతమందికి రిలీజు చేయడం, కొంతమందికి రిలీజు చేయకపోవడం అనేది బాగుండదు. అందరికీ సరైన న్యాయం జరగాలి కాబట్టి ఎవరైతే నిర్దిష్టమైన పద్ధతిలో ఉన్నారో వారందరికి ప్లాట్స్ వెంటనే రిలీజు చేయడం జరుగుతుంది. రెండవ విషయంలో రాయితి అన్నారు—రిజిస్ట్రేషను, విషయంలో ఈనాడు ధరకు రిజిస్ట్రేషను చేయాలంటే వీలులేదు. ఎందుకంటే కోఆపరేటివ్ బాడీ కట్టిన డబ్బెంతో నిర్దిష్టంగా ఉన్నప్పుడు ఈనాడు మార్కెట్ ధరనుబట్టి రిజిస్ట్రేషను చేయమనడం బాగుండదు. ఏ ధరకైతె వారు కొన్నారో ఆ ధరకె తప్పకుండా రిజిస్ట్రేషను జరగాలి. కేవలం ఒక తేదీ మనస్సులో పెట్టుకొని, ఆ తేదీ గడువు ధాటింది కాబట్టి, ఈనాడు మార్కెటు ధరనుబట్టి రిజిస్ట్రేషను చేసుకోండి అనడం మాత్రం సబబుగా లేదని చెప్పడం జరిగింది. ఇది కూడా గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. డెవలప్‌మెంట్ చార్జెస్ విషయంలో ఇదేమో ప్రభుత్వానికి వచ్చేదికాదు పెళ్ళేదికాదు. వారికి ఏమి సంక్రమించాలో – వాటర్ సప్లయ్ కానివ్వండి, పవర్, డ్రయినేజి ఏంత అవుతుందో వారు కంట్రిబూట్ చేసుకొనేది గాని ప్రభుత్వం లాభం సంపాదించుకునేది కాదు కనక దాని విషయంలో సభ్యులకు తెలియజేస్తున్నాను. It is a cooperative society. Let them go into the matter and then let them know what is needed for its real development. అంతకు మించి మనవి చేసేది లేదు. జినైన్ ప్లాట్ హూల్డర్సుకు ఆ ప్లాట్సు వారికి వెంటనే రిలీజు చేయాలి – వారికి కట్టుకోవడానికి సౌకర్యం కలిగించాలి అని తెలియజేయ బడుతుందని వినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిపెచ్. విరల్ రెడ్డి :— నాకు ప్లాట్ ఎలాట్ చేశారు. .....

మిష్టర్ స్పీకర్ :— వాల్యూమ్స్ ఉన్నాయి – ఇది స్టడీ చేయండి – దీనివల్ల పర్దర్ సమాచారం వస్తుంది. అప్పుడు – you can put questions సోర్సు ఉన్నాయి కదా – పరిశీలించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రెడ్డి :— మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నది — ఒరిజినల్‌గా ఎమ్మెల్యేలకు ఇతరులకు కేటాయించిన లిస్టును సభా సమక్షంలో పెట్టవలసిన అవసరం ఉంది. ఎవరికైతే ప్లాట్స్ ఎలాట్ చేశారో — డబ్బు కట్టారో — నేనూ డబ్బు కట్టాను — కట్టిన తరువాత ప్లాట్ లేదంటే డబ్బు వాపస్ తీసుకున్నాను — ఇటువంటి వారు కూడా చాలామంది ఉన్నారు — కాబట్టి ఒరిజినల్ లిస్టు ప్లాట్స్ ఎలాట్ చేసింది సభా సమక్షంలో పెట్టిన తరువాత ఒరిజినల్ లిస్టు ప్రకారం ఎవరికైనా ప్లాట్స్ దొరకకపోతే వారికి వెంటనే ఆ ప్లాట్స్ ఏలాట్ చేసేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

మిస్టర్ స్పీకర్ :— మీరు రిపోర్టు చూడక ముందే అడిగితే ఎలా? దానిలో ఎన్నో విషయాలు ఉన్నాయి.....

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రెడ్డి :— నివేదిక అమలుచేసేది ప్రభుత్వం.....

మిస్టర్ స్పీకర్ :— కాబట్టి నివేదిక చూడండి — చూసి అడగండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రెడ్డి :— ఒరిజినల్‌గా ప్లాట్స్ ఎవరికి ఎలాట్ చేశారో ఆ లిస్టు కూడా లేదు. నివేదిక సారాంశంలో వారు స్పష్టంగా చెప్పారు — ఏవిధంగా వాటిని ఎట్లా చేశారు — బలవంతంగా రిజిస్ట్రేషను చేశారు. కుతంత్రం చేశారు అని — ఇవన్ని నివేదికలో ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: నివేదిక చూసిన తరువాత మీకు ఏమన్నా అనుమానాలు ఉంటే అడగండి — ఇప్పుడు కాలయాపన తప్పితే ఏమీలేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి:— ఇది ముఖ్యమైన ప్రశ్న—నాలుగు వాల్యూమ్స్ పెట్టారు — కనుక మీరు చెప్పినట్లు పోస్టుపోన్ చేయడం బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— వాల్యూమ్స్ చూడండి— సమగ్రంగా ఉన్నాయి... .....

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి: అంతవరకు పోస్ట్‌పోన్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్, దానిలో లేని కొత్త విషయం — రిపోర్టు ఇచ్చారు— అది చూసిన తరువాత సప్లిమెంటరీస్ అవసరం అయితే వేస్తారు — ఇప్పుడు మిగతా ఎమ్మెల్యేలకు కూడా ఇళ్ల స్థలాలు చూపుతామని, ఇళ్లు కట్టిస్తామని చెప్పారు— వాటి విషయం ఆలోచన ఉందా?

శ్రీ ఎన్ టి రామారావు: గతంలో తీసుకున్న గోతులు పూడ్చుకుందాం — ప్రస్తుత సంగతి తరువాత ఆలోచిద్దాం.

Mr. Speaker :—I am Postponing this Question.

ఉ. 10–10 శ్రీ కె. ప్రభాకరరావు :—400 మంది ఏ గొడవలు లేనటువంటి జస్టియన్ కేసెస్‌కు సంబంధించినవి, వెంటనే రిలీజ్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు దీని మీద జడ్జిని ఎప్పాయింట్ చేస్తామన్నారు. అందులో వీటిని వెంటనే రిలీజ్ చేసే దానికి టరమ్స్ అండ్ రిఫెరెన్సులో ఇంక్లూడ్ చేస్తారా?

Mr. Speaker :—The Chief Minister has already said. Genuine plots would be released, and those cases which are suspect and

malafide would be enquired into. మాలిఫైడ్–చేతులు మారిన కేసులు యిందులో చేర్చరు.....

శ్రీ కె. ప్రభాకరరావు :—ఒన్లీ జన్యూయన్ కేసెస్ గురించి అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : జూబ్లీ హిల్స్ సొసైటీలోను, వెంకటేశ్వర సొసైటీ లోను యం.ఎల్.ఏస్ ప్లాట్లు ఎలాట్ చేసినారు. దరఖాస్తులు కొంతమంది దీని గురించి పెట్టినారు. నేను దరఖాస్తు ఏమీ పెట్టలేదు. ఆ యం.యల్.ఏ. ల వారి కుటుంబ సభ్యులను హైదరాబాదులో యిళ్ళులేని వారిని ఈ మధ్యన ఆప్షను అడిగారు. నేను దరఖాస్తు పెట్టలేదు కాబట్టి నేనెచ్చగా కొన్ని మాటింగులు ఎటెండు అయ్యాను. మీరు నాలుగు ఏండ్లు అయినా ఈ నేరము చేసిన వారి మీద ఎందుకు మీరు కేసులు పెట్టరు ? జన్యూయన్ కేసులు విషయంలో రిలీజ్ చేస్తామని చెప్పారు. బాగానే ఉంది. పైమ్ బౌండు పెట్టండి. నేరము చేసిన వారిని కఠినముగా శిక్షించండి. యింకా యం.యల్.ఏస్ కు యిళ్ళు యివ్వడను విషయంలో మెటరీయలైజ్ కాలేదు. కమిటీ స్థాపించారు. యిక్కడే ముఖ్యమంత్రిగారు ఉన్నారు కాబట్టి మరల వారు దొరుకుతారో లేదో తెలియదు కాబట్టి దీనికి వెంటనే సరియైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యస్.టి. రామారావు :—గౌరవనీయులైన రామచంద్రారెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ విషయంలో యిప్పుడే జడ్జిగారిని ఏర్పాటు చేస్తాను అని చెప్పారు. దీనికి మూడు నెలల కాలపరిమితి విధించి దీని మీద చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. యిళ్ళు సంగతి చెప్పారు. మా ప్రభుత్వం యొక్క సిద్ధాంతం వేరు. ప్రజాస్వామ్య విధానం—ఆలోచించినప్పుడు కొన్ని రకాలుగా ఆలోచించాము. నేను నిర్ణయం చేసుకోలేదు. హౌసింగు బోర్డు కోటాలో శాసనసభ్యులకు రెండు ఎర్పాటు కోటా ఉంది. దానిని ఉపయోగించుకోడానికి అభ్యంతరము ఉండవలసిన అవసరంలేదు. దాని మించి ఆలోచించినప్పుడు ప్రభుత్వము ఆలోచిస్తుంది. ఉన్న సౌకర్యాలు పొందవచ్చును. దీనిని కూడా—టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో యిచ్చి మూడు నెలల లోపల చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి : వెంకటేశ్వర హౌసింగు సొసైటీలో 600 గజాలు చొప్పున యం.యల్.ఏ. లకు ఎలాట్ చేశారు. జూబ్లీ హౌసింగు సొసైటీకి 1400 ఎకరాలు యివ్వడం జరిగింది. యిందులో చాలా అవకతవకలు జరిగినవని నేను ముఖ్యమంత్రిగారికి పర్సనల్‌గా మెమోరాండము యివ్వడం జరిగింది. ఐ.ఏ.యస్. ఐ.పి.యస్. అధికారులకు, బిజినెస్‌మెన్‌కు 1500 గజాలు సొసైటీతో సంబంధము లేకుండా గజము 15 రూపాయలు చొప్పున యివ్వడం జరిగింది అక్కడున్న ప్రెసిడెంటుగారు. దీని విషయంలో ముఖ్యమంత్రిగారిని జుడిషియరీ ఎంక్వైరీ జరిపించమని కోరుతున్నాను.

శ్రీ యస్. టి. రామారావు : దీనికి యింకొక దానికి సంబంధించి లేదు. జూబ్లీ హౌసింగు సొసైటీ, లది వేరే సొసైటీ. దానిలో నిర్ణయాలు ఏమిటో..... It is only about Sri Venkateswara Housing Co-Operative Society The Report is being Placed.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి : అయితే దానికి సంబంధించే ఉంది .ప్లాట్లు యిచ్చినారు ముఖ్యమంత్రిగారికి సంబంధించినవి. .....

శ్రీ యన్. టి. రామారావు :—దీని విషయంలో నియమాలు వేరు, దాని విషయంలో నియమాలు వేరు. వెంకటేశ్వర సొసైటీ యం. యల్.ఏస్‌కు సంబంధించి వరని [illegible]ను. రిపోర్టు స్పీకరుగారి టేబుల్ మీద పెట్టాను. దాని విషయం అవసరం వచ్చినప్పుడు ఆలోచించడం జరుగుతుంది. దానికి దీనికి సంబంధము లేదని స్పష్టం చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—యం. యల్. ఏన్ గురించి ఈ సొసైటీని ఏర్పాటు చేసినప్పుడు—యిది వేరు—అది వేరు అంటే ఎట్లాగు ? దీని గురించి నేను మెమో రాండమ్ యివ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—జన్మయిన్ ప్లాట్ల విషయంలో రిలీజు చేస్తామని చెప్పారు.

శ్రీ నాయని నరసింహారెడ్డి :—గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు జన్మయిన్ ప్లాట్ల హోల్డర్స్ రిలీజు చేస్తామని మా దగ్గర 30 రూపాయలు చొప్పున కట్టించుకున్నారు. జర్నలిస్టులకు అయిదు రూపాయలకే యిచ్చారు. అందాక జనార్దన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఐ.ఎ.యస్, ఐ.పి.యస్. అధికారులకు గజము 15 రూపాయలకే యిచ్చినారు. వాళ్ళకు, వాళ్ళకు తక్కువకు యిచ్చి మా దగ్గర 30 రూపాయలు వసూలు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు చెప్పారు కదా అని కట్టాము. 25 లక్షల రూపాయలు డెవలప్‌మెంట్ చార్జెస్ కట్టినారు. ముఖ్యమంత్రిగారు దానితో సంబంధము లేదని చెప్పడం న్యాయం కాదు. వీటికి పర్మిషను యిచ్చి కన్‌స్ట్రక్షన్స్ గురించి లోన్సు సదుపాయాలు ఏర్పాటు చేయాలి. లోన్సు ఆటోమాటిక్‌గా ఏర్పాటు చేస్తారా ? తెలుగుదేశం ప్రభుత్వం ఐ.ఎ.యస్, ఐ.పి.యస్ అధికారులకు ప్లాట్లు యివ్వడం పూర్తిగా.....

శ్రీ యన్. టి. రామారావు :—జూబ్లీ హిల్సింగు సొసైటీలో జరుగుతున్నవని చెప్పడం—చెప్పడం కాదు, మాట్లాడడం కాదు—ఏమైనా ఉంటే వ్రాసి యివ్వండి. I will cancel immediately if any I.A.S. Officer has been shown any special consideration.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :—వ్రాత పూర్వకంగా యిదివరకు ముఖ్యమంత్రిగారికి మెమోరాండము యిచ్చినాను. అక్కడ ఎన్నో అన్యాయాలు జరుగుతున్నవి. కుంభకోణాలు జరుగుతున్నవి. 15 రూపాయలకే వారికి యివ్వడం జరిగినవి. లాండు గ్రాబర్స్‌కే యిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యములో జరుగుతున్నవి. జుడిషియల్ ఎంక్వైరీ జరిపించండి.

Mr. Speaker :—It is already answered. No more supplementaries.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :—ముఖ్యమంత్రిగారి బంధువులు ఉన్నట్లు తెలిపినది.

Sri. N.T. Rama Rao :—I am very sorry for what Mr. Janardhan Reddy has said. What he is mentioning has got no connection with the Question at hand.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—జుడిషియల్ ఎంక్వైరీ వేయమనండి. ఛాలెంజి. వాళ్ళకు సంబంధము ఉంది.....

శ్రీ సి. ఆనందరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు యిష్టము వచ్చినట్లు మాట్లాడడం— సమంజసం కాదు.....

మిస్టర్ స్పీకర్ :—అది వాస్తవం కాదు. 30 సంవత్సరాలు క్రిందట నిర్మాణం చేసినటువంటి సొసైటీలు సమయంలో అప్పట్లో ఈ తెలుగుదేశం పార్టీ లేదు. ఈ ముఖ్యమంత్రిగారు లేరు. ఏదైనా ఉంటే చెప్పండి. He will institute enquiry.

శ్రీ సి. జవార్డన్‌రెడ్డి :—ఎన్నో పార్లు యిచ్చాను. మీ దగ్గర యిచ్చి ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ :— .....యివ్వండి. ఎడ్మిట్ చేస్తాను.

ప్రశ్న వ్యవధి ప్రశ్న—వారీగూపు సమాధానములు ముగిసినవి.

## సభా కార్యక్రమము

శ్రీ పిపెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా,—ఉరయం తమరిని కలిసాను. దీని మీద ఎడ్జర్నమెంటు మోషను యిచ్చాను. కరీంనగరు జిల్లాలో అప్పుల భాధ భరించలేక ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. దాని గురించి మనం శాసనసభలో చర్చించడం జరిగింది. ఆ చర్చ జరిగిన తరువాత జిల్లాలో అధికార యంత్రాంగం స్పందించింది. సత్యనారాయణరెడ్డి గారు ఆత్మహత్య చేసుకున్నాక—యిక్కడ అసెంబ్లీలో దాని గురించి చర్చ జరిగిన తరువాత రుద్రారం మండలం కుక్కరకుంట సొసైటీ సభ్యులు రాజీనామా చేశారు. యిది జరిగిన వారము రోజుల లోపలే యింకొక ఆత్మహత్య జరిగింది. మానుకొండూరు మండలం గుంటూరు నుంచి వచ్చిన వారు వీరు—గుంటూరుపల్లి అనే గ్రామములో ఉంటున్నారు. అక్కడ ఉంటున్న విజేందర్ రెడ్డిగారు అప్పులు బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు కూడా కన్‌ఫర్మ్ చేశారు. కో ఆపరేటివ్ అధికారులు కరీంనగరు బ్యాంకుల నుంచి రెండు కోట్ల రూపాయలు బినామీ లోన్లు తీసుకున్నారు. రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రైతులకు ధైర్యము కలిగించేందుకు ఈ సభ ప్రొసీడింగ్సు ఆపి ఈ విషయం మీద చర్చను తీసుకోవాలని తమరిని కోరుతున్నాము. రాష్ట్రములో రైతుల గురించి మనం చర్చించినట్లయితే మన గురించి చర్చించారని ధైర్యము కలుగుతుంది. వారు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇండెంనిటీనెస్ ఏక్ట్ అని ఉంది. వారికి రిలీఫ్ యివ్వడానికి చర్యలు తీసుకోవడం లేదు. అయిదు యకరాలు లోపు ఉన్న వారికి లోన్సు ఉంటే అవి deemed to have been Paid అని చట్టము ఉంది. కాని ఆ చట్టము అమలులో లేదు. మంత్రిగారు వెంటనే ఆ విధముగా అమలు చేసేందుకు ఆదేశాలు యిప్పించాలని కోరుతున్నాను. రాష్ట్రములో యిటువంటి దినమైన సంఘటనలెన్నో జరుగుతున్నవి. దయచేసి చర్చకు అనుమతించండి.

Mr. Speaker:— We may take this up as 'calling Attention Motion, tomorrow, you may then speak on this. let us go to other business.

(ఇంటరప్షన్స్)

ఉ. 10-20

(శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి (రాయచోటి):— ఎక్స్ట్రా, ఎమొక ఆడ్జర్న్‌మెంట్ మోషన్ మునిసిపల్ ఎలెక్షన్స్ మీద ఇచ్చాము. అది ఏకారణం లేకుండా తోసివుచ్చారు. గత హైదరాబాదు, సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషన్స్‌కు జరిగిన ఎలెక్షన్స్‌లో చాలా అవకతవకలు జరిగినట్లు దానిపై ఫ్ మంత్రి గారు కృష్ణారావు కమిషన్ వేశారు. అక్కడ జరిగిన అ... నుంచి అన్యా... గురించి కమిషన్‌ను రిపోర్ట్‌లో క్లియర్‌గా వుంది. ఈ ఫ్ మంత్రి గారంటే ప్రజాస్వామ్యం పైన, ప్రజాస్వామ్య విలువలపైన ఎంతో నమ్మకం లేదు. వారి క్యాబినెట్ మంత్రులు చాలా అక్రమాలకు పాల్పడ్డారని చాలా క్లియర్‌గా వుంది. దాన్ని సభలో పెట్టించాలి. ఏ కారణం లేకుండా, వా ఆడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిసలో చేశారు. ఇంతకన్నా ముఖ్యమైనది మరొకటి వుందా అని ... గురవాన్నాయి? ఫ్ మంత్రి గారిపైన, వారి క్యాబినెట్ సహచరులపైన తీవ్రమైన ఆరోపణలున్నాయి. వాటిని ఈ సభ తెలుసుకోవలసిన అవసరం, అగత్యం వుంది. లేదా దాని మీద చర్చకయినా ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్:— దేర్ ఆర్ టు యూ స్పెక్ట్స్. (ఇంటరప్షన్స్)

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి —నేను అత్యవసర విషయం మీద కాలింగ్ అటెన్షన్ మోషన్ ఇచ్చాను. (ఇంటరప్షన్స్)

డా. ఎం. వి. మైసూరారెడ్డి: కృష్ణారావు కమిషన్ గురించి రూలు 77 క్రింద ఆడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. ఎప్పుడు ... అవకాశం యిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:—ఆడ్జర్న్‌మెంట్ ... అంటే, నిన్న, మొన్న. రీసెంట్‌గా జరిగిన పబ్లిక్ ఇంపార్టెన్స్ ... గనక ప్రభుత్వం ... ప్రకటన పెట్టిచర్యలు తీసుకోడానికి ఇదివరకే గైడ్‌లైన్స్ చెప్పడం జరిగింది ... లో ఇది కాకపోవడం కాబట్టి రిజెక్ట్ చేశాను.

There is a resolution. Today I am going to consider. Tomorrow you may know I will pass order tomorrow.

డా ఎం. వి. మైసూరారెడ్డి - పార్లమెంటులో జరిగిన ఢిల్లీ కమిషన్ మీద జరిగిన విషయంపై, వెంటనే మరుసటిరోజు ఇచ్చారు. వీరు 77 క్రింద నోటీసు యిచ్చి మూడు రోజులయింది.

Mr. Speker— Because you were not there, I will have to give my Ruling tomorrow. It is a long pending issue, no hurry. ఎప్పుడో జరిగిన దానికి ఫుడు నిద్రలేచి అడుగుతూ వుంటే, దానికి ఎంతో.....(ఇంటరప్షన్స్) That is why tomorrow I am going to pass orders.

Dr. M. V. Mysoora Reddy— You are allowing the treasury benches to speak during zero Hour. we also want to....

(Interruption)

మిస్టర్ స్పీకర్:— (ఇంటరప్షన్).....

-అది పబ్లిక్ ఇంపార్టెన్స్ వుంది. కాబట్టి....(ఇంటరప్షన్) జీరో అవర్ లేదని వీరు చెబుతున్నాము. క్లైం కీపర్ చేయాలి కాబట్టి విశ్వ ప్రయత్నం చేస్తున్నాము. thre is no zero Hour. I am not allowing. At the same time. I cannot physically stop I am requesting the Members to cooperate.

(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:-- అత్యంత కోట్ల రూపాయలు విలువచేసే భూమిని ఈ మధ్య కాలంలో, ఫిల్మ్‌నగర్ కో ఆపరేటివ్ హవుసింగ్ సొసైటీకి, వెంకటేశ్వర కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి మధ్యలో, అదేవిధంగా ఏదయితే మంత్రి వర్గం కోసము కడుతున్న క్వార్టర్సుకు ఎదురుగా వున్న భాగంలో గౌరవ శాసన సభ్యులు జనార్దన రెడ్డి గారి నాయకత్వంలో దాదాపు 200 ఎకరాల విలువైన భూమిని ఆక్రమించడం జరిగింది. ల్యాండ్ గ్రాబింగ్ ద్వారా వారు ఆక్రమించి, పాకలు వేస్తున్నారు. దానిమీద నేను కాలింగ్ అటెన్షన్ నోటీసు ఇచ్చాను. దాని మీద చర్చకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను. (ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్థన్ రెడ్డి:— జూబిలీ హిల్స్ ప్రాంతం, మరియు జంటనగరాలలో జరుగుచున్న కుంభకోణం, రోజు ఒకటి కొత్త తరహాలో ...(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:-- ఏ. జనార్దన రెడ్డి గారి నాయకత్వములో దోపిడి జరుగుచున్నది. దీన్ని అరికట్టవలసిన అవసరం వుంది. ఎవరయినా ఆధికారులు వెళ్లితే చంపుతామని బెదిరిస్తున్నారు. దీన్ని నిరోధించడం కోసము పోలీసు వ్యవస్థ వెళ్లినా బెదిరిస్తున్నారు. ల్యాండ్ గ్రాబింగ్‌లో కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుచున్నది. (ఇంటరప్షన్)

శ్రీ కె. ప్రభాకరరావు:— గౌరవ సభ్యులు ఇక్కడున్నప్పుడు బుచ్చయ్య చౌదరి గారు ఆరోపణ చేశారు. అటువంటప్పుడు పి. జనార్దన రెడ్డి గారికి వారు సమాధానము చెప్పుకొనేదానికి అవకాశం ఇవ్వాలి కదా? వారు ఫిజికల్‌గా ఇక్కడున్నారు. (ఇంటరప్షన్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— వారు (బుచ్చయ్య చౌదరి గారిని ఉద్దేశిస్తూ) తమరి అనుమతి పొందారా? మీ అనుమతి లేకుండా ఒక సభ్యునిపై ఆరోపణ చేయడం బాగుందా? (ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్దన్ రెడ్డి-- బుచ్చయ్య చౌదరి గారు మినిష్టర్ ఇండ్ల దగ్గర ల్యాండ్ గ్రాబింగ్ చేసినట్లు చెప్పడం జరిగింది. వాకు ఆశ్చర్యంగా వుంది. ఇంతకు ముందే వది నిమిషాల ముందే జూబిలీ హిల్స్ కో ఆపరేటివ్ హవుసింగ్ సొసైటీపైన ఎంక్వయిరీ కావలెనని ఆడిగినదానికి ఇపుడు ఆయన ముఖ్య మంత్రి గారి దగ్గరకు వచ్చి ఏదో మాట్లాడి పోయారు. ఏమి మాట్లాడారో తెలియదు. ముఖ్య మంత్రిగారు ఆయనతో ఏమి చెప్పారో తెలియదు. వేమ ల్యాండ్ గ్రాబింగ్ చేస్తున్నానని అన్నారు. నేను ఏ ఎంక్వయిరీకయినా సిద్ధంగా వున్నాను. ముఖ్య మంత్రి గారిని జూబిలీ హిల్స్ హవుసింగ్ కో ఆపరేటివ్ సొసైటీపై, ఇంకా ఎక్కడయినా బంజారాహిల్స్ హైదరాబాదు పిటీలో, నాచారం, గండిపేట, రామకృష్ణా స్టూడియో వీటన్నిటిపై ఎంక్వయిరీ పెట్టమనండి. నేను ఏ ఎంక్వయిరీకయినా సిద్ధంగా వున్నాను. (ఇంటరప్షన్) మగతనం వుంటే యాక్సెప్ట్ చేయమనండి. (ఇంటరప్షన్)...

మిస్టర్ స్పీకర్:—జయరాం గారు భజరంగ్ జూట్ మిల్లు గురించి రేపు వస్తుంది.

శ్రీ బుచ్చయ్య చౌదరి :—వేను ఆ ప్రాంతమంతా తిరిగి వచ్చిన తరువాత మాట్లాడుతున్నాను. దాని మీద ఎంక్వయిరీ.....

శ్రీ ఎన్. టి. రామారావు:—గౌరవ సభ్యులకు తమద్వారా మనవి చేస్తున్నాను. ప్రతిదీ రాజకీయ పరంగా తెలియకుండా మాట్లాడుతున్నారు. జూబిలీ హిల్స్ హవుసింగ్ కో ఆపరేటివ్ సొసైటీపై ఎంక్వయిరీ ప్రారంభం చేయడం జరిగింది. ఎంక్వయిరీ చేయడం

జరుగుతూ వుంది. ఇక ముందు ఎవరికి ప్లాట్స్ ఇవ్వడానికి వీలులేదని, ప్రభుత్వము నిర్దిష్టమైన ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. తెలుసుకొని లభియోగం చేస్తే బాగుంటుంది. ఏదో ప్రతీది రాజకీయపరంగా మాట్లాడితే బాగుండదని, సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—ప్రభుత్వము వాళ్లకుంది. నేను చాలెంజి చేస్తున్నాను. జంట నగరాలలో, నాచారం, రామకృష్ణా సినీ స్టూడియో, విజయవాడ,బంజారా
ఉ. 10–30 జూబిలీహిల్స్‌లో, రాజమండ్రిలో బుచ్చయ్య చౌదరిగారు ఎంత ల్యాండు గ్రాబ్ చేసింది. వీటన్నింటిపై జుడిసియల్ ఎంక్వయిరీ (ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. టి. రామారావు :—ఎందుకు—రామకృష్ణా సినీ స్టూడియో విషయం పదే పదే హెచ్చరిస్తున్నారు. దాని విషయం చూస్తే, ఇపుడు ప్రస్తుతం రాజకీయ జీవితంలోకి వచ్చిన తరువాత రామకృష్ణా సినీ స్టూడియోకు నాకూ సంబంధం లేదు. నేను 35 సంవత్సరాలు .....(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—ఈ ఛాలెంజెస్ కౌంటర్ ఛాలెంజెస్ నేను ఏమీ వర్మిట్ చేయను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—గవర్నమెంటు వాళ్ళది ఉంది దమ్ములుంటే ఎంక్వయిరీలు వెట్టమనండి.

శ్రీ సి. ఆనందరావు :—ఈ సిటీలో ఎవరు ఏమేమి చేస్తున్నారో అందరికి తెలుసు. ప్రపంచానికి తెలుసు. ఈ ఛాలెంజెస్ కౌంటర్ ఛాలెంజను రికార్డులోనికి పోవడం అవసరం.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, వరంగల్లులో 600 మంది పోలీసు కాన్‌స్టేబుల్ పోస్టులు భర్తీ చేయడానికి ఫిజికల్ టెస్టులు మిగతా టెస్టులు అన్ని పూర్తి అయిపోయి ఒక్క ఓరల్ టెస్టు కోసము ప్రభుత్వము ఆ రిక్రూట్‌మెంటు ఆపుచేసింది. వేల మంది క్యాండిడేట్సు అన్ని టెస్టులు పాస్ అయి కేవలము ఓరల్ టెస్టు కొరకు చూస్తున్నారు. దీని వల్ల పోలీసులకు నష్టము వస్తున్నది. క్యాండిడేట్సుకి, గవర్నమెంటుకి కూడ ఇబ్బంది అవుతున్నది. ఆ రిక్రూట్‌మెంటువి వారు యధా ప్రకారముగా చేసుకునేటటువంటి వీలు వారికి కల్పించమనండి.

మిస్టర్ స్పీకర్ :—మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు కదా వారు చర్య తీసుకుంటారు.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలి :—వరంగల్లు జిల్లాలో కాంగ్రెస్ వారికి ఇటీవల — — (ఇంటరప్షను)

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోతున్నారు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :—వరంగల్లు జిల్లాలో ఇటీవల కాంగ్రెస్ వారికి ఎన్నికల జ్వరం వచ్చి అక్కడ పచ్చి వెత్తురు ప్రాగే పద్ధతిలో వ్యవహరిస్తూ మూడు రోజులలో ముగ్గురిని హత్యలు చేయించారు. దీనివీద మేము నోటీస్ ఇచ్చినాము. అది ఏమి జరిగింది?

మిస్టర్ స్పీకర్ :—అది ఎడ్మిట్ అయింది. వస్తుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, నేను రూలు 77 క్రింద ఒక రిజల్యూషన్‌కి నోటీసు ఇచ్చాను. చాల ఇంపార్టెంటు ఇష్యూ అది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ అక్టు సెక్షను 3 క్రింద ఈ శాసన సభ ఒక తీర్మానం చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇప్పుడు మన రాష్ట్రంలో అత్యున్నతమైన న్యాయస్థానం ముందు

ఐదు మంది న్యాయ మూర్తుల ధర్మ పీఠము ముందు ఇంతకు మునుపు ఈ ప్రభుత్వ మీద ముఖ్యమంత్రిగారి మీద ఒక రిట్ పిటిషన్ వేయడం జరిగింది. దానితోబాటు ఇంకో రిట్ పిటీషన్ కూడ వేయడం జరిగింది. రెండు రిట్ పిటీషన్‌లు ఫైలు చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— అది నేను ఎలా చేయడం లేదు. సుప్రీమ్ కోర్టులో ఉంది.

శ్రీ సి. ఆనందరావు :—వారికి ఇవి అన్నీ తెలుసు. ప్రచారము కొరకు మాట్లాడుతున్నారు. దీనిని ఎలా చేయడానికి వీలు లేదని తెలుసు.

మిస్టర్ స్పీకర్ :—సుప్రీమ్ కోర్టు ముందు పెండింగు ఉన్నది ఇక్కడ ఎలా చేయబడదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—ముఖ్యమంత్రిగారు ఒక వేగ్ టరమ్సుతో ఇక్కడ అగర్‌వాల్ కమిషన్ వేశారు.

(ఇంటరప్షను)

మిస్టర్ స్పీకర్ :— మీరు ఇక్కడ అంతా చెబుతున్నారు. మీరు నోటీసు ఇవ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—నేను ఒక రిజల్యూషన్ ఇచ్చాను. ఎప్పుడు వస్తుందో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :—రేపు చెబుతాను.

(ఇంటరప్షను)

శ్రీ ఎ. ధర్మారావు :—ఐదు వేల మంది ఆన్ ఎయిడెడ్ స్కూలు సిబ్బంది ప్రొవిజన్‌తో వస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలనుంచి వారికి జీతాలు లేక అవస్థ పడుతున్నారు. గ్రాంట్సు ఇస్తామని జి.ఓ. ఇవ్వ్యా చేసి మళ్ళీ దానిని రద్దు చేసి చంపుతోంది ప్రభుత్వం. ఇది న్యాయం కాదు. వారి గ్రాంట్సు రిలీజు చేయాలి.

(ఇంటరప్షను)

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :—మేము ప్రివిలేజి మోషన్ ఇచ్చాము. ఆ రోజు మమ్మల్ను సేవ్ చేయకపోయిన మార్షల్సు మమ్మల్నందరిని బయటికి పంపారు.

మిస్టర్ స్పీకర్ .—దానికి నేను రూలింగు కూడ ఇవ్వడం అయింది. దానిని మాసుకోండి.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు—I) :—గుంటూరులో జ్యూట్ మిల్లుకి సంబంధించి నేను నోటీసు ఇచ్చాను. అక్కడ ఆరుగురు ఆత్మహత్య చేసుకున్నారు. అది రెండు సంవత్సరాల నుంచి మూత పడింది. అక్కడ వారు ఆకలి చావులకు గురి అవుతున్నారు. మేమ షార్టు నోటీసు క్వశ్చన్ ఇచ్చాను.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము.
గుంటూరు జిల్లా, ముప్పాళ్ళ మండలం, నర్నేపాడుకు చెందిన శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

మిస్టర్ స్పీకర్ :—దానికి టు ఆవర్సు డిస్కషన్ ఇచ్చాము. సరే మీరు ఇచ్చినవి అన్నీ ఎడిమిట్ చేస్తాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి (నగరి) :—కో ఆపరేటివ్ లోన్సు విషయంలో చాలా అవకతవకలు జరిగాయని రాజీనీసీను మొత్తం మీద అని ఇచ్చారు. ప్రత్యేకంగా కడప అని అంటున్నారు. చిత్తూరు రాలేదు.

మిస్టర్ స్పీకర్ :—అది కూడ చేరుస్తాము.

శ్రీ పి. వెంకటపతి :—అన్ ఎయిడెడ్ కాలేజి సమస్యలను సరించి తమ ఆనుమతితో వారి పిటీషనును తమద్వారా సమర్పిస్తున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

10-40 శ్రీ నాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, నా నియోజకవర్గంలో 'శక్తి ఫైనాన్స్' అనే పేరుతో లక్షలాది రూపాయలు నిరుద్యోగుల నుంచి వసూలు చేయడానికి ముద్దాను నుంచి వచ్చి ఒక కంపెనీని ఓపెన్ చేసి వసూలు చేస్తున్నారు. రిటయిర్డ్ ఆంధ్రప్రభ సబ్ ఎడిటర్ శ్రీ జి. సుందరయ్య ఆయన దగ్గర 10,000 రూపాయలు తీసుకున్నారు. ఆ విధంగా చాలామంది యువకులను కూడా మోసము చేసారు, వారు లక్షను క్లోజు చేసి వెళ్ళిపోయేటట్లు ఉన్నారు. హోమ్ మంత్రిగారికి దాని డిటైల్స్ అన్నీ కూడా యిచ్చారు. కాబట్టి హోమ్ మంత్రిగారు దీనిమీద వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—హోమ్ మినిష్టరుగారికి చెప్పారు. జనరల్ కేసులు యీ హవుస్‌లో ఇన్‌వెస్టిగేషన్ చేయమంటారా ? తరువాత హోమ్ మినిష్టరుగారు దీనిమీద యాక్షన్ తీసుకుంటారు.

## రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము :

### గుంటూరు జిల్లా, ముప్పాళ్ళ మండలం నర్నేపాడుకు చెందిన శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, నేను ప్రాతినిధ్యము వహిస్తున్న నత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన నర్నేపాడు గ్రామ కాపురస్తుడు మా పార్టీ కార్యకర్త జెట్టి సత్యనారాయణ అనే వ్యక్తిని 13–3–1989 తేదీన ఉదయం 11–12 గంటల మధ్య గుంటూరు పట్టణంలో తాము లాయరుతో సంప్రదించి ఒక కేసులో హాజరు కావడానికి కోర్టుకు వెడుతూ ఉండగా గుంటూరు–మాచర్ల రైల్వే గేటు దాటుతున్న సందర్భంలో ఆదే గ్రామానికి సంబంధించిన కాంగ్రెసు పార్టీకి చెందిన దుండగులు 8 మంది పొంచి ఉండి శ్రీ జెట్టి సత్యనారాయణ అనే వ్యక్తిని హత్య చేసారు. ఈ గ్రామ ప్రాంతంలో రాజకీయంగా వేరు కలిగిన కారణం వల్ల, ఆ గ్రామంలో అనేక ప్రజాహిత సమస్యలు వచ్చి

నవుడు ఎన్నికలలోనూ, ఓడిపోయిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీవారు దిగువనుంచి, మధ్య నుంచి, పైనుంచి నాయకుల ప్రోత్సాహంతో గత రెండు సంవత్సరాల నుంచి అనేక చర్యలు సాగిస్తూ వచ్చారు. 1988 ఫిబ్రవరి నెల పంచాయితి ఎన్నికలలో అనేక విధాల ప్రయత్నం చేసి ధనం ఓడిపోయిన ముఠా సుబ్బారావు నాయకత్వములోని ముఠా 1988 సంవత్సరం మే నెల 7వ తేదీన అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో బయట ఆదమరచి నిద్రపోతున్నపుడు అసిపినేని లింగయ్య గ్రామ సర్పంచ్‌గా పనిచేసినవారిని, రైతు నాయకుడిని మా పార్టీ కార్యకర్తను అర్ధరాత్రి హత్య చేసారు. తరువాత 1988 జూన్ 16వ తేదీనాడు 11–12 గంటల మధ్య అక్కడ హైస్కూలు భవనానికి మా కార్యకర్తలు స్లాబు వేస్తున్న సమయాన అది ఆధారంగా చూసుకొని మరొక మూలనుండి గృహ దహనాలకు పాల్పడినందువల్ల 130 ఇళ్ళు, 50 గడ్డివాములు ఇతర పంటలు నిత్యావసరాలు నాశనం చేసారు. ఈ విషయం సభముందుకు తీసుకురావడం జరిగింది. ఇవన్ని జరిగిన తరువాత గుంటూరులో ఈ హత్య జరిగిందంటే అవ్యాజంగా ఒక రాజకీయ పార్టీని ధ్వంసము చేయడానికి దాని ప్రభావము వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతంలో ఉన్న గ్రామానికి రాజకీయ పరిణామములో తమకు నష్టం వస్తుందని అనుకుంటూ, మా పార్టీ కార్యకర్తలను నిరుత్సాహపరచే ఉద్దేశంతో ఈ దుండగులు ఈ విధంగా చేస్తున్నారు. అక్కడ గృహ దహనాలు జరిగిన సందర్భంలో మేము రిలీఫ్ కాంపైన్ క్రింద పశువుల మేత గృహనిర్మాణానికి కావలసిన బొంగులు ఇతర వస్తువులు ఆ ఊరిలో ఉన్న ప్రజానీకానికి సహాయం చేయడం జరిగింది. ఆ సందర్భంలో కాంగ్రెసు పార్టీవారు ఇళ్ళు కూడా 2,3 కాలిపోయిన వాటికి విచక్షణ లేకుండా వారికి కూడా సహాయం చేయడం జరిగింది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

కాంగ్రెసు పార్టీవారు పై స్థాయిలో ఉన్నవారి అండ చూసుకొని 13వ తేదీన హత్య చేయడం జరిగింది. ఈ ఒకమైన దుర్మార్గపు చర్యకు పూనుకున్న తరువాత కూడా, అన్ని విషయాలు ఈ సభ దృష్టికి తెలుపువచ్చిన తరువాత కూడా నేరస్థులను ఇంత వరకూ ఒకరిని కూడా ప్రభుత్వం పట్టుకోలేకపోయిందంటే వారు అంత పకడ్బందీగా చేసారంటే ఏదీ వారి శక్తి అనుకోవాలా లేక ఈ పోలీసు వారి అశక్తి అనుకోవాలా? ఇటువంటివాటివిూద ఎట్టలు తీసుకోకపోతే, కటిన శిక్షలు పడతాయని వారికి భయం లేకపోతే ఇటువంటి సంఘటనలు మరల వారు చేయడానికి అవకాశం ఇచ్చినవారము అవుతాము. కాబట్టి ఈ విషయంలో నెలనే సంబంధించి నిందితులపై కటిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

హోం, చలనచిత్ర సాంస్కృతికవ్యవహారాల మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి) :– గుంటూరు జిల్లా, నర్సేపాడు గ్రామంలో 1971 నుండి రెండు వర్గాలు ఉన్నాయి. ఒకదానికి సి. పి. ఎం. నాయకత్వం వహిస్తుండగా, మరో గ్రూపుకు కాంగ్రెసు–ఐ నాయకత్వం వహిస్తున్నది.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకుపోబడిన విషయము:
గుంటూరు జిల్లా, ముప్పాళ్ల మండలం, నర్సాపాడుకు చెందిన శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

1988లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సి. పి. ఎం. కాంగ్రెసు–ఐ గ్రూపుల మధ్య గట్టి పోటీ ఏర్పడింది. శ్రీ ఆర్. సీతారామయ్య (సి. పి. ఎం.) సర్పంచుగా ఎన్నికయ్యారు.

13–3–1989 తేదీన, సి. పి. ఎం. గ్రూపు నాయకుడయిన జెట్టి సత్యనారాయణ, పట్టాభిపురం పోలీసు స్టేషనులో నేరం నెం. 167/88తో ప్రమేయం ఉన్న (1) శ్రీ ఎన్. చెన్నయ్య, (2) శ్రీ ఇ. రామారావు, (3) ఎన్. అప్పారావుతో పాటు గుంటూరు సెషన్స్ కోర్టుకు వెళుతూ ఉండగా, శ్రీ నల్లపోతుల సుబ్బారావు, మరో ఏడుగురు కలిసి రైల్వే లైను వద్ద ఆయుధాలతో దారి కాచి, ఆయనను అక్కడిక్కడే నిర్దాక్షిణ్యంగా పొడిచి చంపారు. ఆరండల్‌పేట పోలీసు స్టేషనులో ఐ. పి. సి. 302 సెక్షను క్రింద నేరం నెం. 111/89లో ఒక కేసును నమోదు చేసుకోవడం జరిగింది. అది దర్యాప్తులో ఉంది.

గుంటూరు పట్టణం డి. ఎస్. పి. స్వయంగా ఈ కేసులో దర్యాప్తును చేపట్టారు. అదే రోజున శవ పంచాయతీ జరిపి, మృత దేహాన్ని శవ పరీక్షకు పంపడం జరిగింది.

నిందితులలో యిద్దరు కోర్టుకు సరెండర్ అయినారు. మిగత నిందితులను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

17–2–1989 న జరిగిన సంఘటన అనంతరం గ్రామంలో ఒక సాయుధ పికెటును ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో హింసాత్మక సంఘటనలు ఇంకా జరగకుండా నిరోధించడానికి గాను ఆ పికెటును మరింత పటిష్టనంతం చేయడమయింది. సత్తెన పల్లి డి. ఎస్. పి. పర్యవేక్షణ క్రింద అదనపు బలగాలను ఆ గ్రామానికి పంపడం జరిగింది. అంతేకాకుండా గౌరవసభ్యులు వెంకటపతిగారు చెప్పినట్లు గత ఎన్నో రోజుల నుంచి గ్రామ పంచాయతీ ఎన్నికలు తరువాత కాంగ్రెసు-ఐ పార్టీకి సంబంధించిన నల్లపోలు సుబ్బారావు, వంకాయలపాటి రాజేశ్వరరావు సి. పి. ఐ కి చెందిన సింగయ్య, రాయపాటి శీతారామయ్యలను బలపరిచారు. రాయపాటి శీతారామయ్య అనే సర్పంచుని 8–5–1988 రాత్రి కాంగ్రెసు–ఐ కి, చెందిన కాకుమాని అంజయ్య మరో నలుగురు కలిసి సింగయ్య గారిని వారి యింటి ముందు నిద్రపోతున్నప్పుడు హత్య చేయడం జరిగింది. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి కేసును రిజిష్టరు చేయడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా 16–6–1988 నాడు కాంగ్రెసుకు చెందిన రామిరెడ్డి మరో ఎనిమిది మంది కలిసి యీ విధంగా గడ్డి వాములను తగుల పెట్టారు. ఆ రోజు గాలి తీవ్రంగా ఉండడంవల్ల యిళ్లు, తోటలు అన్ని నష్టపడినాయి. గౌరవసభ్యులు చెప్పినట్లు 30 లక్షలు రూపాయల ఆస్థులు కూడా ధ్వంసము అయినాయి. ఈ సందర్భంలో సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు పంపడం జరిగింది. ఇది రాజకీయంగా కాంగ్రెసు వారు చేస్తున్న దౌర్జన్యం. గౌరవసభ్యులు వెంకటపతిగారు చెప్పినట్లు యీ మర్డర్‌తో వారి సంబంధం ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, జరిగినవి మేము తెలియజేశాము, మీరూ ఉ. 10-50 తెలియజేశారు. ఎవరికి తెలియజేసినట్టు, ఎందుకు తెలియజేసినట్టు, ఏమి చేస్తారని తెలియజేసినట్టు ? మీరూ తెలియజేసి, నేనూ తెలియజేసి, మీరు విజ్ఞప్తిచేసి, నేనూ విజ్ఞప్తిచేసి—ఎవరికి ? దేవుడికా, ఆకాశరాముడికా ? ఏ చర్య తీసుకోబోతున్నారు ?

శ్రీ ఎ. మాధవరెడ్డి :—ఇద్దరు కోర్టుకు సరెండర్ అయ్యారు, మిగతావాళ్లను పట్టుకొనడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని చెప్పడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :— అక్కడ పోలీసు పికెట్స్ ఏర్పాటుచేశారు. వాళ్లు హత్యలు చేస్తున్నది గ్రామాలలో కాదు. గ్రామాలలో అర్ధరాత్రి పూట ఎవరూ లేనప్పుడు హత్యలు చేయడం, ఇతర చోట్ల కావలా కాచి హత్యలు చేయడం, రాత్రిపూట ఇండ్లు తగలబెట్టడం చేస్తారు కాని ఈ పనులు ప్రజలు చూస్తుండగా చేయరు. అందువల్ల పోలీసు పికెట్ ఎందుకు ఏర్పాటుచేశారు ? హత్య చేసిన వారిపై ప్రజలకు ఆగ్రహం కలుగుతుండేమోనని వారిని రక్షించడం కోసం పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయబడ్డాయా? గుంటూరులో అనేక రోజులుగా కుట్ర జరుగుతోంటే దానిని ప్రివెంట్‌చేయడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోకుండా పోలీసు పికెట్స్ ఎవరిని రక్షించడానికి ? పోలీసు పికెట్స్ జనాన్ని రోజువారీ భోజనం కోసం అడిగి జనాన్ని భోజనం చేయకుండా చూడాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రోజువారి భోజనం కూడా జనాన్ని పెట్టమంటున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఇద్దరు కోర్టుకు సరెండర్ అయ్యారు, మిగతా వాళ్లు దొరకలేదని అన్నారు. మిగతావాళ్లు కూడా కోర్టుకు సరెండర్ అయ్యేంత వరకు ప్రభుత్వం వేచిచూస్తుందా ? పోలీసులు వాళ్ల ఆస్తులను కాపాడుతున్నారు, వారేమో తప్పించుకు తిరుగుతున్నారు. సరెండర్ అయిన వారి పేరేమిటి ? మిగతావాళ్లను పట్టుకొనడానికి పోలీసులు ఇన్నిరోజులుగా చేసిన ప్రయత్నాలు ఏమిటి ? వాళ్ల ఆస్తులకు కావలా కాయడమేనా ఇంకేమైనా చేశారా ? ఏం పద్ధతి ఇది?

శ్రీ ఎ. మాధవరెడ్డి :—అధ్యక్షా, కోర్టులో సరెండర్ అయినవారి పేర్లు జెరకూరు జగన్నాథం మరియు షేక్ చినఖాదర్ అంటే. ఇది గుంటూరు పట్టణంలో జరిగింది. ఎవరైతే హత్యను గురి అయ్యారో వారు సెషన్ కోర్టుకు వెళ్లిన సందర్భంలో గోడ చాటున జరిగిన సంఘటన ఇది. పోలీసులు ఎట్లా తెలుస్తుంది ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—సంఘటన జరిగాక నేరస్థులను పట్టుకోవాలి కదా. అందుకు జరిగిన ప్రయత్నం ఏమిటి ? ఇద్దరు సరెండర్ అయ్యారు, మిగతావాళ్లు సరెండర్ అవుతారని చూస్తున్నాం, వాళ్ల ఆస్తులకు కావలా కాస్తున్నాం అని మీరు చెప్పిన సారాంశం.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—మిగతా అరుగురు నిందితులను పట్టుకొనడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. వారిని పట్టుకొనేందుకు శాయశక్తులా కృషి చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేనుకువచ్చిన విషయము:
గుంటూరు జిల్లా, ముప్పాళ్ల మండలం, నరసాపాడుకు చెందిన శ్రీ జెట్టీ సత్యనారాయణ హత్యను గూర్చి.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, స్పాన్సర్డ్ మర్డర్ కేసులన్నింటిలోనూ ఎక్యూజ్‌డ్‌ను పట్టుకొనడంలో పోలీసులు నిబంధనలు పాటిస్తున్నారు. స్పాన్సర్డ్ మర్డర్స్‌లో ఎక్యూజ్‌డ్‌ను పట్టుకోవడంలేదు. దీనినుంచి ప్రభుత్వం ఏం చూచిస్తోంది? అంతేకాక అక్కడ ఎన్నికలప్పటినుంచే తగాదాలు జరుగుతున్నాయి. ఎలాంటప్పుడు ఈ సంఘటనలు జరగకుండా అరికట్టడానికి ప్రభుత్వంనుండి ప్రయత్నం ఏమిటి? ఎంతో జరిగాకపోలీసు పికెట్‌ను పెట్టామన్నారు. దానివల్ల ప్రయోజనం ఏమిటి? ఇలాంటి సంఘటనలు ఇక ముందు జరగకుండా వుండేందుకు కోసం ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించడంలేదు. దుర దృష్టకర సంఘటనలు జరక్కుండా అరికట్టడానికి యాంటీ-గూండా చట్టాలు వున్నాయి, పి. డి. చట్టాలు వున్నాయి. అయినా ఏ ఒక్కరిపై ఏ చర్యలు తీసుకోకుండా హత్యలు జరిగి నేరస్తులు పారిపోయాక వారినివట్టుకొనే ప్రయత్నం చేస్తున్నామంటే నరిపోతుందా? ఈ పరిస్థితిలో లా అండ్ ఆర్డర్‌ను ప్రభుత్వం ఏ విధంగా కాపాడగలుగుతుందని అడుగుతున్నాను? ఈనాడు ప్రజలలో భయంలేకుండా పోతోంది, మర్డర్ చేయడం మామూలు పని అయిపోయింది. ఎవరైనా సులభంగా హత్యచేయవచ్చునే అభిప్రాయం ఏర్పడింది, అందువల్ల ప్రభుత్వం ముందు జాగ్రత్తగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—ఈ సంవత్సరం నుంచి ఆ గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనే ఉద్దేశంతో 107 సెక్షన్ పెట్టడం కూడా జరిగింది. అంతేకాక ఇరువైపుల వారిపై కేసులు పెట్టడం జరిగింది. కాంగ్రెసు-ఐ పార్టీకి చెందిన నిందితుడు నల్లబోతుల సుబ్బారావుతోపాటు మరి కొందరు నిందితులను ఆ గ్రామము నుంచి రెండు నెలలపాటు వెళ్లగొట్టడం జరిగింది. ఆ కాల పరిమితి అయిపోయాక వాళ్లు గ్రామంలోకి రావడం జరిగింది. నిందితులను పట్టుకొనడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి శాయశక్తులా కృషి చేయడం జరుగుతుందని సవినయంగా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— మంత్రిగారు ఒకటే పాటం చదువుతున్నారు. శాయశక్తులా నిందితులను పట్టుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కోర్టుకు సరెండర్ అయిన ఇద్దరి మీద కేసులు పెట్టి పోలీసులు నిర్భీతిగా ఉన్నారు. ఎలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయో మాకు చెప్పకుండా మానెయ్, కాని మంత్రిగారైనా తృప్తి పడ్డారా చెప్పమనండి. నిందితులను పట్టుకొనడానికి పోలీసులు చాలా ప్రయత్నం చేస్తున్నారు. నేను తృప్తి చెందాను, రేపో మాపో నిందితులు పట్టుబడతారని చెప్పమనండి. ఏదో శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాం, చేయగాచేయగా వాళ్లు కోర్టులో సరెండర్ అయ్యారని చెప్పినట్టుగా వుంది. కోర్టుకు పోజరైన వారి విషయంలో ఏ విధమైన ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. పోలీసులు, వారూ అంతా ఒకటై ఇది వియ్యంకుల కయ్యం మాదిరి అయింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—ఇద్దరు కోర్టులో సరెండర్ అయ్యారు, మిగతావాళ్లు దొరకలేదు, వారిని పట్టుకొనడానికి కావలసిన ప్రయత్నాలు చేయడం జరుగుతోందని

కిప్పాను. ఈ సందర్భంలో ఇంకెవరినైనా పట్టుకొంటే అమాయకులను పట్టుకెళ్లి వొర్జన్యం చేస్తున్నారని వీరే అంటారు. కోర్టులో సరెండర్ అయినవాళ్లను కోర్టు కర్మిషను తీసుకొని పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. మిగతా నిందితులను వారం రోజులలో పట్టుకొనడానికి ప్రయత్నం చేస్తాము, తప్పకుండా పట్టుకోవడం జరుగుతుందని హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి : -పది రోజుల తరువాత అసలు ఉభయ వర్గాలవారిని 107 సెక్షన్ క్రింద ముద్దాయిలుగా ఎందుకు చేసినట్టు? ఇక రెండో విషయమేమిటంటే వారిని ఊరినుంచి బహిష్కరించామన్నారు, అసలు వాళ్లే ఊరిని బహిష్కరించారు. ఎందుకంటే నల్లబోతుల సుబ్బారావు హత్యకావింపబడిన 10 మంది రౌడీ బృందాన్ని ఏర్పాటుచేసుకొని తమ బంధువుల ద్వారా ఊరిలో వ్యవసాయం, ఇతర పనులన్నీ చేసుకొంటూ వీళ్లను ప్రత్యేకంగా రౌడీ పనులకోసం వినియోగించుకొంటూ మిమ్మల్ని అంతం చేసి తప్ప ఊరిలోకి రాడు అని చుట్టుప్రక్క ఊర్లలో తిరుగుతూ ప్రచారంచేస్తూ భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నాను. గత సంవత్సరంన్నరగా ఎవరూ ఒంటరిగా పొలాల్లోకి వెళ్లలేక గ్రూపులుగా వెళ్లవలసివస్తున్నది. గత సంవత్సరంన్నర కాలంలో ఉ. 11-00
ఇందునిమిత్తం పోలీసు వారికి అనేక పిటిషన్లు ఇచ్చారా, లేదా? ఇటువంటి వాతావరణం ఇంత ఉన్నప్పుడు ముందు జాగ్రత్త కోసం ఏమి చర్యలు తీసుకున్నారు? ప్రభుత్వం ఆలోచన ఏదీ లేదు. లేకపోతే, ఇంటలిజెన్సు దేనికి ఉన్నది? మీరు ఆలోచించిన ప్రివెన్షన్ ఎలాగుంటుంది. ఇటువంటి వాతావరణంలో మీరు తీసుకున్న చర్య ఏమిటి? అది సూటిగా సమాధానం చెప్పాలని అడుగుతున్నాను. ఇటువంటి వారిపై గూండా చట్టం పెట్టరు సామాన్య కార్యకర్తలపై అర్జెంటుగా వేస్తారు. ఇటువంటి గూండా చట్టం క్రింద ఎందుకు కేసులు రిజిస్టరు చేయలేదు? వారి మీద వస్తున్నటువంటి ఫిర్యాదుల మీద ఏమి చర్య తీసుకున్నారు? అసలు 107 సెక్షన్ క్రింద కేసు పెట్టింది ఎప్పుడు? ఒకరోజు ఉభయుల మీద కేసు పెట్టడానికి గల కారణం ఏమిటని అడుగుతున్నాను. అయితే, మీరు అసెంబ్లీలో చెప్పే ప్రకటనలకు, పోలీసు యంత్రాంగం నడుస్తున్న పద్ధతి నాకు ఏమి అర్థం కావడం లేదు. చాలా శక్తి వంతంగా కాంగ్రెసు పార్టీ పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటోంది. అందువల్ల దాడులు చేయగలుగుతుందని విన్నవించి మరొకసారి ఈ విషయాన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :—గౌరవ సభ్యులు, పి. వెంకటపతిగారు ఒక వైపు నుంచే దాడులు జరుగుతున్నప్పుడు ఇద్దరి మీద ఎందుకు కేసు పెట్టారని అడిగారు. సి.పి.ఎం వారు కూడా ది. 7-8-1988 నాడు నడిపినేని చిన్నయ్య, జెట్టి సూర్యనారాయణ, రామారావు, నర్సెట్టి అప్పారావు, మరికొందరు కలిసి కాంగ్రెసు ఐ, నల్లబోతు సుబ్బారావు మీద ఎటాక్ చేయడానికి ప్లాన్ చేశారని పోలీసుల దృష్టికి రావడం జరిగింది. అదే కాకుండా 17-2-89 నాడు కూడా ఇరువురి మధ్య ఘర్షణలు జరిగాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి గాని గత సంవత్సరం నుంచి అయితేనేమి, ఘర్షణలు జరుగుతున్నాయనే ఉద్దేశ్యంతో ఇరు వర్గాలమీద 107 సెక్షన్ క్రింద కేసులు పెట్టడం జరిగింది.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:
గుంటూరు జిల్లా, ముప్పాళ్ళ మండలం, నరసాపాడుకు చెందిన శ్రీ [illegible] సత్యనారాయణ హత్యను గూర్చి.

శ్రీ పి. వెంకటపతి :—ఇప్పుడు మంత్రిగారు దానికి వచ్చారు. దాని కోసమే చూస్తున్నాను. అసలు ఎవరు అయితే యీ హత్యలకు, దాడులకు గురి అవుతున్నారో వారు యీ నలబోతు సుబ్బారావు, ఆయనను హత్య చేయబోతున్నారని ఒక దొంగ కుట్ర కేసు బనాయించింది పోలీసు. అందులో ఉన్న ఒక వ్యక్తిని ఇప్పుడు చంపేసింది అటువంటి కుట్ర అర్థం అయింది కాని వట్టి, కుట్ర అర్థం అయిందిగాని, చంపబోయే కుట్ర మాత్రం పోలీసులకు అర్థం కాలేదు. అక్కడ చాలా పక్షపాతంగా యంత్రాంగం పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను. లేనిపోని కుట్ర కేసును బనాయించగలిగారు. జరగబోయే దానికి ముందు ఏమి జరుగుతొందో అని కుట్ర తెలుసుకోవాలని పోలీసు యంత్రాంగం ఎట్లా కనిపెట్టగలిగింది ? అందుకని ఇది చాలా లోతైన విషయం, చాలా సీరియస్‌గా తీసుకొని, పరిశీలన చేయాలి. అసలు యంత్రాంగం అవలంబిస్తున్నటు వంటి పక్షపాత వైఖరిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపించడంలేదు. అందు కని తమద్వారా గట్టిగా డిమాండు చేస్తున్నాను. మీకు వస్తున్నటువంటి రిపోర్టు ఫాల్సు రిపోర్టు. మీరే ఆ విధంగా చేస్తున్నారో తెలియదు. తీవ్రమైన చర్య తీసు కోవాలి. ఇప్పుడు అయినా అదివరకు వేసిన ఫాల్సు కుట్రకేసును ఉపసంహరిస్తారా ? జరుగుతున్న దానికి కారకులు ఇంకా వెనుక ఉన్నారు. వారిని వెలికి తీయాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒక వేళ పోలీసు అధికారులు పక్షపాత వైఖరి అవలంబించినట్లయితే విచారణ జరిపించి సంబంధిత అధి కారులపై చర్య తీసుకోవడం జరుగుతుంది. ఒకవేళ వారు చెప్పినట్లుగా ఇది అవాస్తవం కేవలం తప్పుడు కేసు పెట్టడం జరిగిందని తేలితే పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—జరిగింది కనిపెట్ట లేకపోయింది పోలీసు..... ఇపుడు జరుగుతుంది ఏమోనని కనిపెట్టగలిగింది. దానికి ముందు ఎప్పుడో విచారిస్తారు. జరిగిన దానికి మాత్రం కుట్ర జరిగినట్లు కనిపెట్ట లేకపోయారు.

డా. యు. వెంకటేశ్వర్లు :—క్షుణ్ణంగా పరిశీలించవలసిన విషయం ఒకటి ఉంది. ఇది కేవలం 1988 మే నుంచే కాకుండా, హత్య జరిగినప్పటి నుంచి కాకుండా అంతకు ముందు నుంచి కూడా ఆ గ్రామంలో రాజకీయ వైషమ్యాలు ఉన్న మాట వాస్తవం. అప్పటి నుంచి కూడా తాత్సారం చేస్తున్న మాట నిజం. అక్కడ కావాలని, ఏవిధంగా వైనా సరె అక్కడ కావలసిన బందోబస్తు ఏమీ లేకుండా చేసింది. ఇక్కడ ఆలోచించ వలసిన విషయం--సుబ్బారావుగారు, హత్య చేస్తున్నవారు అయితే దొరకడం లేదు గాని ఏ సుబ్బారావు అయితే నాకు ప్రాణహాని ఉందని అన్నప్పుడు నలుగురిని మాత్రం వెంటనే అరెస్టు చేయడం జరిగింది. కేవలం అనుమానం మీద సుబ్బారావు, వారి ఆరోపణ మీద వారిని కస్టడిలోకి తీసుకోవడం జరిగింది. ఈ సుబ్బారావు వగైరా వారి మీద ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. దీన్ని గురించి ప్రభుత్వం చాలా

గుంటూరు జిల్లా, ముప్పాళ్ల మండలం, నరసాపాడుకు చెందిన శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

లోతుగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఏ విధంగా బందోబస్తు చేస్తున్నారు? ప్రజలు ఇవాళ, యీ నల్లబోతు సుబ్బారావు–మిగతా వారంటే ఆ గ్రామంలో చాలా భయపడుతున్నారు. వారి నుంచి రక్షణ కల్పించవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్... లాస్ట్ ఇయర్ ఇన్‌సిడెంట్ మీద 304 ఇచ్చాము, 74 ఇచ్చాము, ఇంతవరకు ఎడ్మిట్ కాలేదు. లాస్ట్ ఇయర్ మా వారిని చంపారు .....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆయనెవరండి ? .....(ధర్మారావు నుద్దేశించి)

డా. కె. వీరయ్య :—వారికి సంబంధం లేదు. వారు సిగ్నేటరీ కాదు. రికార్డు లోకి పోనీయకండి...

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. ధర్మారావు:—ఆయన మెంబరు; నేను మాత్రం మెంబరును కానా ? ..

శ్రీ జె. సి. దినాకరరెడ్డి :— 304–గుంటూరు జిల్లాకు సంబంధించింది– మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— నోటీసులు ఇచ్చినవారికి అవకాశం ఇచ్చాము. నోట్సు లేనివారికి అవకాశం ఇవ్వలేదు.

డా. కె. వీరయ్య :—నేను మంత్రిగారి నిజాయితీని శంకించడం లేదు. వారి క్రింది అధికారుల నిజాయితీని శంకిస్తున్నాను. ఇటువంటి మర్డర్స్ జరిగినా, ఏ ఇంపు టనలు జరిగినా, వారికి పండుగలాగా ఉంటుంది. ఇటు కొంత గుంజుకోవడం, అటు కొంత గుంజుకోవడం, తాత్సారం చేయడం జరుగుతుంది. ఎక్కడ ఉన్నారో వారికి తెలుసు. వెళ్లబోయే ముందు వారికి కబురు చేస్తారు. మీరు అక్కడ కనిపించకుండా ఉండండవి. ప్రత్యేకమైన దళాన్ని పంపించినా వారిని పట్టుకోరు. దాన్ని ఏ విధంగా ఆలోచిస్తారో కాని ఇది చాలా కష్టమైన విషయం. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఈ రకంగా తగిన ఫైవ్ యిచ్చినా ముద్దాయిలను అరెస్టు చేయలేకపోతే,వారిని సస్పెండ్ చేయకపోతే, దీనికి మోక్షం లేదు. 11.10

శ్రీ ఎ. మాధవరెడ్డి :— గౌరవ సభ్యులు వెంకటపతిగారు అడిగిన దానికి ముందే చెప్పాను. పక్షపాతంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటే, అటువంటి వారి పైన విచారణ జరిపించి చర్య తీసుకోవడం జరుగుతుంది. మిగతావారిని పట్టుకునే విషయంలో సాధ్యమైనంత త్వరలో పట్టుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు యింతకు ముందే చెప్పాము.

Mr. Deputy Speaker :—The remaining 304 and calling Attentions are postponed for tomorrow.

The House is adjourned for 15 minutes for Coffee break,

(The House then adjourned at 11.11 A. M)

సభ తిరిగి ఉదయం 11—35 గం. లకు సమావేశమైనది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానం లో వున్నారు)

## సభా సమక్షములో వుంచిన పత్రములు.

MR. DY.SPEAKER : —All the papers are deemed to have been placed on the table.

G. O. Ms. No. 131, LE and TE (Labour III) dated 25-6-88.

A copy of notification containing Andhra Pradesh Labour Welfare Fund Rules, 1988 issued in G. O. Ms. No. 131, L. E and T. E. (Lab.III) dt. 25-6-1988 as required under sub-section (3) of section 37 of the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987,, .

G. O. Ms. No. 473, F. A. (CS III) dated 2-9-1987

"A copy of the Andhra Pradesh State Consumer Protection Rules, 1987 issued in G. O. Ms. No. 473, FA. (CS. III) dated 2-9-1987, as required under section 31 (2) of the Consumer Protection Act, 1986,,

G. O. Ms. No. 12, Education (Rules) , dated 11-9-1989

"A copy of rules relating to prescribing of competent authority for recognition of Educational Institutions as minority Institutions and issue certificate of recognition to that effect, issued in G. O. Ms. No. 12, Education (Rules) dated 11-1-1989 as required under section 99 (3) of the Andhra Pradesh Education Act, 1982,, ,

G. O. Ms. No. 677, Revenue, (LR), dated 4-10-1988

"Copies of amendments to the Andhra Pradesh Land Grabbing (Prohibition) Rules, 1988 issued in G. O. Ms. No. 677, Revenue (LR.) dated 4-10-1988, and G. O. Ms. No. 803 Rev (D. OLR) dated 30-11-1988 as required under sub-section (2) of section 16 of the Andhra Pradesh Land Grabbing (Prohibition) Act, 1982,, .

## ప్రభుత్వ బిల్లు :

1989 ఆంధ్రప్రదేశ సాధారణ అమ్మకముల పన్ను (సవరణ) బిల్లు:—

Sri C. Ananda Rao : Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1989,, .

Mr Deputy Speaker : Motion moved.

Sri C. Anand Rao :—

Sir, there is one correction. In clause (2) of the Amending Bill instead '1988, it may be read as '1989.

Mr Deputy Speaker : The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1989."

The motion was adopted and the Bill was introduced.

## 1989-90 సంవత్సరమునకుబడ్జెట్టు.

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

అభ్యర్థన నెం. **XXXVII** — సాగునీటి శాఖ.
అభ్యర్థన నెం. **XLV** శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిషత్తులు.
అభ్యర్థన నెం. **XXXVIII** చిన్న తరహా సాగునీరు
అభ్యర్థన నెం. **XXXIX** విద్యుచ్ఛక్తి అభివృద్ధి.

శ్రీ లక్. రామయ్య (ఆదోని) :— అధ్యక్షా, ఈ ఇరిగేషన్ డిమాండుకి సంబంధించి, కొన్ని సూచనలు మీ ద్వారా తెలియచేస్తాను. తుంగభద్ర లో లెవెల్ కెనాల్‌లో వదిలిన నీటిలో 30 నుంచి 40 శాతం వరకూ నీరు వృధాగా పోతున్నది సీపేజి వల్ల. మెయిన్‌టెనెన్సుకి సరైన నిధులు ఇవ్వకుండా ఉన్నందున కెనాల్ బాగా దెబ్బతింటున్నది. ప్రీక్వెంట్‌గా బ్రీచెస్ ఏర్పడడం వల్ల నీరు బాగా వృధా అవుతున్నది. రైతులకు తమభూములకు కావలసిన నీరు సరిగ్గా అందక ఇబ్బంది కలుగుతోంది. నీరు వచ్చినా, ఎంత ఆయకట్టు పెరుగవలసి ఉందో అంతా రావడం లేదు. కనుక కెనాల్‌కి లైనింగ్ చేయించి, కెనాల్ అభివృద్ధి చేస్తే తప్ప, ఉపయోగం ఉండదు. లైనింగ్ చేస్తే నీరు ఎక్కువగా ఉంటుంది. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము ఉ 11-40
కనుక ఆయకట్టు అభివృద్ధికి సరైన నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మేము మీతో సహా డెల్టా ప్రాంతంలో ఉన్నాం. ఇటు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు తగిన న్యాయం జరగలేదంటే అందుకు అక్కడ వున్నటువంటి వాతావరణం, ఏరియా ఆఫ్ ఎగ్రికల్చర్ తదితర అంశాలు కారణం కావచ్చు. అయితే నాగార్జున ఎక్కువ సహకారం చేయాలని గతంలోనూ చెప్పాము. మా ప్రభుత్వమే కాదు, ప్రభుత్వం ఉన్న వాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చితీరవలసిందే. అయితే ప్రాజ్ఞం ఏమిటంటే డెల్టా ప్రాంతంలోని వాళ్లకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని అనుకొంటున్నారు. నేను 1982లో ఈ డిమాండుపై మాట్లాడుతూ మీనిస్టరుగారికి ఒక చిన్న కథ చెప్పాను. మంత్రిగారి వద్దకు వచ్చే విజిటర్స్‌కు కాఫీ చేసి ఇవ్వడానికి నేను మంత్రిగారికి ఒక పాడి గేదెను ఇచ్చాను, అయితే వారం రోజుల తరువాత రాజాగారూ, మీ గేదె పాలు ఇవ్వడం లేదని మంత్రిగారు రిపోర్ట్ చేశారు.

అది మంచి సరుకే, ఎందుకిలా చేసిందనీ అడిగితే ఏడు రోజుల నుంచి మేత పెట్టలేదని చెప్పింది. ఏడు రోజుల నుంచి మేత పెట్టకుంటే గేదె పాలు ఎలా ఇస్తుందని నేను అంటే రాజు గారి గేదెకు కూడా మేత పెట్టాలా అని మంత్రిగారు అనడం జరిగింది. ఏ గేదె అయినా మేత పెట్టినిదే పాలు ఇవ్వదన్న సంగతి చెప్పినప్పుడు వారు నవ్వి ఊరుకొన్నారే కాని రియాక్షన్ మాత్రం లేదు. రాయలసీమ, తెలంగాణా శాసన సభ్యులకు ఎంత అభిమానం ఉందో అంతకంటే ఏమాత్రం వేరే శాసన సభ్యుడికి లగ్గినా అంతకంటే దురదృష్టకరం మరొకటి లేదు. ఎవరో చూడనక్కర లేదు, మీరు డెల్టా ప్రాంతంవారు, డెల్టా ప్రాంతంలో కాలువలో మట్టి తీశారా, స్లూయిజెస్ బాగు చేశారా లేదా అన్నది మీకు తెలుసు. నేను మనవి చేసేది పూడిపోయిన కాలువను బాగు చేయాలని కోరుతున్నాను. బ్రిటీషు ప్రభుత్వం ఇచ్చినని లేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా, గత ప్రభుత్వాలు ఇచ్చిన వాటిని మెయింటెయిన్ చేయాలని మాత్రం హృదయ పూర్వకంగా కోరుతున్నాను. ఇక్కడ మీరు అవకాశం ఇస్తారో లేదోనని ఇంతకు ముందే నేను మంత్రిగారికి పర్సనల్‌గా డ్రెయిన్స్ విషయంలో రిప్రజెంట్ చేయడం జరిగింది. పెదలంక డ్రెయిన్ మీద 3 వెంట్స్‌తో ఒక అండర్‌టనల్ కట్టాలని కోరుతున్నాను. అక్కడ 50 వేల ఎకరాలు మునిగిపోవడం జరుగుతుంది, గత 5 సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని అండర్‌టనల్ నిర్మాణానికి రు. 19 లక్షల ఎస్టిమేటుతో పెండర్ పిలిచినా ఎవరూ రాలేదు. ఇది ప్రభుత్వానికి చిన్న పని, అక్కడి ప్రజానీకానికి బ్రతుకుదెరువు కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని దానిని నిర్మించాలని, యువమంత్రిగారు అవసరమైతే మా ప్రాంతానికి వచ్చి రియాక్ట్ అయ్యి చేస్తారని ఆశిస్తున్నాను. చంద్రయ్య డ్రెయిన్ అనే డ్రెయిన్ మీద రెగ్యులేటర్ కట్టాలని గతంలో ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. వారు శాసన సభ్యులను ఆఫీసర్లను పిలిపించి ఈ విషయం మాట్లాడడం జరిగింది. అందుకు ఆయనను కంగ్రాచ్యులేట్ చేయడం జరిగింది. పిలిచినందుకు ప్రస్తుతం వారిని కంగ్రాచ్యులేట్ చేస్తున్నాను, రిజల్ట్ వచ్చాక పూర్తిగా కంగ్రాట్యులేట్ చేస్తాను. చంద్రయ్య డ్రెయిన్ మీద మాత్రం తప్పనిసరిగా రెగ్యులేటర్ కట్టాలని మనవి చేస్తున్నాను. దానికి ఇంకా ఎస్టిమేట్సు ఏవీ జరగలేదు. మొత్తానికి నేను చెప్పిన రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. మంత్రిగారు కూడా అక్కడికి వచ్చి చూస్తారని ఆశిస్తున్నాను. ఇక డెల్టా ప్రాంతం బాగుంది కదా, అది బంగారు గ్రుడ్లు పెట్టే బాతు, దానిని కోసి తినకుండా గ్రుడ్లు పెట్టే వాతావరణాన్ని క్రియేట్ చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :– అధ్యక్షా, ఈ రోజు ఇరిగేషన్ మరియు పవర్‌కు సంబంధించిన డిమాండ్స్‌పై చర్చను ముగించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో ఈ డిమాండ్స్‌పై మంత్రి గారి ప్రసంగం పుస్తకం, మాకు సప్లయి చేసిన 'ఎకనమిక్' రౌండ్స్ అనే పుస్తకం ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ ఇన్ బ్రీఫ్ పుస్తకం – వీటన్నింటినీ సమన్వయ పరచడం మాకు చేతకావడం లేదు. ఎందుకంటే ఒక పుస్తకంలోని ఫిగర్స్‌కు, మరొక పుస్తకంలోని ఫిగర్స్‌కు ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఏ ఫిగర్స్‌ను కరెక్ట్ అని భావించాలో అర్థం కాక

అవస్థ పడుతున్నాము. ఈనాడు ఇరిగేషన్ శాఖా మాత్యులు రు. 746 కోట్ల 49 లక్షల 95 వేల రూపాయలకు సంబంధించిన డిమాండును సభ ముందు పెట్టారు. కాని ఆర్థిక శాఖా మంత్రిగారి బడ్జెట్ ప్రసంగం చూస్తే ఇరిగేషన్ శాఖకు కేటాయించింది రు. 350 కోట్లుగా వారు చెప్పారు. ఇక సభలో మాకు అందజేసిన ఎకనమిక్ ట్రెండ్స్ పుస్తకంలో పేజి 101 లోనో, 102 లోనో రు. 350 కోట్లు చూపించడం జరిగింది. అయితే బడ్జెట్ ఇన్ బ్రీఫ్ లోని పేజి 36 లో మొత్తం లెక్కపెడితే రు. 435 కోట్ల 67 లక్షలు అని చూపించారు. ఇక్కడ తమరి అధ్వర్యంలో చర్చ జరుగుతున్నప్పుడు సత్య దూరమైన ఫిగర్స్‌పై కాకుండా కరెక్ట్ ఫిగర్‌పై చర్చ జరగాలని మా భావన. దీనితో మీరు పరిపూర్ణంగా ఏకీభవిస్తారని ఆశిస్తున్నాను. ఈ ఫిగర్ చూస్తే రు. 435.67 కోట్లు వస్తోంది, అదే పుస్తకంలోని పేజి 43 లో 'ఏ ఎనాలిసిస్ ఆఫ్ కేపిటల్ ఎక్స్‌పెండిచర్, హెడ్డింగ్ క్రింద ఫ్లడ్ కంట్రోల్, మీడియం మేజర్, మైనర్ ఇరిగేషన్ – వీటన్నింటికి కలుపుకొని రు. 365,63.21 కోట్లు వస్తున్నది. 746 కోట్ల 49 లక్షల 98 వేల రూపాయల ఫిగర్ ఇరిగేషన్ శాఖా మాత్యుల వారికి ఏ పద్ధతిలో ఎక్కడ నుంచి వచ్చింది? దాని బ్రేకప్ ఫిగర్స్ ఏవి? మరి వీరు బడ్జెట్‌లో చెప్పిన ఈ ఫిగర్ కరెక్టా లేక ఆర్థిక మంత్రిగారు సభలో చేసిన ప్రసంగం ప్రకారం యిచ్చిన ఫిగర్ కరెక్టా? లేక బుక్స్‌లో ఇచ్చిన ఫిగర్ కరెక్టా? మాకు అర్థం గావడం లేదు. ఈ విషయంలో వివరాలు యివ్వవలసిన అవసరం ఎంతయినా వున్నది. డీపెన్డెయిల్డ్‌గా ఐటము వైజగా పోవడానికంటే ముందుగా ఈ డిమాండ్స్‌లో మంత్రిగారు చెప్పిన దానిలో పేజి 2 లో As part of the strategy for swift completion of Project head works, which are known to drag year after year, leading to wasteful practices, Government are considering entrusting some of these works to reputed Engineering Firms of proven competence .... ..అని చెప్పి ఒకపదం వాడడం జరిగింది. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వున్నప్పుడు వాళ్లకు వున్న రాజకీయ అనుభవంతో అధికారుల అనుభవాన్ని మదింపుచేసి ఈ మేజర్ వర్క్స్ క్విక్ కంప్లీషన్ ఆఫ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ చేయాలన్నప్పుడు ప్రీ క్వాలిఫైడ్ టెండర్స్ అనే పద్ధతిని బందు చేయించాలన్న వుద్దేశ్యంతో ఈ టెండర్స్ నోటిఫైడ్ చేయడం వల్ల కొందరు రావడం, మరల దానిలో కంప్లెయింట్స్ రావడం ఇలాంటి ప్రాబ్లమ్స్ ఏవీ వుండరాదనే వుద్దేశ్యంతో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఈ ప్రాబ్లమ్స్ అన్నిటిని ప్రక్కకు పెట్టించి, కాంట్రాక్టర్ అనే పద్ధతి లేకుండా జరుపుతున్న ఈ కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తక్షణమే మొదటి రద్దుగా కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రద్దు చేశారు. మరి ఆ ఉద్యోగస్థులను రోడ్ల మీదికి పంపుతున్నారు. దాని పర్యవసానం ఎక్కడికి పోయింది. అంటే వాళ్లు కోర్టుకు పోయి ఆర్డర్స్ తెచ్చుకొని ఇంటిలో కూర్చొని జీతాలు తీసుకొంటున్నారు. వారి అనుభవం లేని విధానాల వలన రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఎంత పెద్ద ఎత్తున దెబ్బ తీసిందనే విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించినప్పుడు వారి ఉద్దేశ్యంలో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రద్దు చేసి పేరు పొందిన సంస్థలకు అప్పగిస్తే సక్రమంగా పని జరగదు. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ వ్యవహారం మొత్తం తెసివేసి మరల ఈనాడు రెవ్యూ టెండ్ వర్క్‌కు ఇస్తామని చెప్పడంలో వున్న అంతరార్థం ఏమిటి? "దీని

భావమేమి తీరుమలేశ, అని ప్రశ్నించక తప్పదు. ఎందుకంటే ఒక ప్రక్కన కాంట్రాక్టర్స్‌ను అవాయిడ్ చేస్తామన్నారు. ఇంకొక ప్రక్క మిడిల్‌మెన్‌ను అవాయిడ్ చేస్తామన్నారు. ఇవన్ని చెబుతూ ఎరగ్ డిమాండ్స్‌లో రెప్యూటెడు ఫర్మ్ యొక్క అంతరార్థం ఏమిటి? దీని వెనుక ఫున్న వ్యవహారం ఏమిటి? ఎవరు ఈ రెప్యూటెడ్ ఫర్మ్స్? ఈ రెప్యూటెడ్ ఫర్మ్స్‌కు ఫున్న కార్యక్రమాలు ఏమిటి? వీటన్నిటినీ జాగ్రత్తగా ఆలోచన చేసినప్పుడు ఈ ఫిర్మ్స్, ఈ రెప్యూటెడ్ ఫర్మ్స్ ఇవన్నీ చూస్తే ఈ నీటి పారుదల శాఖ ఎంతో అవినీతిమయంగా ఫున్నది. దీని పరిస్థితి ఏమిటి? మంత్రి గారు దీనిని జాగ్రత్తగా ఆలోచించి సమాధానం చెబితే బాగుంటుందని కోరుతున్నాను. సరే ఇది ప్రిలిమినరీగా చెప్పాను. మరి డిమాండ్స్‌లో అంతా, పొంతా లేదన్నట్లు చాలా ప్రాజెక్టుల పేర్లు చెబుతూ వచ్చారు. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ క్రింద రు. 1.111 కోట్లు ఖర్చు అని చెప్పేవి అన్నీ చెబుతూ పోయారు. ఏ ఒక్క ప్రాజెక్ట్ అనవసరం అని చెప్పడానికి వీలు లేదు. కొన్ని, కొన్ని ప్రాజెక్టులలో మాకు రిజర్వేషన్స్ వున్నా కాని కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు వున్నా చెబుతూ పోయారు. ముఖ్యంగా ఈనాడు సింగూరు ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు విషయంలో ఆర్థిక మంత్రిగారు చేసిన ప్రసంగాన్ని నేను ఎండ్రు ఉటంకించాలని అనుకుంటే ఆర్థిక మంత్రి గారు చేసిన ప్రసంగాన్నే వీటి పారుదల శాఖ మంత్రిగారు కూడా వారి డిమాండ్సులో చెప్పడం జరిగింది. 1990 సంవత్సరం నాటికి జూరాల ప్రాజెక్ట్ నుండి పార్షల్‌గా నీటిని యివ్వడం జరుగుతుందని వారు చెప్పారు. 1990 సంవత్సరం నాటికి వారు ఎట్టి పరిస్థితిలో కూడా నీరు ఇచ్చే అవకాశాలు లేవు. ఎందుకంటే జూరాల ప్రాజెక్ట్ విషయంలో ఇప్పుడు వారు 110 కోట్ల రూపాయలు వారు ఖర్చు పెట్టగలిగితే 1990 వ సంవత్సరం ఆఖరు నాటికి కొంత భాగానికి కనీసం 100 ఎకరాలకు అయినా నీరు యివ్వడానికి ఏమన్నా అవకాశం వుంటుందేమో. ప్రతి సంవత్సరం పెట్టడం, తగ్గించడం ఈ పద్ధతిలో నడుస్తూ వున్నప్పుడు ఈ సంవత్సరం బడ్జెట్‌లో 25కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ 25 కోట్ల రూపాయలు చొప్పున పెడుతూ పోతే ఈ 110 కోట్ల రూపాయలు ఎన్నాళ్ళు ఖర్చు కావాలి? నేను ఒక ఉదాహరణగా జూరాల ప్రాజెక్టు తీసుకోమని చెబుతూ వున్నాను. మిగతా అన్నిటి పరిస్థితి కూడా ఇలాగే వున్నది. ఎందుకంటే వారు చెప్పే ఫిగర్సు వారి బుక్స్‌కు, మంత్రుల వుపన్యాసాలకు ఒక దానికి, ఒక దానికి ఎక్కడా పొంతన కుదరలేదు. అయోమయ పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో ఏర్పడిందని మొదటనే మనవి చేశాను. ఈ 25 కోట్ల రూపాయలతో, 110 కోట్ల రూపాయలలో ఎన్ని సంవత్సరాల లోపల గావలసిన పనిని పూర్తి చేయగలరు. ఎంతవరకు నీరు ఇవ్వగలరు? ఎంత ఖర్చు పెట్టగలరు? మీ పరిస్థితి ఏమిటి అనేది చెప్పకుండా అనవసరంగా శాసన సభను తప్పుడు దారి పట్టించే విధంగా తప్పుడు వివరాలు యివ్వడం, శుష్క వాగ్దానాలు చేయడం మంచి పద్ధతి కాదు. దీనిలో ఇంకొక విషయం ఈ సందర్భంగా మనవి చేయాలి. నాకు అయితే అర్థం కాలేదు. కానీ మంత్రిగారు అర్థం చేసుకొని చెబితే బాగుంటుంది. జూరాల ప్రాజెక్ట్‌కు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ ఎవార్డ్ క్రింద 17.84 శతకోటి

వున్న మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రావతరణ వల్ల 7 లక్షల ఎకరాలు సస్యశ్యామలం అయ్యే ఈ ప్రాంతానికి న్యాయం కలిగించాలన్న 800 శతకోటి ఘనపుటడుగుల నీళ్లలో 17.84 శతకోటి ఘనపుటడుగుల ఎలకేషన్ అని స్పెసిఫిక్‌గా బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్‌లో వచ్చిన దాని ప్రకారం ఇస్తే మరి రిజర్వాయర్‌లో కెపాసిటీ 10 శతకోటి ఘనపుటడుగుల నీళ్లకే ఎచ్చే విధంగా పెట్టారని మొదట చెబితే ఏదో సర్‌ప్లస్ ప్రాబ్లెమ్ వుందని అది, ఇది అని చెప్పారు. అయినా మేము నీరు వాడుకోడానికి ఏర్పాటు చేస్తామని చెప్పారు. మరి ఒకప్రక్క అది చెబుతూ ఒక సారి నేను ఈ ప్రాజెక్ట్‌లో వున్న టెక్నికల్ డిఫైల్స్ తమ ముందు మనవి చేస్తాను. ప్రాజెక్టు యొక్క ఎఫ్. ఆర్. ఎల్. 318.516 మీటర్లు, స్పిల్‌వే లెవల్ 311.515 మీటర్లు, రెగ్యులేటర్ స్పిల్ లెవల్ 312.420 మీటర్లు వున్నది. అంటే స్పిల్‌వే సుధ్యలో పోయే దాని కంటే రెగ్యులేటర్ లెవల్ ఎక్కువ తెచ్చి పెట్టారు. ఈ డిజైన్ ఆఫ్ ది ప్రాజెక్ట్‌లో చూసుకొన్నప్పుడు మిగత ప్రాజెక్ట్స్ ఎక్కడన్నా స్పిల్‌వే లెవల్ కంటే రెగ్యులేటర్ లెవల్ క్రిందకు వుంటుంది. ఇక్కడ మాత్రం రెగ్యులేటర్ లెవల్ ఎత్తులో వుండడంలో ఆంతర్యం ఏమిటి? ఈ స్పిల్‌వే లెవల్ రెగ్యులేటర్ లెవల్, ఎఫ్. ఆర్. ఎల్. లెవల్ ప్రాజెక్ట్ డిజైన్‌తో పోల్చుకొన్నప్పుడు ఈ ప్రాజెక్టులోని వాటర్‌ను ఏ పద్ధతిలో బయటకు పంపడం జరుగుతుందన్నప్పుడు 64 గేట్ల ద్వారా వాటర్‌ను బయటకు పంపాలి. ఫ్లడ్ వచ్చినప్పుడు అయితే గేట్లను ఆపరేట్ చేయరు. చేయలేరు కూడా. ఫ్లడ్ ఆగిన తరువాతనే గేట్లను తెరచి నీటిని బయటకు పంపవలసి వస్తుంది. ఈ మార్పులు చేయడంలో వున్న ఆంతర్యం ఏమిటి? ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని మనవిచేస్తున్నాను. సింగూర్ ప్రాజెక్టు విషయంలో కూడా యిదే పద్ధతి అవలంబించినట్లు తెలుస్తున్నది. దీని విషయంలో ముఖ్యమంత్రి గారు వివరంగా వివరణ ఇచ్చి ఆ ప్రాంతంలోని ప్రజలలో నెలకొన్న అపోహలను దూరం చేయుటకు తగిన చర్య తీసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది.

పవర్ డిమాండ్‌తో కలిసివున్న డిమాండ్స్ కాబట్టి పవర్ ప్రాజెక్టుల విషయం ప్రస్తావిస్తాను. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మనకు తెలుసు జూరాల ప్రాజెక్టు 300 మెగావాట్ల జనరేషన్ వున్న ప్రాజెక్టు, పవర్ జనరేషన్‌కు అయ్యే మ 12-00
ఖర్చులో సగం ఖర్చు ఇంటర్ స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబునల్ ఎవార్డ్ ప్రకారం కర్నాటక భరించవలసివుంది. కాని ఆ ఎవార్డ్‌ను ఇంప్లిమెంటు చేస్తూ కర్నాటక నుండి తీసుకోవలసిన సగం డబ్బును తీసుకుని పని ప్రారంభించటానికి మన ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తున్నదో తెలియడం లేదు. దీనివల్ల ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని అడుగుతున్నాను. ఇరిగేషన్ డిమాండ్‌కు సంబంధించి ఒక్కొక్క ప్రాజెక్టుకు సంబంధించి మాట్లాడాలంటే చాలా వున్నాయి కాని నాకు ఇచ్చిన సమయం తక్కువగా వుంది కనుక కొన్ని ముఖ్యమయిన వాటి గురించి మాత్రమే ప్రస్తావిస్తాను. శ్రీశైలం నాగార్జునసాగర్ రిజర్వాయర్స్ క్రింద ప్రవహిస్తున్న నీటిపై కంట్రోలు ఇరిగేషన్ డిపార్టుమెంటుకు వున్నదా అని ప్రశ్నిస్తున్నాను. పవర్ జనరేషన్ కోసం

తీసుకుంటున్న నీరు అని చెబుతున్నా కంట్రోలు ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు క్రింద లేదు. ఆ నీరు పవర్ డిపార్ట్‌మెంటు కంట్రోలులో వుంది. వారికి వీరికి సమన్వయం లేదు, పవర్ జనరేషన్‌కు 7 వేల క్యూసెక్స్ నీరు కావలసివుంటే 17 వేల క్యూసెక్స్ నీటిని పవర్ డిపార్ట్‌మెంటు వేస్ట్‌గా క్రిందకు వదిలిపెడుతున్నది. దాని వల్ల క్రింద వున్న రైతులు నష్ట పడుతున్నారు. అధికారుల మధ్య పొంతన లేక, కంట్రోలు లేక పోవడం వల్ల, ప్రభుత్వ అయోమయ పరిస్థితి వల్ల ఈ పరిస్థితులు కలుగుతున్నాయి, ఈ డిపార్ట్‌మెంటుల మధ్య సమన్వయం కుదిర్చి ఒక అవగాహన ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేస్తాను. చీఫ్ సెక్రటరి గారు ఇచ్చిన ఉత్తరువుకు విలువ లేకుండాపోయింది. టర్మినేషన్ ఆఫ్ ఆల్ రిఎంప్లాయిడ్ పెపుల్ విషయంలో ఒక సర్క్యులర్ ఇచ్చారు. వారిని టెర్మినేట్ చేయాలని ఉత్తర్వు ఇచ్చారు. అది ఎందుకు ఇంప్లిమెంట్ కాలేదు? వారిపై ఎందుకు ప్రేమ మీ బంధువులా, ఎందుకు వారిని తీసివేయడం లేదని అడుగుతున్నాను. The main factor which contributes to this sort of an anamalous situation in the Irrigation department అధికారుల మధ్య సమన్వయం లేక పోవడం అని మనవి చేస్తున్నాను. అసలు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి వచ్చిన అలజడులకు ముఖ్యమైన కారణం ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులోని ఇంజనీర్స్ యొక్క సీనియారిటిలో వచ్చిన గొడవలు, ఆ సీనియారిటి విషయం ఇప్పటికీ నానుతూనే వుంది. కోర్టు, హైకోర్టు, ట్రిబ్యునల్ స్టేజి దాటి సుప్రీంకోర్టులో పైవలైజు అయిన తరువాత చర్యలు తీసుకోలేదు. ఇంజనీర్ల సీనియారిటి విషయంలోగాని ఎక్కడెక్కడ వుంచాలన్న విషయంలో గాని లేనిపోని అపోహలు వారిలో కలిగించడంవల్ల ఈ డిపార్ట్‌మెంటు అస్తవ్యస్తంగా తయారైనదని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ గురించి అనేక సార్లు ఇక్కడ చర్చించడం జరిగింది. దీనిగురించి ఇరిగేషన్ మినిష్టరు గారికి బాగా తెలిసివుండాలి. దీని యొక్క హెడ్ వర్క్స్ కర్నాటకలో వుంది. కెనాల్, బ్యారేజులో కొంత భాగం కర్నాటకలో వున్నా మిగిలిన భాగం ఆంధ్రలో వుంది, కొంత మహబూబునగర్ జిల్లాకు పారుతుంది. అక్కడ వున్న కన్‌స్ట్రక్షన్ స్లూయిన్ బంద్ చేయాలని 1980 నుండి చెప్పడం జరుగుతున్నది. అప్పుడు చీఫ్ ఇంజనీర్‌గా వున్న రాజారావుగారు, చీఫ్ సెక్రటరిగా వున్న రామన్ గారు అప్పటి మంత్రిగారు దానిని చూశారు. కాని ఆ కన్‌స్ట్రక్షన్ స్లూయిస్‌ను బంద్ చేయడానికి చర్యలు ఎవరూ తీసుకోలేదు. తెలంగాణాలో వెనుకబడిన జిల్లా మహబూబు నగర్ జిల్లాలో దీని క్రింద 87,500 ఎకరాలు సాగు క్రిందకు రావలసివుండగా 37,000 ఎకరాలకు కూడా నీరు అందివ్వ కుండా అవస్థ పెడుతున్నారు. రైతులకు కోర్టుకు వెళ్లే పరిస్థితి తీసుకురాకండి. There should be a political will for taking to this అని మాత్రమే మనవిచేస్తున్నాను. ముందుగా 1984 కు ముందు వున్న సీనియారిటిని పునరుద్ధరించండి. ఉద్యోగులలో, ముఖ్యంగా ఇంజనీర్లలో వున్న అసంతృప్తిని తొలగించండి. Try to find the realities as they are అప్పుడే సమన్య పరిష్కారం అవుతుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మాకు అందచేసిన రిపోర్టులో అనేక ప్రాజెక్టుల గురించి, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల గురించి తెలిపారు. వాటికి ఎక్కడైనా ఎలకేట్ చేశారా అని అడుగుతున్నాను. భీమా ప్రాజెక్టు విషయం చెప్పలేదు ఒక నయాపైసా ప్రావిజన్ చూపలేదు. బి. జె. పి. సోదరులు హైదరాబాదు వరకూ నడచివచ్చి రిప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే సంగంబండ రిజర్వాయర్ గురించి ఎక్కడా లేదు. నెట్టంపాడు ఫైనల్ ఇన్వెస్టిగేషన్‌కు ఒక డివిజన్ వేస్తామని చెప్పారు. ఇంతవరకూ వేయలేదు. ఈ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప పనులు ఏమైనా చేస్తున్నదా అని అడుగుతున్నాను. వర్క్స్ మ ఫస్ట్ జరగాలి, యిచ్చిన డబ్బు సక్రమంగా ఖర్చు పెట్టించాలన్నప్పుడు కాంట్రాక్టర్సు కెండర్సును ఎవాయిడ్ చేసి—అప్పుడు ప్రభుత్వం కన్‌స్ట్రక్షను కార్పొరేషను ఎందుకు పెట్టింది—కన్‌స్ట్రక్షను కార్పొరేషనును పునరుద్ధరించవలసిన అవసరం ఎంతైనా వుంది. వారి మీద గట్టి సూపర్‌విజన్ పెట్టి వర్క్స్ క్విక్‌గా చేయించ వలసిన అవసరం వుంది. ఇప్పుడు కొత్త పద్ధతి ఏమి పెట్టారంటే—ఆకలిగా వున్నవాడిని, ఉదయం పది గంటలకు భోజనం చేయవలసినవాడిని, రాత్రి పది గంటల వరకు ఉపవాసం వుంచి, అప్పుడు పంచభక్ష్య పరమాన్నం పెట్టి తినుమంటే వాడు ఏమి తింటాడు, ఆకలి చచ్చిపోయిందని తిన లేను అంటాడు. అలాగే ప్రాజెక్టులను You are starving them for want of funds till the month of January and February. ఫిబ్రవరిలో యిచ్చి మార్చిలో ఖర్చు పెట్టండి అంటే ఖర్చు పెట్టలేరు గాబట్టి ఆ డబ్బును మీరు అదివరకే అనుకున్న యింకొక చోటకు డైవర్ట్ చేసే తప్పుడు పద్ధతిని అవలంభిస్తున్నారు. దానివల్ల తీవ్ర పరిణామాలు వస్తాయి. ప్రజలు ఏమీ గ్రుడ్డి వారు కాదు. వారు జాగ్రత్తగా వాచ్ చేస్తున్నారు. మీకుబుద్ధి చెప్పడానికి సిద్ధపడి వున్నారు. ఇటువంటివి ఎవరు చేసినా వారికి చెప్పడానికి సిద్ధంగా వున్నారని మనవి చేస్తున్నాను. ఇక మేజరు యిరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురి అయిన వారికి కాంపన్సేషను యిచ్చే విషయం తీసుకున్నప్పుడు, శ్రీశైలం ప్రాజక్టు క్రింద ముంపుకు గురి అయినవారు వున్నారు. ఆలాగే వేర్వేరు ప్రాజక్టుల క్రింద భూములు మునిగిపోయిన వారు వున్నారు. వారిలో కొంత మంది డబ్బు లేక కోర్టులలో రిక్షాలు త్రొక్కుతూ బ్రతుకుతున్నారు. వారికి వున్న యిండ్లు, ఆస్తులు అన్నీ పోయినవి, కాని వారికి రావలసిన డబ్బు యివ్వకుండా ఆపుదల చేస్తున్నారు. దీనిలో మధ్యదళారీల పెద్దరికం ఎక్కువ అయిపోయింది. మధ్యదళారీలు తినడం ఎక్కువ అయిపోయింది. ఆఖరుకు కోర్టులు తీర్పులు యిచ్చినా యింతవరకు డిపాజిటు చేయడం లేదు. రాష్ట్రములో యీ పద్ధతిలో యంత్రాంగం నడుస్తూ వుంటే ప్రజలకు ఏమి భావన కలుగుతుంది ? అధికారులు ఏమి చేస్తారు ? ఈ వ్యవస్థలో వారికి ఫుర్సు యిబ్బందులతో ఏదో పద్ధతిలో నడుపుకుపోవాలని చూచినా, యీనాడున్న వ్యవస్థలో అయోమయ పరిస్థితులు ఏర్పడినవి. మంత్రులు ఏమీ చేయలేని పరిస్థితి, అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి వుంది, ఏమి చెప్పాలన్నా ఆన్నీ ఒకే వ్యక్తి చెప్పాలనే పద్ధతిలో నడుస్తూ వుంటే యిది ప్రజాస్వామ్యానికి మంచి లక్షణం కాదు. ఈ పద్ధతిలో యీ యంత్రాంగం మొత్తం వైఫల్యం చెందింది. ఈ రాష్ట్రములో వున్న యిరిగేషను డిపార్టుమెంటును చాలా అధ్వాన్న పరిస్థితులలోకి తీసుకుపోవడం జరిగిందని మనవి

చేస్తున్నాను. ఈ సందర్భంలో శ్రీశైలం రెన్ట్ బ్యాంకు కెనాల్ విషయం చెప్పక తప్పదు. శ్రీశైలం రెన్ట్ బ్యాంకు విషయంలో టన్నెల్ా, లిఫ్ట్ అని రెండింటి మధ్యన పెట్టారు. అది కాదు. యిది కాదు. లక్కిరెడ్డి పారంగం చేయు, లిఫ్ట్ లేదు, ఏది లేకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఒకసారి పారంగం చేస్తున్నామన్నారు. మరొకసారి లిఫ్ట్ చేస్తున్నామన్నారు, ఇంకొకసారి రెండు కలిపి చేస్తున్నామన్నారు. చేసింది ఏమీ లేదు. పారంగం పనుల్ చేయడానికి అని చెండర్స్ కాల్‌ఫర్ చేసిన మాట వాస్తవమా కాదా? రూపీ పేమెంటులో ఆ చెండర్స్ వచ్చినప్పటికీ రద్దు పరచుకున్న మాట వాస్తవం కాదా? ఆ విషయం మంత్రిగారిని చెప్పమనండి. ఈ ప్రాంతానికి టన్నల్ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని, అందుకని టన్నలే కావాలని మొదటి నుండి కోరుతున్నా... ఒకసారి మనుకు స్పీకర్ గారు అందరితో కలిపి ఒక సమావేశమును ఏర్పాటు చేశారు, మమ్మల్ని పిలవడం జరిగింది. ఆ సమావేశములో కొన్ని వివరాలు యిచ్చారు, మేము చేస్తున్నామన్నారు. అంతే. తరువాత పట్టించుకున్న వారు లేరు. ఏమాత్రం ఒక చోట మాత్రం లిఫ్ట్ కొరకు మోటార్లు కావాలని ఆర్డరు యిచ్చడానికి ప్రయత్నం చేస్తున్నామని పేజి నెం. 29 లో చెప్పారు. గత పారంగం ఏమి అయిపోయిందని అడుగుతున్నాను. Action is being taken for floating tenders for procurement of pumps for the lift scheme. అన్నప్పుడు, నేను అడుగుతున్నాను, ఆ టన్నల్ స్కీం ఏమి అయిపోయింది? ఈ ప్రభుత్వం మానివేసిందా? ఒక అధికార ప్రకటన చేయాలి. మీ పాలసీ ఏమిటి? టన్నల్ యిస్తున్నారా లేకపోతే లిఫ్ట్‌కు కట్టుబడి వుంటారా? టన్నల్ కొరకు చెండర్స్ కాల్‌ఫర్ చేసి మళ్ళీ రెన్యువల్ చేయకుండా ఎందుకు అవి వున్నారని అడుగుతున్నాను. ఈ లస్డస్యన్ష పరిస్థితులలో కంప్లీటుఅయిన శ్రీరాంసాగర్ ప్రాజక్టు వద్దకు వెళ్లి చూడడం జరిగింది. శ్రీరాంసాగరు ప్రాజక్టు నిజాంసాగరు ప్రాజక్టు సిల్టప్ అయిపోయి గేట్స్ ఆపరేట్ చేయలేని పరిస్థితి వుంది. శ్రీరాంసాగర్ ప్రాజక్టులో గేట్సు ఎందుకు ఆపరేట్ చేయడం లేదంటే, అందుకు చర్య ఎందుకుతీసుకోవడం లేదంటే, యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఆ ప్రాజక్టులో సిల్ట్ క్లియర్ చేయించాలని, రైతులకు లాభంకలిగించాలనే చిత్తశుద్ధి యీ ప్రభుత్వానికి లోపించిందని మనవి చేస్తున్నాను. ఆగత పెద్ద ప్రాజక్టులు కట్టిన చోట్ల వ్యవహారాలు చూస్తూ వుంటే ఒక వైపు బాధ కలుగుతుంది, మరో వైపు యీ సభలో చెప్పాలంటే సిగ్గు అనిపిస్తుంది. ఎందుకు యీ స్థాయి వచ్చింది? మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. దానికి రూట్ కాజు ఏమిటి అన్నప్పుడు మీ అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్, మీ యిన్‌కెపాసిటి, మీ యినెక్స్‌పీరియన్స్ because of lack of understanding, lack of depth in the Government. అనే విషయం మనవి చేస్తున్నాను. ఇక ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వ్యవహారం చూస్తే, బడ్జెటు స్పీచ్‌లో మంత్రిగారు రూ. 220 కోట్లు అని చెప్పారు. ఎక్నామిక్ బ్రెండ్స్‌లో రూ. 235.35 కోట్లు

అని చూపించారు. ఇక్కడ డిమాండులో రూ. 175.54 కోట్లు క్రింద చూపిస్తున్నారు. Which figure is correct? Why this is happening with the irrigation and power department? Are you not definite about what is the aomunt available to fou? If there is contradictory version, how are we to speak on the demand? ఏ ఫిగరును అధారిటేటివ్ ఫిగర్‌గా తీసుకోవాలో చెప్పండి. ఒకసారి ఎవేలబుల్ కెపాసిటి పవర్ జనరేషనుకుసంబంధించిన ప్రెండ్స్ చూస్తే—పేజి 28 ఆఫ్ ది బడ్జెటు స్పీచ్‌ను ఒకసారిచూడండి. మంత్రిగారి—ప్రభుత్వం యొక్క—అవగాహన ఎలా వచ్చిందంటే—రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రణాళికలు అమలు పర్చుకోడానికి బడ్జెటు వనర్లు అని చెబుతూ, మన రాష్ట్రానికి నెలవారీగా యిచ్చే కేంద్ర సహాయంలో, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కోతలు విధించడం ప్రారంభించింది. ఈ కేంద్ర సంస్థలకు చెల్లించవలసిన బాకీలేమీ లేవన్న రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి వాదాన్ని కేంద్రం లెక్క చేయలేదు. ఈ లావాదేవీం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల వివాదాలు వారికి వారే పరిష్కరించుకోవాలనిలన్న మా ప్రభుత్వ వాదాన్ని—కేంద్ర ప్రభుత్వం యింకా ఆమోదించవలసి వుంది, అంటే ఎంప్లైర్ పవర్ డిమాండు యొక్క బడ్జెట్ ప్రేమింగ్ It revolves round this sentence. అని మనవి చేస్తున్నాను. ఎందుకు చెప్పవలసి వస్తుందంటే—సెంటరుకు సంబంధించిన పబ్లిక్ అండర్ టేకింగ్స్, స్టేటుకు సంబంధించిన పబ్లిక్ అండర్ టేకింగ్స్ When they are constituted, both the State and Central Governments are linked up. వాటికి వచ్చే ఏర్స్, లావాదేవీలు, లోనింగ్ ప్రోగ్రాం ఏవైతేవున్నాయో, అవి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి గాక ఎవరికి సంబంధం వుంటుంది? ఇది మాకు సంబంధం లేదని మా వాదం వుంది కాబట్టి దానివల్ల వారికి సంబంధించిన వివాదాలు వారికి వారే పరిష్కరించుకోవాలనీ అన్నంత మాత్రాన మీ బాధ్యత పరిష్కారం కాదు. ఈనాడు ఎలక్ట్రిసిటి విషయం చూస్తే గ్రామాలు అంధకారమయంగా వుంటున్నవి. వారాల తరబడి ఎలక్ట్రిసిటి లేని పరిస్థితి ఉంటోంది. దానికితోడు లోఓల్టేజి వల్ల వేల మోటార్లు కాలిపోతున్నవి. ఎవరైనా ఒక ఎలక్ట్రిసిటి స్తంభం కావాలంటే మాసాల తరబడి రిక్విజిషన్ ఇచ్చినా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఆర్. ఇ. సి. క్రింద సాంక్షను అయిన ప్రాంతాలకు సంబంధించిన నిధులు తెచ్చుకొని డైవర్ట్ చేసి వేరే వాటి కొరకు వాడుకుంటున్నారు. ఏ ఏ గ్రాంటూ తెస్తే ఎన్ పి ఎస్. స్కీం క్రింద వచ్చాయో వాటిని ఎలక్ట్రిఫై చేయకుండా ఇన్‌కమ్‌టాక్స్ ఎగవేతను యివ్వకుండా వుండే పద్ధతిలో యంత్రాంగం నడుస్తున్నది. ఈ ఎఫెక్టివ్ పరిస్థితి వుంటే గోడౌన్స్‌లో వున్న స్టాక్స్‌ను పరిశీలిస్తే, అవసరమైనటువంటి పదహారువందల కోట్ల రూపాయల విలువ గలిగినటువంటి వాటిని ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంటు వారు తెచ్చి గోడౌన్స్‌లో పెట్టుకున్నారు. ఎవరి సొత్తు? ఎందుకు తెచ్చుకున్నారు? ఎవరికి అమ్మడం లేనటువంటివి—దీనిలో వున్న లావాదేవీలు ఎంత? ఎవరెవరికి వున్న భాగం ఎంత? ఈ వంద కోట్ల రూపాయలకు సంబంధించిన వ్యవహారానికిసంబంధించి చెప్పకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

ఈ మధ్య అసెంబ్లీలో చర్చకు కూడా వచ్చింది సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్స్ పబ్లిక్ సెక్టారు కు సంబంధించినవారి వద్ద కొనకుండా ప్రయివేటువారి దగ్గర కొన్నారు. ఆ నిధంగా ఎందుకు కొనడానికి వచ్చిందని అంటే జవాబు లేదు. సింగిల్ ఫేజుకు సంబంధించి మోటార్లు లేవు మన దగ్గర, అలాగే సింగిల్ ఫేజుకు మ 12-20

సంబంధించిన లైన్సు లేవు, సింగిల్ ఫేజుకు సంబంధించిన ట్రాన్సుమిషన్సులేవు. అవేమీ లేకుండా సింగిల్ ఫేజుకు సంబంధించిన ట్రాన్సుఫార్మర్సు ఎందుకు తెచ్చి పెట్టారని అడిగితే జవాబు లేదు. ఈ పద్ధతులలో ఎంక్వైరీ డిపార్ట్‌మెంటును నడుపుతున్నారు. గ్రామాలలో రోజూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, రోజూ ప్రజలకు కలుగు తున్నటువంటి ఇక్కట్లు చూస్తూ ఉంటే అవుట్ ఆఫ్ యాంగిష్ చెబుతున్నాము మీకు ప్రభుత్వం నడపడానికి అవకాశం వచ్చింది. వచ్చిన అవకాశాన్ని మీరు సద్వినియోగం చేసుకోండి. మీరు రాష్ట్రాన్ని ప్రక్షాళన చేస్తామని అంటున్నారు. ప్రక్షాళన ఎక్కడా జరగడం లేదు కాని రోజురోజుకు మలినం పేర్కొని పోతున్నది. ఈ మలినం యొక్క మట్టే మొత్తం రాష్ట్రాన్ని ఈనాడు అవరించిందని మనవిచేస్తున్నాను. ఈ మలినాన్ని ఇంకా కన్‌సాలిడేట్ చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది తప్ప ప్రక్షాళన కార్యక్రమం లేదు. It has totally failed to solve the problems of the people. These demands are not to the records, or to the facts. అసలు వాస్తవాలకు ఈ డిమాండ్సుకు ఎటువంటి పొంతన లేదని మనవిచేస్తూ వాకౌట్ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

చిన్నతరహా సాగునీటి శాఖామాత్యులు (శ్రీ జి. నాగిరెడ్డి) :—అధ్యక్షా, మనిషి ప్రాథమిక అవసరాలలో అత్యవసరమైనది తిండి.

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, వారు మేజరు ఇరిగేషను డిమాండు గురించి చెబుతున్నారా లేక మైనర్ ఇరిగేషను డిమాండు గురించి చెబుతున్నారా ?

శ్రీ జి. నాగిరెడ్డి :— రెండింటి గురించీ చెబుతున్నాను.

డాక్టర్ ఎమ్. వి. మైసూరా రెడ్డి :—మేజరు ఇరిగేషను డిమాండుపైన ముఖ్యమంత్రిగారు సమాధానంచెబితే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— ముఖ్యమంత్రిగారు అక్కరలేదు. ఇరిగేషను మినిస్టరుగారు ఉన్నారు. వారు చెబుతారు.

డాక్టర్ ఎమ్. వి. మైసూరా రెడ్డి:— మేజర్ ఇరిగేషను పెద్ద డిమాండు. దానికి సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయి. అందుచేత ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ జి. నాగిరెడ్డి:— అధ్యక్షా, మేజర్ ఇరిగేషనుకు, మైనర్ ఇరిగేషనుకు నేనే సమాధానం చెబుతాను. మనిషికి తిండి, గుడ్డ, నీరు,—ఈ మూడు ప్రాథమిక అవసరాలని అందరికీ తెలిసిన విషయమే. తినడానికి తిండి విషయంలో అయినా పాగు నీరు కావాలి. త్రాగడానికి నీరు సరేసరి. మనిషి దైనందిన జీవితంలో ఈ నీటి—పారుదల అనేది ఎంత ముఖ్యమో తమకు, ఈ సభకు తెలిసిన విషయమే. ఈనాడు

యావత్ భారతదేశంలో వ్యవసాయక రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల రంగం ఎంతో ప్రాధాన్యత వహించి ఉంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, భారీ నీటిపారుదలకు సంబంధించిన విషయాలు వారు చెప్పడానికి మీరు అనుమతి ఇచ్చారా? మేము అరణ్యరోదన క్రింద చెప్పుకొని పోవడమేనా? మంత్రివర్యుల పరిధి మంత్రివర్యులకు ఉంది, వారి తిప్పలు వారు పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఏకైక హీరో నాయకుడు. మేజర్ ఇరిగేషను ముఖ్యమంత్రి గారి పోర్టుఫోలియో. అందుచేత ఆయనే చెబితే బాగుంటుంది.

శ్రీ. జి. నాగిరెడ్డి :— సమరసింహారెడ్డిగారు అన్ని విషయాలు తెలిసినవారు, యోగ్యులు. చీఫ్ మినిష్టరుగారు సమాధానాలు చెప్పడానికి కొంతమంది మంత్రులకు సబ్జక్ట్స్ కేటాయించిన విషయం మీకు తెలుసు, సభాధ్యక్షులు అనుమతించిన విషయమూ తెలుసు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ముఖ్యమంత్రిగారు సమాధానాలు చెప్పడానికి పవర్సు డెలిగేట్ చేశారు. ఇప్పుడు మైనర్ ఇరిగేషను మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత సభ్యులు క్లారిఫికేషన్సు అడిగితే బాగుంటుంది.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :—మేజరు ఇరిగేషను గురించి మైనరు ఇరిగేషను మంత్రి గారు సమాధానం ఎలాగ చెబుతారు? ముఖ్యమంత్రిగారు వారికి పవర్సు డిలి గేట్ చేసారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మేజరు ఇరిగేషను మీద చీఫ్ మినిష్టరుగారు ఇది వరకే డెలిగేట్ చేయడం, అది హవున్‌లో ఎనౌన్సు చేయడం జరిగింది.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—అది క్వశ్చన్స్ అండ్ ఆన్సర్సుకు మాత్రమే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— అన్నింటికీ.

శ్రీ జి. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఈ విషయంలో 11 మంది గౌరవసభ్యులు ఎంతో ఆసక్తిగా, ఎంతో ఉత్సాహంగా మాట్లాడడం జరిగింది. ఈ విషయంగా ప్రభుత్వం తరపున 4 నిమిషాలలో నేను పాలసీ స్టేట్‌మెంటు చదివిన తరువాత గౌరవనీయులైన సభ్యులు 11 మంది మాట్లాడిన విషయాలకు సంబంధించి విడివిడిగా సమాధానాలు చెబుతాము.

మన రాష్ట్రం, కృష్ణా, గోదావరి, పినాకిని మొదలైన 37 నదులతో పుణ్య భూమిగా ధాన్యాగారంగా పేరు గాంచింది. మన రాష్ట్రంలో ప్రవాహ జల పరిణామంతో పాటు భూగర్భ జల వనరులు కూడా తగిన మోతాదులో ఉన్నాయి. ఈ రెండింటి సమన్వయ వినియోగం సాధించి, రాష్ట్ర ప్రగతిని శీఘ్రతరం చేయడమే ఈ ప్రభుత్వ ధ్యేయం. ఈ పంచవత్సరం విస్తృతంగా, అనుకున్నదానికంటే ఎక్కువగా నీటి సౌకర్యం కలుగజేయగలిగాము.

తెలుగు గంగ, శ్రీశైలం కుడి ఎడను కాలువలూ, బుగ్గవంక, కొలానవాలు, వరద రాజస్వామి ప్రాజక్టు మొదలైన ఎన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజక్టుల నిర్మాణం మన రాష్ట్రం చేపట్టింది. పులిచింతల ప్రాజక్టు, తుంగభద్రా కర్వకహిత జలాశయమునకు సుంకేసుల బ్యారేజికి ఈ ప్రభుత్వం పరిపాలనా మోదం యిచ్చింది. గాలేరు-నగిరి సుజల స్రవంతి పథకానికి రూపకల్పన జరుగుతున్న విషయం గౌరవసభ్యులందరికీ తెలిసిన విషయమే. జంటనగరాల త్రాగునీటి సమస్యకు కూడా శాశ్వత పరిష్కారంగా కొత్త పథకం రూపు దిద్దుకుంటున్నది.

తరతరాలుగా కరువు కోరలలో చిక్కి తీవ్ర దుర్భిక్ష ప్రాంతంగా ఉంటున్న రాయలసీమకు నీరందించడానికి రూపొందించిన తెలుగు గంగ నిర్మాణ కార్యక్రమాలను చురుకుగా కొనసాగిస్తున్నాము. దీనిని సకాలంలో పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పని చేస్తున్నది. శ్రీశైలం కుడికాలువ నిర్మాణం వలన కడప, కర్నూలు జిల్లాలలో దాదాపు 1.9 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వబడుతుంది.

• శ్రీ డి. కె. నరసింహా రెడ్డి :—మంత్రిగారు వ్రాసుకొని వచ్చినది చదువుతున్నారు.

శ్రీ జి. నాగిరెడ్డి :— పాలసీ స్టేట్‌మెంటు వ్రాసి చదివినా తప్పు లేదు. అసలు సరంగా అభ్యంతరాలు లేవనీయడంలో అర్థం లేదు. ఈ స్టేట్‌మెంటు మీద తరువాత గౌరవ సభ్యులు 11 మంది చెప్పిన విషయాలకు నేను విడివిడిగా సమాధానం చెబుతాను.

డాక్టర్ ఎమ్. వి. మైసూరా రెడ్డి :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మేము ఏవైతే సమస్యలు లేవనెత్తామో వాటి మీద మంత్రిగారు సమాధానం ఇవ్వవలసి ఉండగా వారు వ్రాసిన రెప్లై మాత్రమే చదువుతున్నారు.

శ్రీ జి. నాగిరెడ్డి :— 11 మంది సభ్యులు మాట్లాడిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద మాట్లాడితే అప్పుడు చెప్పవలసిన విషయాలు చెప్పడానికి ప్రయత్నిస్తే ఎలా? ఇప్పుడు మీరు చెప్పిన విషయాలకు మేము సమాధానాలు చెప్పడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఎం. వెంకటస్వామి రెడ్డి :— పుణ్య భూమి అని చెబితే అది పాలసీ అవుతుందా? ఇదెలాగో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ జి. నాగిరెడ్డి :— మీరు ఎంత సేపు మాట్లాడినా విన్నాము. మేము మూడు నిమిషములు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదంటే మీకెంత ఓపిక నశించిందో ఒక్కసారి ఆలోచించండి.

ప్రపంచ బ్యాంకు సహాయం చేస్తున్నంతవరకు ప్రతిమినరీస్ దాదాపుగా పూర్తి అయ్యాయి. మిగతా పనులు వేగంగా పూర్తి చేయటానికి ప్రయత్నం చేస్తున్నాం. సుంకేసుల బ్యారేజి వల్ల 100 సంవత్సరాలనాటి అనకట్ట [illegible] వరదలు మొదలైన వాటివల్ల వచ్చే [illegible]

తగ్గించి, అలనాటి కర్నూలు-కడప కాలువకు పునర్జీవం ఇచ్చి పారకాన్ని క్రమబద్ధం చేయబడుతుంది. ఈ ప్రాజక్టును 5 సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రాథమిక అంచనా. అయినా రాయలసీమ ప్రజలకు వరప్రసాదం లాంటి ఈ బ్యారేజీని రెండు సంవ 12-30
త్సరాలలోనే పూర్తి చేయాలని మా సంకల్పం. ఇందుకు దృఢతర దీక్షతో ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. కరువు పీడిత మహబూబ్‌నగర్ జిల్లాకు నీరందించడానికి ప్రియదర్శినీ జూరాల ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్నది. ఈ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు పెచ్చు మోతాదులో నిధులు సమకూరుస్తూ చురుకుగా పనులను కొనసాగిస్తున్నది. 1983 వరకు నత్త నడక నడుస్తున్న ఈ ప్రాజెక్టు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి క్రమేపీ నిధుల విడుదలను పెంచుతూ పాలకు 20 కోట్ల రూపాయలు వినియోగించుకునే సామర్థ్యాన్ని చేకూర్చడం జరిగింది. ఇప్పుడు 1990లో 40,000 ఎకరాల రబీ పంటకు నీరివ్వగలమనే నమ్మకంతో ఈ ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నది.....

శ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు:— మంత్రిగారు చాలా సమర్థంగా జవాబు ఇస్తారనే నమ్మకం నాకు ఉంది. మంత్రిగారు చదివినట్లయితే—హి కేన్ రిప్లయి అని ఉంది చదివే ప్రివిజిన్ లేదు—వారు ఎంతవరకు చదువబోతున్నారు? అరగంటా, గంటా, ఎంతసేపు చదువుతారు నాకు అర్థం కావడం లేదు—మంత్రిగారు నాలుగు ముచ్చట్లు చెపితే క్లారిఫికేషన్స్ ఇస్తే నరిపోతుంది.

శ్రీ జి. నాగిరెడ్డి:— రెండు నిమిషాల్లో అయిపోతుంది తర్వాత సభ్యులు అడిగిన అన్నింటికి సమాధానం చెపుతాను.

అలాగే అలగనూరు కర్షక జలాశయం కడప కర్నూలు కాలువ క్రింద రైతులకు ఎంతో మేలు చేస్తుంది. ఎంత కాలం మంచి కరువుకన్న తాలూకా వాసులకు ఈ ప్రభుత్వం కల్పించిన వరమతి యిది. ఈ అలగనూరు జలాశయం పూర్తి స్థాయిలో సంతృప్తికరంగా రూపకల్పన చేయబడి త్వరలోనే ప్రారంభించబడుతున్నది. ఇందుకు అవసరమైన పరిపాలనామోదం కూడా ఇవ్వబడింది. అంచనాలు తయారవుతున్నాయి. త్వరలోనే టెండర్లు పిలవబడుతాయి.

కృష్ణా నదిపైన పులిచింతల ప్రాజెక్టువల్ల నాగార్జునసాగర్ క్రింద నుంచి వృథాగా సముద్రంలోకి పోయే నీటిని, నిలుపచేసి ఆయకట్టుకు సకాలంలో నీరు అందించడం జరుగుతుంది. దీనివల్ల శ్రీశైలం వద్ద మిగిలే నీటిని రాయలసీమకు తరలించడానికి వీలు కలుగుతుంది. పులిచింతల రిజర్వాయర్‌కు ప్రభుత్వం పరిపాలనామోదాన్నిచ్చి ఒక వర్కిల్ కూడా ప్రారంభించాలని అనుకుంటున్నది. అల్లాగే వీలేరు ప్రాజెక్టు, వంశధార మొదలైనవి.

అనంతపురం, ధర్మవరం, యాడికి ప్రాంతాల్లో దీర్ఘకాలంగా అనావృష్టి కి తుత్యే ప్రాంతాల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని, లక్ష ఎకరాల సాగు నిమిత్తం కాలువల [illegible] ప్రారంభించబడింది. మెళ్ళ ఆహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు [illegible] ప్రారంభించబడినవి. శ్రీ బి. వీ. పెచ్. వీల్. పి. నుంచి పి. ఎ. బి. ఆర్‌కు

నీరందించే లింకు కాలువ ప్రత్యేకం పనులు వెనువెంటనే చేపట్టడం జరుగుతుంది. ధర్మవరం కాలువ, మధ్య పెన్నార్ ఉత్తర కాలువ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. రాయలసీమకు కృష్ణా జలాలను విడుదల చేసేందుకు, మిట్టకండాల డీప్ కట్‌ను ప్రత్యేకించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కృష్ణానదీ జలాలను కుందు లోయలోకి మళ్లించడం చేయడం జరిగింది.

చిన్నతరహా నీటి పారుదల రంగంలో అనేక రకాల అభివృద్ధిని సాధించాలనే కృత నిశ్చయంతో ఉన్నాము. గత ప్రణాళికాంతం కంటే నాలుగు రెట్లు అభివృద్ధి సాధించాము. 594 ఊట చెరువులు, పెక్కు చెక్ డ్యాంల నిర్మాణంతో సాగు పద్ధతుల్లో నూతన అధ్యాయాన్ని ప్రారంభించటం జరిగింది.....

(ఇంటరప్షన్)

1989–90 సంవత్సరానికి 30 కోట్ల రూపాయలు చిన్ననీటి వనరుల కోసం అడగటం జరిగింది. రాగల సంవత్సరంలో 15,000 హెక్టార్లకు కొత్తగా వీరివ్వడం జరుగుతుంది. 9000 హెక్టార్లలో పారకం క్రమబద్ధం చేయబడుతుంది. యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ ఎయిడ్ క్రింద 7.437 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. దీని క్రింద 17,700 హెక్టార్లు క్రొత్తగా పాగులోకి తీసుకురావడం జరుగుతుంది. 1983లో ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు వెనుకబడిన, క్షామపీడిత ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యత యిచ్చి తెలుగు గంగ, శ్రీశైలం, నుంకేసుల, అలగనూరు రాజోలిబండ కార్యక్రమాలను శీఘ్రంగా పూర్తి చేస్తున్నాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— వీరు నూతన మంత్రులు కనుక మార్జిన్ ఇస్తాము. చదవకుండా నాలుగు ముచ్చట్లు చెప్పమనండి లేకపోతే మీరు చెప్పినవి ఆచరణలో పెట్టం అనండి భగవంతరావుగారు ఆర్థిక మంత్రి ఉండేవారు ఒక్క వాక్యంలో జవాబు చెప్పేసే వారు చదవడం న్యాయం కాదు రాయలసీమ వారు ఇరిగేషన్ మీద ఎక్కువే చెప్పండి.

శ్రీ పి. వెంకటపతి:— ఇరిగేషన్ కాల్వలలోకి నీరు వచ్చినా రాకపోయినా ఈ ఉపన్యాసం వరదలో కొట్టుకపోయేట్లు ఉన్నాము.

శ్రీ జి. నాగిరెడ్డి:— పదకొండు మంది గౌరవ సభ్యులు మాట్లాడిన విషయాలు కొన్ని ఉన్నాయి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రింద 1990తో పాక్షికంగా నీరు ఇస్తారా అసంభవం అని సమరసింహారెడ్డిగారు అన్నారు. శ్రీశైలం ఎడమ కాలువ సుధీంద్ర లిఫ్ట్, టన్నలా అన్నారు. ఇలాంటి కామన్ పాయింట్స్‌ను ఆలోచిస్తూవస్తే ప్రభుత్వం ఏమి విధానంగా చెప్పిందో ప్రియదర్శిని ప్రాజెక్టు గానీ తెలుగు గంగ గానీ పాక్షికంగా నీరు ఇస్తామని చెప్పిందో తప్పకుండా అమలు చేస్తామని మనవి చేస్తున్నాను. శ్రీశైలం ఎడమ కాల్వ విషయంలో లిఫ్ట్, టన్నల్ రెండూ కన్సిడర్ చేస్తున్నది ప్రభుత్వం. కామన్ పాయింట్ వరకు ఎక్కడైతే రెండు ప్రారంభించాలో అక్కడి వరకు ప్రభుత్వం రెండూ సమదృష్టితో చూస్తుంది. టన్నల్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఫారిన్ ఎక్స్‌చేంజి విషయంలో వ్రాస్తే ఇంతవరకు అక్కడి నుంచి జవాబు రాలేదు. టన్నెల్

చేయాలి-లిఫ్ట్ చేయాలి అన్నప్పుడు లిఫ్ట్ అయితే వెంటనే చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అవసరమైన టర్బయిన్స్, పెండర్స్ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటున్నది. అక్కంపల్లి రిజర్వాయర్ విషయంలో కూడా ప్రభుత్వం ఏవిధంగా చొరవ తీసుకున్నది మీకు తెలుసు. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ గాలేరి నగిరి సుజల స్రవంతి ఎక్కడ ఉంది, గాలిలో నుంచి వచ్చింది అన్నారు. వాస్తవంగా ఆయనే గాలిలో నుంచి వచ్చింది అంటూనే గాలేరి నగిరి సుజల స్రవంతి మేము ఏనాడో ఈ శ్రీశైలం కుడి కాల్వ నుంచి మైలవరంకు టేగ్‌ఆన్ చేసి, అక్కడి నుంచి నగిరి వరకు తీసుకురావాలని అనుకున్నాము, అది మా కాంగ్రెసు సిద్ధాంతం, కాంగ్రెసు పాలసీ అని అంతకు ముందు ఆయన మాట్లాడుతూ చెప్పడం జరిగింది.....

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—ఆయన చదివే స్పీడు కంటే చెప్పే స్పీడు ఎక్కువయింది కాస్త స్పీడు తగ్గించమనండి.

శ్రీ జి. నాగిరెడ్డి:— చదవద్దు అన్నారు—చెపుతుంటే వద్దు అంటున్నారు పోనీ పాస్ చేద్దామంటే అందుకు సరే...

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— ఆగమన లేదు-స్పీడు తగ్గించమని చెపుతున్నాను—సభ్యులు ఏమీ చెప్పారో దానికి చెప్పమని అన్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:— గాలేరు నగరి సుజల స్రవంతి విషయంలో మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ ఈ పథకం అసలు లేదు, గాలిలో పోతుందా, క్రింద గ్రేవిటీలో పోతుందా, ఇది సాధ్యమే కాదు అన్నారు. ఆయన ఇంకొక దశలో అదే ఉపన్యాసంలో మాట్లాడుతూ—రికార్డ్స్ తీసి చూస్తే తెలుస్తుంది-శ్రీశైలం కుడి కాల్వ నుంచి మైలవరం డ్యాం వరకు ఎక్స్‌కెవేషన్ తీసుకువెళ్లి అక్కడి నుంచి నగిరి వరకు తీసుకువెళ్లే ఒక పథకాన్ని మేము రూపొందించి పెట్టి ఉన్నాము, కాంగ్రెసు ప్రభుత్వం ఎప్పుడో 15 సంవత్సరాల క్రితం అని చెప్పడం జరిగింది.....

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి:— రాయలసీమ ఉద్యమం సందర్భంలో రాయలసీమ సంయుక్త కార్యాచరణ సంఘం తరపున ఇచ్చిన రిపోర్టులో ఉంది అది.

శ్రీ జి. నాగిరెడ్డి:— వారు గంటసేపు మాట్లాడినా మేము ఓపికతో విన్నాము—కనీసం పది నిమిషాలు మాట్లాడడానికి ఇలా అడ్డం వస్తే ఎలా?

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి:— సత్యదూరమైన విషయాలు చెప్పవద్దు...

శ్రీ జి. నాగిరెడ్డి:— సత్యదూరం కాదు—రికార్డ్స్ తీసి చూడండి తెలుస్తుంది—ప్రతి దానికి—ఇన్ని వేల కోట్ల రూపాయలు—ఆ పునాది వేశారు—ఇంత పెద్ద ప్రాజక్ట్స్, అంత పెద్ద ప్రాజక్ట్స్ తీసుకున్నారు అంటే—ఈ ప్రభుత్వానికి ఉన్న వనరులు ఏమిటి?—ఆ వనరులలో సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు ఇతర పద్దులకు సమంగా కేటాయిస్తే మనకు ఎంత వస్తుంది ఆలోచించాలి. గౌరవ సభ్యులకు ఇది వ్యవసాయ రాష్ట్రం, సాగునీరు ఎంతో ముఖ్యమని తెలుసు—ఇదే ఇచ్చంపల్లి, ఇదే గాలేరు నగిరి, తెలుగు గంగ ప్రాజక్ట్సును రు 800 కోట్లు గాని 1000 కోట్లు గాని 2000 కోట్లు

పై చిలుకు గాని పెట్టుబడి అయ్యే ఈ పథకాలు ఉన్నప్పుడు ఎందుకు కేంద్రప్రభుత్వం తన స్వంత పథకాలుగా డక్లేర్ చేసి, మొత్తం డబ్బు కేంద్రం ఇచ్చి చేపట్టకూడదు అని ప్రభావంగా అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఉన్న విధులు ఏమిటి? ఈ ప్రభుత్వానికి ఉన్న బడ్జెటు ఏమిటి? ఉన్న బడ్జెటులో ఏవిధంగా సమన్వయం చేసుకోవాలి, ఏవిధంగా ఈ ప్రాజక్టులు అన్నీ తీసుకోవాలి ఆలోచన చేయపలసిందిగా
మ 12-40 నేను గౌరవనీయ సభ్యులను కోరుతున్నాను. కొన్ని పథకాలు భారీ ప్రాజెక్టులకు సంబంధించి క్లియరెన్సు రావలసినటువంటి విషయమై ఎన్ని పెండింగులో ఉన్నాయో తమరికి తెలుసు. భారీ ప్రాజెక్టుల నిర్మాణము కేంద్ర ప్రభుత్వము తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అప్పుడే ఈ రాష్ట్రములో అనుకున్నదానికంటె ఎక్కువగా సత్వరంగా ప్రగతి సాధించడానికి వీలు వుంటుందని మనవి చేస్తున్నాను. శ్రీ సి. నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ భీమా ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం దీని విషయం క్షుణ్ణంగా పరిశీలించి, రెండు చోట్ల లిఫ్ట్ విషయం ఆలోచించి ప్రిలిమినరీ రిపోర్టు తయారు చేసి సెంట్రల్ వాటరు అండ్ పవరు కమీషనుకు పంపడం జరిగింది. యిది తిరిగి వచ్చాక భీమా ప్రాజెక్టు గురించి ఆలోచించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు గారు మాట్లాడుతూ శ్రీరాంసాగరు ప్రాజెక్టు విషయంలో గత రెండు సంవత్సరాలుగా వరల్డ్ బ్యాంకు లోన్సు వచ్చినా పెండర్సు కాల్ఫర్ చేసినా—యింకా ఆ వర్కు పూర్తి చేయడానికి కేటాయించడానికి వీలు కలుగని వర్షిస్తున్నాయి, అని వారు చెప్పడం జరిగింది. పెండర్సు పిలిచిన తరువాత—బిడ్డింగ్సు విషయంలో వారు ఒప్పుకోవడంలో ఆలస్యం అవుతున్నది. వారు ఆమోదాన్ని తెలపడంలో ఆలస్యమయినదని కాబట్టి ఈ విషయంలో ఆలస్యమయినదని మనవి చేస్తున్నాను. సప్లిమెంటరీ స్కీమ్సు విషయంలో లోయర్ మానేరు డాము అపర్కమలు చేయమంటున్నారు. పెయిల్ ఎండ్ భూములకు లండేలాసు చూడాలని గౌరవ సభ్యులు కోరడం జరిగింది. ప్రభుత్వము తప్పకుండా దీని గురించి ఆలోచన చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. పోతిరెడ్డిపాలెం రెగ్యులేటరు, పెలుగు గంగ, శ్రీశైలం ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ వాటి గురించి పాయింట్ అవుట్ చేయడం జరిగింది. వాటన్నింటి గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఏవి ఎప్పుడు తీసుకోవాలి, ఏ కార్యక్రమం అమలు జరపాలి అనే విషయాలు నిధుల మీద ఆధారపడి ఉంటుందని, దీని మీద తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను. నరసింహారెడ్డి గారు కరీంనగరు, వరంగల్లు, నల్లగొండ 2,20,000 ఎకరాలు పాగు అయ్యేందుకు ఎత్తిపోతల పథకాలు శ్రీరాంసాగరు ప్రాజెక్టు క్రింద అమలు చేయాలని చెప్పారు. దీని మీద ఇన్వెస్టిగేషను పూర్తి చేసి సెంట్రల్ వాటర్ అండ్ పవరు కమీషనుకు పంపడం జరిగింది. కాస్ట్ ఆఫ్ ఏకర్ ఎక్కువగా ఉంది, నీట మునిగే భూములు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి దీని గురించి తిరిగి ఆలోచించమని మాకు తిరిగి పంపడం జరిగింది. దీని విషయంలో రీ సర్వే చేస్తున్నాము. గౌరవ సభ్యులు మాట్లాడిన విషయాలు మీద సప్లిమెంటరీ రూపములో వారు ప్రశ్నలు అడిగితే నేను వాటికి సమాధానం చెబుతాను .... ..

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— నేను నా ఉపన్యాసం మొదట్లోనే ఫిగర్సు గురించి అడిగాను. వారు జవాబులో చెబుతారేమో అని చూశాను. కాని వారి జవాబులో దీని గురించి ప్రస్తావించలేదు... ..

శ్రీ జి. నాగిరెడ్డి:— ప్లాను, నాన్ ప్లాను గ్రాస్, నెట్ అని ఈ విధంగా ఉంటాయి. అని ఒకొక్కసారి మారుతూ ఉంటాయి. గౌరవ సభ్యులకు దీని విషయంలో నాకంటే వారికే బాగా తెలుసు. దీనిని దయచేసి అర్థము చేసుకోవలసి ఉంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— నాన్ ప్లాను, ప్లాను బడ్జెట్‌లో ఒక భాగమే. 350 కోట్ల రూపాయలు ఒక్కసారి 750 కోట్ల రూపాయలుగా ఎట్లాగు మారిపోయింది. తీసి వేసినా, కలిపినా ఎట్లాగు ఆ ఫిగరు వచ్చింది? దయచేసి మంత్రిగారు దీని గురించి బ్రేక్ అప్ యివ్వాలి. మంత్రిగారికి తెలియకపోతే అధికారులను అడిగి యివ్వమ్మనండి.

శ్రీ జి. నాగిరెడ్డి:— శ్రీ సమరసింహారెడ్డి గారికి బాగా తెలుసు. నన్ను యిబ్బందిలో పెడుతున్నారు. ప్లాను, నాన్ ప్లాను మారుతూ ఉంటాయి. మీరు సవరించబోయే బడ్జెట్ యిట్లాగే ఉంటుంది. నేను సవరించిన బడ్జెట్ యిట్లాగే ఉంటుంది. మీరు సవరించబోయే బడ్జెట్ కూడా యిట్లాగే...

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:— వారు ఏ ఎమౌంట్‌ను శాంక్షను చేయమని అడుగుతున్నారు? బడ్జెట్ స్పీచ్‌లో ఉన్నదా? డిమాండులో ఉన్న దాని గురించి అడుగుతున్నారా? దేని గురించి అడుగుతున్నారు? దేనికి సంబంధించినది? ఎమౌంట్ ఎంతో చెప్పండి.. ...మా పూటకు టిక్కెట్ యిమ్మంటే ఎట్లాగు?

శ్రీ జి. నాగిరెడ్డి:— బడ్జెట్ పుస్తకాలు మేటర్ మూడ ఉన్నాయి. వారికి ఏవిధంగా ఆ ఫిగర్సు మారిపోయాయో విషయం తెలుసు. ప్లాను విషయం చెప్పమంటారా? నాన్ ప్లాను విషయం చెప్పమంటారా? ఏ ఫిగర్సు గురించి చెప్పమంటారు? మీరు దేని గురించి చెప్పమంటే దాని గురించి చెబుతాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ముందు సవరు మినిస్టరు గారిని మాట్లాడ నీయండి. సవరు మినిస్టరు గారు మాట్లాడుతారు... ..

శ్రీ యం. రాజయ్య:— అధ్యక్షా, నిద్యుచ్ఛక్తి ఎమౌంటు మీద మాట్లాడి నప్పుడు ఇరిగేషను పవరు కలిపి చాలామంది సభ్యులు మాట్లాడినారు. గౌరవసభ్యులు డా. యం. వి. మైసూరారెడ్డి, శ్రీ డి. కె. సమరసింహారెడ్డి, శ్రీ సి.హెచ్. విటల్‌రెడ్డి, శ్రీ సి. వర్ధిరెడ్డి, శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు, శ్రీ టి. పద్మయ్య మొదలైన గౌరవ సభ్యులు మాట్లాడుతూ పవరును గురించి చాలా ఎంపోకన చెందుతూ...విద్యుత్ గురించి గ్రామాలలో చాలా యిబ్బందులు ఉన్నాయని చెప్పారు. బయట ఏమో యిబ్బందులు ఉన్నాయో తెలియదు గాని అంక్కడ [illegible] గౌరవ సభ్యులు చాలా

ఆంధ్రోళన వ్యక్తము చేస్తూ కొన్ని పాయంట్సు రైజు చేశారు. అందులో పవరు సెక్టారుకు సరియైన కేటాయింపులు జరుగలేదని ఒకటి, అంతా జల విద్యుత్ మీద ఆధారపడి ఉంటున్నారు, తప్ప ధర్మల్ మీద ఎక్కువ కాన్సెంట్రేట్ చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వము నుంచి ఏ రేషియో నుంచి వస్తున్నదీ తెలియదు కాని యింకా ఎక్కువ పెంచుకోవాలని, రివర్సుబుల్ టర్బన్స్ ఉపయోగించుకోవడం లేదని, ధ్రాష్ట విద్యుత్ మండలిలో అవినీతి, లంచగొండితనం గురించి మొదలైన విషయాలు గురించి చాలావరకు చాలామంది గౌరవ సభ్యులు వివులీకరించడంజరిగింది. సాధ్యమైనంత వరకు పూర్తిగా చెప్పలేక పోయినప్పటికి-సభ్యులు రైజు చేసినటువంటి పాయింట్సుకు సమాధానం చెప్పాలని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా ఈ పవరు డిమాండు విషయంలో జనరేషను విషయంలో ఆ సంవత్సరము లో ఎంత ఉంది, ఎంా సంవత్సము ఎంత ఉంది అనే విషయాలు గురించి చాలామంది సభ్యులు చెప్పినప్పుడు పవరు జనరేషము విషయం తీసుకున్నప్పుడు అయిదవ పంచవర్ష ప్రణాళిక అంతము వరకు ఇన్స్టాల్డ్ కెపాసిటీ 1979-80 సంవత్సరానికి 1818 మెగావాట్స్ అని తమరి ద్వారా గౌరవ
మ 12-50 సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇదే 1988-89 లో 3,615 మెగావాట్స్‌కుపెరిగింది. ఈనాడు పెంట్రల్ సెక్టారు నుండి మనకు వచ్చే దాన్ని కలుపుకుంటే, 4,053 మెగావాట్స్‌కు పెరిగిందని మనవిచేస్తున్నాము. ఈ డిమాండు ప్రతి సంవత్సరము పెరుగుతూనే వుంది.1982-83లో దాదాపు 5లక్షల పంపుసెట్స్‌కు విద్యుచ్ఛక్తి ఇస్తే, ఈనాడు 10 లక్షలకు పెరిగింది. ప్రతి సంవత్సరము లక్ష కనెక్షన్స్ ఇస్తున్నాము. ప్రతి సంవత్సరము డిమాండు 10 శాతం పెరుగుతూనే వుంది. అందులో భాగంగానే ధర్మల్ స్టేషన్స్‌ను కూడా పెంచుకొన్నాము. హైడల్స్‌ను కూడా పెంచుకొన్నాము. దాన్ని గురించి ఒక సారి ఆలోచన చేస్తే, విజయవాడలో ఏదయితే నెలకొల్పబడుతున్నదో అది ధర్మల్ పవర్ స్టేషన్ 210 మెగావాట్స్‌తో సెప్టెంబరు 1989 లో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ అక్కడ కూడా హైడల్ ద్వారా 66 మెగావాట్స్ శక్తితో రెండు యూనిట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాము. ఇంతకు ముందు సభ్యులు చాలా ఆంధ్రోళన చెందారు. ఓంకార్ గారు తప్ప, తక్కిన గౌరవ సభ్యులు ధర్మల్ స్టేషన్స్‌ని ఇంప్రూవ్ చేయాలని అన్నారు. హైడల్ మీద ఎక్కువ కాన్సెంట్రేషన్ చేస్తున్నారని అది లాభం కాదని చాలా మంది గౌరవసభ్యులు చెప్పారు. ఓంకార్ గారు జల విద్యుత్తును ఇంప్రూవ్ చేయడం వల్ల ఆదా పెరుగుతుందని వారు సలహా ఇచ్చారు. విజ్జేశ్వరం వద్ద గ్యాస్ (ఇంటరప్షన్) ముద్దనూరు ధర్మల్ పవర్ స్టేషను విషయంలో గౌరవ సభ్యులు ఆందోళన చెందినప్పుడు నేను చెప్పాను. ముద్దనూరు ధర్మల్ పవర్ స్టేషన్ త్వరలోనే మంజూరు కానున్నదని మనవి చేస్తున్నాను. ధర్మల్, హైడల్ ఉత్పత్తిని పూర్తిగా సాధించినప్పుడు, ఈ హైడల్ అండ్ ధర్మల్ 52:48 రేషియోలోవుంటుందని మనవి చేస్తున్నాను. ధర్మల్ పవర్ స్టేషన్స్‌ని పూర్తి చేసుకొని మనము ఏదయితే ప్రపోజల్ పెట్టుకొన్నామో వాటిని పూర్తి చేస్తే, 8 వ పంచవర్ష ప్రణాళిక అంతానికి ధర్మల్ పవర్‌ను పెంచుకొని, హైడల్ పవర్‌ను తగ్గిస్తే 40:60 రేషియో అంటే 2:3 రేషియోలో ఉత్పత్తి అవుతుందని మనవి చేస్తున్నాము. 8 వ

స్లాన్‌లో మన రాష్ట్రములో 1,493 మెగావాట్స్ థర్మల్ పవర్, 650 మెగావాట్స్ జల విద్యుచ్ఛక్తి పెంచే ప్రతిపాదన వుంది. ఇది కేంద్రానికి వ్రాయడం జరిగింది. పర్మిషన్ వస్తే ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 4,124 మెగావాట్స్, థర్మల్ కాక, 3,107 మెగావాట్స్ జలవిద్యుత్తు నుండి ఉత్పత్తి వస్తుందని మనవి చేస్తున్నాను. అది 57:43 రేషియోలో వుంటుంది. ఎక్కువ మంది గౌరవ సభ్యులు పవర్ సెక్టారుకు ఎక్కువ కేటాయింపులు చేయలేదని, మన విద్యుత్తు ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నప్పుడు, ఒకసారి మన యొక్క ప్లాన్ బడ్జెటును మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. 7 వ ప్లాన్ బడ్జెటు ఎలక్ట్రిసిటీ కొరకు రు. 5,200 కోట్లు. దానిలో మనము ఇంతవరకు ఫయినాన్స్ కార్పొరేషన్ నుండి పవర్ ఫయినాన్స్ కార్పొరేషన్‌కు తీసుకొన్న లోను కలుపుకొని, 7వ ప్లాన్ ఎండింగ్‌కు రు 1,511.80 కోట్లు ఖర్చు చేయడానికి అంచనా వేయబడిందని మనవి చేస్తున్నాను. అంటే 1988-89 సంవత్సరానికి 28 శాతం గాని, 1989-90కి 27.7 శాతం గాని వుంటుందని మనవి చేస్తున్నాను. కేంద్ర రంగసంస్థల నుండి ఎన్. టి. పి. సి. నుండి మనకు వచ్చేది 438 మెగావాట్స్. 7వ ప్రణాళిక ఎండింగ్‌కు మనకు సెంట్రల్ సెక్టారు నుండి వచ్చేది 577 మెగావాట్స్‌కు పెరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. మన రాష్ట్రములో మణుగూరు సూపర్ పవర్ థర్మల్ స్టేషను ఏర్పాటుకు కేంద్రాన్ని అర్థించి, స్థలాన్ని కూడా ఎన్. టి. పి. సి. వారికి హ్యాండోవర్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. మొట్టమొదట 1976లో రాష్ట్ర రంగములో థర్మల్ ప్రాజెక్టును చేపట్టే ఉద్దేశముతో ప్రపోజల్ పంపినప్పటికీ, దక్షిణాది ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని,స్థలాన్ని ఎన్,టి. పి. సి. వారికి హ్యాండోవర్ చేయడం జరిగింది. ఈమధ్య ఎన్. టి. పి. సి. వారు గ్రవుండ్ అడిగారు. 800 మెగావాట్స్ ఇస్తామని కేంద్ర మంత్రిగారు చెబుతున్నారు. ఇది ఎన్. టి. పి. సి. వారికి వంపినటువంటి ప్రపోజల్ అని మనవి చేస్తున్నాను. అందులో మరి ముద్దనూరు ఒకటే అయిపోగా మణుగూరు గురించి కూడ చాల మంది మ 1-00
సభ్యులు ఈ థర్మల్ పవరును ఇంప్రూవ్ చేయాలని ఉద్దేశంతో తొందరపడ్డ విషయాన్ని కూడ గౌరవసభ్యుల దృష్టికి తెస్తూ 1976 లో మణుగూరు ప్రాజెక్టు కొరకు వంపించినప్పుడు మరి కోల్ లింకేజి కొరకు ఈ థర్మల్ స్టేషనుకి దానికి సంబంధాలు ఉన్నాయి కాబట్టి మన ప్రాంతంలో కోల్ లింకేజి ఉన్నదా లేదా అన్నది సెంట్రల్ గవర్నమెంటు వారే ఇవ్వవలసి ఉన్నది. మరి సెంట్రల్ గవర్నమెంటుని క్రిటిసైజ చేయడం కాదు గాని ఇక్కడ మన ఫిగర్సుని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ముద్దనూరుకి మనం అడిగినప్పుడు మన దగ్గర సింగరేణి కోలరీస్‌లో వస్తున్న కోలు 7 వ ప్లాను ఎండింగు వరకు 22మిలియన్ టన్నులు, అది 8 వ ప్లాను ఎండింగు వరకు 33 మిలియన్ టన్నులకు పెరుగుతుందనే అంచనా ఉంది, మరి అలాంటప్పుడు థర్మల్ స్టేషనులు ఇంప్రూవ్ చేసుకోవాలి అంటే ఈ కోలు చాల అవసరం కాబట్టి ఈమణుగూరుకి వ్రాసినప్పుడు కోల్‌లింకేజి లేదని వ్రాసిన విషయాన్ని గురించి గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాము. అదే సమయంలో వర్లీకి మన సింగరేణి కోలరీ మంచి బొగ్గు ఇచ్చారు. తమిళనాడులోని మెట్టూరుకు ఇచ్చారు. 1976 లో

ఈ విషయాన్ని ప్రవేశపెట్టినప్పుడు 1981-82 లో పర్లీకి కోర్ రింజేజీ ఎలివ్ చేశారు. మణుగూరుకి ఇవ్వలేదు. సాక్‌జోన్‌లో ఉన్నప్పటికి. దానికి థర్మల్ స్టేషన్ ఇచ్చారు. మన మణుగూరుకి ఇవ్వలేదు. ఆ రకంగా చూసినా ఇప్పుడు మన దగ్గర కోలు 7 వ ప్లాను ఎండింగు వరకు 22 మిలియన్ టన్నులు అయితే 1988-89 లో కోలు ఇప్పుడు 20 మిలియన్ టన్నులు అయితే దీంట్లో మనకు ఇచ్చేది 5.27 మిలియన్ టన్నులు అని మనవి చేస్తున్నాను. ఇది కాకుండా ఎన్. టి. పి. సి. కూడ దీనిని యుటిలైజు చేస్తున్నది. మన స్టేటు కాకుండా అప్‌టు స్టేటు 4.15 మిలియన్ టన్నులు పోతున్నది అని మనవి చేస్తున్నాను. ఈ 4.15 మిలియన్ టన్నులు బయటికి పోకుండా మన ఇండస్ట్రీస్‌లో యుటిలైజు చేసినట్లయితే గౌరవసభ్యులు చెప్పినట్లు పూర్తిగా మన థర్మల్ స్టేషన్లు ఇంక్రీజ్ చేయనే అవసరాలు ఉన్నాయి. మన కరెంటు సమస్యలు చాలావరకు పరిష్కారాలు ఉన్నాయి. ముఖ్యంగా బి. జె. పి. నాయకులు విద్యాసాగరరావుగారు 1985 లో జవహర్‌లాల్‌గారు స్టేటులో రామగుండంలో థర్మల్ స్టేషన్ పెట్టాలి అని ప్రయత్నం చేశారు. అది కాకుండా పోయింది. దానిని గురించి ఎందుకు పట్టించుకోలేదు అని గౌరవసభ్యులు అడిగారు. అది అంతకు ముందు ఉన్నటువంటి థర్మలేజ అనే మహాప్రభావాన్ని చేంజ్ చేస్తామని ప్రపోజల్ ఇచ్చి అప్పుడే తన ఆర్థిక పరిస్థితులు మారిందున్న విత్‌డ్రా చేసుకున్నారు. ఎన్. టి. పి. సి. వారు 2100 మెగావాట్ల నిత్తి నిల థర్మల్ స్టేషన్ అక్కడ స్థాపించడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదే మాంటి ఎన్. టి. పి. సి. కేంద్ర రంగం సంస్థ. దాని నుంచి మీరు ఎందుకు పరి ఎందుకు వాటా పొందకపోవడం చేసి అని చాలా మంది సభ్యులు అడిగారు. ఆ థర్మల్ స్టేషనును స్థాపించినప్పుడు దాంట్లో కొంత పెర్సంటేజిలు షిఫ్ను చేసి మనకు గైడ్ లైన్స్ ఇచ్చి మాట్లాడమని చెప్పడం జరిగింది.

శ్రీ డి. కె. సురేంద్రారెడ్డి:- మంత్రిగారు జవహర్‌లాల్ నెహ్రూ అనడానికి జవహర్‌లాల్ అని ఎందుకు చేశారు, థర్మలేజ సచ్చేస్టటికి అయినను మహానుభావుడు అన్నారు.

శ్రీ ఎం. రాజయ్య :- పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారు ఈ థర్మల్ స్టేషనులు వారు స్థాపించుకుంటే అప్పుడు అవి కేంద్రం ఆధీనంలో ఉంటుంది కాబట్టి 15 పర్సంటు మరి వాళ్ళు వాళ్ల దగ్గర రిజర్వు చేసుకుని 10 పర్సంటు మాత్రం స్వంత స్టేటుకి వాడుకోవచ్చు. అంటే చాలా మంది గౌరవసభ్యులు చెప్పారు, నైవేలి నుంచి ఇతర ప్రాజెక్టుల నుంచి ఎందుకు అడగడం లేదు అని చెప్పినప్పుడు దానికి కొన్ని గైడ్ లైన్సు కేంద్రం ఫిక్సు చేస్తుంది అని మనవి చేస్తూ మరి ఈ 10పర్సంటు స్వంత స్టేటుకి వాడుకుని మిగతాది దక్షిణాదిరాష్ట్రాలకు అన్నిటికి అది పంపకం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. మరి ఇక్కడ నైవేలీ, కల్పాకం స్టేజి అని పూర్తిగా తమిళనాడు నుంచి ఒక పెర్సంటేజి మాత్రమే మనకు ఇవ్వడం జరుగుతుంది, ఈ విషయంలో అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయడం కూడ జరిగిందని మనవిచేస్తున్నాను. ఇక విద్యుత్ సరఫరా రంగానికి వస్తే గత 6 ప్ర 1-10 సంవత్సరాలలో గణనీయమైన ప్రగతి సాధించాము. ఇక విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

ఆలోచనచేస్తే దీనిని కట్టుదిట్టంగా యింప్రూవ్ చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ విధంగా ఇంప్రూవ్‌మెంటు చేయడానికి సెం. 220/132 కె. వి. సబ్ స్టేషన్స్, 52 132/33 కె. వి. సబ్ స్టేషన్స్, 432.33/11 కె. వి. సబ్ స్టేషన్స్ 925 ఎం. వి. ఏ. కెపాసిటర్స్ యివన్నీ పెట్టి యీ కరెంటును రెగ్యులరైజు చేయడం జరుగుతోంది. అదే కాకుండా 220 కె. వి. సబ్ స్టేషన్స్ 9, 132 కె. వి. సబ్ స్టేషన్స్ 23, 33/11 కె. వి. సబ్ స్టేషన్ 100, 395 ఎం. వి. ఏ. కెపాసిటర్స్ పై మార్చి 1990 వరకూ నిర్మాటు చేయాలని యీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ విధంగా సంపిణి రంగంలో అనేక చర్యలు తీసుకుంటున్నాము.

(ఇంటరప్షన్)

ఇక నర్సిరెడ్డిగారు యీ డిమాండ్స్ మీద మాట్లాడుతూ ఏలేరు నుంచిపోయే హైటెంక్షన్ లైన్సు వేసినపుడు అనకువలు జరిగాయని దానిపైన రంగాచారిగారి అధ్యక్షతన ఒక కమిటీని వేసారని వారు యిచ్చిన రిపోర్ట్‌మీద ఏమి చర్య తీసుకున్నారని అన్నారు. మేము ఆ రిపోర్ట్‌ను కూలంకషంగా పరిశీలించి తరువాతనే బాధ్యులైన అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక శ్రీ విరల్ రెడ్డి గారు మాట్లాడుతూ యీ కరెంటుకు సంబంధించి బాధ్యులైన వారి దగ్గర డబ్బు వసూలు చేసి యీ సంస్థను బలవత్తర పరచేస్తారా అని అడిగారు. దీనికి సంబంధించి చాలా వరకు కేసులు బుక్ చేయడం జరిగింది. ఎపుడు అయితే యీ కేసులు బుక్ చేస్తామో అపుడు వాటి కోర్టుకు వెళ్లడం డైరెక్షన్స్ తీసుకోవడం జరుగుతుంది. దొంగతనంచేసి కరెంటు వాడుకుంటున్నారు కాబట్టి శిక్షవేయకూడదా అంటే కోర్టుకు వెడుతున్నారు. దాని వల్ల ఎల్. టి, సైడు నుంచి 78.1 లక్ష రూపాయి, హెచ్.టి., లైన్సు క్రింద 205,6 మొత్తం కలిపి 283.7 కోట్ల రూపాయలు వసూలు చేయవలసి ఉంది. ఈ 283.7 కోట్ల రూపాయలు తప్పకుండా వసూలు చేసి యీ విద్యుత్ సంస్థ ఇంప్రూమెంటు కొరకు పాటుపడతా అని మనవి చేస్తున్నాను. ఇక పోతే చాలా మంది గౌరవసభ్యులు కట్ మోషన్స్ యిచ్చారు. ప్రజలకోరకు చేసే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చాలామంది సభ్యులు మాట్లాడారు. కట్‌మోషన్ నెం. 317, 325లో స్థాపిత శక్తి పెంపుదల కొరకు, కట్ మోషన్ మూవ్ చేసారు. గత 6 సంవత్సరాల కాలంలో 438 మె. వా. స్థాపిత శక్తి కేంద్ర రంగ ధర్మల్ ప్రాజెక్ట్సులనుంచి వచ్చింది. యివే కాక యు. టి పి. సి. సెకెండు స్టేజి 2×210 మె. వా. 1990 నాటికి పనిచేయడానికి నిర్దేశింపబడింది. కాబట్టి సభ్యులు యిచ్చిన కట్ మోషన్ ఉప సంహరించుకోవాలని కోరుతున్నాను. ఇంకా 318, 320, 324, 331, 332 నుంచి 335 కట్‌మోషన్స్‌లో సరిపోని పవర్ సరఫరా, గురించి కట్‌మోషన్ మూవ్ చేసారు. అపుడు యీ విద్యుచ్ఛక్తికి డిమాండు తీవ్రంగా పెరిగింది.

శ్రీ పి. వెంకటపతి.— దేనికైనా ఒక ప్రపోజరు ఉంటుంది. కట్‌మోషన్స్ దగ్గరకు వచ్చినపుడు నాటివి ప్రెస్ చేసినపుడు మంత్రిగారు వాటిగురించి చెప్పాలి. అలా కాకుండా యిపుడే చెబితే ఎట్లాగు?

శ్రీ యం. రాజయ్య:— ఈ విద్యుచ్ఛక్తి సరఫరా సరైన ఆర్డరులో పెట్టి రైతాంగానికి యిబ్బందులు లేకుండా చేయడానికి యీ ప్రభుత్వం కృషిచేస్తుందని గౌరవ సభ్యులు యిక క్లారిఫికేషన్స్ ఏమైనా ఉంటే అడగవలసినదిగా కోరుతున్నాను. ఇక సమరసింహారెడ్డిగారు అడిగినది చివరిగా ముఖ్యమైనది. బడ్జెటులో దీనికి రు. 220 కోట్లు అని చెబుతూ డిమాండులో ఈ175 కోట్లు 54 లక్షల, 25 వేల రూపాయలకు మూవ్‌చేసారన్నారు. ఇది వారికి తెలియక అడిగింది కాదు వారికి తెలిసే అడిగి ఉంటారు.
మ 1–20 మేము బడ్జెటులో పెట్టింది రు. 220 కోట్లు ఏదైతే ఉందో అందులో పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి వచ్చేది రు. 80.1 కోట్లు కాగా ప్రభుత్వం ఇచ్చిన డబ్బు 175.54.25 వేలు అని మనవి చేస్తున్నాను. ఇక ఈ డిమాండ్స్‌ను పాస్‌చేయ వలసిందిగా గౌరవ సభ్యులను కోరుతూ ఏమైనా క్లారిఫికేషన్స్ ఉంటే అడగాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు:— అధ్యక్ష, ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ ఎలాటుమెంటు చూస్తే ఆడలేక మద్దెల కురుచ అన్నట్టు ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు రాక, క్లియరెన్స్ రాక అనేక ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయన్నారు. కాని ప్రాజెక్టులకు ఎంత డబ్బు కేటాయిస్తున్నారో మంత్రిగారికి తెలుసు. ప్రపోజల్స్ పంపిన ఒక్క ప్రాజెక్టును కూడా తిసుకోకపోవడం వాస్తవమేనా? ఉదాహరణకు నా జిల్లాలోని ఈస్టర్న్ సెక్టారులో నాన్ ప్లాన్‌లో రిసోర్సెస్ లేక ఖర్చు పెట్టని తీగలవాగు, ఆరవాగు మొదలైనవి వున్నాయి. ఇలా రు. 10, 15 లక్షల ఎస్టిమేటు వేసినవి ఉన్నాయి. ఉదాహరణకు అన్నారం టాంకుకు సాంక్షన్ ఇవ్వకుండా డబ్బులేదని ఫైనాన్స్‌నుంచివాపసువస్తున్నాయి అలాంటప్పుడు కేంద్రాన్ని విమర్శించడం ఏమిటి? ఆడలేక మద్దెల కురుచ అంటే ఏమి లాభం? ఇక 1982–83లో 5 లక్షల ఎగ్రికల్చరల్ పంప్‌సెట్సుకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ ఇస్తే ఆ తరువాత 1987–88 వరకు 10 లక్షల కనెక్షన్స్ ఇచ్చామన్నారు. 1982–83 లో 6 కోట్ల జనాభా వుంటే ఇపుడు జనాభాను 9 కోట్లకు పెంచామని చెప్పినట్లుగా వుంది మీ సమాధానం. పవర్ వున్నయి వరిగా లేక ఎన్ని పంపుసెట్లు కాలిపోయాయో మీరు పల్లెటూళ్లకు వెళ్లి చూస్తే తెలుస్తుంది. కార్యక్రమాల అమలుకు కావలసిన రిసోర్సెస్ పెంచుకోకుండా కేంద్రం ఇచ్చిన డబ్బు మీద ఆటలు ఆడుతూ కేంద్రాన్ని బద్‌నాం చేయడం హళ్ళోకి దుకాణం పోతే నావాకి పాతేహా. అన్నట్టుగా ఉంది.

శ్రీ జి. నాగిరెడ్డి:— నాన్ ప్లాన్‌లో జనరల్‌గా మెయిన్‌టెనెన్స్ మీద లేక కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ మీదనే ఎక్కువగా ఉంటుంది. గౌరవ సభ్యులు చెప్పిన స్కీమ్స్ కూడా 1. 2 పరిశీలించబడతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు:— ఫైనాన్స్ వున్నపుడు తీసుకుంటామని వాపసు చేశారు.

శ్రీ యం. రాజయ్య:— అధ్యక్ష, శ్రీపాదరావుగారు అడిగినదానికి జవాబు చెప్పవలసి ఉంది. పాపులేషన్ ఏ రేషియాలో పెరిగిందో వారికి తెలుసు. అయిన్ప

డిమాండ్ ఏ రేషియాలో పెరిగిందో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆల్–ఇండియా లెవెల్లో ఒకవేళ డిమాండు 9 పర్సెంటు ఉంటే రాష్ట్రంయొక్కడిమాండు 12 పర్సెంటుకు పెరిగిందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో డిమాండు ఎక్కువగా వుంది కాబట్టి ఆ డిమాండును మీట్ కావడానికి ఈ సంస్థ కృషిచేస్తున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:— సరస్వతీ ప్రసన్నం గురించి చెపుతున్నారు, లక్ష్మీ ప్రసన్నం చెప్పడం లేదు. ఫిగర్స్‌కాదు కావలసింది, నిజంగా ఎంత యుటిలైజ్ చేశారో చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఇరిగేషన్ మంత్రిగారు ఈ సంవత్సరం ఎడమ కాలువకు ఎంత కేటాయించారో చెప్పాలి.

శ్రీ జి: నాగిరెడ్డి:— ఈ సంవత్సరం రు. 20 కోట్లు కేటాయింపు జరిగింది

శ్రీ పి. హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారిని రెండు నిమిషాలు మెంటరీన్ మాత్రం అడుగుతున్నాను. మొదటిది ఏమిటంటే శ్రీశైలం రైటు కెనాల్‌కుగాని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకుగాని ప్రపంచ బ్యాంకు అప్పు ఇచ్చింది. అప్పు ఇచ్చిన రేషియాలో బడ్జెటు కేటాయించకపోవడానికి కారణం ఏమిటి? మీరు కేటాయించిన డబ్బులు కేవలం ల్యాండు ఎక్విజిషన్‌కు, జీతాల మందం సరిపోతాయి, కేవలం 10, 20 వేలు మాత్రం మిగులుతుంది. వరల్డ్ బ్యాంక్ ఎంత లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందో ఆ మేరకు బడ్జెటులో కేటాయింపులుచేసే అవకాశం ఉందా? ఇక రెండవది శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌నుంచి టనల్ ద్వారాగాని లిఫ్ట్‌ద్వారాగాని నీళ్లు తేవడానికి సిద్ధంగా ఉన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు గేట్లు పెట్టారు కాబట్టి హెడ్‌రెగ్యులేటర్ సంవత్సరంలో ఒక నెల రోజులు మాత్రం తెలుతుంది.మిగతా 11 నెలలు హెడ్‌రెగ్యులేటర్ నిర్మించే అవకాశం లేదు. దానికి ప్రత్యామ్నాయంగా ఏమిచేస్తారు? అక్కడ ఫ్లడ్ వాటర్ తీసుకొనే అవకాశం ఉంటుంది. కాని శ్రీశైలంనుంచి టనల్‌ద్వారాగాని, లిఫ్ట్ ద్వారాకాని నీరు తేవాలంటే ఎన్యూర్డ్ వాటర్ ఉంటేనే తీసుకుపోగలుగుతారు. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు 30 టి. ఎమ్. సి. లు ఇస్తామన్నారు కాని అది ఎన్యూర్డు వాటర్ కాదు, ఎన్యూర్డ్ వాటర్ అయితేనే సి. డబ్ల్యూ. సి. ల క్లియరెన్స్ ఇచ్చే ఆస్కారం ఉంటుంది. అందువల్ల శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు 30 టి. ఎం. సి ల ఎన్యూర్డ్ వాటర్ ఇవ్వడానికి ఒప్పుకుంటున్నారా లేకపోతే ఎందుకు ఒప్పుకోవడంలేదని అడుగుతున్నాను. ఇకపోతే పవర్ మంత్రిగారు ఇంతకుముందు మెజిస్టేటుగా పనిచేశారు. వారికి వినడం తప్ప చెప్పే అవకాశం లేదు. కేవలం విన్నది వ్రాశారు వారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— విన్న తరువాత చెప్పే అలవాటు కూడా ఉంది,

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు:— విన్న తరువాత వ్రాసిన తీర్పు చదివే అలవాటు వుంది కాని చెప్పే అలవాటు లేదు. రాష్ట్రంలో ప్రస్తుతం వున్న పరిస్థితులలో పవర్ ఇనరేషన్ పెంచే అవకాశంగాని, మంత్రిగారి హైటును పెంచే అవకాశంగాని లేదని

స్పష్టమవుతున్నది. కాబట్టి వారిని సప్లిమెంటరీస్ అడగదలచుకోలేదు. ఇరిగేషన్ మంత్రిగారిని మాత్రం నేను అడిగిన దాంకు సప్లిమెంటరీస్‌కు జవాబు చెప్పమనండి

శ్రీ ఎం. రాజయ్య :— అధ్యక్షా, పాపర్ కాద చాలా పవర్‌ఫుల్ క్వశ్చన్ అడిగారు వారు. నేను కూడా వారికి సునవి చేస్తున్నాను. విద్యాసాగరరావు గారు కూడా అడ్వకేట్‌గా ఉన్నారు. అడ్వకేట్ కాకుండా జడ్జిని కాలేదు. 5 సంవత్సరాలు మీలాగే వాదించి వాదించి జడ్జిని అయ్యాను. జడ్జిగా ఉండడంతో నాకు చాలా అనుభవం ఉన్నది. వారు చెప్పినవిధంగా లేదు. పనిని పెంచడానికి ఖచ్చితంగా యీ ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. సునవి చేస్తున్నాను.

మ 1-30

శ్రీ జి. నాగిరెడ్డి :— శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గాని, శ్రీశైలం రైట్ కెనాల్ గాని దీనికి ఇచ్చే మొత్తం 75 పర్సెంట్ రియింబర్సు చేస్తుంది మనం పెట్టే డబ్బులో. ఈ మొత్తం తక్కువ కాకుండా ఈ పథకం పూర్తి చేయడానికి కృషి చేస్తుంది. ఎలాకేషన్స్‌లో కూడా పొరపాటు రాదని నేను చెప్పుతున్నాను. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ బ్రాంచిలో ఏమ్యార్డ్డి వాటర్ సప్లయి లేదంటున్నారు. ఎమ్యార్డ్డి వాటర్ సప్లయి తెలుగు గంగ విషయంలో గాని ఇంకా చాలా విషయంలో గాని ఎమ్యార్డ్డి వాటర్ లేదు, అయినా కూడా సర్‌ప్లస్ వాటర్ ఉన్నందున వీటిని, ఈ నిర్మాణాలను చేపడుతున్నాము. నీటి మీద చర్చ ఎక్కువ చేయడం కాకుండా—

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :— ఫ్లడ్ వాటర్ వచ్చినప్పుడల్లా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వాటర్ తీసుకుని పోయి రిజర్వాయరులో వింపుకుని తెలుగు గంగ ప్రాజెక్టుకు తీసుకునే అవకాశం ఉన్నది. ఫ్లడ్ డేస్‌లోనే వాటర్ తీసుకుని పోయే అవకాశం ఉన్నది. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు వాటర్ స్టోర్ చేసుకునే అవకాశంలేదు. 835 ఫ్లడ్ లెవెల్ ఉన్నది. అక్కడ నుంచి టన్నెల్ పోయే అవకాశం ఉన్నది. నికర జలాలు తీసుకోవాలి. ఫ్లడ్ వాటర్ 2, 3 నెలలు మాత్రమే ఉంటుంది. సంవత్సరాంతం లిఫ్ట్ చేయాలన్నప్పుడు నికర జలాలు కావాలి. టన్నెల్‌ద్వారా, లిఫ్ట్ ద్వారా అయినా కూడా ఎమ్యార్డ్డి వాటర్ తీసుకోవాలి. ఫ్లడ్ వాటర్ ఎన్నిరోజులు లిఫ్ట్ చేస్తారు? ...

ఎక్కడో ఆకాశంలో రిజర్వాయరు పెట్టలేము కదా?...

శ్రీ జి. నాగిరెడ్డి :— శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ పూర్తి పర్వేలో ఉన్నది. ఇంకా ఎక్కడ రిజర్వాయరు కావాలో, ఎక్కడ ఏమి చేయాలో యీ విషయం అంతా కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. నికర జలాలు ఎక్కడ ఉంటాయో అక్కడ మంచి లిఫ్ట్ చేయడం, టన్నెల్‌కు పంపే ఆలోచన చేయడంజరుగుతుంది. ఈ విషయంలో అనుమానపడవలసిన అవసరం లేదు. దీనికి అనుగుణంగా పూర్తి సర్వే జరిగిన తరువాత ఒక నిర్ణయం తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :— మీరు కన్‌విన్స్ కావాలి. అవసరమైనంత ఇవ్వడానికి వీలులేదు. మేము స్పష్టంగా చెప్పుతున్నాము. నికర జలాలు లిఫ్ట్ ద్వారా

తీసుకుపోలేము. వర్షాలు ఎక్కువ ఉన్నప్పుడే మిగులు జలాలు వస్తాయి. సంవత్సరాంతంవరకు లిఫ్ట్ చేసుకునే అవకాశం ఉండదు మిగులు జలాల మీద శ్రీశైలం లెఫ్ట్ టన్నెల్ స్కీమ్‌కు ఎదలడానికి వీలులేదు. మీకు తెలిసిన విషయమే. కనీసం ఎస్యూర్డ్ వాటర్ ఇవ్వడానికి ఆలోచిస్తారా? ఆలోచించండి. అందువల్ల మనం సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌ను అడిగే హక్కు లేకుండా ఉంది.

శ్రీ జి. నాగిరెడ్డి :— గౌరవసభ్యుల బాధ నాకు అర్థమయింది. కాని ఈ విషయాన్ని బాహాటంగా సభ్యులు డిబేట్ రూపంగా డిస్కస్ చేయకుండా, ఆ ప్రాంతానికి న్యాయం చేయాలని కృతనిశ్చయంతో ప్రభుత్వంఉన్నది. ఏ విధంగా ఎస్యూర్డ్ వాటర్ సప్లయి చేయాలని ఆ పంథాలో మా ప్రభుత్వం అనుసరిస్తుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ఒక మాటింగు మీ విషయంలో కన్వీన్ చేయండి?

శ్రీ జి. నాగిరెడ్డి :— తప్పకుండా.

శ్రీ సి. వర్మిరెడ్డి :— చాలా సింపుల్ క్వశ్చన్స్ అడుగుతాను. జూరాల ప్రాజెక్టు— 1990లో రైతులకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రిగారు ఇక్కడే వాగ్దానం చేశారు. డబ్బులు కేటాయింపు చూస్తే మీ సంవత్సరం రు. 25 కోట్లు మాత్రమే. గత సంవత్సరం, అంతకంటే పూర్వం కేటాయించినది చూస్తే డబ్బులు పూర్తిగా ఖర్చుచేయలేదు. చాలా మిగిలిపోయింది. ఇప్పుడు కేటాయించినవి కూడా ఖర్చు అవుతాయో నమ్మకంలేదు. దీనికి కావలసిన డబ్బు రు. 200 కోట్లు ఉన్నది. వివిధంగా 1990 నాటికు నీరు వదులుతారో, అది మీ దృష్టిలో ఉందా? భీమా ప్రాజెక్టులో అంతర్భాగం అయిన నంఘుంబండ రిజర్వాయరు, పెద్ద వాగుపై నిర్మాణం చేస్తామని మీ సంవత్సరం పునాదిరాయి నేస్తామని ముఖ్యమంత్రిగారు మీ సభలో వాగ్దానంచేశారు. దాని గురించి ఏమి ఆలోచించారు? ఒక్క పైసా కూడా కేటాయించలేదు. అది చేస్తారా? లేదా? విద్యుచ్ఛక్తి గురించి — రంగాచారి ఎంక్వయిరీ రిపోర్టు ఏది అయితే ఉందో, దాంట్లో కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు రిపోర్టులో చెప్పబడింది. దానిపై ఎలాంటి చర్య ఎలక్ట్రిసిటీబోర్డు తీసుకోలేదు. ఎందుకని తీసుకోలేదు. ఆ రిపోర్టును సభముందు ఉంచుతారా లేదా? ఒకవేళ న్యాయంగా మంత్రిగారు చేస్తారు. ఇప్పుడు కూడా మంత్రిగారు న్యాయం చేస్తారని నమ్మకం ఉన్నది. తరువాత— శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో బిగించినటువంటి టర్బయిన్స్ (టర్బుల్) ఉన్నాయి. అవి మని సనిచేయడంలేదు. అవి పనిచేయడానికి వీలు కల్పిస్తూ, నీటిని ఉపయోగించే సద్వినియోగ కార్యక్రమం చేపడతారా అని అడుగుతున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి :— జూరాల ప్రాజెక్టు విషయంలో ప్రతి సంవత్సరం దాని కన్ సంప్షన్ కెపాసిటీని పెంచుకుంటూ వచ్చి మీ సంవత్సరం రు 20 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించడం జరిగింది. చెప్పిన కాలపరిమితిలో నీరు ఇస్తామని, గౌరవ సభ్యులు సందేహపడవలసిన అవసరం లేదని నేను వారికి మనవి చేస్తున్నాను.

పంగంబండ జిలాలు – ప్రతి సంవత్సరం ముద్దనూరు వాగు 890 చ. కి. మీ పరి వాహక ప్రాంతం కలిగిన 1. 621 శతకోటి ఘనపుటడుగుల సాగు నీరు కలదని అంచనా వేయబడింది. 15900 ఎకరాల వరకు ఆయకట్టు అవుతుంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రాజయ్య :– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ నర్సిరెడ్డిగారు రంగాచారి హవుస్ కమిటి రిపోర్టు గురించి అడిగారు. అందులో కొందరు అధికారులు అవక తవకలకు తోడ్పడినట్లుగా, ఇల్లీగల్‌గా సంపాదించినట్లుగా ఆరుగురిని – అధికారులను పేర్కొనడం జరిగింది. వారిపై చర్య తీసుకోవడం జరిగింది. వారి పేర్లు – 1. శ్రీ కె. రామకృష్ణారావు (సిఇ) 2. కె. ఆది శేషారెడ్డి (ఎస్ఇ) 3. శ్రీ వై. ప్రభాకరరావు (డిఇ) 4. శ్రీ ఎం. సుందరరావు (డిఇ) 5. శ్రీ సుబ్రహ్మణ్యం (ఎవో) శ్రీ పి. ఎస్. ప్రభాకరరావు (ఎఎవో) వీరిలో కొందరు రిటైర్ అయ్యారు. కొందరు రిటైర్ అయి చనిపోయారు.

మ 1–40 శ్రీ కె. బాపిరాజు :– అధ్యక్షా మీ నుంచి క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

శ్రీ పి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, నా ప్రశ్నకు జవాబు రాలేదు. రిపోర్టు సభ ముందు వుంచుతారా అని అడిగాను. రెండు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో రివర్స బుల్ టర్‌బైన్స్ ఉపయోగిస్తారా? రివర్సబుల్ టర్బయిన్స్ పని చేసే వద్దకి మీరు అవలంభిస్తారా? నీరూ మిగులుతుంది, సంవత్సరాంతానికి కరెంటు సొమ్ము పరిస్థితి వుండదు. ఎప్పటికి ఈ టర్బయిన్సు పనిచేసే విధంగా చేస్తారు? రిపోర్టు టేబుల్ పైన పెడతారా?

శ్రీ యం. రాజయ్య :– అధ్యక్షా, రివర్సబుల్ టర్బయిన్స్ గురించి నర్సిరెడ్డి గారు అడిగారు. ఆ విషయంలో వారే నివ్వ సలహా యిచ్చారు. రివర్స్‌గా వాటర్ పంప్ చేయడానికి లో స్పీడ్‌లో ఫుల్ లాంటిది కన్‌స్ట్రక్ట్ చేయాలని వారు అన్నారు. అది తప్పకుండా చేసి సరిచేస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. రిపోర్టు విషయంలో, అది ఎగ్జామినేషన్‌లో వున్నది. కాగానే మీకు సబ్‌మిట్ చేస్తాము

శ్రీ యం. బి. చౌహాన్ (దేవరకొండ) :– ఇరిగేషన్ శాఖా మంత్రిగారివి రెండు విషయాలు మాత్రం అడగదలచాను.

శ్రీ కె. బాపిరాజు :– అధ్యక్షా, నేను మంత్రిగారిని అడగదలచుకోలేదు. దాని వల్ల ఫలితం లేదు. దయచేసి తమ ద్వారా కోరేది ఏమిటంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రాష్ట్రం అంతటా, అనేక స్కీముల విషయంలో ఎంతో శ్రద్ధతో హెలికాప్టర్‌లో వెళ్లి, మన మాజీ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తితో సహా వెళ్లి ఎన్నోరాళ్లు పాతారు. బడ్జెట్ డిమాండ్ కంటే ముందు అయింది యింక ఏదయినా వుందా? అంత శ్రద్ధ తీసుకొని హెలికాప్టర్‌లో వెళ్లిన ముఖ్యమంత్రి ఈ సమయంలో [illegible] వుండి, డిస్కషన్‌లో పాల్గొంటే ఎంతో హుందాగా వుండేది.

శ్రీ కె. వి. నారాయణరావు :— అధ్యక్షా, ...

శ్రీ కె. బాపిరాజు :— ఆగవయ్యా, యిక్కడ భజన కొట్టడానికి కాదు ఎన్నిక అయింది. ఫ్లోర్‌లో the Miniter for Minor Irrigation is answering us. He is a good man.....కాని మాకు కావలసింది a man with powers. తన చేతిలో పవర్ పెట్టుకొని వున్న వాడు వీధిలో వున్నాడు. పవర్ లేని వాడు మా ఎదుట ఎందుకు?

శ్రీ యం. రాజయ్య :— అధ్యక్షా, మేము మంత్రి పదవుల్లో వుండే జవాబులు చెబుతున్నాము.

శ్రీ యం. బి. చౌహాన్ :— అధ్యక్షా, నాకు అనుమతి యిచ్చి నిలబెట్టారు. యిది మంచిది కాదు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఒకరి తరువాత ఒకరు చొప్పున అందరికి క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం వుంటుంది. సభను డివియేట్ చేయవద్దు. ఇప్పటికే 1.45 నిముషాలు అయింది.

( శ్రీ యం. బి. చౌహాన్ :— అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చారు. వారికి మధ్యలో అవకాశం యిస్తే అప్పటి నుండి ఓపికతో నిలబడి వున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— ఒక్క నిముషం నాతో సహకరించండి. ముఖ్యమంత్రి గారు వున్నప్పటికి మీరు ఏమి సమాధానం చెప్పారు?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇరిగేషన్ మినిష్టర్ గారికి డెలిగేషన్ ఆఫ్ పవర్స్ యిచ్చినందువల్ల వారు ఆన్సర్ చేస్తున్నారు.

శ్రీ వి. బాపిరాజు :— రాష్ట్రం అంతటా, ఎంతో శ్రద్ధ తీసుకొని ఫండమెంటల్స్ వేసిన ముఖ్యమంత్రి గారు, అధికారం సంపూర్ణంగా చేతిలో వున్నవాడు ఎదురుగా కూర్చొని వుంటే, మా కష్టసుఖాలను వివరియాక్టు అయి వుండేవాడు.

( శ్రీ కె. వి. నారాయణరావు :— అధ్యక్షా,... )

మేము భజన కొట్టీ కొట్టీ ముఖ్యమంత్రిని పోగొట్టుకున్నాము. నువ్వూ పోగొట్టడానికి సిద్ధంగా వున్నావు ( శ్రీ కె. వి. నారాయణరావును వుద్దేశించి ) మాకు యన్ టి. ఆర్. మీద మోజు లేదు. ముఖ్యమంత్రి గారి మీద గౌరవం వుంది. అటువంటి బాధ్యత గల ముఖ్యమంత్రి వుండి సమాధానం చెబితే ఎంతో హుందాగా వుండేది. ఈ విషయంలో మాకు స్పీకర్ గారి రూలింగ్ కావాలి.

శ్రీ పి. ఆనంది బాబు :— పవర్ ఎక్కడ వుంటుంది అనేది — గా కాకుండా కళ్ళకు మాత్రమే కనిపించి చెప్పగలిగి వుండాలి.

శ్రీ కె. బాపిరాజు :– అధ్యక్షా, యస్ ఆర్ సి లో ఆరేగా ఏదో ఒకటి మీ నుండి మాకు ఖాటిగా సమాధానం కావాలి. ముఖ్యమంత్రి గారు చేసే డంబ్ల్ యిబ్బంది ఏమీ లేదు. ఔనా, కాదా? ఒక్కమాట చెబితే నోరు మూసుకొని కూర్చుంటాము.

మిష్టర్ డెప్యూటి స్పీకర్ :– ఇబ్బంది లేదండీ. ఇరిగేషన్ మినిష్టర్ గారు జవాబు చెబుతున్నారు.

శ్రీ కె. బాపిరాజు :– ఏ కొన్నం ఇచ్చినా 6 నెలల్లో పూర్తి చేసుకోవాలి. ఇటు వంటివి ఏమీ పంచుకోలేదు.

శ్రీ యం. బి. చౌహాన్ :– ఈ సభలో మాజీ ఇరిగేషన్ శాఖా మంత్రి గారు 4 దఫాలు నాకు విజ్ఞాపనలు చేశారు. దిండి ప్రాజెక్టుపై 2 అడుగుల వెడల్పున వంతెన నిర్మిస్తామని 6-10-1987 న గౌరవ ముఖ్యమంత్రి గారు దిండిలో ప్రకటించారు. అదే విధంగా మూసీ నదిపై రామన్నపేట వద్ద 30 లక్షల రూపాయలతో లిఫ్ట్ యిరిగేషన్ స్కీమును చేపడతామని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు దేవరకొండలో వాగ్దానం చేశారు. బడ్జెట్టులో ఈ రెండూ యిన్‌క్లూడ్ చేయలేదు. మన ఇరిగేషన్ శాఖామాత్యుల వారు లిఫ్ట్ నీరియు సొరంగం రెండూ కూడా సమ తూకంతో ఈ ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. చాలా సంతోషం. మీరు లిఫ్ట్ యిరిగేషన్, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 1 టియంసి కట్టి కమ్యూనిస్టు శాసన తంగా గురి అయ్యే ప్రాంతంలో 3 టియంసి నీరులను నీరు యిస్తామని చెప్పి, 1 టియంసి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఎవరో ఎమ్మెల్యే రాగాడు త్రాగు నీరు యిస్తామని చెప్పి, అలా నా ఎమ్మెల్యే పరిధిలోనే, ఇటు వీరి నోళ్లలోను మీరు నీరు కాదు, మట్టి కొడుతున్నారు. మీరు ఒక్క టియంసి ద్వారా హైదరా బాదుకు నీరు ఇవ్వలేరు. మీరు సొరంగం ద్వారా తెస్తే తప్ప యిది జరగని పని దాని గురించి చెప్పండి.

శ్రీ జి. నాగిరెడ్డి :– శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచి కెనాల్ విషయంలో లిఫ్టా, లేక టన్నలా అనేది ప్రభుత్వ నిర్ణయమే కాకుండా, ప్రజా ప్రతినిధులు అందరితోను కలిసి సమావేశాలు చేసి, వారి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకొని, ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. మొట్టమొదటిది లిఫ్ట్ పద్ధతి. టన్నల్ విధానం కూడా మేము మరచిపోలేదు. టన్నల్ కూడా కాలగతిలో తీసుకుంటామని మనవి చేస్తున్నాము. గౌరవనీయులైన సభ్యులను అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాము. దిండి ప్రాజెక్టు విషయంలో, జాతీయ జల నిర్వహణ పథకంలో చేర్చుటకు పరిశీలనలో వున్నది. మూసి ప్రాజెక్టు కూడా అదే పంథాలో వున్నది. రెండింటిని పరిగణన లోనికి తీసుకుంటామని చెబుతున్నాము.

శ్రీ యం. బి. చౌహాన్ :– గౌరవనీయులైన మంత్రిగారు కొత్త వారు. మాజీ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తిగారిని క్లారిఫై చేసుకోండి. వేము ముఖ్యమంత్రి గారికి లెటర్ కూడా యిచ్చాము. వారి పేషీలో కూడా వుంది. ఇరిగేషన్ పెక్టుకి

గారి దగ్గర కూడా వుంది. ఎస్టిమేట్ చేయబడింది. కాని మీరు డబ్బు కేటాయించలేదు.

శ్రీ జి. నాగిరెడ్డి :— ఈ విషయంలో డిటెయిల్డ్‌గా రిపోర్టు నేను తెప్పించుకుంటాను. మీరు మా చాంబర్‌కు వస్తే డిస్కస్ చేద్దామని గౌరవంగా మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బి. చౌహాన్ :— చాంబర్‌కు వచ్చి మాట్లాడితే తప్పని సరిగా డబ్బు కేటాయిస్తారా? నేను కేటాయింపు విషయం చెబుతున్నాను. మీరు ఈ బడ్జెట్‌లో కేటాయింపు చేయలేదు. ఇప్పుడు కేటాయిస్తారా? చాంబర్‌కు పిచ్చాపాటీ మాట్లాడడానికి రావాలా?

శ్రీ మహమ్మద్ జాని :— అధ్యక్షా, నాకు అవకాశం యివ్వాలి. ఇందాకటి నుండి అడుగుతున్నా.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :— ఒకరి తరువాత ఒకరికి అవకాశం వస్తుంది కూర్చోండి.

శ్రీ యన్. గాధి లింగప్ప (గుత్తి) అధ్యక్షా, రాయలసీమ ప్రాంతంలో నగరిగాలేరు కాల్వ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ కాల్వద్వారా అనంతపూర్ జిల్లాకు కూడా ఏదైనా యిరిగేషన్ సౌకర్యం కలుగుతుందా? రెండు — ఆ కాల్వ ద్వారా నీరు తీసుకువచ్చినప్పుడు, తిరుపతి, కడప మొదలగు ముఖ్యమైన పట్టణాలకు త్రాగు నీరు వచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా? మూడు — అనంతపురం జిల్లాలో హైచ్‌ఎల్‌సి స్టేజి వన్‌కు కాల్వ మెయిన్ టెనెన్స్‌కు డబ్బు లేక శిధిలావస్థలో వుంది. ఆ కెనాల్ అవస్థచూసి, ప్లానింగ్ బోర్డులో రెయిజు చేస్తే రూ. 65 వేలతో రిపెయిర్స్ చేయించడం జరిగింది. దానికి రూ. 68 వేల ఎస్టిమేషన్‌ను అధికారులు పంపించారు. ఆ నిధులను కెనాల్ మెయిన్‌టెనెన్స్ కొరకు గ్రాంట్ చేస్తారా?

శ్రీ జి. నాగిరెడ్డి :— గాలేరు, నగరి సుజల స్రవంతి ద్వారా మైలవరం డ్యామ్‌కు 6 టి యం సి కృష్ణా నీరు యివ్వబడుతుంది. దాని వల్ల తుంగభద్ర నుండి 6 టి యం సి అనంతపూర్‌కు యివ్వబడుతుంది. గాలేరు, నగరి సుజల స్రవంతి వల్ల 6 టియంసి నీరు అనంతపూర్‌కు మళ్ళించడానికి, యిన్‌డైరెక్టు బెనిఫిట్ వుంది. త్రాగు నీటి విషయంలో తిరుపతి, శ్రీకాళహస్తి, కడప మొదలగు 30 పట్టణాలకు త్రాగునీరు యివ్వబడుతుంది. దీని విషయంలో కలత చెందవలసిన, బాధపడవలసిన అవసరం లేదు. ఖచ్చితంగా ఈ పథకం రూపు దిద్దుకుంటుంది. తప్పకుండా ఈ పథకం అమలు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అధ్యక్షా, ఎ. డి. బి. నుంచి వచ్చిన ఎయిడ్ మెమొరీ అని రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చారు. రాయలసీమ థర్మల్ ప్రాజెక్టు గురించి ఎయిడ్ మెమొరీ ఆఫ్ రీకాన్విమ్యూటేషన్ మెషిన్ అని ఇచ్చారు. అందులో ఇచ్చే టేరిఫ్ వాల్యూ పెంచాలి అంటే పెంచుతాము అని మినిట్స్‌లో కూడా రికార్డు అయింది. ము 1-50

పంప్ సెట్స్‌కి ఎలక్ట్రికల్ కనెక్షన్ ఇస్తే నష్టం వస్తుంది కనుక డీజిల్ పంప్‌సెట్స్ పైన సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. ఈ రెండు హామీలు ఇచ్చారు. ఆ ప్రకారం టేరిఫ్ పెంచే అవకాశం ఉందా? డీజిల్ సెట్స్ తీసుకోవాలని ఉందా? 8 వ మెమోరీలో ఇది గవర్నమెంటు నుంచి వచ్చింది. 27-2-1984 న నాదెండ్ల భాస్కర రావు గారు కౌన్సిల్ ఒక హైపవర్ కమిటీ వేస్తామని చెప్పారు. హామీఇచ్చారు. నాగార్జున సాగర్ డెల్టా నీటి నుంచి వెళ్లే 3, 4 ఇన్‌స్టాల్ చేయడానికి హిటాచి నుంచి కాంట్రాక్టు చేసుకున్నారు. వారికి బెల్ వారు స్పెషల్ కాంట్రాక్టర్స్. వారు ఇన్‌స్ట్రుమెంట్స్ సప్లయి చేయడానికి ఆలస్యమే అయింది. కనుక రూ 1.50 కోట్లు లిక్విడేట్ డామేజెస్ ఇవ్వాలని అంటే ఎ. పి. ఎస్. ఇ. బి. గారు ఇచ్చారట. అట్లాగే భానూ కన్‌స్ట్రక్షన్స్ వారు 1000 టన్నుల స్టీలు ఎక్స్‌ట్రా డ్రా చేస్తే, దానికి ఎకౌంట్ చూపకపోతే దానికి రు. 60 లక్షల కుంభకోణం అయింది. పై రెండిటికి సంబంధించి హైపవర్ కమిటీ-- అవినీతి ఆరోపణలపైన వేశారు. దానిని ఎప్పుడు వేస్తారు? గాలేరు-నగరి సుజల స్రవంతి గురించి మంత్రిగారు చెప్పారు. అసుజల స్రవంతేమో నాకు తెలియదు కాని దానికి నీరు ఎక్కడ నుంచి తెస్తారు? సమాధానం చెప్పాలి. శ్రీశైలం కుడి కాలువ అన్నారు. శ్రీశైలం కుడికాలువ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి జనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్‌కి వస్తుంది. ఆ కనెక్షన్ ఉంది. రాయలసీమ కార్యాచరణ సమితి ఒక బుక్ ప్రచురించింది. ఆ ప్రకారం ఇవ్వాలని అడిగాము. ఆ కాలువకు నీరు ఎక్కడనుంచి వస్తుందో చెప్పాలి. ఆ లెవెల్స్ పర్మిట్ అవుతాయా లేదా? శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కి జి. వో. జారీ చేశారు. రేట్స్ రిపైజు చేశారు. కాంట్రాక్టు రద్దు చేయాల్సిందిపోయి, రేట్స్ రిపైజు చేశారు. దాదాపు రు. 60 లక్షల కుంభ కోణం జరిగింది. సాంబయ్య, సోమేశ్వరరావు అని వివరించాము. ఆ కుంభకోణంలో జి. వో. ఇచ్చారు. దాని మీద ఏ చర్య తీసుకున్నారు? ముఖ్యమంత్రిగారి పెద్దల్లుడు, ముఖ్యమంత్రిగారితో సంతకం చేయించి జి. వో. ఇచ్చామన్నారు. నేను బడ్జెటు ప్రసంగంలో కూడా చెప్పాము. రిప్లయి రాలేదు. సమాధానం చెప్పించండి.

శ్రీ జి. నాగిరెడ్డి :-ఈ గాలేరు-నగరి సుజల స్రవంతి గురించి అడిగారు. అది కూడా తెలుగుగంగ ఏ గ్రౌండ్‌లో జరుగుతుందో అట్లాగే పని జరుగుతోంది. ఎంతో కాలం ఈ పథకాల గురించి ధర్నాలు చేస్తున్నాము. తీరా పథకాలు చేపట్టడం జరిగితే, ఇవి అమలు కావు, కావుపోవుఅంటారు. కేవలం విరాశావాద దృక్పథంతో గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. వారు ఆ పంథాను మార్చుకోకపోతే అసలు పథకాలే మొదలు పెట్టడం జరగదు. శ్రీశైలం కాలువ రేట్లు సక్రమంగా పరిశీలించిన తరువాతే, ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటేనే, ఆర్థిక శాఖ అనుమతితో ఎగ్రిమెంటుకి రావడం జరిగింది. అంతకుముందు వారు బడ్జెటు స్పీచ్‌లో చెప్పినట్లుగా ప్రపోజల్ మిస్టేక్ లేవు. రెగ్యులర్‌గా, ప్రపోజర్ ప్రకారం జరిగింది. అన్ని డిపార్టుమెంట్స్ ఆమోదం పొందింది. అవి మనవి చేస్తున్నాము.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :-విరోశ వీక్షణాలతో, తయారీయ స్థితిలో వున్నాయి అన్నారు. ఎప్పుడు చేస్తారు? ఈ ప్రభుత్వమే ఉన్నది. గాలేరు-నగరి కాలువకు నీరు ఎక్కడ

నుంచి వస్తుందంటే సమాధానం చెప్పకుండా మంత్రిగారు ఉపన్యాసం ఇస్తే మా కెందుకు? నాకు అంతా తెలుసు. వారి ఉపన్యాసం నాకు అవసరం లేదు. నీరు ఎక్కడ నుంచి వస్తుందో చెప్పమనండి.

శ్రీ జి. నాగిరెడ్డి :—ఎన్యూర్డ్ వాటర్ లేదు అన్నది వారికి తెలుసు. సర్‌ప్లస్ వాటర్ నుంచే తీసుకోవాలి. అదీ వారికి తెలుసు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—ఏ నది నుంచి వస్తుంది?

శ్రీ జి. నాగిరెడ్డి: —కృష్ణా ప్రాజెక్టు నుంచి అని కూడా వారికి తెలిసినదే, అది 'మా ప్రాజెక్టు' అని కూడా వారు చెప్పుకున్నారు. ఒక దశలో గాలేరు కాదు, గాలి అని కూడా అన్నారు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—ఆయన చాలా అమాయకుడు. నీరు ఏ నది నుంచి వస్తుందో చెప్పలేకపోతే ఎట్లా? అందుకే అన్నాము. ముఖ్యమంత్రిగారు ఉంటే ఈ ప్రశ్నలకు సమాధానం వస్తుంది. మంత్రిగారు సమాధానం చెప్పలేరని అన్నాను. ఏ దారిలో నీరు వస్తుంది, ఏ ప్రాజెక్టు నుంచి అంటే ఊరికే ఉపన్యాసం ఇస్తే ఎట్లా? చెప్పలేము అంటే సరే.

(ఇంటర్వ్యూ)

బయటంతా అంతర్ రాష్ట్ర వివాదాల గురించి మాట్లాడతారు. అసెంబ్లీలో సభ్యులకు చెప్పలేకపోతే ఎట్లా? పవర్ మినిస్టరుగారివి చెప్పమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : సి. ఎం. గారు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కి సంబంధించి, ఆ ప్రాంత సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఎప్పుడు?

శ్రీ జి. నాగిరెడ్డి : —విద్యాసాగర్ రావు ఇంకా ఒకటిరెండు అడిగినట్లున్నారు, ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పడమైంది. లోపల చెప్పిన మాటకు భంగం ఉండదు ఏప్రిల్ 20 వ తేదీ లోగా ఏర్పాటు చేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ :—రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఉంది. స్టేట్‌కో కావల్సిన పవర్ డిమాండ్ ఎంత? ప్రొడ్యూస్ చేస్తున్నదెంత?

శ్రీ ఎం. రాజయ్య :—మనకు పవర్ డిమాండ్ 63 వేల మిలియన్ యూనిట్స్ ప్రొడ్యూస్ అయ్యేది 54 వేల మిలియన్ యూనిట్స్. మైసూరారెడ్డి గారు టారిఫ్ పెంచే అవకాశం ఉందా అన్నారు. ఎ. పి. బి. వాడు టారిఫ్ పెంచాలని సలహా ఇచ్చారా అన్నారు. ఫైనాన్సింగ్ ఏజెన్సీలు కానీ, బ్యాంకులు కానీ ఇతర ఏజెన్సీలు కానీ, ఈ బోర్డుకి సలహా ఇస్తూనే ఉన్నాయి. అయితే ఈ టారిఫ్ పీరియాడికల్‌గా అప్పుడప్పుడు పెంచడం అవుతూనే ఉంది. కానీ ఈసారి మెమో ఇంక్రీజ్ చేయాలా లేదా అనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—నోట్ ఆన్ ఎకౌంట్‌లో ఎమ్యూనరేషన్ ఇచ్చారు. దాని గురించి చెప్పలేదు.

మ. 2-00 శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి :—అధ్యక్ష్, గత ఏడు సంవత్సరాలుగా కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి, అనంతపురం జిల్లాలో మరొక పేరలల్ హై లెవల్ కెనాల్‌ను తీసుకువస్తామని ముఖ్యమంత్రిగారు ప్రతిసారీ చెపుతున్నారు. ఇప్పటికి ఎన్నిసార్లు కర్ణాటక ప్రభుత్వంతో సమావేశమైనారు? అది ఈ సంవత్సరమైనా భూమిపైకి వస్తుందా? ఇక ముద్దనూరు గురించి ఒ. ఇ. పి. ఎఫ్. కు రికమండ్ చేయండి అని మేము భారత ప్రభుత్వానికి వ్రాసాము, కాని వారు ఒప్పుకోలేదని చెప్పారు. ఇది చాలా సత్యదూరమైంది. ప్లానింగ్ కమీషన్‌కు పంపేముందు లెటర్ వ్రాశారా? ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు సభలో పెడతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యం. రాజయ్య :—అధ్యక్ష్, సెంట్రల్ గవర్నమెంట్ ఒప్పుకోలేదని నేను చెప్పినట్లు గౌరవసభ్యులు అంటున్నారు. నేను ఇలా చెప్పాను. ఓ. ఇ. పి. ఎఫ్. వారి ప్రపోజల్స్‌లో ఈ ప్రాజెక్టును ఇంక్లూడ్ చేయాలని మన ప్రభుత్వం కోరింది. కాని వారు సంవత్సరానికి ఓకేసారి సమావేశమై ఈ స్కీమ్స్ అన్నీ సెటిల్ చేస్తారు. జూన్‌లో వారు సమావేశమయ్యారు, అప్పటికి ఇది వారికి ఆందలేదని మనవిచేశాను.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :—మీరు వ్రాసిన లెటర్ ప్లానింగ్ కమిషన్ అప్రూవల్‌కు పోయేముందు వ్రాసిన లెటర్ అవునా, కాదా?

శ్రీ యం. రాజయ్య :—దానిని ఇంక్లూడ్ చేయమని వ్రాసిన లెటర్ గౌరవ సభ్యులు ఇది గమనించాలని కోరుతున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి :—అధ్యక్ష్, తుంగభద్ర పేరలల్ హై లెవల్ కెనాల్ విషయంలో ఒక్క ఆంధ్ర ప్రభుత్వానిదే బాధ్యత కాదు. ఆంధ్ర ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వం రెండూ కలిసి ఆలోచించవలసిన అంశం ఇది. కర్ణాటక ప్రభుత్వంతో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు, ఇంకా ఏమి తేలలేదు. ఇప్పటికి 2, 3 పార్లు మాట్లాడారు.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Non-payment of compensation and providing rehabilitation to the ryots whose lands have been submerged under Singur Project on par with other such irrigation projects.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Failure of the Government in bringing 40 thousand acres for irrigation under Singur Project.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Less allotment of Budget for irrigation compared to the previous (1988-89) year.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్టెంపాడు ప్రాజెక్టు నిర్మాణము చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

అలంపూర్ నియోజక వర్గములో సుంకేసుల బ్యారేజి నుంచి లెఫ్ట్ కెనాల్ ప్రవ్వడానికి ఎస్టిమేట్‌లో చూపించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

భీమా ప్రాజెక్టు నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

జూరాల ప్రాజెక్టుకు తగినన్ని నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పెబ్బేరు మండలములో గుమ్మడం దగ్గర కృష్ణానది మీద లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్ శాంక్షన్ యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

ఆర్. డి. యస్. ప్రాజెక్టు క్రింద ఆయకట్ మరియు 'కాడా' రోడ్లకు నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

ఆర్. డి యస్. ప్రాజెక్టులో అక్రమ రంధ్రాలు మూయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Not providing Lift Irrigation Scheme under Srisailam Left Bank Canal.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not allocating assured water to the Projects taken up in drought prone areas of Telangana and Rayalaseema areas.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్లూరు జిల్లా కనిగిరి రిజర్వాయరు నుండి పారుతున్న దగదర్తి – రాచర్లపాడు కాలువ శిధిలమైపోయి నీరు పారనందున రైతుల పొలాలకు నీరు పారించలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్లూరు జిల్లా పెన్నానదిలో జొన్నవాడ వద్ద భూగర్భజలాలు నదీప్రవాహంలో కలసి పోకుండా నివారించుటకు గాను, అంతర్గత చెక్‌డాంను నిర్మించుటకు అవసరమైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

తెలుగు గంగలో భాగంగా, ఉదయగిరి, సీతారాంపురం, పామూరు, నందిపాడు, వింజమూరు మండలాలలోని మెట్టప్రాంతాల భూములకు నీరందించుటకుగాను, సీతారాంపురం రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

దగదర్తి – మంగమూరు కాలువను సరమ్మతు చేసి నీరు పారించుటలో (నెల్లూరుజిల్లా కనిగిరి రిజర్వాయరు ప్రకింద) విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్లూరు జిల్లా పెన్నాడెల్టాలోని కనుపూరు కాలువ పూడిపోయి దానికింది చెరువులకు నీరు సరిగా పారనందున, అవసరమైన నిధులను కేటాయించుటలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing Lift Irrigation Scheme under Nagarjunasagar Left Canal.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing sufficient funds to Srisailam Left Bank.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing sufficient funds for Telugu Ganga.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing sufficient funds to Sriram Sagar Project.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

కేంద్రప్రభుత్వము అనుమతినిచ్చిన శ్రీశైలం కుడిగట్టు కాలువ, శ్రీరాంసాగర్ కాలువలు జూరాల ప్రాజెక్టు నిర్మాణములో జరుగుచున్న జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పోతార్లంక, దీవిలోని లంక గ్రామముల నీటిపారుదల పథకమును చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

డెల్టాప్రాంతములలో నీటిపారుదల నిర్వహణ గ్రాంటును పెంచనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

రేవల్లె కాలువపై వల్లభాపురం, చిలుమూరు వంతెనలు నిర్మాణము చేపట్టుటలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నాగార్జునసాగర్ కుడి కాల్వ ఏరియాలో నక్కవాగుపై డైవర్షన్ స్కీము పూర్తి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కాల్వ చివరిభూములకు ఉద్దేశించిన ప్రత్యామ్నాయ స్కీములు మూడేండ్లు గడిచిపోయినా, యిప్పటివరకు పూర్తిచేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

1984 వ సంవత్సరం ఆగష్టు నెలలో నాగార్జున సాగర్ కుడికాలువ కట్టకు 11 వ కిలోమీటరు వద్ద సొరంగం పడిన విషయంలో విచారణ నివేదికను యింతవరకు సభముందు వుంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నాగార్జున సాగర్ కుడికాల్వ నుండి చీలుగుంటూరు బ్రాంచి కాల్వ, తక్కెళ్లపాడు – ఎర్రగుండ్లపాడు మధ్య సిమెంట్ లైనింగ్ అవకతవకలను గురించి నివేదిక ప్రకటించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For meagre allotment of Jurala Project and slow progress of the work.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Failure of the Government to include the Bheema Lift Irrigation Scheme I and Bheema Lift II in Annual Plan of 1989-90.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

To allot funds to complete the non-world Bank works at S R S P for 267 Km. to 284 Km to provide field channels and Bridges.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

To provide funds to start the 2nd phase of Pochampad for 284 K.M. to 349 (65 K.M.) up to Musi river to provide water to 4.00 lakhs acres of Backward districts of Warangal, Karimnagar, Nalgonda and Khammam.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

To provide proper Budget to High Level Canal of SRSP at Jangoan of Warangal district, which was promised by late Prime Minister Smt. Indira Gandhi in the year 1983 and also Hon'ble Chief Minister N. T. Ramarao in the year 1983 promised to take up, to provide same irrigation facilities to permanent drought hit areas of Karimnagar, Nalgonda and Warangal districts.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

జూలెమూడి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మరొక ట్రాన్స్‌ఫారం కొనుగోలు జేసి ఆయకట్టుకు నీర్ను అంటించుటకు, 4 సంవత్సరముల నుండి జాప్యం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పశ్చిమ గోదావరి జిల్లాలోగల నక్కల డ్రైన్‌వల్ల ప్రధానంగా లచంట, నర్సాపురం, పాల కొల్లు, పెనుకొండ నియోజక ఎర్రాలలో కొద్దిపాటి వర్షాలు వస్తే వేలాది ఎకరాలు ప్రతి సంవత్సరం మునుపుకు గురియగుచున్నప్పటికీ, 1986 లో వచ్చిన వరదంలో పూర్తిగా మూడిపోయినప్పటికి యింతవరకు మూడికలుగాని, మరమ్మత్తులుగాని చేసి, మిత్రా కమిటీ సూచనల ప్రకారం సదరు డ్రైన్ సముద్రంలోకి కలుపుటకు తగు చర్యలు తీసుకోకుండా రైతులను యిబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పశ్చిమగోదావరి జిల్లా నక్కల డ్రైన్‌పై లక్ష్మిపాలెం వద్దగల అవుట్‌ఫాల్ స్లూయిస్ 3 షట్టర్లు పాడయి మొత్తం కూలిపోవడానికి అవకాశమున్నప్పటికి ఇంతవరకు సదరు అవుట్ ఫాల్ స్లూయిస్ పునర్‌నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద ఖమ్మం జిల్లాలో సేద్యం అవుతున్న భూములను టీలోకలైజు చేయాల్సిన అవసరాన్ని గుర్తించుటలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs 746,49,98,000 for Irrigation Rs. 100.

వరంగల్లు జిల్లాలో తరచుగా కరువు కాటకాలకు గురవుతున్న జనగామ ప్రాంతానికి ఉద్దేశించబడిన శ్రీరాంసాగరు, ఎత్తిపోతల పథకాన్ని (ఫ్లడ్‌ఫ్లో కెనాల్) జనగామకు రాకుండా ప్రత్యామ్నాయంగా రూపొందించినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

ఇచ్చంపల్లి, జూరాల, శ్రీశైలం, ఎడమకాల్వ శ్రీరాంసాగర్ రెండవ దఫా కాల్వల లాంటివి మిగతా మొత్తం ప్రాజెక్టులు కనీసం 9వ ప్రణాళికా కాలంలోనైనా పూర్తిచేసుకోగల ఆలోచన దృష్ట్యా ప్రణాళిక, ప్రణాళికేతర కేటాయింపులు లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నియోజకవర్గంలోని గోదావరి, శబరి, సుక్లేరు, నదులపై లిఫ్ట్ ఇరిగేషన్ ఎన్. సి. కార్పొరేషనువారు సర్వే చేసినారు. వాని ఇంతవరకు మొదలు పెట్టనందుకు నిరసనగా ((ప్రాంతం : చరిగోముకసూరు, గుండుగూడెం, గోదావరి కోయరిసాని గుండుగూడెం)

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

తుంపూర్ నియోజకవర్గములో కృష్ణా మరియు తుంగభద్ర నదులపై ఎత్తిపోతల పథకాలు (ఎల్. ఐ. స్కీం ..) నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

మెదక్ మండలంలోని పాంబూరు చెరువు కట్ట కాల్వ సర్వే అయి చాలా రోజులు అయినను కట్టకాల్వ నిర్మాణం కరకు నిధులు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

మెదక్ జిల్లాలోని మెల్దుర్తి మండలంలోని హల్దీప్రాజెక్టు క్రింద హకీంపేట, అచ్చంపేట కొప్పులపల్లి, ధరిపల్లి గ్రామాల్లో రెండవసంటకై తైబంది చేయగా, అక్రమంగా ప్రాజెక్టులో మంచు పెట్టి పైపులైన్లు వేసి పంటల ఎకరాల అక్రమసాగు చేస్తున్న వారిని నిర్ధించలేక తైబంది అయిన ఆయకట్టుదారులు నష్టపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

రాష్ట్రములోని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్లకు 6 పాయింట్ ఫార్ములా ప్రకార .. సిటిజన్‌లో తెలంగాణా ఇంజనీర్లకు ప్రమోషనులో అవకతవకలు న్యాయంగా లివ్వనందులకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

నెల్లూరుజిల్లాలో 1987 సంవత్సరం నవంబరులో సంభవించిన తుఫానులో తెగిన చెరువు లను గండ్లు పూడ్చడంలో విఫలమైవందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

To provide "Dwamsa Cheruvu" as a reservoir at Akeru Project—Wardhannapet, a survey was made and sufficient funds to be provided to provide irrigation to 20 villages up to 4,000 acres.

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

For marginal allotment to Minor Irrigation sources under the control of Panchayat Raj Department.

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

విదేశాలు అందించుచున్న సహాయము పూర్తిగా వినియోగించుకోలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

గుంటూరు జిల్లాలో వజ్రాలంపాడు జలాశయం పేరుతో నిర్మాణమైన మైనరు యిరి గేషన్ ప్రాజెక్టు అవకతవకలకు కారకులైనవారిపై చర్య తీసుకోనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

చిత్తూరు జిల్లా వర్షిగూడెం మండలం పెగభోవిలెం చెరువు ఆలుగుకు షట్టర్స్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఎన్ని సంవత్సరాలయినా నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

ముదిగొండ మండలంలోని గందశిరి గ్రామ హరిజనులకు "లిఫ్ట్ ఇరిగేషన్,, పూర్తి చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For the past 6 years, the Telugu Desam Government has not added a simple unit of energy under Thermal Power Schemes.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For not supplying continuous power to the Agricultural Pumpsets.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For not appointing the staff in 33 KV. Power Sub-Stations.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

Failure of maintenance of Transformers.

To reduce the allotment of Rs 175,54,25,000 for Power Development by Rs. 100.

For not providing sufficient funds to the Muddanoor Thermal Station.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

కార్వాన్ నియోజకవర్గములోని రామ్‌సింగ్ కాలనీ, అన్నపూర్ణ దేవాలయం వద్ద 33 కె. వి. సబ్-స్టేషన్ నిర్మాణం గత మూడుసంవత్సరాల నుండి పనిని ప్రారంభించనందులకు నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

వెల్గూరు జిల్లా, కృష్ణపట్నం రేవువద్ద తీరప్రాంత థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని 8 వ ప్రణాళికలో నెలకొల్పుటకు గాను అవసరమైన ప్రతిపాదనలు చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

విద్యుత్ సరఫరాలో 1988 నవంబరు నుండి కోత విధించినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

థర్మల్ విద్యుత్ ఉత్పాదన పెంచడ ములో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

వైరా, బోనకల్లు మండల కేంద్రాలలో విద్యుత్ సలహా సంఘ సమావేశంలో పై రెండు కేంద్రాలలో సబ్–స్టేషన్ నిర్మాణ నిమిత్తం తీర్మానం చేసినప్పటికీ, అందుకవసరమైన స్థలాన్ని యివ్వడానికి సిద్ధపడినప్పటికీ, సబ్–స్టేషన్స్ నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

ప్రతి సంవత్సరం శాసనసభ్యులు ఒక్కొక్క మండల కేంద్రంలో ఒక హరిజన, ఒక్క బి. సి. కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించే అవకాశమున్నప్పటికీ, 1988–89 సంవత్సరంలో ఆ హరిజనకాలనీల విద్యుద్దీకరణ గురించి, విరాకరణకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 20.

వరంగల్ జిల్లాలో, వాగపురి, మస్సాముపల్లి, గుడువస్నపేట మరియు రఘునాధపల్లి గ్రామాలలో డీఫారెస్టు చేయబడిన మామూర భూములు వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేని కారణంగా ప్రజల ఉమ్మడి అవసరాలకు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 50.

జనగామ సబ్–స్టేషన్ డివిజన్‌లో కరెంటు వివిధ సబ్–స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో ప్రపోజుడ్ ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫారమ్స్ వేయకపోవడంవల్ల వోపర్‌లోడ్ వుండి రైతుల కరెంటు మోటార్లు చాలా తరుచుగా కాలిపోతున్నవి. రైతులకు రక్షణ కల్పించ లేకపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

వరంగల్లు జిల్లాలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో ఎస్. ఎమ్. ఆర్స్ కొంతమందినే పర్మనెంట్ చేయడం, అందరిని పర్మనెంట్ చేయకపోవడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

వ్యవసాయానికి, కుటీర పరిశ్రములకు కరంటుకోత విధించినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

హుస్నాబాదులో 132 కె.వి. లైన్ ప్రారంభం చేయలేనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

సర్వీసు కనెక్షన్‌లు ఇంచుతూ, సరిపడే విద్యుత్తు ఇంచలేకపోయినందులకు, అందువల్ల పంటలు ఎండిపోవడానికి పరిశ్రములు మూతపడడానికి రాష్ట్రము దివాళా తీసుడానికి దారి తీసిన చర్యకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

కరెంటు కోతవలన వేలాది కుటీర పరిశ్రములు మూతపడినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For miserable failure of the Board to ensure un-interupted supply to Agriculture Consumers in Mahaboobnagar district.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

గుంటూరుజిల్లా పిరంగిపురం మండలం 113 తాళ్ళూరు హరిజనవాడకు ఆపై్నచేసి మూడేండ్లయినా యింతవరకు కరెంట్ సపై్లై చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

నా పాలేరు నియోజక వర్గములో హరిజనులకు ప్రభుత్వంవారు సామూహిక బావులు యిచ్చినారు. యిట్టిబావులకు ఎలక్ట్రిసిటీవారు కరెంటు యివ్వడంలేదు, ఉదా:— చిరుమర్రి, కమలాపురం,బాణాపురం మొదలగు గ్రామాలకు కరెంటు సప్లై చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

భద్రాచలం నియోజకవర్గములోని మారుమూల గ్రామములకు కరెంటు స్థంభములు వేసినను, కరెంటు సప్లై చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

To provide sufficient funds to ryots if their Agriculture metres will burn due to Low Voltage problems in the villages.

Mr. Deputy Speaker:—All the Cut Motions were negatived.

Mr. Deputy Speaker:—The question is:

"That Government be granted a sum not exceeding Rs. 746,49,98,000 under Demand No. XXXVII—Irrigation."

"That Government be granted a sum not exceeding Rs. 2,10,23,000 under Demand No. XLV—Science Technology and Environment."

"That Government be granted a sum not exceeding Rs. 61,28,34,000 under Demand No. XXXVIII—Minor Irrigation.
and

"That Government be granted a sum not exceeding Rs. 175,54,25,000 under Demand No. XXXIX—Power Development."

The Motions were adopted and Demands were granted.

Mr. Deputy Speaker:—The House is adjourned to meet again tomorrow at 8-30 a.m.

(The House then adjourned at 2-05 p.m. to meet again at 8-30 a.m. on Tuesday, the 21st March, 1989.)

(పన్నెండవ సమావేశము : ఇరవై మూడవ రోజు)

సోమవారం, 20 మార్చి, 1989
(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు.

లంకపల్లి వద్ద బుడమేరుపై హైలెవెల్ వంతెన

211-

*10227-శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) :- రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కృష్ణా జిల్లా, తేలప్రోలు-ఉయ్యూరు రోడ్డులో 11 వ కి. మీ. లంకపల్లి వద్ద బుడమేరుపై హైలెవెల్ వంతెనను నిర్మించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

(ఆ) ఐనచో, పని ఎప్పటికి చేపట్టబడును.

(ఇ) ఈ విషయంలో స్థానిక శాసన సభ్యుని నుండి విజ్ఞప్తి ఏదైనా అందినదా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ ఎ. రాంనారాయణ రెడ్డి) :-

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఇ) అవునండి.

శ్రీ యం. బాలకృష్ణారావు:- అధ్యక్షా, అది ఒక మండల కేంద్రం దాదాపు 70 వేల జనాభా వున్న మండలం అది. అక్కడ దాదాపు 10, 12 గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది. వర్షం వచ్చినప్పుడల్లా బుడమేరుకు వరద వస్తుంది. అక్కడ పబ్‌మర్జబుల్ బ్రిడ్జ్ మాత్రమే ఉన్నందువల్ల ఆ మండలంలోని గ్రామాలకు కమ్యూనికేషన్స్‌కు అంతరాయం కల్గిగి నిత్యావసర వస్తువులు కూడా చేరని పరిస్థితి ఉంది. ఆ గ్రామాలలోని విద్యార్థులు ఏమైనా సర్టిఫికేట్స్ కావాలంటే మండల కేంద్రానికి రాలేక

* An asterisk before the name indicates confirmation by the Member.

పోతున్నారు. అందువల్ల అక్కడ ఒక హైలెవల్ వంతెనను నిర్మించాలని గత సంవత్సరం నేను మంత్రివర్యులకు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అయినా ఇప్పటికీ ఆ ప్రతిపాదన లేదంటున్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రతిపాదన పెట్టి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. రాంనారాయణ రెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు గౌరవ సభ్యులు 5–1–1988 వ తేదీన ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. తెల్ల్ పోలు నుంచి ఉయ్యూరుకు పోయే రోడ్డులో బుడమేరు నదిపై కాజువేకు బదులు హైలెవల్ బ్రిడ్జి కట్టాలని వారు రిప్రజెంట్ చేయడం జరిగింది. అందుకు సంబంధించిన ఎస్టిమేట్స్ తయారు చేయమని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది. వారు దాదాపు 110 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పరంగా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా అక్కడ ఎన్ని రోజులు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని అడగడం జరిగింది. సంవత్సరానికి 4, 5 దఫాలు ఎక్కువ వర్షాలు పడ్డప్పుడు ఈ కాజువే పై కొంతపరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న మాట వాస్తవమే. అయితే కేవలం వర్షాలు వున్నప్పుడు తప్ప మిగతా సైంలో ట్రాఫిక్ ఫ్రీగానే పోతున్నది. ఇప్పుడు వున్నట్లువంటి పరిస్థితులను బట్టి హైలెవల్ బ్రిడ్జ్ కట్టే విషయం ఆలోచించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

క్రిష్ణయ్యను మరి ఇద్దరిని చిత్రహింసలు పెట్టినందుకు ఎస్. ఐ., సి. ఐ.లపై చర్య.

212–

*10082–(జె)– సర్వశ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి (ఆలంపూర్), బి. బాల్ రెడ్డి (కారవాన్), ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయం పేట), సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి):– ఆంతరంగిక శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1–6–1988నాడు మహబూబ్‌నగర్ 1టవును పోలీసు స్టేషనులో శ్రీ క్రిష్ణయ్యను మరి ఇద్దరిని చిత్రహింసలు పెట్టిన విషయం వాస్తవమేనా,

(ఆ) పోలీసు ఎస్. ఐ. మరియు సి. ఐ. కి వ్యతిరేకంగా మహబూబ్‌నగర్ ప్రజలు 2–6–1988 నాడు ఊరేగింపు చేసిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) దోషులైన పోలీసు అధికారులపై తీసుకున్న చర్య యేమి?

ఆంతరంగిక శాఖా మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి) :–

(అ) లేదండి.

(ఆ) శ్రీ కృష్ణయ్య మరియు యిద్దరి మీద పోలీస్ యస్. ఐ. మరియు సి. ఐ. దురుసుతనముగా వ్యవహరించారన్న ఆరోపణపై వారికి వ్యతిరేకముగా సుమారు 50 మంది 2–6–1988న మహబూబ్‌నగర్ పట్టణంలో ఒక ఊరేగింపుగా వెళ్ళి జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా పోలీస్ సూపరింటెండెంటు గారికి విజ్ఞాపన పత్రములు సమర్పించారు.

(ఇ) సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మీద సబ్ ఇన్‌స్పెక్టర్ మీద విచారణలో నమ్మదగు సాక్ష్యము లేదని ఋజువైనది. అందువల్ల వారిద్దరి మీద ఏ విధమైన చర్య తీసుకోలేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— అధ్యక్షా, లేదని సమాధానం వస్తుందని నేను మొదటే అనుకొన్నాను. ఒక విషయం మీ దృష్టికి తేదలచుకొన్నాను. ఇంటికి దీపం ఇల్లాలు, ప్రజలకు రక్షణ పోలీసులు, దేశానికి రక్షణ సైనికులు. అయితే ప్రజలను రక్షించే పోలీసులే ప్రజలను చిత్రహింసలు పెట్టి భక్షకులుగా తయారైతే ఎవరికి మొర పెట్టుకోవాలి? లేదు అని చెప్పడం తప్ప ఏ హోదాలో వున్న వ్యక్తి విచారణ చేయడం జరిగిందని అడుగుతున్నాను. ఎన్. పి. గారికి, కలెక్టరుగారికి విజ్ఞాపన పత్రాలు ఇస్తే వాటిపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం చాలా శోచనీయం. ఎవరు విచారణ చేశారో స్పష్టంగా చెప్పాలి. ఇక ఇందులోని నిజాలు తేలాలంటే సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ పెడతారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అక్కడ వన్ టౌన్‌లోనూ, మిగితా టౌన్స్‌లోనూ ఆ ముగ్గురూ రౌడీ షిటర్స్‌గా వున్నారని గుర్తించడం జరిగింది. ఇక ఎన్. పి. గారు అక్కడి స్పెషల్ బ్రాంచి వారితో ఎంక్వయిరీ చేయించడం జరిగింది. అంతేకాక వాళ్ళు ప్రైవేట్ కంప్లెయింట్ ఇచ్చి కోర్టుకు వెళ్ళిన సందర్భంలో కోర్టు అక్కడి డి. ఎస్. పి. కి ఎంక్వయిరీ చేయించాలని డైరెక్షన్ ఇవ్వడం, షాద్‌నగర్ సి. ఐ. చేత ఎంక్వయిరీ చేయించాక ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని తేలడం జరిగిందని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:— అధ్యక్షా, రౌడీ షిటర్స్ అని చెప్పారు. రౌడీ షిటర్స్ ప్రజలలో ఉండవచ్చు, పోలీసులలో కూడా రౌడీషిటర్స్, రేపిస్ట్స్ కూడా ఉన్న సంగతి అందరికీ తెలుసు. అక్కడి ప్రజలు ప్రొసెషన్‌గా వెళ్ళి కలెక్టరుకు ఏ వినతి పత్రం ఇచ్చారో దానిపై ఎంక్వయిరీ జరిపామని చెప్పారు. దాని రిపోర్టు వినతిపత్రం సమర్పించినవారికి ఇచ్చారా? ఇస్తే ఎప్పుడు ఇచ్చారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— వినతి పత్రం ఇచ్చాక ఎన్. పి. గారు స్పెషల్ బ్రాంచ్‌వారిచే ఎంక్వయిరీ చేయించడం జరిగింది. ఆ రిపోర్టు అవసరమైతే సభముందు పెడతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:— చట్టప్రకారం ఎవరైతే వినతి ప్రతం ఇచ్చారో వారికి వినతిపత్రంలో పేర్కొన్న విషయాలు ఫాల్స్ అనో, లేక ఎంక్వయిరీ జరిపిస్తున్నామనో రిపోర్టు ఇవ్వాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— ప్రైవేట్ కంప్లెయింట్ మీద విచారణ జరపడం జరిగింది.

Sri Ch. Vidyasagar Rao: —Pursuant to the representation they have conducted an enquiry.

Mr. Speaker:— When a complaint is registered, then the police is bound to give a reply.

Sri Ch. Vidyasagar Rao:— In the ordinary course, it is not necessary. ముఖ్యమంత్రిగారికి ఎవరైనా వినతి పత్రం పంపితే ప్రతి వినతి పత్రానికి మీరు పంపిన వినతి పత్రం మీద చర్య తీసుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి గారే ఇచ్చినప్పుడు పోలీసు అధికారులు ఇవ్వడానికి వీలులేదా? Because they have commited some mistake పోలీసువాళ్ళు తప్పు చేశారు కాబట్టి వాళ్లను ఎగ్జోనరేట్ చేయడానికి, సేవ్ చేయడానికి మంత్రిగారు సమాధానం ఇస్తున్నారు. ఇది చాలా దారుణమైన చర్య మహబూబ్‌నగర్‌లో జరిగింది. దానికి చాలా ప్రచారం కూడా జరిగింది కాబట్టి రిపోర్టును సభముందు పెట్టాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ చేయించండి. వాళ్లను రౌడీషిటర్స్‌గా చిత్రించి తప్పుడుకేసులు పెట్టేది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— వారిని రౌడీషిటర్స్‌గా చిత్రించడం కాదు. 1979 లో కమ్యూనల్ మర్డర్స్ ఎన్నో జరిగాయి. ఆ సందర్భంగా 160 మందిని ఐడెంటిఫై చేయడం జరిగింది. అందులో వాళ్లు ముగ్గురుకూడా ముఖ్యులు.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి (ఖైరతాబాద్):— అధ్యక్షా, మహబూబ్‌నగర్‌లో పోలీసులు కొందరిని చిత్రహింసలు పెట్టి లాకప్‌లో హత్యచేయడం జరిగిందని బాల్‌రెడ్డి గారు ప్రశ్నవేశారు. ఇంతకుముందు కూడా మహబూబ్‌నగర్‌లో లాకప్‌డెత్స్ జరిగినప్పుడు హత్యకు గురైనవారిని రౌడీషిటర్స్‌గా చిత్రించడం జరిగింది. పోలీసువారిపై పోలీసువారితోనే ఎంక్వయిరీ జరిపిస్తే సరైన న్యాయం జరగదు. అందువల్ల వేరేవారిచే ఎంక్వయిరీ జరిపించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అది కాదు అధ్యక్షా, 1979 మంచి 13 మర్డర్స్ జరిగాయి. అందులో 160 మంది రౌడీషిటర్స్‌ను ఐడెండిఫై చేయడంజరిగింది. ముగ్గురిని చెప్పడం జరిగింది. గౌరవనీయ సభ్యులు అడిగితే కావాలంటే సభ్యులకు రిపోర్టు అందించడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:— ఇంతకు ముందు ఎన్ని లాకప్ డెత్‌లు జరిగాయి? ఎన్ని జుడిషియల్ ఎంక్వయిరీస్ జరిగాయి? ఎంక్వయిరీ రిపోర్టులో లాకప్‌డెత్‌కు ఎవరు కారకులని తేల్చడం జరిగింది? సంజీవరెడ్డి నగర్ పోలీసుస్టేషన్‌లో జరిగిన లాకప్‌డెత్‌తో ఇన్‌స్పెక్టరుకు సంబంధం ఉందని, సస్పెండ్ చేయాలని చెప్పడం జరిగింది. కాని, గవర్నమెంటు పర్మిషన్ ఇచ్చి నిజామాబాదులో ఎపాయింటు చేశారు. ఈ విధంగా పోలీసువారు ఎవరు అయితే లాకప్ డెత్‌కు కారకులుగా ఉన్నారో వీరందరిపై చర్య తీసుకోవడం లేదు. ఏమి న్యాయం జరుగుతుంది?

శ్రీ ఎ. మాధవరెడ్డి:— సెపరేట్ క్వశ్చన్ వేస్తే బాగుంటుంది.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి:— సెపరేట్ క్వశ్చన్ వేసినా రావడంలేదు. రిజెక్టు అవుతున్నది.

మిస్టర్ స్పీకర్:— నా దగ్గరికి రండి...సెక్షన్‌లో కనుక్కోండి.....

Sri K. Prabhakara Rao (Amalapuram); As a Deputy Leader am asking a specific question through you sir.

హోం మినిస్టరుగారిని శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారు ఏమి అడుగుతున్నారంటే లాకప్‌డెత్ గురించి జడ్జిషల్ రిమార్క్స్ పాసు చేసినటువంటి ఆఫీసర్స్ మీద ఏక్షన్ తీసుకోకుండా, తిరిగి సర్వీసులో కంటిన్యూ చేయడం జరుగుతున్నది. ఇలా అయితే, ఆఫీసర్స్ మీద పబ్లిక్‌లో ఎలాంటి ప్రభావం ఉంటుందని అడుగుతున్నారు. ఇట్ ఈజ్ ఎ కంటిన్యూయస్ ప్రాసెస్...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— అది జనరల్ క్వశ్చన్ సార్ .....

Mr. Speaker—: I am not going to permit. How do you expect him to answer now?

మహిళలకు ఐ. టి. ఐ. లు మరియు
పాలిటెక్నిక్‌లు

213—

*10500—సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) జి. ఎస్. ఎస్. శివాజి (సోంపేట):— విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) మహిళలకు ప్రతి జిల్లాలో ఒక ఐ. టి. ఐ. ని మరియు ఒక పాలిటెక్నిక్‌ను ప్రారంభించుటకు ఏదేని ప్రతిపాదన కలదా,

(ఆ) ఐనచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

విద్యా శాఖ మంత్రి (శ్రీమతి వై. సీతాదేవి):—

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):— అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో మహిళా ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీ చదువులకు విద్యార్థినులు విశాఖపట్నం వెళ్లి చదవాల్సి వస్తున్నది: దీని వల్ల యీ రెండు జిల్లాలలో ఉన్న మహిళా విద్యార్థినులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి, శ్రీకాకుళం జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లా అని గుర్తించిన ప్రాంతంలో ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలను స్థాపిస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:— థైర్డ్ ఎండ్ ఆఫ్ 8 ప్లాన్ మొత్తం అన్ని జిల్లాలలో పాలిటెక్నిక్ కళాశాలలను స్థాపించాలని ప్రభుత్వ నిర్ణయం ఉన్నది. అదే విధంగా అన్నట్లుగా శ్రీకాకుళం విషయం పరిశీలనలో ఉంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. భద్రయ్య:— ఎప్పుడు ప్రారంభిస్తారు?

(సమాధానం లేదు)

డా. యు. వెంకటేశ్వర్లు (బాపట్ల):— రాష్ట్రంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి? ఎక్కడెక్కడ ఉన్నాయి? ప్రైవేటు యాజమాన్యం క్రింద ఏమైనా ఉన్నాయా? సోతే, సహకార జూనియర్ కళాశాలలో వారి యాజమాన్యం క్రింద యీ మహిళా పాలిటెక్నిక్‌లను ఇవ్వడానికి ఏమైనా అవకాశం ఉందా?

శ్రీమతి వై. సీతాదేవి:— అధ్యక్షా, మొత్తం 73 ఉన్నాయి. 53 ప్రభుత్వానివి. 23 ప్రైవేటువి ఉన్నాయి. మహిళలకు సంబంధించి మొత్తం రాష్ట్రంలో 8 ఉన్నాయి.

డా యు. వెంకటేశ్వర్లు:— అధ్యక్షా, సహకార కళాశాలలో వాటిని ఇవ్వడానికి అవకాశం ఉన్నదా?

శ్రీమతి వై. సీతాదేవి:— అది పరిశీలించడం జరుగుతున్నది. ప్రపోజల్స్ డైరెక్టరేటుకు పంపడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— ఈ మహిళా పాలిటెక్నిక్స్‌లో గాని, ఇతర పాలిటెక్నిక్స్‌లో గాని, ఐటిఐలలో గాని బోధనకు అవసరమైన ఉపాధ్యాయులు ఉన్నారా? బోధనా పరికరాలు అన్నిచోట్ల ప్రైవేటు రంగంలోగాని, ప్రభుత్వం నడిపే వాటిలో గాని ఉన్నాయా? విద్యార్థులకు, ఆర్థిక సాంఘికంగా వెనుకబడిఉన్న షెడ్యూల్స్ తరగతుల వారికి, అర్హతగలిగిన విద్యార్థినులకు ఐటిఐలో చదువుతున్న వారికి స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారు. స్కాలర్‌షిప్‌ను పెంచే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? ఉంటే, పెంచి అమలు జరుపుతారా?

శ్రీమతి వై. సీతాదేవి:— అధ్యక్షా, మాకు ప్రభుత్వపరంగా ఉన్న పాలిటెక్నిక్స్ అన్నిటిలోకూడా ఇక్విప్‌మెంట్ లు అంతా ఉన్నది. వాటిన్ని చోట్ల ప్రైవేటు పాలిటెక్నిక్స్‌లో తక్కువగా ఉండవచ్చు. వారికి ఛార్జిషీట్ ఇచ్చి, అన్ని అమెండ్ చేయాలని ఆదేశించడం జరుగుతుంది. వారు అన్నిట్లు స్కాలర్‌షిప్ పెంచే ప్రతిపాదనను సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటుకు పంపడం జరిగింది. అది సోషల్ వెల్‌ఫేర్ సెక్రటరీ దగ్గర పెండింగులో ఉన్నది. అది రాగానే తప్పకుండా పెంచే అవకాశం ఉన్నది.

శ్రీ పి. వెంకటపతి :— రు. 40 స్టయిఫండు, రు. 70 స్కాలర్‌షిప్ ఉన్నది దీని ద్వారా ఏవిధంగా విద్యార్థులు చదువుకొంటారు? ఈ స్కాలర్‌షిప్స్ వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా? దీన్ని చూస్తే కష్టంగా వుంది. ఆ డబ్బు ఏమి అవుతుంది? దీనిని పరిశీలిస్తాము, ఆలోచిస్తాము అంటే ఏమిటి? స్పెసిఫిక్‌గా ఇంత పెంచుతామని చెప్పాలి.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—ఇదివరకు ఈ విషయంలో గౌరవ సభ్యులు ప్రస్తావించారు. అప్పుడు చాలా ఓపెన్‌గా చెప్పాను. ఇది ఈనాడు వచ్చిన జబ్బుకాదు. 56 పాలిటెక్నిక్స్ ఉంటే అందులో కేవలం 27 మాత్రమే ఎఐసిటియు రికగ్నైజి చేసింది ఇంక 29 రికగ్నైజి చేయాలి. వీనిలో లోపాలు ఉన్నాయని, కావలసిన ఇక్విప్‌మెంట్స్ —లేబరేటరీస్ ఇవన్ని కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది

శ్రీ పి. వెంకటపతి :— అదికాదు. అన్ని ఏర్పాట్లు ఉన్నటువంటి చోట్లకు సంబంధించి నేను అడుగుతున్నాను. స్కాలర్‌షిప్, స్టయిఫండ్ చాలా నామినల్‌గా

ఉన్నదని అడిగాను. ఇది రు. 40–70 ఉన్నదాన్ని పెంచాలని కోరాను. ఇది ఏమైనా ఆలోచనలో ఉందా?

శ్రీ ఎన్.టి. రామారావు :—దీని గురించి సమగ్రంగా ఆలోచిస్తున్నాము. బాలల మహిళా ప్రగతి ప్రాంగణాలను ప్రతి జిల్లాలో ఒకటి పెట్టాలని ఉంది.

(ఇంటరప్షను)

దయచేసి వినండి. స్టాయిఫండు విషయంలో ఆలోచిస్తున్నాము. జూనియర్ కళాశాలలు సహకార రంగంలో సాగుతున్నాయి. I am very open to tell through you that we are trying to create the standards of the AICTU and our Government will make all the efforts very effectively to get the required standards. దీని విషయంలో అంతా సమగ్రంగా ఆలోచించి పూర్తిగా నిర్ణయం తీసుకోవాలి. 40–70 రూపాయలు అని కాదు, దయచేసి ఆలోచిస్తామని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—నేను అడిగింది తప్ప మిగతాది అంతా చెప్పారు. నేను, కందివప్ప ఉందా అని అడిగితే, పెనరవప్ప మంచిది ఉన్నది అంటే ఎట్లా? స్కాలర్ షిప్ మరీ అన్యాయంగా ఉన్నది, దయచేసి పెంచండి అని అడిగాను. అది చెప్పలేదు. మిగతావి అన్ని చెప్పేశారు వారు.

మిస్టర్ స్పీకర్ :—వేరే ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ కలిపి సమగ్రంగా ఆలోచిస్తామని చెప్పారు.....

శ్రీ పి. వెంకటపతి :—విద్యార్థులు చాలా ఆందోళన చేస్తున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు :—వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. Let them give a chance to the Government. We are thinking of earning while learning scheme. గవర్నమెంటు సర్వ సదుపాయాలను వారికి సమకూర్చడానికి ఆలోచిస్తున్నదని తమద్వారా మనవి చేస్తున్నాను. We will satisfy all of them.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— జిల్లాకు ఒకటి ఐ.టి.ఐ, పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేస్తారా? అని అడగడం జరిగింది. వారు స్కాలర్‌షిప్‌లు అని అడుగుతున్నారు; మీరు ఎలా చేస్తున్నారు; అది మీ డిస్కషన్ అనుకోండి. ఇప్పుడు, శ్రీకాకుళం జిల్లాలో మహిళా పాలిటెక్నిక్ ప్రారంభించడానికి 1988–89లో బడ్జెట్‌లో పొందు పరచిన మాట వాస్తవమా? ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తారా? ప్రారంభించక పోతే కారణాలు ఏమిటి?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, శ్రీకాకుళం విషయంలో, స్థలం సమస్య 8–50 ఉం. వచ్చింది. కలెక్టర్ ఇంకా నిర్ధారణ చేసి పంపలేదు కాబట్టి ప్రపోజల్ అలాగే వుంది. పంపించిన తరువాత తప్పకుండా మొదలు పెడతామని మనవి చేస్తున్నాను.

శ్రీమతి రజినా రమణి (విశాఖపట్నం-2) :—అధ్యక్షా, ఐ.టి.ఐ., పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులను కొన్ని యిండస్ట్రీస్‌కు

అప్రెంటిన్‌షిప్ కొరకు రికమెండ్ చేసి పంపిస్తున్నారు. ఈ విషయంలో మహిళలకు రిజర్వేషన్స్ ఏర్పాటు చేసి, అప్రెంటిన్‌షిప్ కొరకు వీరిని రికమెండ్ చేయడానికి ప్రభుత్వ పరంగా ఆదేశాలను జారీచేయడం జరిగిందా? ఇప్పుడు అమల్లో వుందా?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, ఆదేశాలంటూ ఏమీ జారీ చేయడం జరుగలేదు. ఆల్విన్ మొదలగుచోట్ల అప్రెంటిన్‌షిప్ కొరకు వారికి కూడా అవకాశం యివ్వడం జరుగుతోంది. వారి ప్రతిపాదనను పరిశీలించి, తప్పకుండా రిజర్వేషన్ సౌకర్యము కలుగజేస్తామని మనవి చేస్తున్నాను.

డాక్టర్ యన్. చంద్రమౌళి (చీరాల) :—అధ్యక్షా, ఏ జిల్లా నుండి అయినా మహిళా పాలిటెక్నిక్‌ల ఏర్పాటు కొరకు అప్లికేషన్స్ వచ్చాయా? ముఖ్యంగా గర్లపాటి వెంకన్న చౌదరి పాలిటెక్నిక్ ప్రకాశం జిల్లాలో పెట్టడానికి అప్లికేషన్స్ యిచ్చారా?

శ్రీ వి. నరసింహారావు (కొత్తూరు) :—అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ కలెక్టర్‌గారు స్థలంసేకరణ చేయలేదని చెప్పారు. కలెక్టరు గారిని కనుక్కుంటే, 6 ఎకరాల స్థలాన్ని మహిళా పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. ల కొరకు సేకరించి నట్లుగా చెప్పడం జరిగింది. ఆ విషయం పరిశీలించి వెంటనే ప్రారంభిస్తారా?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, ఐ.టి.ఐ, కొరకు స్థలం యివ్వడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో పాలిటెక్నిక్ కొరకు స్థలం నిర్ధారణ కాలేదు. చంద్రమౌళిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం. అప్లికేషన్లు ఏమీ పెండింగులో లేవు.

శ్రీ కె. ప్రభాకరరావు :—అధ్యక్షా, మహిళా పాలిటెక్నిక్‌ల ద్వారా ప్యాసైన విద్యార్థినులకు ఎంప్లాయ్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ద్వారా మన దగ్గర క్రియేట్ అయిన ఎంప్లాయ్‌మెంట్ పొటెన్సియాలిటీ ఎంత? స్పెసిఫిక్‌గా చెప్పగోరుతున్నాను. రెండు—వాళ్ళు సెల్ఫ్ సపోర్టింగ్‌గా వృత్తి చేసుకోవడానికి మీరు ఏవయినా ప్రత్యేకమైన ప్లాన్సు చేశారా? ప్రభుత్వపరంగా ఏదయినా ప్రపోజల్ వుందా? గర్ల్స్ పాలిటెక్నిక్స్ విషయంలో మీకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఏ విధమైన సహాయం వస్తున్నది?

శ్రీమతి వై. సీతాదేవి :—వారు చేసిన మొట్టమొదటి ప్రతిపాదన విషయంలో అటువంటిది ఏదీ లేదని మనవి చేస్తున్నాను. రెండవ ప్రతిపాదన, బాలికలకు సంబంధించి ఏవైనా రిజర్వేషన్లు వున్నాయా అంటూ వారు అడుగుతున్నారు. పరిశీలించి అవకాశం వుంటే కల్పిస్తాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు రెండు జిల్లాలకు కలిపి ఒక మహిళా పాలిటెక్నిక్ పెట్టవలసిందిగా గైడ్‌లైన్స్ జారీ చేశారు.

శ్రీ కె. ప్రభాకర రావు :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వైపు నుండి ఏ నిమిత్తమైన సహాయం వారు అందిస్తున్నారు?

శ్రీమతి వై. సీతాదేవి :—అన్ని పాలిటెక్నిక్స్‌కు యిచ్చిన మాదిరిగానే యిస్తారు. ప్రత్యేకంగా ఏమీ లేదు. న్యూ కోర్సెస్ ప్రారంభించే విషయంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నుండి ప్రపర్ అప్రూవల్ తీసుకోవలసి వుంటుంది. తీసుకున్న తర్వాతనే పర్మిషన్ యివ్వడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకర రావు :—అధ్యక్షా, ఏ రకంగా యిస్తారు ? ఎంత యిస్తారు ?

శ్రీమతి వై. సీతాదేవి :—నా దగ్గర వివరాలు లేవు. తరువాత యిస్తాము.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, రాష్ట్రంలో వున్న 20 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ లేకుండా వున్న విషయం మీ దృష్టికి వచ్చిందా ? 1988 ఆగష్టులోనే డిపిసి 20 ప్రిన్సిపాల్స్ యొక్క పేర్ల లిస్టును క్లియర్ చేసింది. అందుమీదట ఒక ప్రిన్సిపాల్ హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. దాని మీదట అప్పీలు చేయడానికి ప్రభుత్వం యిప్పటి వరకు ప్రయత్నం చేసిందా ?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, దానికి ప్రశ్నకూ సంబంధం లేదు.

శ్రీ కె. బాపిరాజు :—రాష్ట్రంలో 20 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ లేకపోతే, వేరే ప్రశ్నకావాలా? ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకుంటే కూర్చుంటాను. ముఖ్యమంత్రి గారిని కోరేది ఏమిటంటే, ఈ రాష్ట్రంలో 20 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ లేరు. డిపిసి ఆల్‌రెడి సెలెక్టు చేసి 1988 ఆగష్టు నాటికే లిస్టును సైనలైజు చేసింది. ఒక వ్యక్తి హైకోర్టుకువెళ్ళి స్టే తెచ్చుకోవడం జరిగింది. ఆ స్టే మీదట ప్రభుత్వం ఏమైనా లీగల్‌గా ప్రొసీడ్ అయిందా?

శ్రీమతి వై. సీతాదేవి.—ప్రభుత్వపరంగా కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేశాము.

శ్రీ కె. బాపిరాజు:— అఫిడవిట్ వేసిన డేట్ చెబుతారా ?

శ్రీమతి వై. సీతాదేవి :—వేరే ప్రశ్న వేస్తే వారికి కావలసిన వివరాలు చెబుతాము

శ్రీ కె. బాపిరాజు :—ఎఫిడవిట్ వేసినపుడు ఏ డేట్ నాడు వేసింది చెప్పవద్దా?

మిష్టర్ స్పీకర్ ;—ఎఫిడవిట్ డేట్ విషయంలో ఆమె సమాచారం తెలుసుకొని చెబుతారు.

శ్రీ కె. బాపిరాజు ;—అధ్యక్షా, మీరు శాటిన్‌పై అవుతే నేను శాటిన్‌పై అయినట్టే.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) :—అధ్యక్షా, నెల్లూరుజిల్లా చిట్టేడు లో 1987 లో మహిళా ఐటిఐని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది కదా. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన నిధులను కూడా వేరే విధంగా మళ్ళించి మహిళా ఐ టి ఐ ని యిప్పటివరకు చిట్టేడులో స్థాపించలేదు అన్నమాట వాస్తవమా? కేంద్ర ప్రభుత్వం ఎంత డబ్బు యిచ్చింది? రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాలు బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసి ఒక రూపాయి కూడా ఎందుకని ఖర్చు చేయలేదు? కేంద్ర ప్రభుత్వ నిధులను ఎక్కడికి తరలించారు? మహిళా ఐ టి ఐ ఎప్పుడు ప్రారంభిస్తారు? జీ వో యిస్యూ చేసి యిప్పటికి రెండు సంవత్సరాలు అయింది.

శ్రీమతి వై. సీతాదేవి ;— నా దగ్గర వారు అడిగిన వివరాలు లేవు. వారికి విడిగా వర్క్యులేట్ చేస్తాను. వారికి ప్రొవైడ్ చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఇది రాష్ట్ర మంతటికి సంబంధించిన ప్రశ్న

మిష్టర్ స్పీకర్ :— మీరు యిప్పుడు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం కమ్యూనికేట్ చేస్తానని చెప్పారు కదా.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివాడ) :– అధ్యక్షా, విజయ నగరం జిల్లాలో కొంత మంది పాలిటెక్నిక్ కాలేజికి కావలసిన బిల్డింగ్స్, హాస్టలుకు కావలసిన బిల్డింగ్స్, ఉచితం గా యివ్వడానికి ముందుకు వచ్చారు. అక్కడ మహిళా పాలిటెక్నిక్ ప్రారంభించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీమతి వై. సీతాదేవి :– అధ్యక్షా. వారిని అప్లికేషన్స్ పెట్టమనండి. కార్పస్ ఫండ్ కూడా కట్టవలసిన అవసరం ఉంటుంది. ఎక్స్‌పెండిచర్ కూడా ఎక్కువే ఉంటుంది వారు మా ఆఫీసుకు వస్తే డిస్కస్ చేసి చెబుతాము.

శ్రీ ఆర్ రవీంద్రనాథ రెడ్డి :– అధ్యక్షా, గత సాంకేతిక విద్యా శాఖా మంత్రి గారు మార్చి 1, 2 తారీఖులలో విద్యార్థి నాయకులతో మాట్లాడినప్పుడు హైదరాబాదు కాకినాడ, అనంతపురంలలో వున్న జె యిన్ టి యు కళాశాలల్లో డిప్లమా హోల్డర్స్ కొరకు పూర్తి స్థాయి, 3 సంవత్సరాల డిగ్రీ కోర్సును ఏర్పాటు చేస్తామనిచెప్పడం జరిగింది త్వరలోనే ఎడ్మిషన్స్ కొరకు నోటిఫికేషన్స్ గూడా జారి చేస్తామని అన్నారు. కాని ఒక సంవత్సరం దాటిన యింతవరకు నోటిఫికేషన్ జారీ కాలేదు. ఈ సంవత్సరం అయినా జారీ చేస్తారా? రెండు – కులీ కుతుబ్ షా డెవలప్‌మెంట్ సంస్థలో మహిళా పాలిటెక్నిక్ కాలేజి ఓపన్ చేస్తామని గత సంవత్సరం చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం అయినా ఓపన్ చేస్తారా?

శ్రీమతి వై. సీతాదేవి : కులీ కుతుబ్ షా విషయం ఈ సంవత్సరం ప్రపోజల్‌లో ఉంది అనుకుంటాను. డిప్లమా హోల్డర్స్ ఎగ్జామినేషన్స్ విషయంలో మేము.....

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డి : హైదరాబాదు, కాకినాడ, అనంతపూర్ జె. యన్. టి. యులో డిప్లమా హోల్డర్స్ కోసం మూడు సంవత్సరాల డిగ్రి కోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎప్పుడు చేస్తారు? గత సంవత్సరం విద్యా సంఘాల నాయకుల తో మాట్లాడినప్పుడు ఒక మాట చెప్పారు.

శ్రీమతి వై. సీతాదేవి :– పై మూడు ప్రదేశాలలోను ఆల్‌రెడి పార్ట్‌టైం కోర్స్ ఉంది. గౌ: సభ్యులు చెప్పిన ప్రతిపాదన ఉంది. ఆల్ ఇండియా టెక్నికల్ కౌన్సిల్ వారి పర్మిషన్ రావాలి. రాగానే చేయడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంధని):–అధ్యక్షా, మంత్రిగారికి తెలుసు. మహిళా కళాశాలలు పాలిటెక్నిక్ కాని, ఐ. టి. ఐ. కాని ఎక్కడయిన వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటు చేస్తారా? అంటే తప్పకుండా కన్సిడర్ చేస్తామని ఒకసారి చెప్పారు. ఇప్పుడు లేదు అన్నారు. ఈ రాష్ట్రంలో కల్లోలిత ప్రాంతాలున్నాయి. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా అందులో ఒకటి. మాది పూర్తిగా ఎస్. సి.' ఎస్ టి , ల ప్రాంతము, అందులోనూ మంథని, మహాదేవపూర్ ప్రాంతాలు వెనుకబడినవి, అక్కడ జూనియర్ కలాశాలలు లేవు, చదువుకోవడానికి మరొక మార్గం లేదు. దాంతో వారి మైండు డిస్టర్బ్ అయి మరొక మార్గంలో పోతున్నారు. మహిళలు కూడ జమ అవుతున్నారు, మంత్రిగారు క్రొత్త హామీ ఇచ్చినట్లు, ఈ ప్రాంతాలలో ముఖ్యంగా మహదేవ్‌పూర్, మంథనిలలో మహిళా పాలిటెక్నిక్, ఐ. టి. ఐ. లను ఏర్పాటు చేస్తే కొంత సాధ్యపడుతుంది. కల్లోల ప్రాంతాలలో, వెనుకబడిన ప్రాంతాలలో ముఖ్యంగా ఎస్. సి, ఎస్. టి, లు ఎక్కువగా ఉండేచోట్ల ఇటువంటివి ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి పై. సీతాదేవి :—పరిశీలిస్తాము,

మెట్ట భూములపై భూమి శిస్తు

214—

* 10735—సర్వ శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్);—రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియపరచగలరా :

(అ) భూమి శిస్తు నుండి మినహాయించిన మెట్ట భూములకు కూడా భూమి శిస్తు చెల్లించాలని వ్యవసాయదారులకు నోటీసులు జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) మెట్ట భూములపై భూమి శిస్తు రద్దు ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించిందా;

(ఇ) లేనిచో మెట్ట భూములపై భూమి శిస్తువసూలు చేయటానికి కారణాలేవి ?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి);—అధ్యక్షా,

(అ) లేదు
(ఆ) కాదు
(ఇ) తావు లేదు

శ్రీ ఎ. ధర్మారావు;— అధ్యక్షా, మంత్రిగారు లేదని సింపుల్‌గా సమాధానం చెప్పారు. రాష్ట్రంలో మెట్ట, మాగాణి అనే విచక్షణ లేకుండ శిస్తులు వసూలు చేస్తున్నారు. ఖజానా ఖాలి అయినప్పుడు, పూర్వం జమిందారులు, నవాబులు చేసినట్లు. వసూలు చేస్తున్నారు. మెట్ట భూములకు చిన్న హోల్డింగ్. పెద్ద హోల్డింగ్ అనే తేడాలేకుండా ల్యాండ్ రెవెన్యూ శిస్తు ఎంత వుంది? పూర్తిగా రద్దుచేస్తారా? చేశారా? ఇరిగేటబుల్ డ్రై అన్నది. మెట్ట పైరులు వేస్తే వేరే ల్యాండ్ రెవిన్యూ ఉందా? లేదా? తీసేసారా? మాగాణికి నీరు వాడుకుంటే, వాటర్ రేటు కాకుండా వెట్ ఎసెస్‌మెంట్ ఉంది. దానిలో ల్యాండ్ రెవిన్యూ కాంపొనెంట్ కలసి ఉందా? ఈ మూడు రకాల ల్యాండు రెవెన్యు ఎగ్జిస్టెన్స్‌లో ఉందా లేదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి;— 10—1—1984లో జి. వో. 33 ప్రకారంగా వారు అడిగిన మూడు అంశాలకు సంబంధించి కూడా స్పష్టంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలోని మెట్టభూములన్నింటికి కూడా శిస్తును మాఫీ చేశారు. మాగాణి శిస్తు కూడా 20 శాతం మెట్ట శిస్తుగా భావించి రద్దు చేశారు. అయితే ఆయా ప్రాంతాలలో మెట్ట భూములకు గల నీటి వనరులపై నీటి తిరువాయి విధించడం జరిగింది.

శ్రీ ఎ. ధర్మారావు;— ఎడ్యుకేషన్ సెస్ అని, లైబ్రరీ సెస్ అని వాటి పేరుతో నోటీసులు ఇస్తూ, గతంలో ల్యాండ్ రెవిన్యూ ఎంత వసూలు చేశారో, అంత వసూలు చేస్తున్నారు. ఈ బెడద తప్పాలంటే మొత్తానికి సెస్ లేకుండా రైతులు వేడిమ్మన్నారు కనుక రద్దు చేస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి ;— ఇది భూమి సెస్ అని వసూలు చేయడం జరుగుతుంది. రు. 1/–లెక్కలో భూమి సెస్ ఎంత వస్తుందో వ్రాస్తారు. కానీ రైతుల నుంచి వసూలు చెయ్యరు. రు. 1కి 10 పైసలు వసూలు చేస్తారు. ఆ సెస్‌ని స్థానిక జిల్లా ప్రజాపరిషత్‌లకు, మండల ప్రజాపరిషత్‌లకు, గ్రామపంచాయతీలకు రేషియో ప్రకారం పంచుతారు. విద్యా సెస్‌ని కూడా వసూలు చేస్తున్నారు. దానిని కూడా ప్రభుత్వానికి జమ చేయడం జరుగుతుంది. దానికి సంబంధించి ప్రభుత్వం 1984 వ సంవత్సరంలో భూమి శిస్తు, విద్యా సెస్, స్థానిక సెస్‌లని తెలంగాణాలో ఉంది — దానికి సంబంధించి కూడా ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. 5 ఎకరాల మాగాణి లేదా 10 ఎకరాల మెట్ట లేదా రు. 10 వరకూ శిస్తు చెల్లించే వారికి రు. 1 కి 5 పైసలు వసూలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ ఎ. ధర్మారావు :— దానివల్ల వసూలు చేసే ఖర్చు కూడా గిట్టడం లేదు. రైతులను హెరాస్ చేయడమే జరుగుతోంది. అది రియంబర్స్ చేయవచ్చు కదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఆ ప్రకారం చేస్తే, ప్రభుత్వానికి అదనపు భారం పడుతుంది. ఆనవాయితీగా వచ్చే విషయం కనుక శిస్తులను తీసేసి, సెస్‌లను వసూలు చేయడం జరుగుతోంది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అనంతపూర్‌లో కలెక్టరేటు వద్ద ధర్నా చేస్తే 6 సంవత్సరాల సెస్‌నికూడా 2/3 వంతు వసూలుచేస్తామని చెప్పారు. వర్షాలు పడినా కానీ ఈ సంవత్సరం పంటలు పండలేదు. కనుక ఆ సెస్‌ని వసూలు చెయ్యకుండా మినహాయిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— కరువు ప్రాంతాలలో వాయిదా వేయడం జరుగుతుంది కానీ రద్దు చెయ్యడం జరగదు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— ఆ 2/3 వంతు అని కూడా ఎందుకు అన్నారంటే సి. ఎం. గారు లేరు. ఇంతకంటే ఏమీ చేయలేము అని కలెక్టరు గారు చెప్పారు. వర్షం పడినా కానీ వేరుశెనగ పంట పండలేదు. నిన్ననే తెలుగుదేశం ఎం. పి. కూడా చెప్పారు, వేరుశెనగ పంట బాగా పండలేదు. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సండిందని వ్రాశారు. ఎందుకు వచ్చిందో ఇటువంటి సమాచారం అని అన్నారు. దీనిపై కడప ప్లానింగ్ బోర్డులో రిజల్యూషన్ పెట్టి పాస్ చేయించారు. కనుక ఈ సెస్‌ని కూడా మినహాయించే అవకాశం ఉందా ? ఈ సంవత్సరం కూడా మినహాయిస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— శిస్తులను మాఫీ చెయ్యాలన్నా, రెమిషన్ చెయ్యాలన్నా, కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఆ పరిధిలోకి వస్తే స్పష్టంగా పరిశీలించి ఆదేశాలిస్తాము

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం మాత్రం మహదానందంగా ఉంది. కానీ వాస్తవంగా చాలా బాధగా ఉంది. ముఖ్యంగా మా మహబూబ్‌నగర్ జిల్లాలో ఏ ప్రాంతంలో చూసినా, ల్యాండ్ రెవెన్యూ సెస్ మాట ప్రక్కకి పెట్టి, ల్యాండ్ రెవెన్యూ పేరిట బాజాప్తాగా, రెవెన్యూ అధికారులు ప్రజల

నుంచి పన్నులు వసూలు చేస్తున్నారు. లోకల్ సెస్, లైబ్రరీ సెస్ అంటున్నారు. అవి వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ సెస్‌ల రూపంగా మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం వసూలు చేసిన మొత్తమెంత ? ల్యాండ్ రెవెన్యూ పేరిట ఎంత ? వసూలు చేసిన దానికి ముదరాయింపు చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు ? కట్టిన వారికి ఎడ్జస్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ సభ్యులు చెప్పినట్లు మహబూబ్‌నగర్ జిల్లాలో భూమి శిస్తు—మెట్ట శిస్తు వసూలు చేస్తుంటే, తత్సంబంధిత అధికారులపై చర్య తీసుకుంటాము. జిల్లా కలెక్టర్లందరూ ఆదేశాలు జారీ చేసినట్లు ముందే స్పష్టం చేశాను. మెట్ట శిస్తులు రైతుల నుంచి వసూలు చేస్తే, దానిని ఎడ్జస్ట్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, ఈ మెట్ట శిస్తు మీదగల సెస్ వాస్తవంగా నామక వసూలు అవుతోంది. దీనివల్ల లెక్కల గందరగోళం జరుగుతుంది. ధర్మారావు గారు చెప్పినట్లు దీనిని మాఫీ చేస్తే మంచిది. మంత్రిగారు ఆర్థిక భారం అంటున్నారు. చెట్టు మొదలు పోయింది, కొమ్మ ఎట్లా ఉంటుంది ? పన్ను లేకుండానే, పన్ను ఉన్నట్లుగా భావించి దానిపైన వసూలు చేసేకంటే, ఈ సెస్‌ని తీసేసి, అవసరమైతే మరొక రూపంగా ఆదాయం వసూలు చేయవచ్చు. భూమి శిస్తే లేనప్పుడు, ఉన్నదని భావించి దానిపై సెస్ వేయడం సూత్రప్రాయంగా కూడా సరికాదు. వాస్తవంగా దీని వల్ల ప్రభుత్వానికి పెద్ద ఆదాయం లేదు. ఖర్చుకే తక్కువగా ఉంది. కనుక వేరే పద్ధతులలో శిస్తు వసూలు చేసుకొని, ఈ సెస్‌ని రద్దు చెయ్యడానికి పూనుకుంటారా ? వసూలయ్యేది కూడా చాలా నామినల్.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— గౌరవ సభ్యులు అడిగిన దానికి సంబంధించి భూమి శిస్తు ఒక భాగం. సెస్ ఒక భాగం. భూమి శిస్తు వాస్తవం దృష్టిలో పెట్టుకొని దానిని ఆధారం చేసుకొని మాత్రమే సెస్‌లు వసూలు చేస్తున్నాము. భూమి శిస్తు వసూలు చేయడం లేదు. ప్రభుత్వానికి సెస్ తీసివేసే ఆలోచన లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— భూమి శిస్తు రద్దు చేసాము. పాత విధానాన్ని పోగొట్టడానికి. సెస్‌లు అభివృద్ధి కార్యక్రమాలు అక్కడ ఉండే విద్యా విశేషాలకు గాని మరొక దానికి కాని విధించే సెస్‌లు తప్ప భూమి పన్నులకు దానికీ సంబంధం లేదు.

శ్రీ పి. వెంకటపతి :— శిస్తు మీద సెస్ అనడంలో అర్థం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):—భూమిపైన పన్ను తీసి వేసామన్నారు. కాని లోకల్ ఫండ్ ఇతర సెస్‌లు కలెక్టు చేస్తున్నామంటున్నారు. అసలు కంటే కొసరు ఎక్కువ ఉన్నట్లుగా కనపడుతోంది. ఏ ఉద్దేశ్యంతో ఈ సెస్ తీసివేసారో ప్రజలలో ఆ ఉద్దేశ్యం లేదు. ఈ రోజు పన్నులు తీసివేసికూడా మరలా కలెక్టు చేస్తున్నారనే భావం ప్రజలలో కలుగుతోంది. అందుకని ప్రభుత్వం ఆలోచించి సెస్ ఏదయితే ఉన్నదో దానిని కూడా తీసివేసివట్లయితే, ప్రజలు పూర్తిగా దానిని నమ్మడానికి వీలుంది. సెస్‌ను కూడా వసూలు చేసి పంచాయితీలకు, మునిసిపాలిటీలకు జమ కట్టవలసింది కట్టకుండా ప్రభుత్వమే వాడుకొంటోంది. దానివల్ల లోకల్ బాడీస్ ఆర్థిక పరిస్థితి చాలా దెబ్బ తింటోంది. దానిని వెంటనే జమ కట్టడానికి ఏమయినా ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు:–భూమి శిస్తు వేరు. సెస్‌లు సెస్సు సంబంధించినంత వరకూ లోకల్ బాడీస్‌కు వెళ్లవలసినదే కాబట్టి ప్రభుత్వానికి కాదు. కాబట్టి అక్కడి అభివృద్ధి కార్యక్రమాల ప్రకారం వాళ్లే శిస్తులు వేసుకొని వాళ్లే సంతరించుకొంటారు. తప్ప దానికీ ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. ఎక్కడయినా ప్రత్యేకంగా భూమి శిస్తు వసూలు అవుతుంటే మాకు తెలియజేయండి. దాని విషయం విచారించడం జరుగుతుంది. భూమి శిస్తు మాత్రం వసూలు చేయడానికి వీలు లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :– వసూలు చేసిన డబ్బు పంచాయతీలకు జమకట్టడం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :– నేను మనవి చేసాను కాదా? సెస్‌లు కూడా లోకల్ బాడీస్‌కు వెళ్లాలి.

శ్రీ ఎన్. విజయరామరాజు (నాగూరు) :– విజయనగరం జిల్లాలో డిమాండు నోటీసు లేకుండా వాటర్ సెస్, ల్యాండ్ రెవిన్యూ వసూలు చేస్తున్నారు. వాళ్లకు అసలు డిమాండు నోటీసు ఎంత ఇవ్వాలో తెలియని అజ్ఞాన పరిస్థితిలో రెవిన్యూ సిబ్బంది ఉన్నారు. అలా కాకుండా మీరు డిమాండు నోటీసు ఇప్పించి కరెక్టు సెస్ వసూలు చేయించే ఏర్పాటు చేస్తారా? కోర్టు స్టే ఆర్డరు ఉన్నప్పటికి లాస్ట్ త్రీ ఇయర్స్ నుంచీ ఎరియర్స్ కూడా వాళ్లు కలెక్టు చేస్తున్నారు. స్టే ఆర్డర్సు ప్రకారం, ఎరియర్సు కలెక్టు చేయకుండా కరంటు కలెక్టు చేయడానికి ఆర్డర్సు ఏమయినా ఉన్నాయా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :– డిమాండు నోటీసు లేకుండా ఈ రెవిన్యూ శాఖ వారు శిస్తులు వసూలు చేస్తున్నారన్న విషయం సహజంగా మన అందరికీ తెలిసినదే. తమకు కూడా తెలుసు. డిమాండు నోటీసు అనేది సహజంగా జప్తు చేసేటప్పుడు ఇస్తుంటారు. ఈ విషయాన్ని కూడా సభలో చాలా మంది సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఎక్కడయితే ఎంక్రిసిటీ డిపార్టుమెంటు తదితర డిపార్టుమెంట్సు పంచాయతీలోను, మునిసిపాలిటీలోను డిమాండ్సు ఈ విధంగా పన్నులు చెల్లించాలని ఇస్తున్నారో అట్లాగే భూమిని సంబంధించి డిమాండు నోటీసు ఇస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వ పరంగా పరిశీలన చేస్తాము. అదే విధంగా ఈ సంవత్సరానికే వసూలు చేయాలనీ, గత సంవత్సరంలోది వసూలు చేయకూడదు అనేది ఏమీ లేదు.

గుంటూరు సహకార పట్టణ బ్యాంకు ఉద్యోగులు వాడిన స్టాంపులను తొలగించుట

215–

*10855–సర్వ శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి (నాగర్ కర్నూలు), ఎం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్నం–I) సహకారశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియపెదరా :–

(అ) గుంటూరు సహకార పట్టణ బ్యాంకు ఉద్యోగులు, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం ఉద్యోగులు కొందరు మధ్యదళారులతో చేతులు కలిపి స్టాంపులను పాత్రరికార్డులను తొలగించి వాటిని ఆస్తి తాకట్టు పెట్టి ఋణములను పొందుటకు తిరిగి

(ఆ) ఐనచో, ఆ విషయంలో ప్రభుత్వం పొందిన నష్టమెంత. అందుకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమి?

సహకార శాఖ మంత్రి (శ్రీ జి. సూర్యారావు):—

(అ) గుంటూరు సహకార పట్టణ బ్యాంకు గుమస్తా శ్రీ ఎం. రామకృష్ణ మూర్తి 71 రుణబాండ్ల నుండి స్టాంపులు తొలగించినట్లు కనుగొనడం జరిగింది

(ఆ) ఈ విషయంలో ప్రభుత్వానికి వచ్చిన నష్టం రూ 17,740-00 గుమాస్తా శ్రీ ఎం రామకృష్ణమూర్తిని 24-1-1989 నుండి సస్పెండు చేయడమయింది.

డా ఎం. వి. కృష్ణారావు:—అధ్యక్షా ఇదే విధానం ఈ ఫ్రాడ్ రాష్ట్రంలో ఉన్న మిగతా బ్యాంకులలో కూడా జరిగివచ్చు. ఈ విషయం ప్రభుత్వం పరిశీలించి ఏమయినా చర్య తీసుకొంటుందా?

శ్రీ జి. సూర్యారావు ఈ విషయం అక్కడ ఉన్నటువంటి గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి ద్వారా తనిఖీ చేయడం విషయం బయటకు రావడం జరిగింది. వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి మాకు సంబంధించిన ఇతర బ్యాంకులకు కూడా ఈ విషయం వారి దృష్టికి తీసుకు వెళ్ళి, కావసిన చర్యలు పకడ్బందిగా చేయడం జరిగింది. ఈ రాష్ట్రం లో ఇంక ఎక్కడా ఇలాంటివి జరగలేదు

ఎ. పి. పి. ఎస్ సి గ్రూప్-I సర్వీసుల క్రింద ఉద్యోగాలు

216—

7858-సర్వ శ్రీ ఎన్ రాఘవరెడ్డి (నక్రెకల్) ఎ. చిత్తరంజన్ (ఆచంట) బి. వెంకటేశ్వరరావు (మధిర) ఎ. లక్ష్మినారాయణ (మార్కాపురం):—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎ. పి. పి. ఎస్. సి. గ్రూప్-I సర్వీసుల క్రింద ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బు గుంజుతూ ఒక ముఠా కార్యకలాపాలు సాగిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో విచారణ ఏదైనా జరిపారా? ముఠాను గుర్తించి దోషులను నిర్బంధించినారా?

ముఖ్య మంత్రి తరపున, న్యాయ శాఖ మంత్రి (శ్రీ సి. ఆనందరావు):—

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఏ. చిత్తరంజన్:—ఈ గ్రూప్-I పరీక్షలలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు అనేక అవకతవకలు జరుపుతున్నట్లు పత్రికలలో రావడం జరిగింది. దీనివల్ల ప్రతిభ గల అభ్యర్థులు నష్టపోవడం జరుగుతోంది. వచ్చిన ఆరోపణల మీద ఎంక్వయిరీ జరిపి చర్యలు తీసుకొంటారా?

శ్రీ సి. ఆనందరావు:–23 వ తేదీ ఏప్రిల్. 1987 న ఈనాడు దినపత్రికలో నర్సారావుపేట ''నమక్ హరం!! అనే శీర్షిక క్రింద ఒక ప్రచురణ వచ్చింది. దాని ప్రకారం భూపాల్‌రెడ్డి అనే ఒక క్యాండిడేట్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా సెలక్షను కొరకు తన తండ్రి యం. వి. స్వామిరెడ్డి ఇంకా కొంత మంది వచ్చి అడిగినప్పుడు, లక్ష రూపాయలు ఇచేట్లయితే నీ కొడుకుని ఆర్. డి. ఓ. గా సెలక్టు చేస్తామని చెప్పినందున ఆ డబ్బు రిలేషన్ ద్వారా జమచేయించి, సెలక్షన్ ఇచ్చిన తరువాత ఇస్తామని చెప్పడం జరిగింది. అయితే ఆ క్యాండిడేట్‌కు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగా సెలెక్షను రాలేదు. మునిసిపల్ కమీషనర్‌గా సెలక్షను వచ్చింది. మునిసిపల్ కమీషనర్‌గా సెలెక్షను వచ్చింది కనుక ఆ డబ్బు నేను ఇవ్వను అని అనడం, హైదరాబాదు ఆయన వచ్చినప్పుడు అబ్జెక్టు చేసారు. తరువాత డబ్బు తీసుకొని విడిచిపెట్టారు. అని ఆ దినపత్రికలో ప్రచురించిన దాని పైన– దానిని పోలీసు ద్వారా ఎంక్వయిరీ చేయించినప్పుడు అటువంటిది ఏమీ జరగలేదు. ఆ వార్త అబద్దం అని చెప్పడం జరిగింది. ఆతని స్టేట్‌మెంటు కాక పోలీసు వారు స్వంతంగా కొంత డిస్‌క్రీట్ ఎంక్వయిరీ చేసారు వాళ్ల ఎంక్వయిరీలో కూడా అటువంటిది ఏమీ జరగలేదని నిర్ణయం అయింది.

శ్రీ ఏ. లక్ష్మినారాయణ:–గ్రూప్–I సర్వీస్ ఉద్యోగం ఏదైతే ఈ ముటా వాళ్లు ఇప్పించే దానిలో 130 మార్కులు వస్తే 150 మార్కులు చేసి ఉద్యోగం ఇప్పించారని వార్తలు విన్నాము ఇది వాస్తవం అవునా? కాదా?

శ్రీ సి. ఆనందరావు: ఆటువంటి సమాచారం ఏదీ ప్రభుత్వం వద్ద లేదు

శ్రీ పి. వెంకటపతి:–ఇట్లా డబ్బు గుంజుతూ ఒక ముటా కార్యకలాపాలు కొనసాగిస్తున్న మాట వాస్తవమా అంటే ,కాదుఁ అన్నారు. అనేక ముటాలు ఏమైయినా ఇటువంటి కార్యాకలాపాలు సాగిస్తున్నాయా? రాష్ట్రం అంతటా గోల గోలగా ఉంది. అనేక చోట్ల వసూలు చేస్తున్నారని చాలా మంది సభ్యులు చాలా సార్లు సభలో చర్చకు తెచ్చారు. ఒక ముటా అంటేకాదు ఆన్నారు చాలా ముటాలు ఈ పనులలో ఉన్నట్లు ఏమయినా సమాచారం ఉన్నదా? దాని మీద బాగా విచారణ చేయించారా? చేయించితే ఏమి తేలింది?

శ్రీ సి. ఆనందరావు :– ఆటువంటి ముఠాలు ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఎవరయినా ఏదయినా ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తే తగు ఎంక్వయిరీ చేయించి తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ పి. వెంకటపతి :—ఆ ముఠాలో చేరాలి ఇక మీ దృష్టికి తీసుకు రావాలంటే అంతకంటే ఏమీ కనపడడం లేదు. ఎవ్వరు ఏ ఆరోపణలు చెప్పినా స్పెసిఫిక్‌గా తీసుకురమ్మంటారు. ఎట్లా? జనరల్‌గా చెబితే స్పెసిఫిక్‌గా కావాలంటే ఎట్లా?

శ్రీ సి. ఆనందరావు :— స్పెసిఫిక్‌గా చెప్పకపోతే ఎవరమయినా ఏం చేయ గలము? జనరల్ స్టేటుమెంటు అయితే మేము ఏమీ చేయలేము. వేరమ్మలమ కాపాడాలని ప్రభుత్వానికేమీ లేదు.

శ్రీ ఏ. ధర్మారావు :— రాష్ట్రంలో ఉన్న వ్యాయస్థానం మాదిరిగా పర్వీస్ కమీషన్‌కు కూడా ఎంతో ప్రతిష్ట, నిజాయితీ ఉందనే నమ్మకం. ప్రజలలో ఆ

ఉద్దేశ్యం పోయి ఇటీవలి కాలంలో ఆ రెప్యుటేషన్ చాలా దెబ్బతింది. సర్వీసు కమీషన్ గురించి రకరకాల కథలు చెప్పుకొంటున్నారు. ఉద్యోగాలు మంజూరు చేయించుకోవడానికి కొనుక్కోవచ్చు అంటున్నారు. వెంకటపతి గారు చెప్పినట్లు చాలా ముఠాలు పని చేస్తున్నట్లు వివాదాలు ఉన్నాయి. సర్వీస్ కమీషన్‌లో ఒకసారి ఎనౌన్స్ చేయడం, వాటిని తరువాత ఆపు చేయడం ఎక్కువ పోస్టులుంటే తక్కువ తీసుకోవడం తక్కువ పోస్టులు ఎనౌన్స్ చేసి ఎక్కువ మెంబరు సెలెక్ట్ చేయడం ఈ రకమయిన అనుమానాలకు ఎక్కువ ఆస్కారం కలుగజేస్తున్నారు. ఈ అనుమానాలకు ఎక్కువ ఆస్కారం లేకుండా స్ట్రిక్ట్‌ఎన్‌ఫోర్స్‌మెంటు చేసేట్లు చేస్తారా? పరీక్షలు ఎనౌన్స్ చేసిన తరువాత వాటిని ఆపకుండా, పోస్ట్‌పోన్ చేయకుండా, అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ సి. ఆనందరావు :— పబ్లిక్ సర్వీసు కమీషనకు స్వతంత్రమయిన ప్రతిపత్తి రాజ్యాంగంలోనే కలుగజేయబడింది. వేకెన్సీలు ఎన్ని ఉన్నాయో అవి వారికి తెలియజేయడం జరుగుతుంది. దాని ప్రకారం సెలక్షను జరుగుతుంది. వారు చెప్పినట్లు ఏ మాత్రం అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి రాలేదు. దానిని స్పెసిఫిక్‌గా ఇచ్చినట్లయితే తప్పకుండా ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది.

Mr. Speaker : So, many candidates are required. So many candidates have been selected but they have not been absorbed and given appointment.

శ్రీ సి. ఆనందరావు :— అటువంటిదేమయినా ఉంటే తప్పకుండా చర్యలు తీసుకొంటాము. ఏదయినా పోస్టులో జరిగిందీ అంటే తెలుసుకొని చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :— గత సంవత్సరం 600 పోస్టులున్నాయని ఎనౌన్స్ చేసారు. 200 సెలక్ట్ చేసారు. మిగతా 400 ఏమయ్యాయో తెలియదు. దాని వల్ల ఫ్రాడ్ ఎక్కువజరుగుతోందన్న అనుమానాలకు ఆస్కారం కలుగుతోంది. ఇలాటివి ఎందుకు జరుగుతున్నాయి?

(సమాధానం లేదు.)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— గతంలో మంచి మెంబర్స్‌ను వేసిన తరువాత వారిలో లోపాలు మాత్రం బయటకు రాకపోయినా, అక్కడ పని చేస్తున్న కొంత మంది ఉద్యోగులు వారికి సంబంధించిన వారు మేము ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బు తీసుకోవడం, వారు గనుక దీనిలో విజయం పొందిస్తే మేము చేయించామని ఆ డబ్బులు వుంచుకోవడం, లేకపోతే కొంత ఖర్చులు మినహాయించు చేసుకొని మిగతా డబ్బులు వాపసు ఇస్తున్న విధానం జరుగుతున్నదని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. సర్వీసు కమీషన్ మెంబర్స్ మీద ఆరోపణలు లేవు కాని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది మీద ఆరోపణలు వస్తున్నాయి. దీని మీద ఎలాంటి చర్య తీసుకొంటారు? ఉ. 9–20

మిన్టర్ స్పీకర్ :—వెంకట పతిగారు అడిగి నముఠా అన్నది Some employees are deliberately doing.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— సర్వీస్ కమీషన్ మెంబర్స్ మీద అనడం లేదు. బయట ముఠాగా వ్యవహరిస్తున్నారో అది ఒక రాకెట్‌గా జరుగుతున్నది. అలాంటి రాకెట్‌ను అరికట్టడం కోసం ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :– ఏ. ఎస్. సి. ఎగ్జామినేషన్స్ గ్రేడ్ వన్ లో 500 పోస్ట్‌లకు ఇంటర్వ్యూ అయిన తరువాత కేవలం 300 పోస్ట్‌లకు రిక్రూట్‌మెంట్ వున్నది, మిగత 200 పోస్ట్‌లకు లేవని అన్నారు. సంబంధిత మంత్రిగారు హామీ ఇచ్చినారు. ఆ రిక్రూట్‌మెంట్ విషయంలో చర్య తీసుకుంటారా? We are in possession of that record also. రెండవది రాష్ట్ర వ్యాపితంగా ఎవినీలి ఎక్కడ వున్నదో అర్థం కావడం లేదు. పి. ఎస్. సి. పరీక్షలు అంటేనే రు. 25 వేలు, 50 వేలు, లక్షా అనే వ్యాపారం మొత్తం రాష్ట్రంలోనే బహిరంగమై వున్నది. అంతేగాకుండా పబ్లిక్ సర్వీస్ కమీషన్ మెంబర్స్ మీద కూడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేసిన మాట నిజమేనా?

Mr. Speaker :– Dont bring that here. That is a statutory body. Dont bring the names.

Sri Ch. Vidyasagar Rao :– Whether we are prohibited from discussing? It is a Point. If you say that..... ప్రొహిబిటెడ్ అని మీరు రూలింగ్ ఇస్తే మేము ఒప్పుకుంటాం. రికార్డ్ వున్నది.

Mr. Speaker : I feel it is not.....

Sri Ch. Vidyasagar Rao :– I am in possession of the record. I will take it to the honble Minister. Is he prepared to take action? 500 పోస్ట్‌లకు అనౌన్స్ చేసి, ఇంటర్వ్యూ తీసుకొని కేవలం 300 మందినే రిక్రూట్ చేస్తున్నారు. 200 పోస్ట్‌లు ఏమంటున్నారు. మరి ఆ 200 మంది క్యాండిడేట్స్ ఏమి కావాలి? I will wait till the Minister receives the information.

Mr. Speaker : You pass it on to Mr. Anandarao.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :– మా దగ్గర రికార్డు వున్నది. వారికి ఇస్తాను. దాని మీద చర్య తీసుకొని వాళ్లకు రిక్రూట్‌మెంట్ అవకాశం కల్పిస్తారా?

శ్రీ సి. ఆనందరావు:– డిప్యూటీ తహశీల్దారు పోస్ట్‌ల విషయంలో 600 పోస్ట్‌లకు మొదట అనౌన్స్ చేసి తదుపరి 300 పోస్ట్‌లే తీసుకొన్నారని స్పెసిఫిక్‌గా క్వశ్చన్ 23 వ తేదీన హవుజూలో వస్తుంది. వారు చెప్పే విషయం డిప్యూటీ తహశీల్దార్లకు సంబంధించినది. దానికి జవాబు కూడా మేము స్పెసిఫిక్‌గా ఇస్తాము.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :– రేపు ఏమి అవుతుందో నాకు తెలియడం లేదు.

Mr. Speaker :– He has given a specific answer to that specific question. It is coming on 23rd. On that, he will give reply.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :– అలాంటిది ఏమీ లేదు. వారు తీసుకొంటామన్నారు. వారి దృష్టికి తీసుకువస్తాము. తమరు కన్‌విన్స్ అయినారు గదా ! 500 మందిని ఇంటర్వ్యూకు పిలవడం .....

శ్రీ సి. ఆనందరావు :– అది కాలింగ్ అటెన్షన్ రూల్ 74 క్రింద వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :– ఆ కాలింగ్ అటెన్షన్ 23వ తేదీన రావియ్యండి సార్. 500 మంది రిక్రూట్‌మెంట్‌కు అనవున్స్ చేసి ఇంటర్వ్యూ చేసిన

తరువాత ఇంకా 200 మందిని తీసుకోలేదనేది స్పెసిఫిక్‌గా నా దగ్గర ఎవిడెన్స్ వున్నది. అది మీ దగ్గరకు తీసుకువస్తాను. ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ కాస్టింగ్ అబ్జెక్షన్ ఏమయినా కానియ్యి. వారు చర్య తీసుకోమని ఇంతకుముందు ప్రామిస్ చేశారు. రిటన్‌గా ప్రూవ్ ఇస్తాను. చర్య తీసుకొంటామని హామీ ఇవ్వండి.

శ్రీ సి. ఆనందరావు :— ఒక్కొక్కసారి పోస్ట్‌లు ఇన్ని వున్నాయని కన్‌ఫర్మ్ చేయకముందే ప్రొవిజనల్‌గా ఇన్ని పోస్టులు వుండవచ్చని ఇన్‌ఫామ్ చేస్తాము. కన్‌ఫర్మ్ చేసిన తరువాత ఎన్ని వస్తాయనేది అసెస్‌మెన్స్ చేయాలి. డిప్యూటీ తహశీల్దార్స్ విషయంలో పి. ఎస్. సి. వాళ్లు తొందరపడి అసెస్‌మెన్స్ చేసినప్పుడు ఇలాంటి ప్రశ్న వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఇంటర్వ్యూ అయిన తరువాత గత రెండు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారు. వేరే ఉద్యోగానికి పోకుండా ఎక్కడ అబ్జర్వ్ కాకుండావున్నారు. వారి తప్పువలన అభ్యర్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు.

శ్రీ సి. ఆనందరావు :— పి. ఎస్. సి. లో ఏమయినా అవకతవకలు జరిగినట్లు వుంటే చట్ట ప్రకారంగా మేము చర్య తీసుకొంటాము. కాని పబ్లిక్ సర్వీస్ కమిషన్ మీద చర్య తీసుకోవాలంటే ఆర్టికల్ 317 ప్రకారంగా మాకు అధికారం లేదు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వారు నిర్ణయం చేయాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— వారికి అధికారం లేదు కాని అసెస్‌మెన్స్ చేయవచ్చు. కానన సభలో అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు కమిషన్ సభ్యులందరు రాష్ట్ర ప్రభుత్వం ఏదయితే నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపిందో వారు చెప్పడానికి అభ్యంతరం ఏమి వుంది? You must take action, because corrupt practices..... ... ఎంత హై లెవల్‌లో వున్నా మనం కండెమ్ చేయాలి.

Mr. Speaker :—Already lot of time is taken.

Sri M. Omkar (Narasampet).- There is a technical point in this, ఇప్పుడు ప్రభుత్వ విచారంలో మార్పు రావలసిన అవసరం వున్నది. ఇంతవరకు ఏమి జరుగుతున్నదంటే అయా డిపార్ట్‌మెంట్ వాళ్ళు మాకు ఇంత మంది అభ్యర్థులు అవసరం వున్నారు రిక్రూట్ చేయండని పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారికి తెలుపుతారు. అయితే ఈ పోస్టుల విషయంలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారి దగ్గరికి పోయేసరికి వాళ్ళు మా దగ్గర డబ్బులు లేవు పోస్టులు—శాంక్షన్ చేయడం లేదు. అక్కడే వైరుధ్యం ఏర్పడుతున్నది. కాబట్టి ప్రభుత్వం రెండు రకాలుగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అది డిపార్ట్‌మెంట్ హెడ్స్ నుండి వివరాలు మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెలెక్ట్ చేస్తుందా లేదంటే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారి అమోదం పొందిన తరువాతనే వారు రిక్రూట్ చేయాలనే సూచనలు అయిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారికి యివ్వాలి. ఇది లేకుండా పుండుపడి సున్నం ఒక కాంట్రడిక్షన్ ఏర్పడింది. దానితో ఇబ్బంది వస్తున్నది. ఇది సవరిస్తారా?

శ్రీ సి. ఆనందరావు :— వారు అన్నట్లు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ కంకరెన్స్ లేకుండానే వేకెన్సీస్ నోటిఫైడ్ చేయడం జరగదు. కాని ఇంకొకసారి ఏమి జరుగు

చుందంటే ఇన్ని వేకెన్సీస్ వున్నవని నోటిపై చేసిన కోర్టు ద్వారా స్టేలు రావడం వలన కొన్ని పోస్టులు ఫిలప్ చేయని పరిస్థితిలో అపాయింట్‌మెంట్స్ జరగడం లేదు. ఎందుకంటే మనం వేకెన్సీస్ నోటిపై చేయమన్నవి చేయాలి. సబార్డినేట్ ఆఫీసర్స్ మాకు ప్రమోషన్ రావాలి, డైరెక్ట్ రిక్రూట్ మెంటు వద్దు అని కోర్టులలో రిట్స్‌వేసి స్టే తీసుకొని వచ్చినప్పుడు ఇలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మనవి చేస్తున్నాను.

## ఒంగోలు వద్ద పాలపాడి కర్మాగారం

217—

*10751 — శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— అటవీ, పశుసంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఒంగోలు వద్ద పాలపాడి కర్మాగారం నిర్మాణానికి అనుమతి ఇవ్వబడిందా:

(ఆ) భవన సముదాయ నిర్మాణానికి స్థలం ఎంపిక చేయకముందే 4 ''కోట్ల రూపాయల విలువగల యంత్రాలను, పరికరాలను కొన్నారా;

(ఇ) ఐనచో, జాప్యానికి కారణాలేమి?

అటవీ పశుసంవర్ధక శాఖామంత్రి (శ్రీ కె. సురేందర్‌రెడ్డి) :—

(అ) అవునండీ.

(ఆ) ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలంలో పర్నిమిట్ట గ్రామంలో 89 ఎకరాలలో ఫ్యాక్టరీని నిర్మించడానికి అనుమతి యివ్వడం జరిగింది. ఈ స్థలాన్ని ఎంపిక చేయడానికి ముందు 4 కోట్ల రూపాయల విలువగల యంత్రాలు పరికరాలను కొనుగోలు చేయడం జరగలేదు. స్థల సేకరణ 1–8–1986వ తేదీన జరిగింది. మొదటి విడత పరికరాలను 1987వ సంవత్సరంలో మనం తీసుకోవడం జరిగింది.

(ఇ) ఆలస్యం జరగలేదు. ఎన్. డి. డి. బి. వారు భవన నిర్మాణం కంట్రాక్టర్లు నిర్ధారించే భవన నిర్మాణ పనులను 28–10–1988వ తేదీ నుంచి చేపట్టి వున్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తి అగుటకు సుమారు 15 మాసాలు పట్టవచ్చు. తదుపరి యంత్రాలను అమర్చే కర్మాగారాలను ప్రారంభోత్సవం చేయడానికి 10 మాసాల నుంచి 11 మాసాలు పట్ట వచ్చును.

శ్రీ కె. ఆదెన్న :— ఒంగోలు వద్ద పాలపాడి ఫ్యాక్టరీ భవన నిర్మాణపు అంచనాలు ఎంత? 4 కోట్ల రూపాయల విలువగల మిషనరీ కొనలేదు. అని చెప్పారు. అసలు మిషనరీ ఎక్విప్‌మెంట్ కొన్నారా? స్థల సేకరణ ఇటీవలనే జరిగింది. భవన నిర్మాణపు ప్రారంభం కూడా మొన్ననే జరిగింది. అయిన మిషనరీ ఎక్విప్‌మెంట్స్ కోట్లాది రూపాయలకు కొన్నారు. ఎంతకు కొన్నారు? అసలు కొనలేదా? నా నియోజకవర్గంలో ఆ ఫ్యాక్టరీ వున్నది. నేను స్వయంగా చూసాను.

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :- యంత్రాలను కొనలేదనడం కాదు. 3.5 కోట్ల రూపాయం విలువగల యంత్రాలను కొనడం జరిగింది, గ్లోబల్ ఎన్. డి. డి. బి. వారు డైరెక్ట్‌గా కొనడం జరిగింది. స్థల సేకరణ చేసిన తరువాతనే కొనడం జరిగిందని చెబుతున్నాను.

శ్రీ కె. ఆదెన్న :- భవన నిర్మాణం ఇప్పటికి గూడా ప్రారంభం కాలేదు. 3 1/2 కోట్ల రూపాయల విలువగల మిషనరీ ఎక్విప్‌మెంట్స్ ఎండకు ఎండి, వానకు తడవడం జరుగుతున్నది. భవన నిర్మాణం ప్రారంభం కాకముందే ఎందుకు కొనవలసి వచ్చింది?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :- స్థల సేకరణ చేయడం జరిగింది. భవన నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఎన్. డి. డి. బి. వాళ్లు డైరెక్టుగా కొంటారు. మన స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధం లేదు. మనకు 1988వ సంవత్సరంలో హాండోవర్ చేయడం జరిగింది.

శ్రీ కె. ఆదెన్న :-ఆ విధంగా అయితే నేను రాజీనామా చేస్తాను. ఇంతవరకు అక్కడ బిల్డింగ్ ప్రారంభం కాలేదు. 3 1/2 కోట్ల రూపాయలతో ఎన్. డి. డి. బి. వారు ఎందుకు కొన్నారు? దీని విషయంలో పూర్తిగా దర్యాప్తు చేయిస్తారా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :- 28-10-1988వ పని ప్రారంభం అయింది.

Mr. Speaker :- Whether the machinery worth of Rs. 3 crores is purchased and lying there idle eventhough there is no building

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :- అది గ్లోబల్ టెండర్‌కు పంపించడం జరుగుతుంది. దానికి సమయం పడుతుందని చెప్పి స్థల సేకరణ చేసిన తరువాత ఇప్పుడు 3 కోట్ల 50 లక్షల రూపాయల విలువగల మెషనరీని ఇంపోర్ట్ చేయడం జరిగింది. ఇది మనకు 28-10-88వ ఇవ్వడం జరిగింది.

శ్రీ సి. వర్సిరెడ్డి :- అక్కడ బిల్డింగ్ లేదు. మిషనరీ ఎరెక్ట్ చేసే సదుపాయం లేదు. అటువంటప్పుడు ముందుగా మిషనరీ ఇంపోర్ట్ చేసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చింది? మనం ఉత్పత్తి చేస్తున్న పాలపొడి ఎంత, మనకు వున్న కెపాసిటీ ఎంత? ఇప్పడున్న చిల్లింగ్ సెంటర్స్‌కు పాలు అందక కొన్ని నడవడం లేదు. అటువంటప్పుడు పాలపొడి ఉత్పత్తి కేంద్రం ఎలా నడుపుతారు? ఉ. 9-30

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :- ప్రకాశం జిల్లాలో పాల సేకరణ సమృద్ధిగా వుంది. కనుకనే పాలపొడి ఎక్కువ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టాము. ఎన్. డి. డి. పి వారు డైరెక్టు చేయడం వల్ల మిషనరీ కొనవలసి వచ్చింది, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేదు. ఆ బాధ్యత వారిది.

శ్రీ సి. వర్సిరెడ్డి :- ఉపయోగించుకోటానికి వీలు లేనప్పుడు డబ్బు చెల్లించి ముందే ఎందుకు కొనవలసివచ్చింది?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :- భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత టెండర్స్ పిలిచి మిషనరీ తెప్పించాలంటే ఆలస్యం అవుతుందనే ఉద్దేశ్యంతో

కన్‌స్ట్రక్షన్ పూర్తి అయిన పది మాసాలలో దీనిని ప్రారంభించాలనే సదుద్దేశ్యంతో తెప్పించడం జరిగింది.

శ్రీ పి. నర్సిరెడ్డి :– ఫలానా తేదిలోగా ఎరెక్ట్ చేస్తామని చెప్పగలరా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– 20–10–1988 న ప్రారంభించడం జరిగింది. అది పది మాసాల్లో పూర్తి అవుతుంది. అగికాగానే ఒక సంవత్సరంలో మిషనరీ ఎరెక్ట్ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :– కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం చెయ్యడం లేదని ముఖ్యమంత్రిగారు రోజూ పత్రికల్లో స్టేటుమెంట్ ఇవ్వడం జరుగుతున్నది. మూడున్నర కోట్లు ఖర్చు పెట్టి కొన్న మిషనరీ వేస్ట్‌గా పడి వుంది. అవసరం లేనప్పుడు ఎందుకు కొనవలసివచ్చింది. జంట నగరాలలో పాలకు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. చిత్తూరు జిల్లాలో పాలపాడి చాలా నిల్వ వుంది. అది ఇక్కడకు తీసుకువచ్చి ఇక్కడ పాలు సప్లయి చేసే చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు :– ప్రతిది రాజకీయంగా మాట్లాడటం దురదృష్టం. ఇండియన్ గవర్నమెంటుకు, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్‌కు సంబంధం లేదు. This is a separate thing. This is not a Government organisation. దానికి గవర్నమెంటుకు సంబంధంలేదు. నేను మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. The National Dairy Development Corporation is a separate organisation. It is a Statutory Board separately. ఇది కేంద్రప్రభుత్వ డబ్బు కాదు, అపోహ పడవద్దు, అపోహ పడకూడదు అని చెబుతున్నాము. గౌరవసభ్యులు సంతోషించాలి రోజు రోజుకు పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని ముందుగానే మిషనరీ కొని డబ్బును వృధా చేయకుండా ప్రభుత్వం లాయిలి చేసిందని మనవిచేస్తున్నాను. ప్రతిదీ ఒక ప్రశ్నగా తీసుకోకూడదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :– మీ పార్టీ సభ్యులు ఇరి ఆడెన్నాళ్ళో రాజీనామా చేస్తామంటున్నారు. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎవరు?

మిస్టర్ స్పీకర్ :– ఇచ్ ఈజ్ నాట్ కన్సర్న్‌డ్ టు సెంట్రల్ గవర్నమెంట్ అని చెప్పడం జరిగింది. మీ దగ్గర ఆధారాలేనైనా వుంటే మాపించండి. ఇప్పుడే వరిష్కారం కావాలంటే ఎలా? ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించింది కాదని చెప్పడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :– ఎవరి కంట్రోల్‌లో వున్నది?

మిస్టర్ స్పీకర్ :– కోఆపరేటివ్ సొసైటీలు ఎవరి కంట్రోల్‌లో వుండవు. ఇండిపెండెంటుగా వుంటాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :– జంట నగరాలలో పాల సమస్య తీవ్రంగా వుంటున్నది. చిత్తూరు జిల్లాలో కోట్ల రూపాయల విలువచేసే పాలపాడి నిల్వ వుంది. అది తెప్పి జంట నగరాలలో పాల సమస్యను తీరుస్తారా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– అది పరిశీలిస్తాము. ఒంగోలులో రోజుకు లక్ష లీటర్ల పాలు ప్రాక్యూర్‌మెంట్ వుంది. మనకు పాలు సమృద్ధిగా వున్నాయి. కనుక

పౌడర్ చేయడంలో ఇబ్బంది లేదు. ప్రజలకు పాలకు ఇబ్బంది కలగదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) :– ప్రొక్యూర్‌మెంట్ రేట్‌లో తేడా వుంది. ఆంధ్రలో ఎక్కువ తెలంగాణాలో తక్కువ డబ్బు ఇస్తున్నారు. దీనిని రిక్టిఫై చేస్తారా?

శ్రీ కె. సురేందర్‌రెడ్డి :– పరిశీలిస్తాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :– నేషనల్ అంటే రాజీవ్‌గాంధి ని స్టేట్ అనగానే ఎన్. టి. రామారావుగారని అనుకోడం పొరబాటు.

బూటకపు వైద్య ధృవపత్రాలపై ఉపాధ్యాయుల బదిలీ

218–

* 10902–సర్వశ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), సి. విటల్‌రెడ్డి (నర్సాపూర్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) :— పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ మండల ప్రజాపరిషత్తులోను, మెదక్ జిల్లా ప్రజా పరిషత్తులోను పని చేస్తున్నట్టి, శారీరకంగా దృఢంగా వున్నట్టి 50 నుండి 60 మంది ఉపాధ్యాయులు తాము వికలాంగులమని డాక్టర్ల నుండి పొందిన బూటకపు ధృవ పత్రాలను దాఖలు చేసి తమ స్వంత డివిజన్లలోని పాఠశాలలకు బదిలీ చేయించు కున్నారని శాసన సభ్యుడు శ్రీ సి. విటల్‌రెడ్డి 3-10-1988 తేదీన ముఖ్యమంత్రిగారికి ఇచ్చిన లేఖ ప్రభుత్వానికి అందిందా;

(ఆ) సదరు బదిలీల విషయంలో ఏదైనా విచారణకు ఆదేశించారా; అయినచో, దానికి బాధ్యులైన అధికారులపైన, అనధికారులపైన తీసుకున్న చర్య ఏమి?

పంచాయతిరాజు శాఖామంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్) :–

(అ) అవునండీ.

(ఆ) అవునండీ ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ సి. విటల్‌రెడ్డి :– 3–10–1988 న నేను ముఖ్యమంత్రిగారికి స్వయంగా లేఖ ఇచ్చాను. వారు వెంటనే సి. బి. సి. ఐ. డి. కి దానిని పంపించారు. ఎన్. పి. పెళ్ళి సమగ్రమైన విచారణ జరిపారు. రిపోర్టు ప్రభుత్వానికి పంపారు. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటిలో కూడా ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. 40 మందిని బూటకపు వైద్య ధృవ పత్రాలతో నేటివ్ ప్లేసెస్‌కు బదిలీ చేయడం జరిగింది. వారిపై ఏమి చర్య తీసుకున్నారు? దానికి బాధ్యులైన అధికారులు మీద ఏమి చర్య తీసుకున్నారు? నివేదిక యిస్తే దాని మీద ప్రభుత్వం యింతవరకు ఏమి చర్య తీసుకున్నది? ఆ తరువాత లక్షలకు లక్షలు హ్యాండికాప్డ్ యింక్రిమెంట్సు అని తీసుకుంటున్నారు. శిక్షను చేయబడుతున్నవి. ఎన్నో లక్షలు కాజేస్తున్నారు. అట్లా లక్షలకు లక్షలు

సాంక్షను చేసిన అధికారులపైన ఏమి చర్యతీసుకున్నారు? స్పష్టంగా మంత్రిగారు వివరాలనివ్వాలి. ఆ రిపోర్టు పైన ఏమి చర్య తీసుకోబోతున్నారు, ఆ జిల్లా పరిషత్ చైర్మన్ మీద ఏమి చర్య తీసుకోబోతున్నారు?

శ్రీ పి. చంద్రశేఖర్ :— విటల్ రెడ్డి గారు దరఖాస్తులో 50 నుండి 60 మంది డిజేబుల్డ్ అని చెప్పారు. కాని ట్రాన్స్‌ఫర్ అయిన డిజేబుల్డ్ 27 మంది మాత్రమే. 27 మందిని మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విటల్ రెడ్డి :— 42 మందిని బదిలీ చేశారు, 82 మంది సర్టిఫికేట్సు జిల్లాపరిషత్తులో వున్నవి.

శ్రీ పి. చంద్రశేఖర్ :— ట్రాన్స్‌ఫర్ అయింది 27 మంది మాత్రమే. వారు ఇచ్చిన లెటరును ఐ.జి.పి. (పి ఐ పి) కి యిస్తే వారు ఎంక్వయిరీ చేశారు. విటల్ రెడ్డి గారు యిక్కడ చెబుతున్నారు గాని అక్కడ రిటన్‌గా కంప్లేంట్ చేయమంటే చేయలేదట. ఓరల్‌గా చెప్పారు. అందువలన దానిని కన్సిడరేషన్‌లోకి తీసుకోలేదు. అయినా కూడా మెడికల్‌బోర్డును కానిస్టిట్యూట్ చేసి ఆ 27 మందిని పరీక్ష చేయమని చెప్పడం జరిగింది. దానిలో వారు ఒకవేళ బోగస్ అని తెలిస్తే తప్పకుండా చర్యతీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— అధ్యక్షా, ఇది చాలా సీరియస్ క్వశ్చన్.

Mr. Speaker :–If it is a serious matter, I will postpone it
(Question postponed)
Now, I am going to the next question

వెనుకబడిన తరగతుల జాబితాలో బొందిలి సమాజం

219--

*10421 – శ్రీ పి హెచ్. జయరాంబాబు (గుంటూరు) :— సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) గతంలో బొందిలి సమాజాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చిన విషయం వాస్తవమేనా ;

(ఆ) సదరు సమాజాన్ని వెనుకబడిన తరగతుల జాబితానుండి తొలగించుటకు గల కారణము లేవి ;

(ఇ) సదరు సమాజాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. అప్పల సూర్యనారాయణ) :—

(అ) 29–7–1966 తేదీ గల విద్యాశాఖ ఎం ఎస్. నెం. 1880 జి. ఓ. క్రింద జారీఅయిన వెనుకబడినతరగతుల జాబితాలో చేర్చిన 112 కులాలలో బొందిలి ఒకటి.

(ఆ) 29-7-1966 తేదీగల విద్యాశాఖ ఎం ఎస్. నెం. 1880 జి.ఓ. ను హైకోర్టు కొట్టివేసింది. వెనుకబడిన తరగతుల జాబితాను ఈ జి. ఓ. క్రింద ప్రకటించడమయినందున ప్రభుత్వం ఈ జాబితాను రద్దు చేసి, ప్రమాణికృత, చాలినంత బోగట్టా ప్రాతిపదికపై వెనుకబడిన తరగతుల జాబితాను తిరిగి రూపొందించడానికై 'అనంతరామన్ సంఘాన్ని' నియమించింది. అనంతరామన్ సంఘ సిఫారసులను అంగీకరిస్తూ 23-9-1970 తేదీగల విద్యాశాఖ ఎంఎస్. నెం. 1793 జి. ఓ. లో ఉత్తరువులు జారీ అయ్యాయి. 'బొంచిలి, కులాన్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చడానికి అనంతరామన్ సంఘం సిఫార్సు చేయలేదు.

(ఇ) లేదండి.

శ్రీ పి హెచ్. జయరాంబాబు :— అధ్యక్షా, బుందేల్‌ఖండ్ నుంచి వచ్చిన బొందిలి కులం వారు మన రాష్ట్రంలో లక్షలాది మంది వున్నారు. 1970 కి ముందు వారు బేక్‌వర్డ్ క్లాస్ కమ్యూనిటీ క్రింద వుండిరి. కాలేజీల్లో సీట్లు రాకుండా గాని వుద్యోగాలు రావడం గాని జరిగేది. వారు ఆర్థికంగా దెబ్బ తిని వున్నారు. మిఠాయిలు ఏవో చేసుకొని బ్రతుకుతున్నారు. 1969 లో అనంతరామన్ కమీషను వారిని బి సి జాబితా నుండి తొలగించాలని చెప్పారని మంత్రిగారు చెబుతున్నారు. దాని తరువాత వచ్చిన మురళీధర్ రావు కమీషను కూడ యీ కులం గురించి సమగ్ర విచారణ జరప కుండా వున్నందున, వారు బి.సి. లిస్టులో రాక సఫర్ అవుతున్నారు. పందలసార్లు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి, మెమొరాండమ్స్ యివ్వడం జరిగింది. మురళీధర్ కమీషను విషయము కోర్టులో వుంది. వారు చేసిన సిఫారసులు అమలు చేయడానికి ప్రభుత్వం వెనుకాడుతుంది. అందుకని బి.సి. ఎ వెల్ఫేరు గురించి యింకొక కమీషనును వేసే ప్రతిపాదన వుందా? ఉంటే ఎప్పుడు ఆ కమీషనును ఏర్పాటు చేస్తారు?

శ్రీ జి. అప్పల నూర్యనారాయణ :— బొందిలి కులం గురించి అనంతరామన్ కమీషనులో ఏ మాత్రం వ్రాయలేదు. అయినప్పటికీ మురళీధర్ కమీషను దాని గురించి డిస్కస్ చేయడం జరిగింది. అయితే సోషల్ స్టిగ్మా ఆ కమ్యూనిటీకి లేదని, వారిని చేర్చడానికి అవకాశం లేదని మురళీధర్ రావు కమీషను ఫైండింగ్ యివ్వడం జరిగింది. మురళీధర్ రావు కమీషను సిఫారసుల ప్రకారము వర్సంటేజ్‌ను ఎన్‌హాన్స్ చేయడం జరిగింది. ఆది ఎలాగో స్ట్రక్‌డౌన్ చేశారు కాబట్టి కొత్త కమీషనును కూడ వేద్దామనే యాక్టివ్ కన్సిడరేషన్‌లో ప్రభుత్వం వుంది గాబట్టి అప్పుడు ఎవరైనా రిప్రజంటు చేస్తే దాని గురించి పరిశీలన చేయడానికి అవకాశం వుంటుం ని మనవి చేస్తున్నాను.

బైరామల్ గూడ వద్ద రహదారి భవన నముదాయము

220-

*9528-శ్రీ ఎన్. వేణుగోపాలాచారి (నిర్మల్), కె. ఎ్రన్నాయుడు, జి. ఎస్.ఎస్. రాజు, కె. సత్యనారాయణ (ఇల్లందకుంట) :— రవాణాశాఖమంత్రి తుమ్మలపల్లి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) ట్రక్ ఆపరేటర్ల రవాణాదారుల సౌకర్యాల సంఘం వారు ఒక సంవత్సరం క్రితం విజయవాడ-హైదరాబాదు జాతీయ రహదారిపై బైరామల్‌గూడ వద్ద 18 ఎకరాల స్థలంలో 15 లక్షల రూపాయలతో మొట్టమొదటి రవాణా భవన సముదాయాన్ని పూర్తిచేశారా;

(ఆ) ఐనచో, ఆ భవన సముదాయానికి అత్యవసరమైన పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయటానికి రవాణా కమిషనర్ అనుమతించ నందున ఆ భవన సముదాయపు ప్రారంభోత్సవం నిలిచి పోయిందా;

(ఇ) ఐనచో, ఆ భవన సముదాయపు ప్రారంభోత్సవం ఎప్పుడు జరుగును?

రవాణాశాఖ మంత్రి (శ్రీ టి. సుబ్బారావు) :–

(అ) ఎరుగుదును. పెద్ద అంబర్‌పేట వద్ద ట్రక్ పార్కింగు కాంప్లెక్సును నిర్మించడమైనది.

(ఆ) లేదండీ.

(ఇ) ఆ కాంప్లెక్సును 28–8–1988 తేదీన ప్రారంభించడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:–అధ్యక్షా, ట్రక్ ఆపరేటర్స్ ఎమినిటీస్ ఎసోసియేషన్ వారు పూర్తి చేసిన సముదాయానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఏమైనా డబ్బు మంజూరు చేసిందా? దానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహకారము అందిందా? అందితే ఆ వివరాలు ఏమిటి? అంతేగాకుండా రాష్ట్రంలో యిటువంటి హైవేస్ ఎమినిటీస్ కాంప్లెక్సెస్ నిర్మించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

శ్రీ టి. సుబ్బారావు:–ఈ కాంప్లెక్సుకు రు. 29 లక్షల 19 వేలు ఖర్చు అయింది. దానికి కేంద్ర ప్రభుత్వం వారు రు. 8 లక్షల 19 వేలు యిచ్చారు. 18 ఎకరాల 14 కుంటలు రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము. నాగపూర్ టు హైదరాబాదు 20 వ కిలో మీటరు వద్ద బషీర్‌బాగ్ అనే స్థలం కూడ ఒకటి పరిశీలించడం జరిగింది. అక్కడ కూడ ఒకటి పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

Mr. Speaker:– *Question No. 176 (*10385) postponed at the request of the Members.

Short Notice Question No. 180-A (11057) postponed at the request of the Members.

## స్వల్పవ్యవధి ప్రశ్న–వాగ్మూల సమాధానములు

శ్రీ వెంకటేశ్వర గృహనిర్మాణ సంఘంపై శ్రీ కృష్ణస్వామి విచారణ సంఘం

220–ఎ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 11061–పి. సర్వశ్రీ ఎన్. నర్సింహారెడ్డి, పి. నర్సిరెడ్డి, డి. కె. సమరసింహారెడ్డి, సిహెచ్. విద్యాసాగరరావు, సి. విఠల్‌రెడ్డి, ఎం. ఓంకార్, సుహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:–

(అ) శాసనసభ్యులకు చెందిన శ్రీ వెంకటేశ్వర గృహ నిర్మాణ సంఘంపై శ్రీ కృష్ణస్వామి విచారణ సంఘం తమ నివేదికను సమర్పించిన విషయం నిజమేనా?

(ఆ) అయితే, అందులో కనుగొన్న విషయాలు ఏమిటి?

(ఇ) శాసనసభ్యులు శ్రీ ఎన్. నరసింహారెడ్డి తదితరులు [illegible] ప్రతినిధి బృందం ఆ సంఘం వ్యవహారాలపై 12–12–1988 తేదీన [illegible]

యుల్లైన ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించిన విషయంకూడా నిజమేనా?

(ఈ) అయితే దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

సహకార శాఖ మంత్రి (శ్రీ జి. సూర్యారావు):—

(అ) అవునండీ.

(ఆ) ముఖ్యాంశాలు సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

(ఇ) అవునండీ.

(ఈ) సంఘంలోని కొందరు సభ్యులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్‌పిటీషను దాఖలు చేశారు. విచారణ అధికారి కనుగొన్న విషయాల ననుసరించి తీసుకున్న చర్యలపై స్టే కోసం తాత్కాలిక ఉత్తరువులను పొందారు. కౌంటరు అఫిడవిట్‌ను దాఖలు చేయడానికిగాను దానిని అదనపు అడ్వకేటు జనరలుకు పంపడం జరిగింది. ఇప్పుడు ఈ విషయం కోర్టు విచారణలో ఉంది.

సభా సమక్షంలో ఉంచిన సమాధానం.

విచారణాధికారి వెలిబుచ్చిన అభిప్రాయాలు క్రింది విధంగా వున్నాయి:—

(1) భూమి తాలూకు యాజమాన్య హక్కులను, స్వాధీనాన్ని సంఘానికి బదిలీ చేయడానికి ముందే అనగా 8–3–1982 తేదికి ముందే 316 ప్లాట్లను సభ్యులకు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపు నియమ విరుద్ధమని, అందువల్ల ఆ ప్లాట్లను సంఘానికి తిరిగి స్వాధీనం చేయవలసివుందని విచారణ అధికారి అభిప్రాయపడ్డారు.

(2) నివాస గృహాలను నిర్మించుకోడానికి వీలుగా సభ్యులకు ప్లాట్లు కేటాయించే ఉద్దేశంతో జూబ్లీహిల్స్ సహకార గృహనిర్మాణ సంఘం నుండి ఈ సంఘానికి 100 ఎకరాల భూమిని తీసుకొని 24–3–1982 తేదీ రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 894 జి.ఓ. తో పాటు 9–2–1982 తేదీ రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 176 జి. ఓ. లో ప్రభుత్వం కేటాయించింది. ప్లాట్లను న్యాయబద్ధంగా, సమానంగా సముచితరీతిలో సభ్యులకు కేటాయించవలసిందిగా ప్రభుత్వం తన ఉత్తర్వులలో నిర్దిష్ట పరచింది. ఇందుకు గాను బైలాలలో తగిన మార్పులను చేయాలని కూడా ఆ సంఘాన్ని కోరడం జరిగింది. కాని, సంఘం అధ్యక్షుడు మేనేజింగు కమిటీ ఆమోదం లేకుండా 57 పనులకు అంచనాలను తయారుచేయడానికి గాను మెసర్సు వి. వి. అసోసియేట్సును తమ సలహా దారులుగా నియమించినట్లుగా తెలుస్తున్నది. మేనేజింగుకమిటీ వీటితో 40 పనులను మాత్రమే ఆమోదించినట్లు తెలియచేయడం జరిగింది.

(3) ప్రజాపనుల శాఖ (రోడ్లు, భవనాలు) ఆమోదించిన రేట్లతో పోల్చి చూచినట్లయితే అంచనాల రేట్లు చాలా ఎక్కువగా వున్నాయని విచారణాధికారి తెలియజేశారు.

( వి. వి. అసోసియేట్స్ వారికి రూ. 72,230–00 ల మేరకు ఎక్కువగా చెల్లింపులు చేయడం జరిగిందని విచారణాధికారి నివేదించారు. దీనిని తిరిగి వసూలు చేయాల్సి ఉంది.

(5) పనులను నిర్వహించడానికి, అర్హులైన సాంకేతిక అభ్యర్థులను నియమించకుండా రోడ్లువేయడం, మంచినీటి సదుపాయాలు కల్పించడం, దుకాణాల సముదాయం నిర్మించడం మొదలైనటువంటి భూమి అభివృద్ధి పనులను సంఘం చేపట్టిందని తెలియచేయడం జరిగింది. అంతేకాకుండా సవివరమైన పనివారీ అంచనాలు తయారు చేయకుండా, పనులు నిర్వహించినట్లు తెలియచేసే కొలతల పుస్తకాలు, మస్టర్ రోల్స్ వంటి రికార్డులు లేకుండా, పనులను అమలు చేయడం జరిగిందని కూడా తెలియచేయడం జరిగింది.

(6) అందువల్ల, సంఘం అమలుచేసిన పనితాలూకు వాస్తవ వివరణను తనికీ చేయడానికి రికార్డు ఏదీ లేదు.

(7) సంఘం చేసిన ప్లాట్ల కేటాయింపుకు సంబంధించి విచారణాధికారి వ్యక్తపరచిన ప్రధాన అభిప్రాయాలు ఇలా ఉన్నాయి:–

(ఎ) ముఖ్యంగా సంఘం మాజీ అధ్యక్షుడు, కార్యదర్శి, మాజీ మేనేజింగ్ కమిటీ, సభ్యులు కాని వారికి 161 ప్లాట్లను కేటాయించి రిజిస్టరు చేయించారు. ఈ పనులను, కార్యానిర్వహక సభ్యులు, వ్యాపార దృక్పదంతో ధనార్జన పరులై స్వార్థపూరిత ఉద్దేశంతో భూమి కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను అతిక్రమించి చేశారని విచారణాధికారి తెలియజేశారు. సంఘంలోని కొంత మంది వుద్యోగులతో యాజమాన్యం కుమ్మక్కై, కేటాయింపుదారుల దొంగ సంతకాలను చేసి ఒకసారి కేటాయించిన ప్లాట్లను కుట్రతోను, బలవంతంగాను యితరుల పేరిట రిజిస్టరు చేశారని కూడా విచారణాధికారి తెలియజేశారు. కొంత మంది సభ్యుల అమాయకత్వాన్ని, చదువురానితనాన్ని ఆసరాగా తీసుకొని వారికి తెలియకుండానే ప్లాట్లను ఇతరులకు బదిలీ చేయడానికి వీలుగా వారి నుండి ఖాళీ కాగితాలపైన, ఉత్తరాలపైన సంతకాలు కూడా తీసుకొన్నారు.

(బి) ఇది వరకే స్వంత ఇండ్లు/ప్లాట్లు వున్న సభ్యులు కొంతమంది తమకు గాని, తమ భార్యలకు గాని, తమ మైనరు పిల్లలకు గాని, ఎలాంటి ఇండ్లు/ప్లాట్లు లేవని తెలియచేస్తూ తప్పుడు ధ్రువ పత్రాలను సమర్పించినట్లు విచారణాధికారి తెలియజేశారు. అటువంటి తప్పుడు ధ్రువ పత్రాల ఆధారంగా సంఘం వారికి ప్లాట్లు కేటాయించింది.

(సి) సరైన ఓచర్లు, రికార్డులు నిర్వహించకుండా బైలాల నిబంధనలమల్లంఘించి, మాజీ అధ్యక్షుడు, మాజీ కార్యదర్శి రవాణాభత్యం, కరువు భత్యం, వివిధ ఖర్చులు, రవాణా చార్జీలు, అభివృద్ధి ఖర్చులు మున్నగు మాటి మిత్తం అత్యధిక మొత్తాలతో ఖర్చు చేశారు.

(డి) రిజిస్టరు అయిన బైలాలలోని 42 వ బైలాలో నిర్దేశించిన విధానాన్ని పాటించకుండా సంఘం, ప్లాట్లను కేటాయించిందనీ, ఫలితంగా, అనేక తీవ్రమయిన అక్రమాలు చోటుచేసుకుని, నమ్మకద్రోహం అనే నేరానికి పాల్పడిందనీ విచారణ అధికారి అభిప్రాయపడుతూ, నేరస్థుల పై కేసులు పెట్టడానికి వీలుగా ప్లాట్ల కేటాయింపు, వాటి బదలాయింపుల విషయంలోను సంఘం నిధులను దుర్వినియోగ పరచిన విషయంలోను, సి. బి. సి. ఐ. డి., దర్యాప్తు చేయవలసినదిగా విచారణ అధికారి అంతిమంగా అభిప్రాయ పడ్డారు.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:– అధ్యక్షా, 1980 వ సంవత్సరములో అప్పుడున్న చెన్నారెడ్డి గారి ప్రభుత్వం వంద ఎకరాల భూమిని యం యల్ ఏస్. కోఆపరేటివ్ సొసైటీకి ఎలాటుమెంటు చేయడం జరిగింది. అప్పుడే ఎనిమిదిన్నర లక్షల రూపాయలు యూ సొసైటీ నుండి ప్రభుత్వానికి కట్టడం జరిగింది. తరువాత 28 లక్షల రూపాయలు డెవలప్‌మెంటు కొరకు యిచ్చారు, 10 లక్షలు వాటర్ వర్క్సుకు యిచ్చారు. ఒక లక్ష రూపాయలు ఎలక్ట్రిసిటికి యిచ్చారు. అవి యిచ్చిన తరువాత రిసెంట్లీ 1988 లో రెండు లక్షలు రోడ్స్ వేయడానికి యివ్వడం జరిగింది మునిసిపల్ కార్పొరేషన్‌కు. ఏదైతే ప్లాట్సు ఎలాట్‌మెంటు జరిగిందో–అప్పటి మునిసిపల్ మంత్రి సరోజినీ పుల్లారెడ్డి గారి సమక్షములో లాటరీ ద్వారా అన్ని ప్లాట్స్ ఎలాట్‌మెంటు చేయడం అయింది. అంతవరకు ఎవరికి ఎక్కడ ప్లాట్సు వున్నవనే విషయం తెలియదు. లాటరీలో వచ్చిన నెంబర్సు తీసుకొని వెళ్లి చూశారు. ఇవాళ సొసైటీవి పంక్షన్ గాకుండా యూ ప్రభుత్వం ఒక విధంగా ఎంక్వయిరీ అని పెట్టి–దాని మీద ఎవరో కంప్లయింటు చేశారని ఎంక్వయిరీ పెట్టి–కంప్లీటుగా జన్యుయన్ ప్లాటు హోల్డర్స్‌కు కూడ పర్మిషను లేకుండా చేస్తున్నారు. కొంత మంది ఎక్స్ ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. ఎంలు యిండ్లు కట్టుకున్నారు. కాని మిగతా వారికి కట్టుకోడానికి పర్మిషను యివ్వడం లేదు. తరువాత అది కోర్టుకు పోయిందనే నెపముతో కంప్లీటుగా పెండింగ్‌లో పెట్టారు. రెండు సార్లు జనరల్ బాడీ అయింది ఎం. ఎల్ ఏస్.ది–ఎక్స్ ఎం ఎల్ ఏస్‌ది. దాని విషయములో మేము ముఖ్యమంత్రిగారికి కూడ ఒక మెమోరాండం యిచ్చాము–రీసెంట్లీ–ముఖ్యమంత్రిగారు చెప్పారు–గాడిదని గుర్రాన్ని ఒకే దగ్గర ఎట్లా పెట్టారయ్యా, జనియన్ ప్లాట్ హోల్డర్సుకు ఎందుకు యివ్వలేదు వెంటనే జన్యుయన్ ప్లాటు హోల్డర్సుకు రిలీజు చేయమని ముఖ్యమంత్రి గారు మా సమక్షములో వారి పి. ఎ. గారికి, వారికి, ఆదేశాలు యివ్వడం జరిగింది. అయినప్పటికి యూ రోజు వరకు ప్లాట్సు ఎవరికి కూడ రిలీజు చేయ లేదు. 1980 నుండి యిప్పటి వరకు అంటే 1989 సంవత్సరము వరకు చూస్తే ఎంత కాస్ట్ పెరిగి పోయింది ? ల్యాండ్ కాస్ట్ పెరిగిపోవడమే గాకుండా స్టీల్, సిమెంటు మిగతా అవ్ని మెటీరియల్స్ కాస్ట్ పెరిగి పోయింది. ఇవాళ యిల్లు కట్టుకోవాలంటే అప్పటికి యిప్పటికి డిఫరెన్స్ డబుల్ అయిపోయింది. యిబ్బందికి గురి అవుతున్నారు. కాబట్టి యిప్పటికైనా దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. వారిని యిదివరకే ఎప్రోచ్ అయినాము. ఎవరైతే మోసం చేశారో వారిని మీ ప్రభుత్వం కఠిన శిక్ష విధిస్తే మాకు

క్రైడ్ చేస్తే వారిమీద కూడా యాక్షను తీసుకోండి. మా మీద యాక్షను తీసుకోకూడదని చెప్పి కేవలం వారే కోర్టుకుపోయి స్టే తెచ్చుకున్నారు. కనుక దయచేసి ప్రభుత్వం జెన్యుయిన్ ప్లాట్ హోల్డర్సుకు వెంటనే రిలీజుచేసి వారు ఇళ్లు కట్టుకొనడానికి పర్మిషను ఇప్పించి వారికి ప్రభుత్వం నుంచి—డిపార్టుమెంటునుంచి లోన్సు ఇప్పించి సహాయం చేయాలని కోరుతున్నాను. అప్పుడు మేము బెటర్‌మెంటు చార్జెస్ కూడా కట్టాము. అప్పుడు ఈ సొసైటీ తరపునుంచి బెటర్‌మెంటు చార్జెస్ క్రింద 28 లక్షల రూపాయలు కట్టడం జరిగింది. ఈ వేళ తిరిగి బెటర్‌మెంటు చార్జెస్ కట్టాలని అంటే మేము కట్టలేము. ఇళ్లు కట్టుకోలేని పరిస్థితులలో మళ్లీ బెటర్‌మెంటు చార్జెస్ కట్టాలని అంటే మేము వ్యాపారం చేసేవారం కాదు. ఈ విధంగా డబ్బులు అడిగితే మేము కట్టుకోలేము. ఇది వరకు బెటర్‌మెంటు చార్జెస్ కట్టాము కనుక ఇప్పుడు మరల బెటర్‌మెంటు చార్జెస్ లేకుండా అది రిలీజు చేసి కన్‌స్ట్రక్షను చేసుకునే అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, ఈ వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌసింగు సొసైటీ విషయంలో ప్రభుత్వం ఆలోచన పిద్దాంతపరంగా, న్యాయపరంగా సాగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ సొసైటీ విషయంలో ఎంక్వయిరీ చేయడం జరిగింది. దాని రిపోర్టు పెద్ద వాల్యూం వచ్చింది. అది మీ టేబుల్ మీద ఇప్పుడే పెట్టబోతున్నాను. ఈ కుంభకోణంలో పెద్ద పెద్ద వారంతా ఉన్నారు, పేర్లు అక్కర లేదు. దాని విషయంలో కట్టుదిట్టంగా అమలు చేయడానికి మనందరియొక్క ఆదర్శం అవసరం. ప్రభుత్వపరంగా తీసుకున్నటువంటి ఈ సౌకర్యాలను దుర్వినియోగం చేసారు. పేద ప్రజల కోళ్లకొట్టి కేవలం ఈవాడు రాజకీయపరంగా ఆ సొసైటీ నిర్వహించడం జరిగింది. దీని విషయంలో సరైనటువంటి, సమగ్రమైనటువంటి రిపోర్టు వచ్చిందని తమకు మనవి చేసాను. అది మీ టేబులు మీద పెట్టిస్తాను. దీని విషయంలో ఒక జడ్జిగారిని అప్పాయింటుచేయించి పూర్తిగా జుడిషియల్ ఎంక్వయిరీ క్రింద ఎవరికి ఏవిధమైనటువంటి న్యాయం జరిపించాలో అది పూర్తిగా జరిపిస్తానని తమద్వారా గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్):— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన వివరణలతో ఏకీభవిస్తూ కొన్ని జరిగినటువంటి కుంభకోణాల గురించి చెప్పదలచుకున్నాను. ఈ సొసైటీకి నేను పొండరు సభ్యుడిగా చాలకాలం నుంచి ఉన్నాను. నాతో ఉన్నటువంటి సభ్యులు కొంతమంది ఏదోరకంగా బెనిఫిట్ పొందారు కాని మాలాంటివారికి సమయానికి డబ్బు లేనటువంటివారికి ఆ స్కీములో కొంత అన్యాయం జరిగింది. ఆ తరువాత మంత్రిగారు చెప్పినట్లుగా కమిటీని వేసారు, విచారణ జరిగింది. విచారణలో న్యాయం జరుగుతుందని మేము కూడా ఆలోచించాము. ముఖ్యమంత్రిగారు విచారణ రిపోర్టు అధ్యక్షులవారి దగ్గర పెడతామని అన్నారు, చూస్తూ కుంటాము. కాని చూస్తూనున్నంతమాత్రాన సమస్య పరిష్కారం కాదు. దీనిమీద గవర్నమెంటు స్ట్రాంగ్‌గా ఉండాలని మా కోరిక. విచారణలో మమ్ములను పిలిపించారు, మేము పోయాము. పోయిన తరువాత మీకు 164 ప్లాట్స్ ఉంది, దానివి ఎవరూ మూవ్ (సాక్షీవ్ చేయలేదని అన్నారు. ఆ విధంగా కృష్ణస్వామి గారి రిపోర్టులో ఉంటే పరవా

లేదు, నేను చూడలేదమకోండి. అంతకుముందు డబ్బు కట్టమని అన్నారు, డబ్బు లేక నేను తాత్సారం చేసాను. నేను ఇన్‌సిస్టు చేయడం లేదు కాని ఇందులో జరిగినటు వంటి కుంభకోణాలను బైటకు తీసుకొని రావాలి. నాకు రాలేదనే సమస్య కాదు. వారు లేదు, ఎవరికి చెప్పుకోలేదు. ఇస్తామని అన్నారు, 164వ ప్లాట్ ఉందని అన్నారు. ఆ ప్లాట్ దగ్గరకుపోతే ఎవరో ఇల్లీగల్‌గా ఆక్రమించుకొని ఉన్నారు. ఇల్లు కూడా కట్టలేదు. ఆ రిపోర్టులో సరైన విచారణ జరిగి ఉంటే పరవాలేదు కాని ఆ విచారణలో కూడా కొంత మాల్‌ప్రాక్టీస్ జరిగింది. ఆలాగ జరిగి ఉంటే శ్రీ ఎన్. టి. రామారావు గారు చెప్పలేరు, మేమూ చెప్పలేము. దొంగనోట్లా వ్రేలు పెడితే కొరికినట్లుగా ఉంది. ఆ 164వ ప్లాట్ దగ్గరకుపోతే ఎవరో ఉన్నారు, ఫిజికల్‌గా మేము వారిని తోసివేయలేము. గవర్నమెంటు మీద డిపెండ్ కావలసిందే. గవర్నమెంటు న్యాయాన్యాయాలను విచారించవలసిందేనని మనవి చేస్తున్నాను. శ్రీ నరసింహారెడ్డిగారు చెప్పింది అక్షరాల నిజం. నోరు లేనటువంటి వారికి అన్యాయం జరిగింది. ఇస్తామన్న వారికి ఆ భూమి మీద ఎవరో ఉన్నారు. మా సభ్యుల పేర్లతో కొంతమంది బినామీగా రిజిస్ట్రేషన్లు చేయించుకొనడం జరిగింది. ఇక్కడున్నటువంటి స్టాఫ్ కూడా దీనిలో కుంభకోణం చేసిందని చెబుతున్నాను. ఆ స్టాఫ్‌ను మాతో కలిపారు. ఒక్కొక్కరు 4 ప్లాట్స్ తీసుకున్నారు. మా నోళ్ళు కొట్టి అసలు వీరు తీసుకోవడం ఏమిటి? శాసన సభ్యులు అంటే అమాయకులా? ఒక్కొక్కరు 10 ప్లాట్లు తీసుకుంటే—వాళ్లు అంత మొనగాళ్లా? మేము చిన్న వాళ్లం. చిన్నవాళ్ల నెత్తిన పెద్దవాడు కొడితే, పెద్దవాడి నెత్తిమీద పెద్దమాళ్లు కొట్టినట్లుగా ఉంది. అసలు వీరందరూ తలా 5, 10 ప్లాట్లు తీసుకొని అసలు ఉన్నవాడినే కాలగర్భంలో కలిపే విధానం ఇది. ఈ వెంకటేశ్వరా కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో జరిగినటువంటి అన్యాయాలను బహిర్గతం చేయాలి. ఆ రిపోర్టు పైన ఫాలోఅప్ యాక్షను ఉండాలి. ఉండి దానిని ఎవరైతే ఇల్లీగల్‌గా ఆక్రమించి ఉన్నారో వారిని వెంటనే వెకేట్ చేయించాలి. దానికోసం గవర్నమెంటు పూర్తికావాలి. అప్పుడే మీ విచారణ కమిటీకి న్యాయం జరుగుతుంది. వాస్తవంగా ఎవరైతే అన్యాక్రాంతానికి గురైనారో వారికి న్యాయం చేకూర్చండి. శాసన సభ్యులలో ఉన్నవాడికి ఇవ్వబోకండి, సర్వేచేయించి, లెక్కచేయించి, వాడి స్థితిగతులు చూడండి—ఆ పార్టీ ఈ పార్టీ అవకుండా. దీనిని ఆ విధంగా పరిష్కారంచేస్తే ప్రభుత్వానికి క్రెడిట్ ఉంటుంది. వేసినటువంటి కమిటి సార్థకం అవుతుంది, రిపోర్టు సార్థకం అవుతుంది. వెంటనే దాని పైన ఫాలోఅప్ యాక్షను కావాలి. దానిపైన గవర్నమెంటు ఆమోదముద్ర తెర్చి చెప్పడం మంచిదని మనవి చేస్తున్నాను.

ఉ. 10-00

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఇదివరకే మనవి చేశాను తమ టేబుల్ మీద పెట్టడం, అంటే—వారందరూ వివరాలు తెలుసుకోవచ్చు అక్కడ. వ్యాయవరంగా గానీ, ధర్మబద్ధంగా గాని దీని విషయంలో అమలు చేయడం జరుగుతుంది. తుచ తప్పకుండా అని మనవిచేశాము. ఎంతో కష్టం మీద ఆ కమిషన్ నిర్వహించడం—ఎంతో మంది పెద్దలు అందరూ కూడా మీ ప్రాణాలు తీస్తాం, అది తీస్తాం అని పిటిషనర్స్ లెటర్స్ ఆ కమిషన్‌కు వ్రాయడం దినదినం ఆయన మృత్యు ముఖంలో నిక్షిప్తమై చేయడం ఎంతో ఉదాత్తంగా ఆయన నాకు రిపోర్టు సమర్పించారు మీ

టేబుల్ మీద పెట్టిస్తున్నాను కాబట్టి గౌరవనీయ సభ్యులందరూ దానిని పరిశీలించవచ్చు. ఒక న్యాయాధిపతిని దీనిని అమలు చేసే విధానంలో వేస్తానని మనవి చేశాను. మీకు ఏమన్నా అనుమానాలు ఉంటే రిపోర్టులు ఇవ్వవచ్చు. ఏమి అనుమానించ వలసిన అవసరం లేదు. వెంటనే అమలు చేసే బాధ్యత స్వీకరిస్తున్నాను ప్రభుత్వపరంగా అని వారికి సవినయంగా తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :— ఎవరు ఎవరిని చంపుతారో, ఎవరికి ఎంత బాహు బలం ఉంది, ఎవరికి ఎంత శక్తి సామర్థ్యాలు ఉన్నాయి అనే విషయం తరువాత గానీ ముందు ఇల్లిగల్ ఎన్‌క్రోచర్స్ ఎవరైతే వున్నారో వారిని తొలగించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి—ప్రభుత్వం పని అది.

శ్రీ ఎన్. టి. రామారావు :— దీని విషయంలో పూర్తిగా వివరాలు నాలుగు వాల్యూమ్స్‌లో ఉంది—ఒక సమ్మరి తమ టేబుల్ మీద ఇప్పుడే పెట్టిస్తాము—అమలు విషయంలో ఎవరికి అనుమానాలు అవసరం లేదు. ఎవరైతే ప్రభుత్వం తలపెట్టిన విధానాన్ని కేవలం స్వార్థంతో దురుపయోగం చేశారో వారిని బయటపెట్టించే బాధ్యత పూర్తిగా ఎవరైతే దురదృష్టకరమైన విధానాన్ని ప్రజాస్వామ్యంలో ఈ విధంగా ప్రజలను నష్టపెట్టారో వారందరి మీద న్యాయసంబంధంగా చర్య తసుకోవటం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈ ఫోర్ వాల్యూమ్స్ కూడా ఇప్పుడే తమ దగ్గరకు పంపిస్తున్నాను.

(నాలుగు వాల్యూమ్స్‌ను స్పీకరుగారి దగ్గరకు పంపించారు)

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ముఖ్యమంత్రి గారు, వారే చెప్పారు మేము మెమోరాండం ఇవ్వడానికి వెళ్లినప్పుడు—గాడిదను గుర్రాన్ని ఒక బగ్గర ఎట్లా పెట్టారు అని, జినైన్ ప్లాట్ హోల్డర్సుకు వెంటనే రిలీజు చేయమని, మా సమక్షంలో మేము డెలిగేషన్ వెళ్తే చెప్పారు. ఈరోజు వరకు అక్కడ ఏక్షను జరగడం లేదు. దీని వెనక చాలా పెద్ద చేతులు ఉన్నాయి—ముఖ్యమంత్రిగారు ఏమో అనుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారు న్యాయంగా ఆలోచిస్తే జినైన్ ప్లాట్ హోల్డర్సుకు ఎందుకు ఇవ్వరు? నిన్ననే మంత్రిగారు చెప్పారు—400 ప్లాట్స్ జినైన్‌వి ఉన్నాయని, 100–180 ప్లాట్లు బోగస్ ఉన్నాయని. వాటి మీద చర్య తీసుకోండి—జడ్జిని ఎవరిని అయినా పెట్టండి—ఫ్రాడ్ చేసిన వారి మీద ఏక్షన తీసుకోండి—ఏ కమిటీ సభ్యులు అన్యాయం చేశారో వారిపై చర్య తీసుకోండి. మేము ఏం పాపం చేశాం? —మా పరిస్థితి ఈ పదేళ్ల నుంచి ఎవరూ పట్టించుకోవడం లేదు. మేము డబ్బులు కట్టాము—నేను 9 వేల రూపాయలు ఎక్స్‌ట్రా కూడా కట్టాము. అవలు చెన్నారెడ్డి గారు హడ్కో స్కీము ద్వారా ఓన్ యువర్ హవుస్ క్రింద ఇళ్లు కడ్తామన్నారు—మా దురదృష్టమో, ఆయనదురదృష్టమో ఆయన వెళ్లిపోయాడు. ఆ స్కీము డిసైర్ చేసేసి ఎవరికి వారికి ప్లాట్స్ రిజిస్టర్ చేసి ఇస్తామన్నారు. మాకు రిజిస్ట్రేషన్ అయిపోయింది — లాటి ద్వారా ప్లాట్స్ ఎలాట్‌మెంట్ అయిపోయింది. అయ్యాక ఇవన్నీ — కుంభకోణాలు అన్నీ వచ్చాయని చెప్పారు కుంభకోణాలను మేము సమర్థించడం లేదు. వారి పైన ఏక్షన తీసుకోండి. — కటినాతికటినమైన చర్య తీసుకోండి. కానీ ఎవరికి న్యాయంగా ఎలాట్‌మెంట్స్ అయ్యాయో వారికి చెందవే

రిలీజు చేయండి – ఇళ్లు కట్టుకోనివ్వండి. ఎవరైతే ఫ్రాడ్ చేశారో వారి మీద జడ్జిని వేయండి – న్యాయ విచారణ చేయండి – మాకు అభ్యంతరం లేదు. డెవలప్‌మెంట్ చార్జెస్ గురించి 28 వేల రూపాయలు కట్టాము – మళ్లీ ఇప్పుడు కట్టాలంటే ఎక్కడ నుంచి కడతాము? న్యాయం కాదుకదా? వాటర్ వర్క్సుకు 10 లక్షల రూపాయలు కట్టారు, ఎలక్ట్రిసిటీ బోర్డుకు లక్ష రూపాయలు కట్టారు సొసైటీ నుంచి ఎనిమిదిన్నర లక్షల రూపాయలు ప్రభుత్వానికి కట్టాము. రిజిస్ట్రేషను అయిపోయింది – అయిపోయాక ప్రభుత్వం కావాలని ఇన్ని ప్లాట్సు ఆపడం ముఖ్య మంత్రిగారికి న్యాయం కాదు. వారు ఇచ్చిన ప్రామిస్ ప్రకారంగా జినైన్ ప్లాట్ హోల్డర్సుకు ఎప్పుడు రిలీజు చేస్తారు? కోర్టు ఉందంటే బోగస్ వారి కొరకు– జినైన్ వారికి కోర్టు అడ్డం రాదు – కనుక జినైన్ వారికి ఎప్పుడు రిలీజు చేస్తారు? ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :— నరసింహారెడ్డిగారు రెండు విషయాలు చెప్పారు– ప్లాట్స్ రిలీజు చేసే విషయంలో ఇప్పుడే చెప్పాను – సమగ్రమైన రిపోర్టు తమ టేబుల్ మీద పెట్టించాను. వెంటనే దీని విషయంలో ఎవరైతే జినైన్ ఉన్నారో వారందరికి వెంటనే ప్లాట్స్ రిలీజు చేయడం జరుగుతుంది. కమిషన్ ఉండగా ప్రభుత్వం చొరవ తీసుకుని కొంతమందికి రిలీజు చేయడం, కొంతమందికి రిలీజు చేయకపోవడం అనేది బాగుండదు. అందరికీ సరైన న్యాయం జరగాలి కాబట్టి ఎవరైతే నిర్దిష్టమైన పద్ధతిలో ఉన్నారో వారందరికి ప్లాట్స్ వెంటనే రిలీజు చేయడం జరుగుతుంది. రెండవ విషయంలో రాయితి అన్నారు—రిజిస్ట్రేషను, విషయంలో ఈనాడు ధరకు రిజిస్ట్రేషను చేయాలంటే వీలులేదు. ఎందుకంటే కోఆపరేటివ్ బాడీ కట్టిన డబ్బెంతో నిర్దిష్టంగా ఉన్నప్పుడు ఈనాడు మార్కెట్ ధరనుబట్టి రిజిస్ట్రేషను చేయమనడం బాగుండదు. ఏ ధరకైతే వారు కొన్నారో ఆ ధరకె తప్పకుండా రిజిస్ట్రేషను జరగాలి. కేవలం ఒక తేదీ మనస్సులో పెట్టుకొని, ఆ తేదీ గడువు ధాటింది కాబట్టి, ఈనాడు మార్కెటు ధరనుబట్టి రిజిస్ట్రేషను చేసుకోండి అనడం మాత్రం సబబుగా లేదని చెప్పడం జరిగింది. ఇది కూడా గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. డెవలప్‌మెంట్ చార్జెస్ విషయంలో ఇదేమో ప్రభుత్వానికి వచ్చేదికాదు పెట్టేదికాదు. వారికి ఏమి సంక్రమించాలో – వాటర్ సప్లయ్ కానివ్వండి, పవర్, డ్రయినేజి ఏంత అవుతుందో వారు కంట్రిబూట్ చేసుకొనేది గాని ప్రభుత్వం లాభం సంపాదించుకునేది కాదు కనక దాని విషయంలో సభ్యులకు తెలియజేస్తున్నాను. It is a cooperative society. Let them go into the matter and then let them know what is needed for its real development. అంతకు మించి మనవి చేసేది లేదు. జినైన్ ప్లాట్ హోల్డర్సుకు ఆ ప్లాట్సు వారికి వెంటనే రిలీజు చేయాలి – వారికి కట్టుకోవడానికి సౌకర్యం కలిగించాలి అని తెలియజేయ బడుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :— నాకు ప్లాట్ ఎలాట్ చేశారు. .....

మిస్టర్ స్పీకర్ :— వాల్యూమ్సు ఉన్నాయి – ఇది స్టడీ చేయండి – దీనివల్ల ఫర్దర్ విచారం వస్తుంది. అప్పుడు – you can put questions రిపోర్టులు ఉన్నాయి కదా – పరిశీలించండి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :– మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నది – ఒరిజినల్‌గా ఎమ్మెల్యేలకు ఇతరులకు కేటాయించిన లిస్టును సభా సమక్షంలో పెట్ట వలసిన అవసరం ఉంది. ఎవరికైతే ప్లాట్స్ ఎలాట్ చేశారో – డబ్బు కట్టారో – నేనూ డబ్బు కట్టాను – కట్టిన తరువాత ప్లాట్ లేదంటే డబ్బు వాపస్ తీసుకున్నాను – ఇటువంటి వారు కూడా చాలామంది ఉన్నారు – కాబట్టి ఒరిజినల్ లిస్టు ప్లాట్స్ ఎలాట్ చేసింది సభా సమక్షంలో పెట్టిన తరువాత ఒరిజినల్ లిస్టు ప్రకారం ఎవరికైనా ప్లాట్స్ దొరకకపోతే వారికి వెంటనే ఆ ప్లాట్స్ ఏలాట్ చేసేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

మిస్టర్ స్పీకర్ :— మీరు రిపోర్టు చూడక ముందే అడిగితే ఎలా? దానిలో ఏన్నో విషయాలు ఉన్నాయి.....

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— నివేదిక అమలుచేసేది ప్రభుత్వం.....

మిస్టర్ స్పీకర్ :— కాబట్టి నివేదిక చూడండి – చూసి అడగండి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— ఒరిజినల్‌గా ప్లాట్స్ ఎవరికి ఎలాట్ చేశారో ఆ లిస్టు కూడా లేదు. నివేదిక సారాంశంలో వారు స్పష్టంగా చెప్పారు — ఏవిధంగా వాటిని ఎట్లా చేశారు — బలవంతంగా రిజిస్ట్రేషను చేశారు. కుతంత్రం చేశారు అని — ఇవన్ని నివేదికలో ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: నివేదిక చూసిన తరువాత మీకు ఏమన్నా అనుమానాలు ఉంటే అడగండి — ఇప్పుడు కాలయాపన తప్పితే ఏమిలేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి:— ఇది ముఖ్యమైన ప్రశ్న—నాలుగు వాల్యూమ్స్ పెట్టారు – కనుక మీరు చెప్పినట్లు పోస్టుపోన్ చేయడం బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :– వాల్యూమ్స్ చూడండి– సమగ్రంగా ఉన్నాయి... .....

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి: అంతవరకు పోస్ట్‌పోన్ చేయమని కోరుతున్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్, దానిలో లేని కొత్త విషయం — రిపోర్టు ఇచ్చారు— ఆది చూసిన తరువాత సప్లిమెంటరీస్ అవసరం అయితే వేస్తారు — ఇప్పుడు మిగతా ఎమ్మెల్యేలకు కూడా ఇళ్ల స్థలాలు చూపుతామని, ఇళ్లు కట్టిస్తామని చెప్పారు— వాటి విషయం ఆలోచన ఉందా?

శ్రీ ఎన్ టి రామారావు: గతంలో తీసుకున్న గోతులు పూడ్చుకుందాం — ప్రస్తుత సంగతి తరువాత ఆలోచిద్దాం.

Mr. Speaker :—I am Postponing this Question.

ఉ. 10–10 శ్రీ కె. ప్రభాకరరావు :—400 మంది ఏ గొడవలు లేనటువంటి జన్యూయన్ కేసెస్‌కు సంబంధించినవి, వెంటనే రిలీజ్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు ధీని మీద జడ్జిని ఎప్పాయింట్ చేస్తామన్నారు. అందులో వీటిని వెంటనే రిలీజ్ చేసే దాంకి టరమ్సు అండ్ రిఫెరెన్సులో ఇంక్లూడ్ చేస్తారా?

Mr. Speaker :—The Chief Minister has already said. Genuine plots would be released, and those cases which are suspect and

malafide would be enquired into. మాలిఫైడ్—చేతులు మారిన కేసులు యిందులో చేర్చరు.....

శ్రీ కె. ప్రభాకరరావు :—ఒన్లీ జన్యుయన్ కేసెస్ గురించి అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—జూబ్లీ హిల్స్ సొసైటీలోను, వెంకటేశ్వర సొసైటీ లోను యం.ఎల్.ఏస్ ప్లాట్సు ఎలాట్ చేసినారు. దరఖాస్తులు కొంతమంది దీని గురించి పెట్టినారు. నేను దరఖాస్తు ఏమీ పెట్టలేదు. ఎం.యల్.ఏ. ల వారి కుటుంబ సభ్యులను హైదరాబాదులో యిళ్ళులేని వారిని ఈ మధ్యన ఆప్షను అడిగారు. నేను దరఖాస్తు పెట్టలేదు కాబట్టి స్వేచ్ఛగా కొన్ని విూటింగులు ఎటెండు అయ్యాను. మీరు వాలుగు ఏండ్లు అయినా ఈ నేరము చేసిన వారి మీద ఎందుకు మీరు కేసులు పెట్టరు ? జన్యుయన్ కేసులు విషయంలో రిలీజ్ చేస్తామని చెప్పారు. బాగానే ఉంది. పైము బౌండు పెట్టండి. నేరము చేసిన వారిని కఠినముగా శిక్షించండి. యింకా యం.యల్.ఏస్ కు యిళ్ళు యివ్వడము విషయంలో మెటరీయలైజ్ కాలేదు. కమిటీ స్థాపించారు. యిక్కడే ముఖ్యమంత్రిగారు ఉన్నారు కాబట్టి మరల వారు దొరుకుతారో లేదో తెలియదు కాబట్టి దీనికి వెంటనే సరియైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :—గౌరవనీయులైన రామచంద్రారెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ విషయంలో యిప్పుడే జడ్జిగారిని ఏర్పాటు చేస్తాను అని చెప్పారు. దీనికి మూడు నెలల కాలపరిమితి విధించి దీని విూద చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. యిళ్ళు సంగతి చెప్పారు. మా ప్రభుత్వం యొక్క సిద్ధాంతం వేరు. ప్రజాస్వామ్య విధానం—ఆలోచించినప్పుడు కొన్ని రకాలుగా ఆలోచించాము. మేము నిర్ణయం తీసుకోలేదు. హౌసింగు బోర్డు కోటాలో శాసనసభ్యులకు 5 పర్సంటు కోటా ఉంది. దానిని ఉపయోగించుకోడానికి అభ్యంతరము ఉండనక్కరలేదు. దానిని మించి ఆలోచించినప్పుడు ప్రభుత్వము ఆలోచిస్తుంది. ఉన్న సౌకర్యాలు పొందవచ్చును. దీనిని కూడా—టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో యిచ్చి మూడు నెలల లోపల చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—వెంకటేశ్వర హౌసింగు సొసైటీలో 600 గజాలు చొప్పున యం.యల్.ఏ. లకు ఎలాట్ చేశారు. జూబ్లీ హౌసింగు సొసైటీకి 1400 ఎకరాలు యివ్వడం జరిగింది. యిందులో చాలా అవకతవకలు జరిగినవని నేను ముఖ్యమంత్రిగారికి పర్సనల్‌గా మెమోరాండము యివ్వడం జరిగింది. ఐ.ఏ.యస్. ఐ.పి.యస్. అధికారులకు, బిజినెస్‌మెన్‌కు 1500 గజాలు సొసైటీతో సంబంధము లేకుండా గజము 15 రూపాయలు చొప్పున యివ్వడం జరిగింది అక్కడున్న ప్రెసిడెంటుగారు. దీని విషయంలో ముఖ్యమంత్రిగారిని జుడిషియరీ ఎంక్వైరీ జరిపించమని కోరుతున్నాను.

శ్రీ యన్. టి. రామారావు :—దీనికి యింకొక దానికి సంబంధించి లేదు. జూబ్లీ హౌసింగు సొసైటీ, అది వేరే సొసైటీ. దానిలో నిర్ణయాలు ఏమిటో..... It is only about Sri Venkateswara Housing Co-Operative Society. The Report is being Placed.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—అదీ కూడా దానికి సంబంధించే ఉంది. .....ప్లాట్లు యిచ్చినారు ముఖ్యమంత్రిగారికి సంబంధించినవి. .....

శ్రీ యన్. టి. రామారావు :—దీని విషయంలో నియమాలు వేరు, దాని విషయంలో నియమాలు వేరు. వెంకటేశ్వర సొసైటీ యం. యల్.ఏస్‌కు సంబంధించి వరదని చెప్పను. రిపోర్టు స్పీకరుగారి టేబుల్ మీద పెట్టాను. దాని విషయం అవసరం వచ్చినప్పుడు ఆలోచించడం జరుగుతుంది. దానికి దీనికి సంబంధము లేదని స్పష్టం చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—యం. యల్. ఏస్ గురించి ఈ సొసైటీని ఏర్పాటు చేసినవారు—యిది వేరు—అది వేరు అంటే ఎట్లాగు ? దీని గురించి నేను మెమోరాండము యివ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—జన్యుయిన్ ప్లాట్ల విషయంలో రిలీజ చేస్తామని చెప్పారు.

శ్రీ నాయని నరసింహారెడ్డి :—గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు జన్యుయిన్ ప్లాటు హోల్డర్సు రిలీజు చేస్తామని మా దగ్గర 30 రూపాయలు చొప్పున కట్టించుకున్నారు. జర్నలిస్టులకు అయిదు రూపాయలకే యిచ్చారు. ఆ తరువాత జనార్దన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఐ.ఎ.యస్, ఐ.పి.యస్. అధికారులకు గజము 15 రూపాయలకే యిచ్చినారు. వాళ్ళకు, వాళ్ళకు తక్కువకు యిచ్చి మా దగ్గర 30 రూపాయలు వసూలు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు చెప్పారు కదా అని కట్టాము. 25 లక్షల రూపాయలు డెవలప్‌మెంట్ చార్జెస్ కట్టివారు. ముఖ్యమంత్రిగారు దానితో సంబంధము లేదని చెప్పడం న్యాయం కాదు. వీటికి పర్మిషను యిచ్చి కన్‌స్ట్రక్షన్సు గురించి లోన్సు పదుపాయాలు ఏర్పాటు చేయాలి. లోన్సు ఆటోమాటిక్‌గా ఏర్పాటు చేస్తారా ? తెలుగుదేశం ప్రభుత్వం ఐ.ఎ.యస్, ఐ.పి.యస్ అధికారులకు ప్లాట్లు యివ్వడం పూర్తిగా.....

శ్రీ యన్. టి. రామారావు :—జూబ్లీ హౌసింగు సొసైటీలో జరుగుతున్నవని చెప్పడం—చెప్పడం కాదు, మాట్లాడడం కాదు—ఏమైనా ఉంటే వ్రాసి యివ్వండి. I will cancel immediately if any I.A.S. Officer has been shown any special consideration.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :—వ్రాత పూర్వకంగా యిదివరకు ముఖ్యమంత్రిగారికి మెమోరాండము యిచ్చినాను. అక్కడ ఎన్నో అన్యాయాలు జరుగుతున్నవి. కుంభకోణాలు జరుగుతున్నవి. 15 రూపాయలకే వారికి యివ్వడం జరిగినవి. లాండు గ్రాబర్సుకే యిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యములో జరుగుతున్నవి. జుడిషియల్ ఎంక్వైరీ జరిపించండి.

Mr. Speaker :—It is already answered. No more supplementaries.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి :—ముఖ్యమంత్రిగారి బంధువులు ఉన్నట్లు తెలిసినది.

Sri. N.T. Rama Rao :—I am very sorry for what Mr. Janardhan Reddy has said. What he is mentioning has got no connection with the Question at hand.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—జుడిషియల్ ఎంక్వైరీ వేయమనండి. ఛాలెంజి. వాళ్ళకు సంబంధము ఉంది.....

శ్రీ సి. ఆనందరావు :—ఆధ్యక్ష, గౌరవ సభ్యులు యిష్టము వచ్చినట్లు మాట్లాడడం—సమంజసం కాదు.....

మిస్టర్ స్పీకర్ :—అది వాస్తవం కాదు. 30 సంవత్సరాలు క్రిందట ఏర్పాటు చేసినటువంటి సొసైటీలు సమయంలో అప్పటో ఈ తెలుగుదేశం పార్టీ లేదు. ఈ ముఖ్యమంత్రిగారు లేరు. ఏదైనా ఉంటే చెప్పండి. He will institute enquiry.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :—ఎన్నో సార్లు యిచ్చాను. మీ దగ్గర యిచ్చి ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ :— .....యివ్వండి. ఎడ్మిట్ చేస్తాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న—వాగ్రూప సమాధానములు ముగిసినవి.

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్ష,—ఉదయం తమరిని కలిసాను దీని మీద ఎడ్జర్నమెంటు మోషను యిచ్చాను. కరీంనగరు జిల్లాలో అప్పుల బాధ భరించలేక ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. దాని గురించి మనం శాసనసభలో చర్చించడం జరిగింది. ఆ చర్చ జరిగిన తరువాత జిల్లాలో అధికార యంత్రాంగం స్పందించింది. సత్యనారాయణరెడ్డి గారు ఆత్మహత్య చేసుకున్నాక—యిక్కడ అసెంబ్లీలో దాని గురించి చర్చ జరిగిన తరువాత రుద్రారం మండలం కుక్కురకుంట సొసైటీ సభ్యులు రాజీనామా చేశారు. యిది జరిగిన వారము రోజుల లోపలే యింకొక ఆత్మహత్య జరిగింది. మానుకొండూరు మండలం గుంటూరు నుంచి వచ్చిన వారు వీరు—గుంటూరుపల్లి అనే గ్రామములో ఉంటున్నారు. అక్కడ ఉంటున్న విజేందర్ రెడ్డిగారు అప్పులు బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు కూడా కన్‌ఫర్మ్ చేశారు. కో ఆపరేటివ్ అధికారులు కరీంనగరు బ్యాంకుల నుంచి రెండు కోట్ల రూపాయలు బినామీ లోన్సు తీసుకున్నారు. రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రైతులకు ధైర్యము కలిగించేందుకు ఈ సభ ప్రొసీడింగ్సు ఆపి ఈ విషయం మీద చర్చను తీసుకోవాలని తమరిని కోరుతున్నాము. రాష్ట్రములో రైతుల గురించి మనం చర్చించినట్లయితే మన గురించి చర్చించారని ధైర్యము కలుగుతుంది. వారు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇండెంటెడ్‌నెస్ ఏక్ట్ అని ఉంది. వారికి రిలీఫ్ యివ్వడానికి చర్యలు తీసుకోవడం లేదు. అయిదు యకరాలు లోపు ఉన్న వారికి లోన్సు ఉంటే అవి deemed to have been Paid అని చట్టము ఉంది. కాని ఆ చట్టము అమలులో లేదు. మంత్రిగారు వెంటనే ఆ విధముగా అమలు చేసేందుకు ఆదేశాలు యిప్పించాలని కోరుతున్నాను. రాష్ట్రములో యిటువంటి దీనమైన సంఘటనలెన్నో జరుగుతున్నవి. దయచేసి చర్చకు అనుమతించండి.

Mr. Speaker:— We may take this up as 'calling Attention Motion, tomorrow, you may then speak on this. let us go to other business.

(ఇంటరప్షన్స్)

ఉ. 10-20

శ్రీ జె. పి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి):— అధ్యక్షా, నుమొక అడ్జర్న్‌మెంట్ మోషన్ మునిసిపల్ ఎలెక్షన్స్ మీద ఇచ్చాము. అది ఏకారణం లేకుండా త్రోసిపుచ్చారు. గత హైదరాబాదు, సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషన్స్‌కు జరిగిన ఎలెక్షన్స్‌లో చాలా అవకతవకలు జరిగినట్లు దానిపై [illegible] మంత్రి గారు కృష్ణారావు కమిషన్ వేశారు. అక్కడ జరిగిన అవకతవకల నుంచి ఎన్యూమరేషన్ గురించి కమిషన్ము రిపోర్ట్‌లో క్లియర్‌గా వుంది. [illegible] మంత్రి గారికి ప్రజాస్వామ్యం పైన, ప్రజాస్వామ్య విలువలపైన ఎంతో నమ్మకం లేదు. వారి క్యాబినెట్ మంత్రులు చాలా అక్రమాలకు పాల్పడ్డారని దానిలో క్లియర్‌గా వుంది. దాన్ని సభలో పెట్టించాలి. ఏ కారణం లేకుండా వాళ్ళ అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిసలో చేశారు. ఇంతకన్నా ముఖ్యమైనది మరొకటి వుందా అని [illegible] మంత్రి గారిపైన, వారి క్యాబినెట్ సహచరులపైన తీవ్రమైన ఆరోపణలున్నాయి. వాటిని ఈ సభ తెలుసుకోవలసిన అవసరం, అగత్యం వుంది. లేదా దాని మీద చర్చకయినా ఎలా చేయండి.

మిష్టర్ స్పీకర్:— దేర్ ఆర్ టు యాస్పెక్ట్స్. (ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి—నేను అత్యవసర విషయం మీద కాలింగ్ అటెన్షన్ మోషన్ ఇచ్చాను. (ఇంటరప్షన్స్)

డా. ఎం. వి. మైసూరారెడ్డి: — కృష్ణారావు కమిషన్ గురించి రూలు 77 క్రింద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. ఎపుడు అవకాశం యిస్తున్నారు.

మిష్టర్ స్పీకర్:—అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే, మిన్న, మొన్న రీసెంట్‌గా జరిగిన పబ్లిక్ ఇంపార్టెన్స్ [illegible] వెంటనే చర్యలు తీసుకోడానికి ఇదివరకే గైడ్‌లైన్స్ చెప్పడం జరిగింది. దాంట్లో ఇది కరెక్టుకాదు కాబట్టి రిజెక్ట్ చేశాను.

There is a resolution. Today I am going to consider. Tomorrow you may know I will pass order tomorrow.

డా. ఎం. వి. మైసూరారెడ్డి: — పార్లమెంటులో జరిగిన థక్కర్ కమిషన్ మీద జరిగిన విషయంపై, వెంటనే మరునాటిరోజు ఇచ్చారు. నేను 77 క్రింద నోటీసు యిచ్చి మూడు రోజులయింది.

Mr. Speker— Because you were not, there, I will have to give my Ruling tomorrow. It is a long pending issue, no hurry. ఎపుడో జరిగిన దానికి ఇపుడు నిద్రలేచి లేదుగుచూ వుంటే, దానికి ఎంతో.....(ఇంటరప్షన్స్) That is why tomorrow I am going to pass orders.

Dr. M. V. Mysoora Reddy— You are allowing the treasury benches to speak during zero Hour. we also want to.....

(Interruption)

మిష్టర్ స్పీకర్:— (ఇంటరప్షన్).....

అది పబ్లిక్ ఇంపార్టెన్స్ వుంది. కాబట్టి...(ఇంటరప్షన్) జీరో అవర్ లేదని నేను చెబుతున్నాను. టైం కీపర్ చేయాలి కాబట్టి విశ్వ ప్రయత్నం చేస్తున్నాను. thre is no zero Hour. I am not allowing. At the same time. I cannot physically stop I am requesting the Members to cooperate.

(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— అత్యంత కోట్ల రూపాయలు విలువచేసే భూమిని ఈ మధ్య కాలంలో, ఫిల్మ్‌నగర్ కో ఆపరేటివ్ హవుసింగ్ సొసైటీకి, వెంకటేశ్వర కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఎంతలో, అడేసింగా ఏదయితే మంత్రి వర్గం కోసం కడుతున్న క్వార్టర్సుకు దగ్గరగా వున్న భూమిలో గౌరవ శాసన సభ్యులు జనార్ధన రెడ్డి గారి నాయకత్వంలో దాదాపు 200 ఎకరాల విలువైన భూమిని ఆక్రమించడం జరిగింది. ల్యాండ్ గ్రాబింగ్ ద్వారా ఆక్యుపైచేసి, పాకలు వేస్తున్నారు. దానిమీద నేను కాలింగ్ అటెన్షన్ నోటీసు ఇచ్చాను. దాని మీద చర్చకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను. (ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:— జూబిలీ హిల్స్ ప్రాంతం, మరియు జంటనగరాలలో జరుగుచున్న కుంభకోణం, రోజు ఒకటి కొత్త తరహాలో ...(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— పి. జనార్ధన రెడ్డి గారి నాయకత్వములో దోపిడి జరుగుచున్నది. దీన్ని అరికట్టవలసిన అవసరం వుంది. ఎవరయినా ఆధికారులు వెళ్లితే చంపుతామని బెదిరిస్తున్నారు. దీన్ని నిరోధించడం కోసం పోలీసు వ్యవస్థ వెళ్లినా బెదిరిస్తున్నారు. ల్యాండ్ గ్రాబింగ్‌లో కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుచున్నది. (ఇంటరప్షన్)

శ్రీ కె. ప్రభాకరరావు:— గౌరవ సభ్యులు ఇక్కడున్నప్పుడు బుచ్చయ్య చౌదరి గారు ఆరోపణ చేశారు. అటువంటప్పుడు పి. జనార్ధన రెడ్డి గారికి వారు సమాధానము చెప్పుకొనేడానికి అవకాశం ఇవ్వాలి కదా? వారు ఫిజికల్‌గా ఇక్కడున్నారు. (ఇంటరప్షన్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— వారు (బుచ్చయ్య చౌదరి గారిని ఉద్దేశిస్తూ) తమరి అనుమతి పొందారా? మీ అనుమతి లేకుండా ఒక సభ్యునిపై ఆరోపణ చేయడం బాగుందా? (ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి— బుచ్చయ్య చౌదరి గారు మినిస్టర్ల ఇండ్ల దగ్గర ల్యాండ్ గ్రాబింగ్ చేసినట్లు చెప్పడం జరిగింది. వారు ఆశ్చర్యంగా వుంది. ఇంతకు ముందే పది నిముషాల ముందే జూబిలీ హిల్స్ కో ఆపరేటివ్ హవుసింగ్ సొసైటీపైన ఎంక్వయిరీ కావాలెనని అడిగినదానికి ఇపుడు ఆయన ముఖ్య మంత్రి గారి దగ్గరకు వచ్చి ఏదో మాట్లాడి పోయారు. ఏమి మాట్లాడారో తెలియదు. ముఖ్య మంత్రిగారు ఆయనతో ఏమి చెప్పారో తెలియదు. నేను ల్యాండ్ గ్రాబింగ్ చేస్తున్నానని అన్నారు. నేను ఏ ఎంక్వయిరీకయినా సిద్ధంగా వున్నాను. ముఖ్య మంత్రి గారిని జూబిలీ హిల్స్ హవుసింగ్ కో ఆపరేటివ్ సొసైటీపై, ఇంకా ఎక్కడయినా బంజారాహిల్స్ హైదరాబాదు పిటీలో, నాచారం, గండిపేట, రామకృష్ణా స్టూడియో వీటన్నిటిపై ఎంక్వయిరీ పెట్టమనండి. నేను ఏ ఎంక్వయిరీకయినా సిద్ధంగా వున్నాను. (ఇంటరప్షన్) మగతనం వుంటే యాక్సెప్ట్ చేయమనండి. (ఇంటర ప్షన్)...

మిస్టర్ స్పీకర్:—జయరాం గారు భజరంగ్ జూట్ మిల్లు గురించి రేపు వస్తుంది.

శ్రీ బుచ్చయ్య చౌదరి :—నేను ఆ ప్రాంతమంతా తిరిగి వచ్చిన తరువాత మాట్లాడుతున్నాము. దాని మీద ఎంక్వయిరీ.....

శ్రీ ఎన్. టి. రామారావు:—గౌరవ సభ్యులకు తమద్వారా మనవి చేస్తున్నాము. ప్రతిదీ రాజకీయం —పలంగా తెలియకుండా మాట్లాడుతున్నారు. జూబిలీ హిల్స్ హవుసింగ్ కోఆపరేటివ్ సొసైటీపై ఎంక్వయిరీ ఏర్పాటు చేయడం జరిగింది. ఎంక్వయిరీ చేయడం

జరుగుతూ వుంది. ఇక ముందు ఎవరికి ప్లాట్స్ ఇవ్వడానికి వీలులేదని, ప్రభుత్వము నిర్దిష్టమైన ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. తెలుసుకొని అభియోగం చేస్తే బాగుంటుంది. ఏదో ప్రతీది రాజకీయవరంగా మాట్లాడితే బాగుండదని, సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—ప్రభుత్వము వాళ్లకుంది. నేను చాలెంజి చేస్తున్నాను. జంట నగరాలలో, నాచారం, రామకృష్ణా సినీ స్టూడియో, విజయవాడ,బంజారా
ఉ. 10-30 హిల్స్‌లో, రాజమండ్రిలో బుచ్చయ్య చౌదరిగారు ఎంత ల్యాండు గ్రాబ్ చేసింది. వీటన్నింటిపై జుడిసియల్ ఎంక్వయిరీ (ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. టి. రామారావు :—ఎందుకు—రామకృష్ణా సినీ డ్యూడియో విషయం పదే పదే హెచ్చరిస్తున్నారు. దాని విషయం చూస్తే, ఇపుడు ప్రస్తుతం రాజకీయ జీవితంలోకి వచ్చిన తరువాత రామకృష్ణా సినీ స్టూడియోకు నాకూ సంబంధం లేదు. నేను 35 సంవత్సరాలు .....(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—ఈ ఛాలెంజెస్ కౌంటర్ ఛాలెంజెస్ నేను ఏమీ వర్మిట్‌చేయను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—గవర్నమెంటు వాళ్ళది ఉంది దమ్ములుంటే ఎంక్వయిరీలు పెట్టమనండి.

శ్రీ సి. ఆనందరావు :—ఈ సిటీలో ఎవరు ఏమేమి చేస్తున్నారో అందరికి తెలుసు. ప్రపంచానికి తెలుసు. ఈ ఛాలెంజెస్ కౌంటర్ ఛాలెంజసు రికార్డులోనికి పోవడం అనవసరం.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, వరంగల్లులో 600 మంది పోలీసు కాన్‌స్టేబుల్ పోస్టులు భర్తీ చేయడానికి ఫిజికల్ టెస్టులు మిగతా టెస్టులు అన్ని పూర్తి అయిపోయి ఒక్క ఓరల్ టెస్టు కోసము ప్రభుత్వము ఆ రిక్రూట్‌మెంటు ఆపుచేసింది. వేలమంది క్యాండిడేట్సు అన్ని టెస్టులు పాస్ అయి కేవలము ఓరల్ టెస్టు కొరకు చూస్తున్నారు. దీని వల్ల పోలీసులకు నష్టము వస్తున్నది. క్యాండిడేట్సుకి, గవర్నమెంటుకి కూడ ఇబ్బంది అవుతున్నది. ఆ రిక్రూట్‌మెంటుని వారు యధా ప్రకారముగా చేసుకునేటటువంటి వీలు వారికి కల్పించమనండి.

మిస్టర్ స్పీకర్ :—మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు కదా వారు చర్య తీసుకుంటారు.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలి :—వరంగల్లు జిల్లాలో కాంగ్రెస్ వారికి ఇటీవల — —

(ఇంటరప్షను)

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోతున్నారు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :—వరంగల్లు జిల్లాలో ఇటీవల కాంగ్రెస్ వారికి ఎన్నికల జ్వరం వచ్చి అక్కడ పచ్చి వెత్తురు ప్రాగే వర్ధతిలో వ్యవహరిస్తూ మూడు రోజులలో ముగ్గురిని హత్యలు చేయించారు. దీనిమీద మేము నోటీస్ ఇచ్చినాము. అది ఏమి జరిగింది?

మిస్టర్ స్పీకర్ :—అది ఎడ్మిట్ అయింది. వస్తుంది.

శ్రీ డి. కె. నరసింహారెడ్డి :—అధ్యక్షా, నేను రూలు 77 క్రింద ఒక రిజల్యూషన్‌కి నోటీసు ఇచ్చాను. చాల ఇంపార్టెంటు ఇష్యూ అది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ ఆక్టు సెక్షను 3 క్రింద ఈ శాసన సభ ఒక తీర్మానం చేయవలసిన ఆవశ్యకత ఉంది. ఎందుకంటే ఇప్పుడు మన రాష్ట్రంలో అత్యున్నతమైన వ్యాయస్థానం ముందు

ఐదు మంది న్యాయ మూర్తుల ధర్మ పీఠము ముందు ఇంతకు మునుపు ఈ ప్రభుత్వ మీద ముఖ్యమంత్రిగారి మీద ఒక రిట్ పిటీషన్ వేయడం జరిగింది. దానితోబాటు ఇంకో రిట్ పిటీషన్ కూడ వేయడం జరిగింది. రెండు రిట్ పిటీషన్‌లు పైకి చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— అది నేను ఎలా చేయడం లేదు. సుప్రీమ్ కోర్టులో ఉంది.

శ్రీ పి. ఆనందరావు :—వారికి ఇవి అన్నీ తెలుసు. ప్రచారము కొరకు మాట్లాడుతున్నారు. దీనిని ఎలా చేయడానికి వీలు లేదని తెలుసు.

మిస్టర్ స్పీకర్ :—సుప్రీమ్ కోర్టు ముందు పెండింగు ఉన్నది ఇక్కడ ఎలా చేయబడదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—ముఖ్యమంత్రిగారు ఒక వేగ్ టరమ్సుతో ఇక్కడ అగర్‌వాల్ కమిషన్ వేశారు.

(ఇంటరప్షను)

మిస్టర్ స్పీకర్ :— మీరు ఇక్కడ అంతా చెబుతున్నారు. మీరు నోటీసు ఇవ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—నేను ఒక రిజల్యూషన్ ఇచ్చాను. ఎప్పుడు వస్తుందో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :—రేపు చెబుతాను.

(ఇంటరప్షను)

శ్రీ ఎ. ధర్మారావు :—ఐదు వేల మంది అన్ ఎయిడెడ్ స్కూలు సిబ్బంది ప్రొపెషన్‌తో వస్తున్నారు. గత వాలుగు సంవత్సరాలనుంచి వారికి జీతాలు లేక అవస్థ పడుతున్నారు. గ్రాంట్సు ఇస్తామని జి.ఓ. ఇష్యూ చేసి మళ్ళీ దానిని రద్దు చేసి చంపుతోంది ప్రభుత్వం. ఇది న్యాయం కాదు. వారి గ్రాంట్సు రిలీజు చేయాలి.

(ఇంటరప్షను)

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :—మేము ప్రివిలేజి మోషన్ ఇచ్చాము. ఆ రోజు మమ్ములను సేవ్ చేయకపోయిన మార్షల్సు మమ్మల్నందరిని బయటికి పంపారు.

మిస్టర్ స్పీకర్ .—దానికి నేను రూలింగు కూడ ఇవ్వడం అయింది. దానిని మాసుకోండి.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు—I) :—గుంటూరులో జ్యూట్ మిల్లుకి సంబంధించి నేను నోటీసు ఇచ్చాను. అక్కడ ఆరుగురు ఆత్మహత్య చేసుకున్నారు. అది రెండు సంవత్సరాల నుంచి మూత పడింది. అక్కడ వారు ఆకలి చావులకు గురి అవుతున్నారు. నేను షార్ట్‌నోటీసు క్వశ్చన్ ఇచ్చాను.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: గుంటూరు జిల్లా, ముప్పాళ్ళ మండలం, నర్సేపాడుకు చెందిన శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

మిస్టర్ స్పీకర్ :—దానికి టు అవర్స్ డిస్కషన్ ఇచ్చాము. సరే మీరు ఇచ్చినవి అన్నీ ఎడ్మిట్ చేస్తాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి (నగరి) :—కో ఆపరేటివ్ లోన్సు విషయంలో చాల అవకతవకలు జరిగాయని రాయలసీమ మొత్తం మీద అని ఇచ్చాను. ప్రత్యేకంగా కడప అని అంటున్నారు. చిత్తూరు రాలేదు.

మిస్టర్ స్పీకర్ :—అది కూడ చేరుస్తాము.

శ్రీ పి. వెంకటపతి :—అన్ ఎయిడెడ్ కాలేజి సమస్యలను గురించి తమ అనుమతితో వారి పిటీషనును తమద్వారా సమర్పిస్తున్నాను.

(పిటీషన్ సమర్పించారు)

10-40 శ్రీ నాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, నా నియోజకవర్గంలో 'శక్తి ఫైనాన్స్' అనే పేరుతో లక్షలాది రూపాయలు నిరుద్యోగుల నుంచి వసూలు చేయడానికి మద్రాసు నుంచి వచ్చి ఒక కంపెనిని ఓపెన్ చేసి వసూలు చేస్తున్నారు. రిటయిర్డ్ ఆంధ్రప్రభ సబ్ ఎడిటర్ శ్రీ జి. సుందరయ్య ఆయన దగ్గర 10,000 రూపాయలు తీసుకున్నారు. ఆ విధంగా చాలామంది యువకులను కూడా మోసము చేసారు, వారు ఆఫీసు క్లోజు చేసి వెళ్ళిపోయేటట్లు ఉన్నారు. హోంమంత్రిగారికి దాని డిటైల్స్ అన్నీ కూడా యిచ్చారు. కాబట్టి హోంమంత్రిగారు దీనిమీద వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—హోంమినిష్టరుగారికి చెప్పారు. జనరల్ కేసులు యీ హవుస్‌లో ఇన్‌వెస్టిగేషన్ చేయమంటారా? తరువాత హోంమినిష్టరుగారు దీనిమీద యాక్షన్ తీసుకుంటారు.

## రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

## గుంటూరు జిల్లా, ముప్పాళ్ళ మండలం నర్సేపాడుకు చెందిన

## శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, నేను ప్రాతినిధ్యము వహిస్తున్న సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన నర్సేపాడు గ్రామ కాపురస్తుడు మా పార్టీ కార్యకర్త జెట్టి సత్యనారాయణ అనే వ్యక్తిని 13–3–1989 తేదీన ఉదయం 11–12 గంటల మధ్య గుంటూరు పట్టణంలో తాము లాయరుతో సంప్రదించి ఒక కేసులో హాజరు కావడానికి కోర్టుకు వెడుతూ ఉండగా గుంటూరు–మాచర్ల రైల్వే గేటు దాటుతున్న సందర్భంలో అదే గ్రామానికి సంబంధించిన కాంగ్రెసు పార్టీకి చెందిన దుండగులు 8 మంది పొంచి ఉండి శ్రీ జెట్టి సత్యనారాయణ అనే వ్యక్తిని హత్య చేసారు. ఈ గ్రామ ప్రాంతంలో రాజకీయంగా పేరు కలిగిన కారణం వల్ల, ఆ గ్రామంలో అనేక ప్రజాహిత సమస్యలు వచ్చి

నవుడు ఎన్నికలలోనూ, ఓడిపోయిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీవారు దిగువనుంచి, మధ్య నుంచి, పైనుంచి నాయకుల ప్రోత్సాహంతో గత రెండు సంవత్సరాల నుంచి అనేక చర్యలు సాగిస్తూ వచ్చారు. 1988 ఫిబ్రవరి నెల పంచాయితి ఎన్నికలలో అనేక విధాల ప్రయత్నం చేసి ధనం ఓడిపోయిన ముఠా సుబ్బారావు నాయకత్వములోని ముఠా 1988 సంవత్సరం మే నెల 7వ తేదీన అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో బయట ఆదమరచి నిద్రపోతున్నపుడు అ పిపినేని లింగయ్య గ్రామ సర్పంచ్‌గా పనిచేసినవారిని, రైతు నాయకుడిని మా పార్టీ కార్యకర్తను అర్ధరాత్రి హత్య చేసారు. తరువాత 1988 జూన్ 16వ తేదీనాడు 11–12 గంటల మధ్య అక్కడ హైస్కూలు భవనానికి మా కార్యకర్తలు స్లాబు వేస్తున్న సమయాన అది ఆధారంగా చూసుకొని మరొక మూలనుండి గృహ దహనాలుకు పాల్పడినందువల్ల 130 యిళ్ళు, 50 గడ్డివాములు యితర పంటలు నిమ్మతోటలు నాశనం చేసారు. ఈ విషయం సభముందుకు తీసుకురావడం జగిగింది, ఇవన్నీ జరిగిన తరువాత గుంటూరులో యీ హత్య జరిగిందంటే అన్యాయంగా ఒక రాజకీయ పార్టీని ధ్వంసము చేయడానికి దాని ప్రభావము వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతంలో ఉన్న గ్రామానికి రాజకీయ పరిణామములో తమకు నష్టం వస్తుందని అసూయతో, మా పార్టీ కార్యకర్తలను నిరుత్సాహపరచే ఉద్దేశంతో యీ దుండగులు యీ విధంగా చేస్తున్నారు. అక్కడ గృహ దహనాలు జరిగిన సందర్భంలో మేము రిలీఫ్ కాంపైన్ క్రింద పశువుల మేత గృహనిర్మాణానికి కావలసిన బొంగులు యితర వస్తువులు ఆ ఊరిలో ఉన్న ప్రజానీకానికి సహాయం చేయడం జరిగింది. ఆ సందర్భంలో కాంగ్రెసు పార్టీవారు ఇళ్ళు కూడా 2,3 కాలిపోయిన వాటికి విచక్షణ లేకుండా వారికి కూడా సహాయం చేయడం జరిగింది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

కాంగ్రెసు పార్టీవారు పై స్థాయిలో ఉన్నవారి అండ చూసుకొని 13వ తేదీన హత్య చేయడం జరిగింది. ఈ రకమైన దుర్మార్గపు చర్యలకు పూనుకున్న తరువాత కూడా, అన్ని విషయాలు యీ సభ దృష్టికి తీసుకువచ్చిన తరువాత కూడా నేరస్థులను యింత వరకూ ఒకరిని కూడా ప్రభుత్వం పట్టుకోలేకపోయిందంటే వారు అంత పకడ్బందీగా చేసారంటే అదీ వారి శక్తి అనుకోవాలా లేక యీ పోలీసు వారి అశక్తి అనుకోవాలా ? ఇటువంటివాటిమీద చర్యలు తీసుకోకపోతే, కటిన శిక్షలు పడతాయని వారికి భయం లేకపోతే యిటువంటి సంఘటనలు మరల వారు చేయడానికి అవకాశం యిచ్చినవారము అవుతాము. కాబట్టి యీ విషయంలో వెంటనే కాంగ్రెసు నిందితులపై కటిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

హోం, చరిత్ర పరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి) :– గుంటూరు జిల్లా, నర్సాపాడు గ్రామంలో 1971 నుండి రెండు వర్గాలు ఉన్నాయి. ఒకదానికి సి. పి. ఎం. నాయకత్వం వహిస్తుండగా, మరో గ్రూపుకు కాంగ్రెసు–ఐ వాయకత్వం వహిస్తున్నది.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:
గుంటూరు జిల్లా, ముప్పాళ్ల మండలం, నరసాపాడుకు చెందిన శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

1988లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సి. పి. ఎం. కాంగ్రెసు–ఐ గ్రూపుల మధ్య గట్టి పోటీ ఏర్పడింది. శ్రీ ఆర్. సీతారామయ్య (సి. పి. ఎం.) సర్పంచుగా ఎన్నికయ్యారు.

13–3–1989 తేదీన, సి. పి. ఎం. గ్రూపు నాయకుడయిన జెట్టి సత్యనారాయణ, పట్టాభిపురం పోలీసు స్టేషనులో నేరం నెం. 167/88తో ప్రమేయం ఉన్న (1) శ్రీ ఎన్. చెన్నయ్య, (2) శ్రీ ఇ. రామారావు, (3) ఎన్. అప్పారావుతో పాటు గుంటూరు సెషన్స్ కోర్టుకు వెళుతూ ఉండగా, శ్రీ నల్లపోతుల సుబ్బారావు,మరో ఏడుగురు కలిసి రైల్వే లైను వద్ద ఆయుధాలతో దారి కాచి, ఆయనను అక్కడిక్కడే నిర్దాక్షిణ్యంగా పొడిచి చంపారు. ఆరండల్‌పేట పోలీసు స్టేషనులో ఐ. పి. సి. 302 సెక్షను క్రింద నేరం నెం. 111/89లో ఒక కేసును నమోదు చేసుకోవడం జరిగింది. అది దర్యాప్తులో ఉంది.

గుంటూరు పట్టణం డి. ఎస్. పి. స్వయంగా ఈ కేసులో దర్యాప్తును చేపట్టారు. అదే రోజున శవ పంచాయతీ జరిపి, మృత దేహాన్ని శవ పరీక్షకు పంపడం జరిగింది.

నిందితులలో యిద్దరు కోర్టుకు సరెండర్ అయినారు. మిగత నిందితులను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

17–2–1989 న జరిగిన సంఘటన అనంతరం గ్రామంలో ఒక సాయుధ పికెటును ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో హింసాత్మక సంఘటనలు ఇంకా జరగకుండా నిరోధించడానికి గాను ఆ పికెటును మరింత పటిష్టవంతం చేయడమయింది. సత్తెన పల్లి డి. ఎస్. పి. పర్యవేక్షణ క్రింద అదనపు బలగాలను ఆ గ్రామానికి పంపడం జరిగింది. అంతేకాకుండా గౌరవసభ్యులు వెంకటపతిగారు చెప్పినట్లు గత ఎన్నో రోజుల నుంచి గ్రామ పంచాయతీ ఎన్నికలు తరువాత కాంగ్రెసు-ఐ పార్టీకి సంబంధించిన నల్లపోలు సుబ్బారావు, వంకాయలపాటి రాజేశ్వరరావు సి. పి. ఐ కి చెందిన సింగయ్య, రాయపాటి శీతారామయ్యలను బలపరిచారు. రాయపాటి శీతారామయ్య అనే సర్పంచుని 8–5–1988 రాత్రి కాంగ్రెసు–ఐ కి, చెందిన కాకుమాని అంజయ్య మరో నలుగురు కలిసి సింగయ్య గారిని వారి యింటి ముందు నిద్రపోతున్నప్పుడు హత్య చేయడం జరిగింది. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి కేసును రిజిష్టరు చేయడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా 16–6–1988 నాడు కాంగ్రెసుకు చెందిన రామిరెడ్డి మరో ఎనిమిది మంది కలిసి యీ విధంగా గడ్డి వాములను తగుల పెట్టారు. ఆ రోజు గాలి తీవ్రంగా ఉండడంవల్ల యిళ్లు, తోటలు అన్ని నష్టపడినాయి. గౌరవసభ్యులు చెప్పినట్లు 30 లక్షలు రూపాయల ఆస్థులు కూడా ధ్వంసము అయినాయి. ఈ సందర్భంలో సంబంధిత నిందితులను అరెస్టు చేసి కోర్టుకు పంపడం జరిగింది. ఇది రాజకీయంగా కాంగ్రెసు వారు చేస్తున్న దౌర్జన్యం. గౌరవసభ్యులు వెంకటపతిగారు చెప్పినట్లు యీ మర్డర్‌తో వారి సంబంధం ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాము.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, జరిగినవి మేము తెలియజేశాము, మీరూ ఉ. 10-50
తెలియజేశారు. ఎవరికి తెలియజేసినట్టు, ఎందుకు తెలియజేసినట్టు, ఏమి చేస్తారని తెలియజేసినట్టు ? మీరూ తెలియజేసి, నేనూ తెలియజేసి, మీరు విజ్ఞప్తిచేసి, నేనూ విజ్ఞప్తిచేసి—ఎవరికి ? దేవుడికా, ఆకాశరాముడికా ? ఏ చర్య తీసుకోబోతున్నారు ?

శ్రీ ఎ. మాధవరెడ్డి :—ఇద్దరు కోర్టుకు సరెండర్ అయ్యారు, మిగతావాళ్లను పట్టుకొనడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని చెప్పడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :— అక్కడ పోలీసు పికెట్స్ ఏర్పాటుచేశారు. వాళ్లు హత్యలు చేస్తున్నది గ్రామాలలో కాదు. గ్రామాలలో అర్ధరాత్రి పూట ఎవరూ లేనప్పుడు హత్యలు చేయడం, ఇతర చోట్ల కాపలా కాచి హత్యలు చేయడం, రాత్రిపూట ఇండ్లు తగలబెట్టడం చేస్తారు కాని ఈ పనులు ప్రజలు చూస్తుండగా చేయరు. అందువల్ల పోలీసు పికెట్ ఎందుకు ఏర్పాటుచేశారు ? హత్య చేసిన వారిపై ప్రజలకు ఆగ్రహం కలుగుతుందేమోనని వారిని రక్షించడం కోసం పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయబడ్డాయా? గుంటూరులో అనేక రోజులుగా కుట్ర జరుగుతోంటే దానిని ప్రివెంట్‌చేయడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోకుండా పోలీసు పికెట్స్ ఎవరిని రక్షించడానికి ? పోలీసు పికెట్స్ జవాన్ని రోజువారీ భోజనం కోసం అడిగి జవాన్ని బోజనం చేయకుండా చూడాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రోజువారి భోజనం కూడా జవాన్ని పెట్టమంటున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఇద్దరు కోర్టుకు సరెండర్ అయ్యారు, మిగతా వాళ్లు దొరకలేదని అన్నారు. మిగితావాళ్లు కూడా కోర్టుకు సరెండర్ అయ్యేంత వరకు ప్రభుత్వం వేచిచూస్తుందా ? పోలీసులు వాళ్ల ఆస్తులను కాపాడుతున్నారు, వారేమో తప్పించుకు తిరుగుతున్నారు. సరెండర్ అయిన వారి పేరే మిటి ? మిగతావాళ్లను పట్టుకొనడానికి పోలీసులు ఇన్నిరోజులుగా చేసిన ప్రయత్నాలు ఏమిటి ? వాళ్ల ఆస్తులకు కాపలా కాయడమేనా ఇంకేమైనా చేశారా ? ఏం పద్ధతి ఇది?

శ్రీ ఎ. మాధవరెడ్డి :—అధ్యక్షా, కోర్టులో సరెండర్ అయినవారి పేర్లు జెరకూరు జగన్నాథం మరియు షేక్ చినఖాదర్ అలీ. ఇది గుంటూరు పట్టణంలో జరిగింది. ఎవరైతే హత్యకు గురి అయ్యారో వారు స్టేషన్ కోర్టుకు వెళ్లిన సందర్భంలో గోడ చాటున జరిగిన సంఘటన ఇది. పోలీసులకు ఎట్లా తెలుస్తుంది ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—సంఘటన జరిగాక సేరస్థులను పట్టుకోవాలి కదా. అందుకు జరిగిన ప్రయత్నం ఏమిటి ? ఇద్దరు సరెండర్ అయ్యారు, మిగతావాళ్లు సరెండర్ అవుతారని చూస్తున్నాం, వాళ్ల ఆస్తులకు కాపలా కాస్తున్నాం అని మీరు చెప్పిన సారాంశం.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—మిగతా ఆర్గురు విందితులను పట్టుకొనడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. వారిని పట్టుకొనేందుకు శాయశక్తులా కృషి చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాము.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టి తీసుకువచ్చిన విషయము:
గుంటూరు జిల్లా, ముప్పాళ్ల మండలం, నరేపాడుకు చెందిన శ్రీ జెట్టి సత్యనారాయణ హత్యను గూర్చి.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, ప్లాన్డ్ మర్డర్ కేసులన్నింటిలోనూ ఎక్యూజ్‌డ్‌ను పట్టుకొనడంలో పోలీసులు విఫలమవుతున్నారు. ప్లాన్డ్ మర్డర్స్‌లో ఎక్యూజ్‌డ్‌ను పట్టుకోవడంలేదు. దీనిగురించి ప్రభుత్వం ఆలోచిస్తోందా? అంతేకాక అక్కడ ఎన్నికలప్పటినుంచే తగాదాలు జరుగుతున్నాయి. అలాంటప్పుడు ఈ సంఘటనలు జరగకుండా ఆరికట్టడానికి ప్రభుత్వంచేసిన ప్రయత్నం ఏమిటి? అంతా జరిగాకపోలీసు పికెట్‌ను పెట్టామన్నారు. దానివల్ల ప్రయోజనం ఏమిటి? ఇలాంటి సంఘటనలు ఇక ముందు జరగకుండా వుండేందుకు కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం ఆలోచించడంలేదు. దుర దృష్టకర సంఘటనలు జరక్కుండా ఆరికట్టడానికి యాంటీ—గూండా చట్టాలు వున్నాయి, పి. డి. చట్టాలు వున్నాయి. అయినా ముందుగా ఏ చర్యలు తీసుకోకుండా హత్యలు జరిగి నేరస్తులు పారిపోయాక వారినిపట్టుకొనే ప్రయత్నం చేస్తున్నామంటే సరిపోతుందా? ఈ పరిస్థితిలో లా అండ్ ఆర్డర్‌ను ప్రభుత్వం ఏ విధంగా కాపాడగలుగుతుందని అడుగుతున్నాను? ఈనాడు ప్రజలలో భయంలేకుండా పోతోంది, మర్డర్ చేయడం మామూలు పని అయిపోయింది. ఎవరినైనా సులభంగా హత్యచేయవచ్చుననే అభిప్రాయం ఏర్పడింది, అందువల్ల ప్రభుత్వం ముందు జాగ్రత్తగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—గత సంవత్సరం నుంచి ఆ గ్రామంలో ఘోరాలు సంఘటనలు జరుగుతున్నాయనే ఉద్దేశంతో 107 సెక్షన్ పెట్టడం కూడా జరిగింది. అంతేకాక ఇరువైపుల వారిపై కేసులు పెట్టడం జరిగింది. కాంగ్రెసు—ఐ పార్టీకి చెందిన నిందితుడు నల్లబోతుల సుబ్బారావుతోపాటు మరి కొందరు నిందితులను ఆ గ్రామము నుంచి రెండు నెలలపాటు వెళ్లగొట్టడం జరిగింది. ఆ కాల పరిమితి అయిపోయాక వాళ్లు గ్రామంలోకి రావడం జరిగింది. నిందితులను పట్టుకొనడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి శాయశక్తులా కృషి చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— మంత్రిగారు ఒకటే పాటం చదువుతున్నారు. శాయశక్తులా నిందితులను పట్టుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కోర్టుకు సరెండర్ అయిన ఇద్దరి మీద కేసులు పెట్టి పోలీసులు నిశ్చింతగా ఉన్నారు. ఎలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయో మాకు చెప్పకుంటే మానె, కాని మంత్రిగారైనా తృప్తిపడ్డారా చెప్పమనండి. నిందితులను పట్టుకొనడానికి పోలీసులు బాగా ప్రయత్నం చేస్తున్నారు. నేను తృప్తి చెందాను, రేపో, మాపో నిందితులు పట్టుపడతారని చెప్పమనండి. ఏదో శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాం, చేయగాచేయగా వాళ్లు కోర్టులో సరెండర్ అయ్యారని చెప్పినట్టుగా వుంది. కోర్టుకు హాజరైన వారి విషయంలో ఏ విధమైన ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. పోలీసులు, వారూ అంతా ఒకటై ఇది వియ్యకుల కయ్యం మాదిరి అయింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—ఇద్దరు కోర్టులో సరెండర్ అయ్యారు, మిగతావాళ్ళు దొరకలేదు, వారిని పట్టుకొనడానికి కాపలసిన ప్రయత్నాలు చేయడం జరుగుతోంది.

చెప్పాను. ఈ సందర్భంలో ఇంకెవరినైనా పట్టుకొంటే అమాయకులను పట్టుకెళ్లి దౌర్జన్యం చేస్తున్నారని వీరే అంటారు. కోర్టులో సరెండర్ అయినవాళ్లను కోర్టు పర్మిషను తీసుకొని పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. మిగతా వింది తు ను వారం రోజులలో పట్టుకొనడానికి ప్రయత్నం చేస్తాము, తప్పకుండా పట్టుకోవడం జరుగుతుందని హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :--పది రోజుల తరువాత అసలు ఉభయ వర్గాలవారిని 107 సెక్షన్ క్రింద ముద్దాయిలుగా ఎందుకు చేసిన ట్టు? ఇక రెండో విషయమేమిటంటే వారిని ఊరినుంచి బహిష్కరించామన్నారు, అసలు వాళ్లే ఊరిని బహిష్కరించారు. ఎందుకంటే నల్లబోతుల సుబ్బారావు నాయకత్వాన 10 మంది రౌడీ బృందాన్ని ఏర్పాటుచేసుకొని తమ బంధువుల ద్వారా ఊరిలో వ్యవసాయం, ఇతర పనులన్నీ చేసుకొంటూ వీళ్లను ప్రత్యేకంగా రౌడీ పనులకోసం నియోగించుకొంటూ మిమ్మల్ని అంతం చేసి తప్ప ఊరిలోకి రాము అని చుట్టుప్రక్క ఊర్లలో తిరుగుతూ ప్రచారంచేస్తూ భయానక వాతావరణాన్ని కల్పిస్తున్నారు. గత సంవత్సరంన్నరగా ఎవరూ ఒంటరిగా పొలాల్లోకి వెళ్లలేక గ్రూపులుగా వెళ్లవలసివస్తున్నది. గత సంవత్సరంన్నర కాలంలో ఉ. 11-0( ఇందునిమిత్తం పోలీసు వారికి అనేక పిటిషన్‌లు ఇచ్చారా, లేదా? ఇటువంటి వాతావర ణం ఉన్నప్పుడు ముందు జాగ్రత్త కోసం ఏమి చర్యలు తీసుకున్నారు? ప్రభుత్వం ఆలోచన ఏదీ లేదు. లేకపోతే, ఇంటలిజెన్సు దేనికి ఉన్నది? మీరు ఆలోచించిన ప్రివెన్షన్ ఎటునుంచి వస్తుంది. ఇటువంటి వాతావరణంలో మీరు తీసుకున్న చర్య ఏమిటి? అని సూటిగా ప్రశ్నిస్తున్నాను. అటువంటి వారిపై గూండా చట్టం పెట్టరు సామాన్య కార్యకర్తలపై అర్జెంటుగా వేస్తారు. ఇటువంటి గూండా చట్టం క్రింద ఎందుకు కేసులు రిజిష్టరు చేయలేదు? వారి మీద వస్తున్నటువంటి ఫిర్యాదుల మీద ఏమి చర్య తీసుకున్నారు? అసలు 107 సెక్షన్ క్రింద కేసు పెట్టింది ఎప్పుడు? ఆరోజు ఉభయుల మీద కేసు పెట్టడానికి గల కారణం ఏమిటని అడుగుతున్నాను. ఆయితే, మీరు అసెంబ్లీలో చెప్పే ప్రకటనలకు, పోలీసు యంత్రాంగం నడుస్తున్న పద్ధతి నాకు ఏమి అర్థం కావడం లేదు. చాలా శక్తి వంతంగా కాంగ్రెసు పార్టీ పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటోంది. అందువల్ల దాడులు చేయగలుగుతుందని చెప్పి మరొకసారి ఈ విషయాన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :—గౌరవ సభ్యులు, పి. వెంకటపతిగారు ఒక వైపు నుంచే దాడులు జరుగుతున్నప్పుడు ఇద్దరి మీద ఎందుకు కేసు పెట్టారని అడిగారు. సి.పి.ఎం వారు కూడా ది. 7-8-1988 నాడు నడిపినేని చిన్నయ్య, జెట్టి సూర్యనారాయణ, రామారావు, నర్సెట్టి అప్పారావు, మరికొందరు కలిసి కాంగ్రెసు ఐ, నల్లబోతు సుబ్బారావు మీద ఎటాక్ చేయడానికి ప్లాన్ చేశారని పోలీసుల దృష్టికి రావడం జరిగింది. అదే కాకుండా 17-2-89 నాడు కూడా ఇరువురి మధ్య ఘర్షణలు జరిగాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి గాని గత సంవత్సరం నుంచి అయితేనేమి, ఘర్షణలు జరుగుతున్నా యనే ఉద్దేశ్యంతో ఇరు వర్గాలమీద 107 సెక్షన్ క్రింద కేసులు పెట్టడం జరిగింది.

రూలు 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:
గుంటూరు జిల్లా, ముప్పాళ్ల మండలం, నరసాపాడుకు చెందిన శ్రీ కొల్లి సత్యనారాయణ హత్యను గూర్చి.

శ్రీ పి. వెంకటపతి :—ఇప్పుడు మంత్రిగారు దానికి వచ్చారు. దాని కోసమే చూస్తున్నాను. అసలు ఎవరు అయితే ఈ హత్యలకు, దాడులకు గురి అవుతున్నారో వారు ఈ నలబోతు సుబ్బారావు, ఆయనను హత్య చేయబోతున్నారని ఒక దొంగ కుట్ర కేసు బనాయించింది పోలీసు. అందులో ఉన్న ఒక వ్యక్తిని ఇప్పుడు చంపేసింది అటువంటి కుట్ర అర్థం అయింది కాని వట్టి, కుట్ర అర్థం అయిందిగాని, చంపబోయే కుట్ర మాత్రం పోలీసులకు అర్థం కాలేదు. అక్కడ చాలా పక్షపాతంగా యంత్రాంగం పని చేస్తున్నదని మన్నవి చేస్తున్నాను. లేనిపోని కుట్ర కేసును బనాయించగలిగారు. జరగబోయే దానికి ముందు ఏమి జరుగుతోందో అని కుట్ర తెలుసుకోవాలని పోలీసు యంత్రాంగం ఎట్లా కనిపెట్టగలిగింది ? అందుకని ఇది చాలా లోతైన విషయం, చాలా సీరియస్‌గా తీసుకొని, పరిశీలన చేయాలి. అసలు యంత్రాంగం అవలంబిస్తున్నటు వంటి పక్షపాత వైఖరిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపించడంలేదు. అందు కని తమద్వారా గట్టిగా డిమాండు చేస్తున్నాను. మీకు వస్తున్నటువంటి రిపోర్టు ఫాల్సు రిపోర్టు. మీరే ఆ విధంగా చేస్తున్నారో తెలియదు. తీవ్రమైన చర్య తీసు కోవాలి. ఇప్పుడు అయినా అదివరకు వేసిన ఫాల్సు కుట్రకేసును ఉపసంహరిస్తారా ? జరుగుతున్న దానికి కారకులు ఇంకా వెనుక ఉన్నారు. వారిని వెలికి తీయాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒక వేళ పోలీసు అధికారులు పక్షపాత వైఖరి అవలంబించినట్లయితే విచారణ జరిపించి సంబంధిత అధి కారులపై చర్య తీసుకోవడం జరుగుతుంది. ఒకవేళ వారు చెప్పినట్లుగా ఇది అవాస్తవం కేవలం తప్పుడు కేసు పెట్టడం జరిగిందని తేలితే పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—జరిగింది కనిపెట్ట లేకపోయింది పోలీసు... .. ఇపుడు జరుగుతుంది ఏమోనని కనిపెట్టగలిగింది. దానికి ముందు ఎప్పుడో విచారిస్తారు. జరిగిన దానికి మాత్రం కుట్ర జరిగినట్లు కనిపెట్ట లేకపోయారు.

డా. యు. వెంకటేశ్వర్లు :—క్షుణ్ణంగా పరిశీలించవలసిన విషయం ఒకటి ఉంది. ఇది కేవలం 1988 మే నుంచే కాకుండా, హత్య జరిగినప్పటి నుంచి కాకుండా అంతకు ముందు నుంచి కూడా ఆ గ్రామంలో రాజకీయ వైషమ్యాలు ఉన్న మాట వాస్తవం. అప్పటి నుంచి కూడా తాత్సారం చేస్తున్న మాట నిజం. అక్కడ కావాలని, ఏవిధంగా నైనా సరే అక్కడ కావలసిన బందోబస్తు ఏమీ లేకుండా చేసింది. ఇక్కడ ఆలోచించ వలసిన విషయం--సుబ్బారావుగారు, హత్య చేస్తున్నవారు అయితే దొరకడం లేదు గాని ఏ సుబ్బారావు అయితే నాకు ప్రాణహాని ఉందని అన్నప్పుడు నలుగురిని మాత్రం వెంటనే అరెస్టు చేయడం జరిగింది. కేవలం అనుమానం మీద సుబ్బారావు, వారి ఆరోపణ మీద వారిని కస్టడిలోకి తీసుకోవడం జరిగింది. ఈ సుబ్బారావు వగైరా వారి మీద ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. దీన్ని గురించి ప్రభుత్వం చాలా

లోతుగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఏ విధంగా బందోబస్తు చేస్తున్నారు? ప్రజలు ఇవాళ, యూ నల్లబోతు సుబ్బారావు–మిగతా వారంటే ఆ గ్రామంలో చాలా భయపడుతున్నారు. వారి నుంచి రక్షణ కల్పించవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్... లాస్టు ఇయర్ ఇన్‌సిడెంటు మీద 304 ఇచ్చాము, 74 ఇచ్చాము, ఇంతవరకు ఎడ్మిట్ కాలేదు. లాస్టు ఇయర్ మా వారిని చంపారు .....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆయనెవరండి ? .....(ధర్మారావు నుద్దేశించి)

డా. కె. వీరయ్య :—వారికి సంబంధం లేదు. వారు సిగ్నేటరీ కాదు. రికార్డు ల్లోకి పోనీయకండి...

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. ధర్మారావు:—ఆయన మెంబరు; నేను మాత్రం మెంబరును కాదా ? ...

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— 304–గుంటూరు జిల్లాకు సంబంధించింది– మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి...

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— నోటీసులు ఇచ్చినవారికి అవకాశం ఇచ్చాను. పేర్లు లేనివారికి అవకాశం ఇవ్వలేదు.

డా. కె. వీరయ్య :—నేను మంత్రిగారి నిజాయితీని శంకించడం లేదు. వారి క్రింది అధికారులు నిజాయితీని శంకిస్తున్నాను. ఇటువంటి మర్డర్స్ జరిగినా, ఏ సంఘటనలు జరిగినా, వారికి పండుగలాగా ఉంటుంది. ఇటు కొంత గుంజుకోవడం, అటు కొంత గుంజుకోవడం, తాత్సారం చేయడం జరుగుతుంది. ఎక్కడ ఉన్నారో వారికి తెలుసు. వెళ్లబోయే ముందు వారికి కబురు చేస్తారు. మీరు అక్కడ కనిపించకుండా ఉండండని. ప్రత్యేకమైన దళాన్ని పంపించినా వారిని పట్టుకోరు. దాన్ని ఏ విధంగా ఆలోచిస్తారో కాని ఇది చాలా కష్టమైన విషయం. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఈ రకంగా తగిన టైమ్ యిచ్చినా ముద్దాయిలను అరెస్టు చేయలేకపోతే,వారిని ముందు పనిష్ చేయకపోతే, దీనికి మోక్షం లేదు. ఉ 11.10

శ్రీ ఎ. మాధవరెడ్డి :— గౌరవ సభ్యులు వెంకటపతిగారు అడిగిన దానికి ముందే చెప్పాము. పక్షపాతంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటే, అటువంటి వారి పైన విచారణ జరిపించి చర్య తీసుకోవడం జరుగుతుంది. మిగతావారిని పట్టుకునే విషయంలో సాధ్యమైనంత త్వరలో పట్టుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు యింతకు ముందే చెప్పాము.

Mr. Deputy Speaker :— The remaining 304 and calling Attentions are postponed for tomorrow.

The House is adjourned for 15 minutes for Coffee break,

(The House then adjourned at 11.11 A. M)

సభ తిరిగి ఉదయం 11–35 గం. లకు సమావేశమైనది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా సమక్షములో వుంచిన పత్రములు.

MR. DY.SPEAKER : —All the papers are deemed to have been placed on the table.

G. O. Ms. No. 131, LE and TE (Labour III) dated 25-6-88.

A copy of notification containing Andhra Pradesh Labour Welfare Fund Rules, 1988 issued in G. O. Ms. No. 131, L. E. and T. E. (Lab.III) dt. 25-6-1988 as required under sub-section (3) of section 37 of the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987,, .

G. O. Ms. No. 473, F. A. (CS III) dated 2-9-1987

"A copy of the Andhra Pradesh State Consumer Protection Rules, 1987 issued in G. O. Ms. No. 473, FA. (CS. III) dated 2-9-1987, as required under section 31 (2) of the Consumer Protection Act, 1986,,

G. O. Ms. No. 12, Education (Rules) , dated 11-9-1989

"A copy of rules relating to prescribing of competent authority for recognition of Educational Institutions as minority Institutions and issue certificate of recognition to that effect, issued in G. O. Ms. No. 12, Education (Rules) dated 11-1-1989 as required under section 99 (3) of the Andhra Pradesh Education Act, 1982,, ,

G. O. Ms. No. 677, Revenue, (LR), dated 4-10-1988

"Copies of amendments to the Andhra Pradesh Land Grabbing (Prohibition) Rules, 1988 issued in G. O. Ms. No. 677, Revenue (LR.) dated 4-10-1988, and G. O. Ms. No. 803 Rev (D. OLR) dated 30-11-1988 as required under sub-section (2) of section 16 of the Andhra Pradesh Land Grabbing (Prohibition) Act, 1982,, .

ప్రభుత్వ బిల్లు :

1989 ఆంధ్రప్రదేశ సాధారణ అమ్మకముల పన్ను (సవరణ) బిల్లు:—

Sri C. Ananda Rao : Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1989,, .

Mr Deputy Speaker : Motion moved.

**Sri C. Anand Rao :—**

Sir, there is one correction. In clause (2) of the Amending Bill instead '1988, it may be read as '1989.

Mr Deputy Speaker : The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1989."

The motion was adopted and the Bill was introduced.

## 1989-90 సంవత్సరమునకుబడ్జెట్టు.

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

అభ్యర్థన నెం. **XXXVII** — సాగునీటి శాఖ.
అభ్యర్థన నెం. **XLV** శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిసరాలు.
అభ్యర్థన నెం. **XXXVIII** చిన్న తరహా సాగునీరు
అభ్యర్థన నెం. **XXXIX** విద్యుచ్ఛక్తి అభివృద్ధి.

శ్రీ ఆర్. రామయ్య (ఆదోని) :— అధ్యక్షా, ఈ ఇరిగేషన్ డిమాండుకి సంబంధించి, కొన్ని సూచనలు మీ ద్వారా తెలియచేస్తాను. తుంగభద్ర లో లెవెల్ కెనాల్‌లో వదిలిన నీటిలో 30 నుంచి 40 శాతం వరకూ నీరు వృధాగా పోతున్నది సీపేజు వల్ల. మెయిన్‌టెనెన్సుకి సరైన నిధులు ఇవ్వకుండా ఉన్నందున కెనాల్ బాగా దెబ్బతింటున్నది. ఫ్రీక్వెంట్‌గా బ్రీచెస్ వీర్పడడం వల్ల నీరు బాగా వృధా అవుతున్నది. రైతులకు తమభూములకు కావలసిన నీరు సరిగ్గా అందక ఇబ్బంది కలుగుతోంది. నీరు వచ్చినా, ఎంత ఆయకట్టు డెవలప్‌కావాలో అంతా కాపడం లేదు. కనుక కెనాల్‌కి లైనింగ్ చేయించి, కెనాల్ అభివృద్ధి చేస్తే తప్ప, ఉపయోగం ఉండదు. లైనింగ్ చేస్తే నీరు ఎక్కువగా ఉంటుంది. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము కనుక ఆయకట్టు అభివృద్ధికి సరైన నిధులు కేటాయించాలని కోరుతున్నాను. 11-40

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మేము మీతో సహా డెల్టా ప్రాంతంలో ఉన్నాం. ఇటు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు తగిన న్యాయం జరగలేదంటే అందుకు అక్కడ వున్నటువంటి వాతావరణం, ఏరియా ఆఫ్ ఎగ్రికల్చర్ తదితర అంశాలు కారణం కావచ్చు. అయితే వాళ్లకు ఎక్కువ సహకారం చేయాలని గతంలోనూ చెప్పాము. ఈ ప్రభుత్వమే కాదు, ఏ ప్రభుత్వం ఉన్న వాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చితీరవలసిందే. అయితే ప్రాబ్లం ఏమిటంటే డెల్టా ప్రాంతంలోని వాళ్లకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని అనుకొంటున్నారు. నేను 1982లో ఈ డిమాండుపై మాట్లాడుతూ మీనిస్టరుగారికి ఒక చిన్న కథ చెప్పాను. మంత్రిగారి వద్దకు వచ్చే విజిటర్స్‌కు కాఫీ చేసి ఇవ్వడానికి నేను మంత్రిగారికి ఒక పాడి గేదెను ఇచ్చాను, అయితే వారం రోజుల తర్వాత రాజాగారూ, మీ గేదె పాలు ఇవ్వడం లేదనీ మంత్రిగారు రిపోర్ట్ చేశారు.

ని మంచి సరుకే, ఎందుకిలా చేసిందనీ అడిగితే ఏడు రోజుల నుంచి మేత పెట్టలేదని చెబింది. ఏడు రోజుల నుంచి మేత పెట్టకుంటే గేదె పాలు ఎలా ఇస్తుందని నేను అంటే రాజు గారి గేదెకు కూడా మేత పెట్టాలా అని మంత్రిగారు అనడం జరిగింది. ఆ గేదె అయినా మేత పెట్టనిదే పాలు ఇవ్వదన్న సంగతి చెప్పినప్పుడు వారు నవ్వి ఊరుకొన్నారే కాని రియాక్షన్ మాత్రం లేదు. రాయలసీమ, తెలంగాణా శాసన సభ్యులకు ఎంత అభిమానం ఉందో అంతకంటే ఏమాత్రం వేరే శాసన సభ్యుడికి తగ్గినా అంతకంటే దురదృష్టకరం మరొకటి లేదు. ఎవరో చూడనక్కర లేదు, మీరు డెల్టా ప్రాంతంవారు, డెల్టా ప్రాంతంలో కాలువలలో మట్టి తీశారా, స్లూయిసెన్‌ను బాగు చేశారా లేదా అన్నది మీకు తెలుసు. నేను మనవి చేసేది పూడిపోయిన కాలువలను త్రవ్వాలని కోరుతున్నాను. బ్రిటీషు ప్రభుత్వం ఇచ్చినవి లేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా, గత ప్రభుత్వాలు ఇచ్చిన వాటిని మెయింటెయిన్ చేయాలని మాత్రం హృదయ పూర్వకంగా కోరుతున్నాను. ఇక్కడ మీరు అవకాశం ఇస్తారో లేదోనని ఇంతకు ముందే నేను మంత్రిగారికి పర్సనల్‌గా డ్రెయిన్స్ విషయంలో రిప్రజెంట్ చేయడం జరిగింది. పెదలంక డ్రెయిన్ మీద 3 వెంట్లుతో ఒక అండర్‌టనల్ కట్టాలని కోరుతున్నాను. అక్కడ 50 వేల ఎకరాలు మునిగిపోవడం జరుగుతోంది, గత 5 సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని అండర్‌టనల్ నిర్మాణానికి రు. 19 లక్షల ఎస్టిమేటుతో పెండర్ పిలిచినా ఎవరూ రాలేదు. ఇది ప్రభుత్వానికి చిన్న పని, అక్కడి ప్రజానీకానికి బ్రతుకుదెరువు కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని దానిని నిర్మించాలని, యువమంత్రిగారు అవసరమైతే మా ప్రాంతానికి వచ్చి రియాక్ట్ అయ్యి చేస్తారని ఆశిస్తున్నాను. చంద్రయ్య డ్రెయిన్ అనే డ్రెయిన్ మీద రెగ్యులేటర్ కట్టాలని గతంలో ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. వారు శాసన సభ్యులను ఆఫీసర్లను పిలిపించి ఈ విషయం మాట్లాడడం జరిగింది. అందుకు ఆయనను కంగ్రాచ్యులేట్ చేయడం జరిగింది. పిలిచినందుకు ప్రస్తుతం వారిని కంగ్రాచ్యులేటు చేస్తున్నాను, రిజల్ట్ వచ్చాక పూర్తిగా కంగ్రాట్యులేట్ చేస్తాను. చంద్రయ్య డ్రెయిన్ మీద మాత్రం తప్పనిసరిగా రెగ్యులేటర్ కట్టాలని మనవి చేస్తున్నాను. దానికి ఇంకా ఎస్టిమేట్సు ఏవీ జరగలేదు. మొత్తానికి నేను చెప్పిన రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. మంత్రిగారు కూడా అక్కడికి వచ్చి చూస్తారని ఆశిస్తున్నాము. ఇక డెల్టా ప్రాంతం బాగుంది కదా, అది బంగారు గ్రుడ్లు పెట్టే బాతు, దానిని కోసి తినకుండా గ్రుడ్లు పెట్టే వాతావరణాన్ని క్రియేట్ చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ఈ రోజు ఇరిగేషన్ మరియు పవర్‌కు సంబంధించిన డిమాండ్స్‌పై చర్చను ముగించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో ఈ డిమాండ్స్‌పై మంత్రి గారి ప్రసంగం పుస్తకం, మీకు సప్లయి చేసిన 'ఎకనమిక్' ట్రెండ్స్ అనే పుస్తకం ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ ఇన్ బ్రీఫ్ పుస్తకం — వీటన్నింటినీ సమన్వయ పరచడం మాకు చేత కావడం లేదు. ఎందుకంటే ఒక పుస్తకంలోని ఫిగర్స్‌కు, మరొక పుస్తకంలోని ఫిగర్స్‌కు ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఏ ఫిగర్స్‌ను కరెక్ట్ అని భావించాలో అర్థం కాక

అవస్థ పడుతున్నాము. ఈనాడు ఇరిగేషన్ శాఖా మాత్యులు రు. 746 కోట్లు 49 లక్షలు 95 వేల రూపాయలకు సంబంధించిన డిమాండును సభ ముందు పెట్టారు. కాని ఆర్థిక శాఖా మంత్రిగారి బడ్జెట్ ప్రసంగం చూస్తే ఇరిగేషన్ శాఖకు కేటాయించింది రు. 350 కోట్లుగా వారు చెప్పారు. ఇక సభలో మాకు అందజేసిన ఎకనమిక్ ట్రెండ్స్ పుస్తకంలో పేజి 101 లోనో, 102 లోనో రు. 350 కోట్లు చూపించడం జరిగింది. అయితే బడ్జెట్ ఇన్ బ్రీఫ్ లోని పేజి 36 లో మొత్తం లెక్కపెడితే రు. 435 కోట్లు 67 లక్షలు అని చూపించారు. ఇక్కడ తమరి అధ్వర్యంలో చర్చ జరుగుతున్నప్పుడు సత్య దూరమైన ఫిగర్స్‌పై కాకుండా కరెక్ట్ ఫిగర్‌పై చర్చ జరగాలని మా భావన. దీనితో మీరు పరిపూర్ణంగా ఏకీభవిస్తారని ఆశిస్తున్నాను. ఈ ఫిగర్ చూస్తే రు. 435.67 కోట్లు వస్తోంది, అదే పుస్తకంలోని పేజి 43 లో 'ఎ ఎనాలిసిస్ ఆఫ్ కేపిటల్ ఎక్స్‌పెండిచర్, హెడ్డింగ్ క్రింద ఫ్లడ్ కంట్రోల్, మీడియం మేజర్, మైనర్ ఇరిగేషన్ – వీటన్నింటికి కలుపుకొని రు. 365,63.21 కోట్లు వస్తున్నది. 746 కోట్ల 49 లక్షల 98 వేల రూపాయల ఫిగర్ ఇరిగేషన్ శాఖా ఉ. 11-50
మాత్యుల వారికి ఏ పద్ధతిలో ఎక్కడ నుంచి వచ్చింది? దాని బ్రేకప్ ఫిగర్స్ ఏవి? మరి వీరు బడ్జెట్‌లో చెప్పిన ఈ ఫిగర్ కరెక్టా లేక ఆర్థిక మంత్రిగారు సభలో చేసిన ప్రసంగం ప్రకారం యిచ్చిన ఫిగర్ కరెక్టా? లేక బుక్స్‌లో ఇచ్చిన ఫిగర్ కరెక్టా? మాకు అర్థం గావడం లేదు. ఈ విషయంలో వివరాలు యివ్వవలసిన అవసరం ఎంతయినా వున్నది. డిపెయిల్డ్‌గా ఐటము వైజుగా పోవడానికంటే ముందుగా ఈ డిమాండ్స్‌లో మంత్రిగారు చెప్పిన దానిలో పేజి 2 లో As part of the strategy for swift completion of Project head works, which are known to drag year after year, leading to wasteful practices, Government are considering entrusting some of these works to reputed Engineering Firms of proven competence .... ..అని చెప్పి ఒకపదం వాడడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు వాళ్లకు వున్న రాజకీయ అనుభవంతో అధికారుల అనుభవాన్ని మదింపుచేసి ఈ మేజర్ వర్క్స్ క్విక్ కంప్లీషన్ ఆఫ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ చేయాలన్నప్పుడు ప్రీ క్వాలిఫైడ్ టెండర్స్ అనే పద్ధతిని బందు చేయించాలన్న వుద్దేశ్యంతో ఈ టెండర్స్ నోటిఫైడ్ చేయడం వల్ల కొందరు రావడం, మరల దానిలో కంప్లెయింట్స్ రావడం ఇలాంటి ప్రాబ్లమ్స్ ఏవీ వుండరాదనే వుద్దేశ్యంతో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఈ ప్రాబ్లమ్స్ అన్నిటిని ప్రక్కకు పెట్టించి, కాంట్రాక్టర్ అనే పద్ధతి లేకుండా జరుపుతున్న ఈ కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తక్షణమే మొదటి రద్దుగా కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రద్దు చేశారు. మరి ఆ ఉద్యోగస్థులను రోడ్లు మీదికి పంపుతున్నారు. దాని పర్యవసానం ఎక్కడికి పోయింది. అంటే వాళ్లు కోర్టుకు పోయి ఆర్డర్స్ తెచ్చుకొని ఇంటిలో కూర్చొని జీతాలు తీసుకొంటున్నారు. వారి అనుభవం లేని విధానాల వలన రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఎంత పెద్ద ఎత్తున దెబ్బ తీసిందనే విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించినప్పుడు వారి ఉద్దేశ్యంలో కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రద్దు చేసి పేరు పొందిన సంస్థలకు అప్పగిస్తే సక్రమంగా పని జరగదు. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ వ్యవహారం మొత్తం తీసివేసి మరల ఈనాడు రెప్యూటెడ్ ఫర్మ్‌కు ఇస్తామని చెప్పడంలో వున్న ఆంతర్యం ఏమిటి? ఇదిని

భావమేమి తిరుమలేశ, అని ప్రశ్నించక తప్పదు. ఎందుకంటే ఒక ప్రక్కన కాంట్రాక్టర్స్‌ను అవాయిడ్ చేస్తానన్నారు. ఇంకొక ప్రక్క మిడిల్‌మెన్‌ను అవాయిడ్ చేస్తామన్నారు. ఇవన్ని చెబుతూ సరళ డిమాండ్స్‌లో రెవ్యూబెడు ఫర్మ్ యొక్క అంతరార్థం ఏమిటి? దీని వెనుక వున్న వ్యవహారం ఏమిటి? ఎవరు ఈ రెవ్యూబెడ్ ఫర్మ్స్? ఈ రెవ్యూబెడ్ ఫర్మ్స్‌కు వున్న కార్యక్రమాలు ఏమిటి? వీటన్నిటినీ జాగ్రత్తగా ఆలోచన చేసినప్పుడు ఈ ఫిగర్స్, ఈ రెవ్యూబెడ్ ఫర్మ్స్ ఇవన్నీ చూస్తే ఈ నీటి పారుదల శాఖ ఎంతో అవినీతిమయంగా వున్నది. దీని పరిస్థితి ఏమిటి? మంత్రి గారు దీనిని జాగ్రత్తగా ఆలోచించి సమాధానం చెబితే బాగుంటుందని కోరుతున్నాను. సరే ఇది ప్రిలిమినరీగా చెప్పాను. మరి డిమాండ్స్‌లో అంతూ, పొంతూ లేదన్నట్లు చాలా ప్రాజెక్టుల పేర్లు చెబుతూ వచ్చారు. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ క్రింద రు. 1.111 కోట్లు ఖర్చు అని చెప్పినవి అన్నీ చెబుతూ పోయారు. ఏ ఒక్క ప్రాజెక్ట్ అనవసరం అని చెప్పడానికి వీలు లేదు. కొన్ని, కొన్ని ప్రాజెక్టులలో మాకు రిజర్వేషన్స్ వున్నా కాని కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు వున్నా చెబుతూ పోయారు. ముఖ్యంగా ఈనాడు సింగూరు ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు విషయంలో ఆర్థిక మంత్రిగారు చేసిన ప్రసంగాన్ని నేను ఎంతవరకు ఉటంకించాలని అనుకుంటే ఆర్థిక మంత్రి గారు చేసిన ప్రసంగాన్నే నీటి పారుదల శాఖ మంత్రిగారు కూడ వారి డిమాండ్సులో చెప్పడం జరిగింది. 1990 సంవత్సరం నాటికి జూరాల ప్రాజెక్ట్ నుండి పార్షల్‌గా నీటినీ యివ్వడం జరుగుతుందని వారు చెప్పారు. 1990 సంవత్సరం నాటికి వారు ఎట్టి పరిస్థితిలో కూడా నీరు ఇచ్చే పరిస్థితిలో లేరు అనేది వాస్తవం. ఎందుకంటే జూరాల ప్రాజెక్ట్ విషయంలో ఇప్పుడు వున్నదానికి 110 కోట్ల రూపాయలు వారు ఖర్చు పెట్టగలిగితే 1990 వ సంవత్సరం ఆఖరు నాటికి పూర్తి భాగానికి పనులు 100 ఎకరాలకు అయినా నీరు యివ్వడానికి ఏమన్నా అవకాశం వుంటుందేమో. ప్రతి సంవత్సరం పెట్టడం, తగ్గించడం ఈ పద్ధతిలో నడుస్తూ వున్నప్పుడు ఈ సంవత్సరం బడ్జెట్‌లో 25కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ 25 కోట్ల రూపాయల చొప్పున పెడుతూ పోతే ఈ 110 కోట్ల రూపాయలు ఎన్నాడు ఖర్చు కానాలి? నేను ఒక ఉదాహరణగా జూరాల ప్రాజెక్టు తీసుకోమని చెబుతూ వున్నాను. మిగతా అన్నిటి పరిస్థితి కూడా ఇలాగే వున్నది. ఎందుకంటే వారు చెప్పే ఫిగర్సుకు వారి బుక్స్‌కు, మంత్రుల వుపన్యాసాలకు ఒక దానికి, ఒక దానికి ఎక్కడా పొంతన కుదరలేదు. అయోమయ పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో ఏర్పడిందని మొదటనే మనవి చేశాను. ఈ 25 కోట్ల రూపాయలతో, 110 కోట్ల రూపాయలతో వున్న సంవత్సరాల లోపల గానలసిన పనిని పూర్తి చేయగలరు. ఎంతవరకు నీరు ఇవ్వగలరు? ఎంత ఖర్చు పెట్టగలరు? మీ పరిస్థితి ఏమిటి అనేది చెప్పకుండా అసమగ్రంగా శాసన సభను తప్పుదారి పట్టించే విధంగా తప్పుడు వివరాలు యివ్వడం, శుష్క వాగ్దానాలు చేయడం మంచి పద్ధతి కాదు. దీనిలో ఇంకొక విషయం ఈ సందర్భంగా మనవి చేయాలి. నాకు అయితే అర్థం కాలేదు. కానీ మంత్రిగారు అర్థం చేసుకొని చెబితే బాగుంటుంది. జూరాల ప్రాజెక్టుకు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ ఎవార్డ్ క్రింద 17.84 శతకోటి

వున్న మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రావతరణ వల్ల 7 లక్షల ఎకరాలు నష్టపడిన ఈ ప్రాంతానికి న్యాయం కలిగించాలన్న 800 శతకోటి ఘనపుటడుగుల నీళ్లలో 17.84 శతకోటి ఘనపుటడుగుల ఎలకేషన్ అని స్పెసిఫిక్‌గా బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్‌లో వచ్చిన దాని ప్రకారం ఇస్తే మరి రిజర్వాయర్‌లో కెపాసిటీ 10 శతకోటి ఘనపుటడుగుల నీళ్లకే వచ్చే విధంగా పెట్టారని మొదట చెబితే ఏదో సబ్‌మర్జ్ ప్రాబ్లెమ్ వుందని అదీ, ఇదీ అని చెప్పారు. అయినా మేము నీరు వాడుకోడానికి ఏర్పాటు చేస్తామని చెప్పారు. మరి ఒకప్రక్క అది చెబుతూ ఒక సారి నేను ఈ ప్రాజెక్ట్‌లో వున్న టెక్నికల్ డీటైల్స్ తమ ముందు మనవి చేస్తాను. ప్రాజెక్టు యొక్క ఎఫ్. ఆర్. ఎల్. 318.516 మీటర్లు, స్పిల్‌వే లెవల్ 311.515 మీటర్లు, రెగ్యులేటర్ స్పిల్ లెవల్ 312.420 మీటర్లు వున్నది. అంటే స్పిల్‌వే మధ్యలో పోయే దాని కంటే రెగ్యులేటర్ లెవల్ ఎక్కువ తెచ్చి పెట్టారు. ఈ డిజైన్ ఆఫ్ ది ప్రాజెక్ట్‌లో చూసుకొన్నప్పుడు మిగత ప్రాజెక్ట్స్ ఎక్కడన్నా స్పిల్‌వే లెవల్ కంటే రెగ్యులేటర్ లెవల్ క్రిందకు వుంటుంది. ఇక్కడ మాత్రం రెగ్యులేటర్ లెవల్ ఎత్తులో వుండడంలో ఆంతర్యం ఏమిటి? ఈ స్పిల్‌వే లెవల్ రెగ్యులేటర్ లెవల్, ఎఫ్. ఆర్. ఎల్. లెవల్ ప్రాజెక్ట్ డిజైన్‌తో పోల్చుకొన్నప్పుడు ఈ ప్రాజెక్టులోని వాటర్‌ను ఏ పద్ధతిలో బయటకు పంపడం జరుగుతుందన్నప్పుడు 64 గేట్ల ద్వారా వాటర్‌ను బయటకు పంపాలి. ఫ్లడ్ వచ్చినప్పుడు అయితే గేట్లను ఆపరేట్ చేయరు. చేయలేరు కూడా. ఫ్లడ్ ఆగిన తరువాతనే గేట్లను తెరచి నీటిని బయటకు పంపవలసి వస్తుంది. ఈ మార్పులు చేయడంలో వున్న అంతర్యం ఏమిటి? ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని మనవిచేస్తున్నాను. సింగూర్ ప్రాజెక్టు విషయంలో కూడా యిదే పద్ధతి అవలంబించినట్లు తెలుస్తున్నది. దీని విషయంలో ముఖ్యమంత్రి గారు విపులంగా వివరణ ఇచ్చి ఆ ప్రాంతంలోని ప్రజలలో నెలకొన్న అపోహలను దూరం చేయుటకు తగిన చర్య తీసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది.

పవర్ డిమాండ్‌తో కలిసివున్న డిమాండ్స్ కాబట్టి పవర్ ప్రాజెక్టుల విషయం ప్రస్తావిస్తాను. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మనకు తెలుసు జూరాల ప్రాజెక్టు 300 మెగావాట్ల జనరేషన్ వున్న ప్రాజెక్టు, పవర్ జనరేషన్‌కు అయ్యే ఖర్చులో సగం ఖర్చు ఇంటర్ స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబునల్ ఎవార్డ్ ప్రకారం కర్నాటక భరించవలసివుంది. కాని ఆ ఎవార్డ్‌ను ఇంప్లిమెంటు చేస్తూ కర్నాటక నుండి తీసుకోవలసిన సగం డబ్బును తీసుకుని పని ప్రారంభించటానికి మన ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తున్నదో తెలియడం లేదు. దీనివల్ల ఎందుకు చిన్నచూపు చూస్తున్నారని అడుగుతున్నాను. ఇరిగేషన్ డిమాండ్‌కు సంబంధించి ఒక్కొక్క ప్రాజెక్టుకు సంబంధించి మాట్లాడాలంటే చాలా వున్నాయి కాని నాకు ఇచ్చిన సమయం తక్కువగా వుంది కనుక కొన్ని ముఖ్యమయిన వాటి గురించి మాత్రమే ప్రస్తావిస్తాను. శ్రీశైలం నాగార్జునసాగర్ రిజర్వాయర్స్ క్రింద ప్రవహిస్తున్న నీటిపై కంట్రోలు ఇరిగేషన్ డిపార్టుమెంటుకు వున్నదా అని ప్రశ్నిస్తున్నాను. పవర్ జనరేషన్ కోసం

మ 12-00

తీసుకుంటున్న నీరు అని చెబుతున్నా కంట్రోలు ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు క్రింద లేదు. ఆ నీరు పవర్ డిపార్ట్‌మెంటు కంట్రోలులో వుంది. వారికి వీరికి సమన్వయం లేదు, పవర్ జనరేషన్‌కు 7 వేల క్యూసెక్స్ నీరు కావలసివుంటే 17 వేల క్యూసెక్స్ నీటిని పవర్ డిపార్ట్‌మెంటు వేస్ట్‌గా క్రిందకు వదిలిపెడుతున్నది. దాని వల్ల క్రింద వున్న రైతులు నష్ట పడుతున్నారు. అధికారుల మధ్య పొంతన లేక, కంట్రోలు లేక పోవడం వల్ల, ప్రభుత్వ అయోమయ పరిస్థితి వల్ల ఈ పరిస్థితులు కలుగుతున్నాయి, ఈ డిపార్ట్‌మెంటుల మధ్య సమన్వయం కుదిర్చి ఒక అవగాహన ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేస్తాను. చీఫ్ సెక్రటరి గారు ఇచ్చిన ఉత్తరువుకు విలువ లేకుండాపోయింది. టర్మినేషన్ ఆఫ్ అల్ రిఎంప్లాయిడ్ పీపుల్ విషయంలో ఒక సర్క్యులర్ ఇచ్చారు. వారిని టెర్మినేట్ చేయాలని ఉత్తర్వు ఇచ్చారు. అది ఎందుకు ఇంప్లిమెంట్ కాలేదు? వారిపై ఎందుకు ప్రేమ మీ బంధువులా, ఎందుకు వారిని తీసివేయడం లేదని అడుగుతున్నాను. The main factor which contributes to this sort of an anamalous situation in the Irrigation department అధికారుల మధ్య సమన్వయం లేక పోవడం అని మనవి చేస్తున్నాను. అసలు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి వచ్చిన అలజడులకు ముఖ్యమైన కారణం ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులోని ఇంజనీర్స్ యొక్క సీనియారిటిలో వచ్చిన గొడవలు, ఆ సీనియారిటి విషయం ఇప్పటికీ నానుతూనే వుంది. కోర్టు, హైకోర్టు, ట్రిబ్యునల్ స్టేజి దాటి సుప్రీంకోర్టులో పైనలైజ్ అయిన తరువాత చర్యలు తీసుకోలేదు. ఇంజనీర్ల సీనియారిటి విషయంలోగాని ఎక్కడెక్కడ వుంచాలన్న విషయంలో గాని లేనిపోని అపోహలు వారిలో కలిగించడంవల్ల ఈ డిపార్ట్‌మెంటు అస్తవ్యస్తంగా తయారైనదని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ గురించి అనేక సార్లు ఇక్కడ చర్చించడం జరిగింది. దీనిగురించి ఇరిగేషన్ మినిష్టరు గారికి బాగా తెలిసివుండాలి. దీని యొక్క హెడ్ వర్క్స్ కర్నాటకలో వుంది. కెనాల్, బ్యారేజులో కొంత భాగం కర్నాటకలో వున్నా మిగిలిన భాగం ఆంధ్రలో వుంది, కొంత మహబూబునగర్ జిల్లాకు పారుతుంది. అక్కడ వున్న కన్‌స్ట్రక్షన్ స్లూయిన్ బంద్ చేయాలని 1980 నుండి చెప్పడం జరుగుతున్నది. అప్పుడు చీఫ్ ఇంజనీర్‌గా వున్న రాజారావుగారు, చీఫ్ సెక్రటరిగా వున్న రామన్ గారు అప్పటి మంత్రిగారు దానిని చూశారు. కాని ఆ కన్‌స్ట్రక్షన్ స్లూయిన్‌ను బంద్ చేయడానికి చర్యలు ఎవరూ తీసుకోలేదు. తెలంగాణాలో వెనుకబడిన జిల్లా మహబూబు నగర్ జిల్లాలో దీని క్రింద 87,500 ఎకరాలు సాగు క్రిందకు రావలసివుండగా 37,000 ఎకరాలకు కూడా నీరు అందివ్వ కుండా అవస్థ పెడుతున్నారు. రైతులకు కోర్టుకు వెళ్లే పరిస్థితి తీసుకురాకండి. There should be a political will for taking to this అని మాత్రమే మనవిచేస్తున్నాను. ముందుగా 1984 కు ముందు వున్న సీనియారిటిని పునరుద్ధరించండి. ఉద్యోగులలో, ముఖ్యంగా ఇంజనీర్లతో వున్న అసంతృప్తిని తొలగించండి. Try to find the realities as they are అప్పుడే సమగ్ర పరిష్కారం అవుతుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మాకు అందచేసిన రిపోర్టులో అనేక ప్రాజెక్టుల గురించి, టఫ్ట్ ఇరిగేషన్ స్కీముల గురించి తెలిపారు. వాటికి ఎక్కడైనా ఎలకేట్ చేశారా అని అడుగుతున్నాను. భీమా ప్రాజెక్టు విషయం చెప్పలేదు ఒక నయాపైసా ప్రొవిజన్ చూపలేదు. బి. జె. పి. సోదరులు హైదరాబాదు వరకూ నడచివచ్చి రిప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే సంగంబండ రిజర్వాయర్ గురించి ఎక్కడా లేదు. పెట్టంపాడు పైపల్ ఇన్వెస్టిగేషన్‌కు ఒక డివిజన్ వేస్తామని చెప్పారు. ఇంతవరకూ వేయలేదు. ఈ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప పనులు ఏమైనా చేస్తున్నదా అని అడుగుతున్నాను. వర్క్స్ ము 12-10
ఫస్ట్ జరగాలి, యిచ్చిన డబ్బు సక్రమంగా ఖర్చు పెట్టించాలన్నప్పుడు కాంట్రాక్టర్సు టెండర్సును ఎవాయిడ్ చేసి—అప్పుడు ప్రభుత్వం కన్‌స్ట్రక్షను కార్పొరేషను ఎందుకు పెట్టింది—కన్‌స్ట్రక్షను కార్పొరేషనును పునరుద్ధరించవలసిన అవసరం ఎంతైనా వుంది. వారి మీద గట్టి సూపర్‌విజన్ పెట్టి వర్క్స్ క్విక్‌గా చేయించ వలసిన అవసరం వుంది. ఇప్పుడు కొత్త పద్ధతి ఏమి పెట్టారంటే—ఆకలిగా వున్నవాడిని, ఉదయం పది గంటలకు భోజనం చేయవలసినవాడిని, రాత్రి పది గంటల వరకు ఉపవాసం వుంచి, అప్పుడు పంచభక్ష్య పరమాన్నం పెట్టి తినుమంటే వాడు ఏమి తింటాడు, ఆకలి చచ్చిపోయిందని తిన లేను అంటాడు. అలాగే ప్రాజెక్టులను You are starving them for want of funds till the month of January and February. ఫిబ్రవరిలో యిచ్చి మార్చిలో ఖర్చు పెట్టండి అంటే ఖర్చు పెట్టలేరు గాబట్టి ఆ డబ్బును మీరు ఆదివరకే అనుకున్న యింకొక చోటకు డైవర్ట్ చేసే తప్పుడు పద్ధతిని అవలంభిస్తున్నారు. దానివల్ల తీవ్ర పరిణామాలు వస్తాయి. ప్రజలు ఏమీ గ్రుడ్డి వారు కాదు. వారు జాగ్రత్తగా వాచ్ చేస్తున్నారు. మీకుబుద్ధి చెప్పడానికి సిద్ధపడి వున్నారు. ఇటువంటివి ఎవరు చేసినా వారికి చెప్పడానికి సిద్ధంగా వున్నారని మనవి చేస్తున్నాను. ఇక మేజరు యిరిగేషన్ ప్రాజెక్టున్ క్రింద ముంపుకు గురి అయిన వారికి కాంపన్సేషను యిచ్చే విషయం తీసుకున్నప్పుడు, శ్రీశైలం ప్రాజక్టు క్రింద ముంపుకు గురి అయినవారు వున్నారు. అలాగే వేర్వేరు ప్రాజక్టుల క్రింద భూములు మునిగిపోయిన వారు వున్నారు. వారిలో కొంత మంది డబ్బు లేక కర్నూలులో రిక్షాలు త్రొక్కుతూ బతుకుతున్నారు. వారికి వున్న యిండ్లు, ఆస్థులు అన్నీ పోయినవి, కాని వారికి రావలసిన డబ్బు యివ్వకుండా ఆపుదల చేస్తున్నారు. దీనిలో మధ్యవర్తులాభీల పెద్దరికం ఎక్కువ అయిపోయింది. మధ్యదళారీలు తినడం ఎక్కువ అయిపోయింది. ఆఖరుకు కోర్టులు తీర్పులు యిచ్చినా యింతవరకు డిపాజిటు చేయడం లేదు. రాష్ట్రములో యీ పద్ధతిలో యంత్రాంగం నడుస్తూ వుంటే ప్రజలకు ఏమి భావన కలుగుతుంది ? అధికారులు ఏమి చేస్తారు ? ఈ వ్యవస్థలో వారికి వున్న యిబ్బందులతో ఏదో పద్ధతిలో నడుపుకుపోవాలని చూచినా, యీనాడున్న వ్యవస్థలో అయోమయ పరిస్థితులు ఏర్పడినవి. మంత్రులు ఏమీ చేయలేని పరిస్థితి, అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి వుంది, ఏమి చెప్పాలన్నా అన్నీ ఒకే వ్యక్తి చెప్పాలనే పద్ధతిలో నడుస్తూ వుంటే యిది ప్రజాస్వామ్యానికి మంచి లక్షణం కాదు. ఈ పద్ధతిలో యీ యంత్రాంగం మొత్తం వైఫల్యం చెందింది. ఈ రాష్ట్రములో వున్న యిరిగేషను డిపార్టుమెంటును చాలా అధ్వాన్న పరిస్థితులలోకి తీసుకుపోవడం జరిగిందని మనవి

చేస్తున్నాను. ఈ సందర్భంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ విషయం చెప్పక తప్పదు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు విషయములో టన్నలా, లిఫ్టా అని రెండింటి మధ్యన పెట్టారు. అది కాదు, యిది కాదు. అక్కడ సొరంగం లేదు, లిఫ్ట్ లేదు; ఏదీ లేకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఒకసారి సొరంగం చేస్తున్నామన్నారు. మరొకసారి లిఫ్ట్ చేస్తున్నామన్నారు, ఇంకొకసారి రెండు కలిపి చేస్తున్నామన్నారు. చేసింది ఏమీ లేదు. సొరంగం పర్ఫ్ చేయడానికి అని టెండర్స్ కాల్ఫర్ చేసిన మాట వాస్తవమా కాదా? రూపీ పేమెంటులో ఆ టెండర్లు వచ్చినప్పటికీ రద్దు పరచుకున్న మాట వాస్తవం కాదా? ఆ విషయం మంత్రిగారిని చెప్పమనండి. ఈ ప్రాంతానికి టన్నల్ తప్ప మరో గత్యంతరం లేదని, అందుకని టన్నలే కావాలని మొదటి నుండి కోరుతున్నాము. ఒకసారి మటుకు స్పీకర్ గారు అందరితో కలిపి ఒక సమావేశమును ఏర్పాటు చేశారు, మమ్ములను పిలవడం జరిగింది. ఆ సమావేశములో కొన్ని వివరాలు యిచ్చారు, మేము చేస్తున్నామన్నారు. అంతే. తరువాత పట్టించుకున్న వారు లేరు. డిమాండులో ఒక చోట మాత్రము లిఫ్ట్ కొరకు మోటార్లు కావాలని ఆర్డరు యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని పేజి నెం. 29 లో చెప్పారు. మరి సొరంగం ఏమి అయిపోయిందని అడుగుతున్నాను. Action is being taken for floating tenders for procurement of pumps for the lift scheme. అన్నప్పుడు, నేను అడుగుతున్నాను, ఆ టన్నల్ స్కీం ఏమి అయిపోయింది? ఈ ప్రభుత్వం మానివేసిందా? ఒక అధికార ప్రకటన చేయాలి. మీ పాలసీ ఏమిటి? టన్నల్ యిస్తున్నారా లేకపోతే లిఫ్ట్‌కు కట్టుబడి వుంటారా? టన్నల్ కొరకు టెండర్స్ కాల్ఫర్ చేసి వర్క్ ఆర్డరు చేయకుండా ఎందుకు అవి వున్నారని అడుగుతున్నాను. ఈ అస్తవ్యస్థ పరిస్థితులలో కంప్లీటుఅయిన శ్రీరాంసాగర్ ప్రాజక్టు వద్దకు వెళ్లి చూడడం జరిగింది. శ్రీరాంసాగరు ప్రాజక్టు నిజాంసాగరు ప్రాజక్టు సిల్టప్ అయిపోయి గేట్స్ ఆపరేట్ చేయలేని పరిస్థితి వుంది. శ్రీరాంసాగర్ ప్రాజక్టులో గేట్సు ఎందుకు ఆపరేట్ చేయడం లేదంటే, అందుకు చర్య ఎందుకుతీసుకోవడం లేదంటే, యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఆ ప్రాజక్టులో సిల్ట్ క్లియర్ చేయించాలని, రైతులకు లాభంకలిగించాలనే చిత్తశుద్ధి యీ ప్రభుత్వానికి లోపించిందని మనవి చేస్తున్నాను. అంత పెద్ద ప్రాజక్టులు కట్టిన చోట్ల వ్యవహారాలు చూస్తూ వుంటే ఒక వైపు బాధ కలుగుతుంది, మరో వైపు యీ సభలో చెప్పాలంటే సిగ్గు ఆనిపిస్తుంది. ఎందుకు యీ స్థాయి వచ్చింది? మిమ్ములను మీరు ప్రశ్నించుకోండి. దానికి రూట్ కాజు ఏమిటీ అన్నప్పుడు మీ అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్ మీ యినీకెపాసిటి, మీ యినెక్స్‌పీరియన్స్ because of lack of understanding lack of depth in the Government. అనే విషయం మనవి చేస్తున్నాను ఇక ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంటు వ్యవహారం చూస్తే, బడ్జెటు స్పీచ్‌లో మంత్రిగారు రూ. 220 కోట్లు అని చెప్పారు. ఎక్కామిక్ రివ్యూలో రూ. 235.35 కోట్లు

అని చూపించారు. ఇక్కడ డిమాండులో రూ. 175.54 కోట్లు క్రింద చూపిస్తున్నారు. Which figure is correct? Why this is happening with the irrigation and power department? Are you not definite about what is the aomunt available to fou? If there is contradictory version, how are we to speak on the demand? ఏ ఫిగరును అథారిటేటివ్ ఫిగర్‌గా తీసుకోవాలో చెప్పండి. ఒకసారి ఎవేలబుల్ కెపాసిటి పవర్ జనరేషనుకుసంబంధించిన ట్రెండ్స్ చూస్తే—పేజి 28 ఆఫ్ ది బడ్జెటు స్పీచ్‌ను ఒకసారిచూడండి. మంత్రిగారి—ప్రభుత్వం యొక్క—అవగాహన ఎలా వచ్చిందంటే—రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రణాళికలు అమలు పర్చుకోడానికి బడ్జెటు వనర్లు అని చెబుతూ, మన రాష్ట్రానికి నెలవారీగా యిచ్చే కేంద్ర సహాయంలో, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కోతలు విధించడం ప్రారంభించింది. ఈ కేంద్ర సంస్థలకు చెల్లించ వలసిన బాకీలేమీ లేవన్న రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి వాదాన్ని కేంద్రం లెక్క చేయ లేదు. ఈ లావాదేవీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల వివాదాలు వారికి వారే పరిష్కరించుకోవాలనిఅన్న మా ప్రభుత్వ వాదాన్ని—కేంద్ర ప్రభుత్వం యింకా ఆమోదించవలసి వుంది, అంటే ఎంప్లైర్ పవర్ డిమాండు యొక్క బడ్జెట్టుప్రేమింగ్ It revolves round this sentence, అని మనవి చేస్తున్నాను. ఎందుకు చెప్పవలసి వస్తుందంటే—సెంటరుకు సంబంధించిన పబ్లిక్ అండర్ టేకింగ్స్, స్టేటుకు సంబంధించిన పబ్లిక్ అండర్‌టేకింగ్స్ When they are constituted, both the State and Central Governments are linked up. వాటికి వచ్చే ఏడ్స్, లావాదేవీలు, లోనింగ్ ప్రోగ్రాం ఏవైతేవున్నాయో, అవి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి గాక ఎవరికి సంబంధం వుంటుంది ? ఇది మాకు సంబంధం లేదని మా వాదం వుంది కాబట్టి దానివల్ల వారికి సంబంధించిన వివాదాలు వారికి వారే పరిష్కరించుకోవాలనీ అన్నంత మాత్రాన మీ బాధ్యత పరిష్కారం కాదు. ఈనాడు ఎలక్ట్రిసిటి విషయం చూస్తే గ్రామాలు అంధకారమయంగా వుంటున్నవి. వారాల తరబడి ఎలక్ట్రిసిటి లేని పరిస్థితి యీనాడు వచ్చింది. దానికితోడు లోఓల్టేజి వల్ల వేల మోటార్లు కాలిపోతున్నవి. ఎవరైనా ఒక ఎలక్ట్రిసిటి స్తంభం కావాలంటే మాసాల తరబడి తిరిగినాపట్టించుకునే దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. ఆర్. ఇ. సి. క్రింద సాంక్షను అయిన ప్రాంతాలకు సంబంధించిన నిధులు తెచ్చుకొని డైవర్ట్ చేసి వేరే వాటి కొరకు వాడుకుంటున్నారు. ఏ ఏ గ్రామాలైతే ఎస్ పి ఎస్. స్కీం క్రింద వచ్చాయో వాటిని ఎలక్ట్రిపై చేయకుండా అగ్రికల్చర్ కనక్షన్సు యివ్వకుండా వుండే పద్ధతిలో యంత్రాంగం నడుస్తున్నది. ఈ విధంగా పరిస్థితి వుంటే గోడౌన్స్‌లో వున్న స్టాక్స్‌ను పరిశీలిస్తే, అనవసరమైనటువంటి వస్తువులను వంద కోట్ల రూపాయల విలువ గలిగినటు వంటి వాటిని ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వారు తెచ్చి గోడౌన్స్‌లో పెట్టుకున్నారు. ఎవరి సొత్తు ? ఎందుకు తెచ్చుకున్నారు ? ఎవరికి అవసరం లేనటువంటివి—దీనిలో వున్న లావాదేవీలు ఎంత ? ఎవరెవరికి వున్న భాగం ఎంత? ఈ వంద కోట్ల రూపాయలకు సంబంధించిన వ్యవహారానికిసంజాయిషి చెప్పకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

ఈ మధ్య అసెంబ్లీలో చర్చకు కూడా వచ్చింది. సింగిల్ ఫేజు ట్రాన్స్ ఫార్మర్లు పబ్లిక్ సెక్టారు కు సంబంధించినవారి దగ్గర కొనకుండా ప్రయివేటువారి దగ్గర కొన్నారు. ఆ విధంగా ఎందుకు కొనవలసి వచ్చిందని అంటే జవాబు లేదు. సింగిల్ ఫేజుకు సంబంధించి మోటార్లు లేవు మన దగ్గర, అరాగే సింగిల్ ఫేజుకు

మ 12-20

సంబంధించిన లైన్సు లేవు, సింగిల్ ఫేజుకు సంబంధించిన ట్రాన్సమిషన్సులేవు. అవేవీ లేకుండా సింగిల్ ఫేజుకు సంబంధించిన ట్రాన్సఫార్మర్సు ఎందుకు తెచ్చి పెట్టారని అడిగితే జవాబు లేదు. ఈ పద్ధతులలో ఎలక్ట్రిసిటి డిపార్టమెంటును నడుపుతున్నారు. గ్రామాలలో రోజూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, రోజూ ప్రజలకు కలుగు తున్నటువంటి ఇక్కట్లు చూస్తూ ఉంటే అవుట్ ఆఫ్ యాంగిష్ చెబుతున్నాము మీకు ప్రభుత్వం నడపడానికి అవకాశం వచ్చింది. వచ్చిన అవకాశాన్ని మీరు సద్వినియోగం చేసుకోండి. మీరు రాష్ట్రాన్ని ప్రక్షాళన చేస్తామని అంటున్నారు. ప్రక్షాళన ఎక్కడా జరగడం లేదు కాని రోజురోజుకు మలినం పేరుకొని పోతున్నది. ఈ మలినం యొక్క మబ్బే మొత్తం రాష్ట్రాన్ని ఈనాడు అవరించిందని మనవిచేస్తున్నాను. ఈ మలినాన్ని ఇంకా కన్‌సాలిడేట్ చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది తప్ప ప్రక్షాళన కార్యక్రమం లేదు. It has totally failed to solve the problems of the people. These demands are not to the records, or to the facts. అసలు వాస్తవాలకు ఈ డిమాండ్సుకు ఎటువంటి పొంతన లేదని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నెలవు తీసుకొంటున్నాను.

చిన్నతరహా సాగునీటి శాఖామాత్యులు (శ్రీ జి. నాగిరెడ్డి) :—అధ్యక్షా, మనిషి ప్రాథమిక అవసరాలలో అత్యవసరమైనది తిండి.

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, వారు మేజరు ఇరిగేషను డిమాండు గురించి చెబుతున్నారా లేక మైనర్ ఇరిగేషను డిమాండు గురించి చెబుతున్నారా ?

శ్రీ జి. నాగిరెడ్డి :— రెండింటి గురించీ చెబుతున్నాను.

డాక్టర్ ఎమ్. వి. మైసూరా రెడ్డి :—మేజరు ఇరిగేషను డిమాండుపైన ముఖ్యమంత్రిగారు సమాధానంచెబితే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకరు :— ముఖ్యమంత్రిగారు అక్కరలేదు. ఇరిగేషను మినిస్టరుగారు ఉన్నారు. వారు చెబుతారు.

డాక్టర్ ఎమ్. వి. మైసూరా రెడ్డి :— మేజర్ ఇరిగేషను పెద్ద డిమాండు. దానికి సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయి. అందుచేత ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ జి. నాగిరెడ్డి :— అధ్యక్షా, మేజర్ ఇరిగేషనుకు, మైనర్ ఇరిగేషనుకు నేనే సమాధానం చెబుతాను. మనిషికి తిండి, గుడ్డ, నీరు,—ఈ మూడు ప్రాథమిక అవసరాలని అందరికీ తెలిసిన విషయమే. తినడానికి తిండి విషయంలో అయినా పాగు నీరు కావాలి. త్రాగడానికి నీరు నరేసరి. మనిషి దైనందిన జీవితంలో ఈ నీటి పాత్ర ఎంత ముఖ్యమో తమకు, ఈ సభకు తెలిసిన విషయమే. ఈనాడు

యావత్ భారతదేశంలో వ్యవసాయక రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల రంగం ఎంతో ప్రాధాన్యత వహించి ఉంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్ష్, భారీ నీటిపారుదలకు సంబంధించిన విషయాలు వారు చెప్పడానికి మీరు అనుమతి ఇచ్చారా? మేము అరణ్యరోదన క్రింద చెప్పుకొని పోవడమేనా? మంత్రివర్యుల పరిధి మంత్రివర్యులకు ఉంది, వారి తిప్పలు వారు పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఏకైక హీరో నాయకుడు. మేజర్ ఇరిగేషను ముఖ్యమంత్రి గారి పోర్టుఫోలియో. అందుచేత అయనే చెబితే బాగుంటుంది.

శ్రీ. జి. నాగిరెడ్డి :— సమరసింహారెడ్డిగారు అన్ని విషయాలు తెలిసినవారు, యోగ్యులు. చీఫ్ మినిష్టరుగారు సమాధానాలు చెప్పడానికి కొంతమంది మంత్రులకు సబ్జక్ట్స్ కేటాయించిన విషయం మీకు తెలుసు, సభాధ్యక్షులు అనుమతించిన విషయమూ తెలుసు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ముఖ్యమంత్రిగారు సమాధానాలు చెప్పడానికి పవర్స్ డెలిగేట్ చేశారు. ఇప్పుడు మైనర్ ఇరిగేషను మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :—మేజరు ఇరిగేషను గురించి మైనరు ఇరిగేషను మంత్రి గారు సమాధానం ఎలాగ చెబుతారు ? ముఖ్యమంత్రిగారు వారికి పవర్సు డిలి గేట్ చేసారా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మేజరు ఇరిగేషను మీద చీఫ్ మినిష్టరుగారు ఇది వరకే డెలిగేట్ చేయడం, అది హవుస్‌లో ఎనౌన్సు చేయడం జరిగింది.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—అది క్వశ్చన్స్ అండ్ ఆన్సర్సుకు మాత్రమే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— అన్నింటికీ.

శ్రీ జి. నాగిరెడ్డి :—అధ్యక్ష్, ఈ విషయంలో 11 మంది గౌరవసభ్యులు ఎంతో ఆసక్తిగా, ఎంతో ఉత్సాహంగా మాట్లాడడం జరిగింది. ఈ విషయంగా ప్రభుత్వం తరపున 4 నిమిషాలలో నేను పాలసీ స్టేట్‌మెంటు చదివిన తరువాత గౌరవనీయులైన సభ్యులు 11 మంది మాట్లాడిన విషయాలకు సంబంధించి విడివిడిగా సమాధానాలు చెబుతాను.

మన రాష్ట్రం, కృష్ణ, గోదావరి, పినాకిని మొదలైన 37 నదులతో పుణ్య భూమిగా ధాన్యాగారంగా వేరు గాంచింది. మన రాష్ట్రంలో ప్రవాహ జల పరిణామంతో పాటు భూగర్భ జల వనరులు కూడా తగిన మోతాదులో ఉన్నాయి. ఈ రెండింటి సమన్వయ వినియోగం సాధించి, రాష్ట్ర ప్రగతిని శీఘ్రతరం చేయడమే ఈ ప్రభుత్వ ధ్యేయం. ఈ సంవత్సరం విస్తృతంగా, అనుకున్నదానికంటే ఎక్కువగా నీటి సౌకర్యం కల్పుగజేయగలిగాము.

తెలుగు గంగ, శ్రీశైలం కుడి ఎడమ కాలువలూ, బుగ్గవంక, కొలానవాల, వరద రాజస్వామి ప్రాజక్ట్ మొదలైన నీళ్ళ ప్రతిష్టాత్మకమైన ప్రాజక్టుల నిర్మాణం మన రాష్ట్రం చేపట్టింది. పులిచింతల ప్రాజక్ట్, అలగనూరు వర్షకేహిత జలాశయమునకు సుంకేసుల బ్యారేజికి కూడా ప్రభుత్వం కరిసిన మోదం యిచ్చింది. గౌరవ సభ్యులందరికి తెలిసిన విషయమే. ఇంటసరారు ప్రాజెక్టులో పనులన్నీ కూడా శాశ్వత పరిష్కారంగా కొత్త పథకం రూపు దిద్దుకుంటున్నది.

తరతరాలుగా కరువు ప్రాంతంలో చిక్కి శల్యమై వర్షాభావ ప్రాంతంగా ఉంటున్న రాయలసీమకు నీరందించడానికి రూపొందించిన తెలుగు గంగ నిర్మాణ కార్యక్రమాలను చురుకుగా కొనసాగిస్తున్నాము. దీనిని సకాలంలో పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం అకుంటిత దీక్షతో పని చేస్తున్నది. శ్రీశైలం కుడికాలువ నిర్మాణం వలన కడప, కర్నూలు జిల్లాలలో దాదాపు 1.9 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వబడుతుంది.

శ్రీ డి. కె. నమరసింహా రెడ్డి :— సుంత్రిగారు ప్రాసుకొని వచ్చినది చదువుతున్నారు.

శ్రీ జి. నాగిరెడ్డి :— పాలసీ స్టేట్‌మెంటు ప్రాసి చదివినా తప్పు లేదు. అనవసరంగా అభ్యంతరాలు లేవదీయడంలో అర్థం లేదు. ఈ స్టేట్‌మెంటు చదివిన తరువాత గౌరవ సభ్యులు 11 మంది చెప్పిన విషయాలకు నేను విడివిడిగా సమాధానాలు చెబుతాను.

డాక్టర్ ఎమ్. వి. మైసూరా రెడ్డి :— అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డర్. మేము ఏవైతే సమస్యలు లేవనెత్తామో వాటికి సుంత్రిగారు రిప్లయి ఇవ్వవలసి ఉంది. వారు ప్రాసిన రిప్లయి చదివితే ఏమి లాభం ?

శ్రీ జి. నాగిరెడ్డి :— 11 మంది సభ్యులు మాట్లాడిన సమస్యలకు—కామన్ పాయింట్లుకు ఈ పాలసీ స్టేట్‌మెంటులో సంబంధం ఉంది. ఈ సమాధానంతో తృప్తిపడకపోతే సభ్యులు విడివిడిగా అడిగితే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. కె. నమరసింహా రెడ్డి :— పుణ్య భూమి అని చెబితే అది పాలసీ అవుతుందా ? ఇదేమిటో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ జి. నాగిరెడ్డి :— మీరు ఎంత సేపు మాట్లాడినా విన్నాము. మేము మూడు నిమిషములు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదంటే మీకెంత ఓపిక నశించిందో ఒక్కసారి ఆలోచించండి.

ప్రపంచ బ్యాంకు సహాయం చేస్తున్నంతవరకు ప్రిలిమినరీస్ దాదాపుగా పూర్తి అయ్యాయనీ, మిగతా పనులు వేగంగా పూర్తి చేయటానికి ప్రభుత్వం చేస్తున్నదనీ, సుంకేసుల బ్యారేజీ వల్ల 100 సంవత్సరాలనాటి ఆయకట్టు పొలాలకు అవసరమైనప్పుడు నీళ్ళు ఇవ్వగలుగుతామనీ, వరదలు మొదలైన వాటివల్ల వచ్చే ఇబ్బందులకు కొంతవరకు

తగ్గించి, అలనాటి కర్నూలు–కడప కాలువకు పునర్జీవం ఇచ్చి పారకాన్ని క్రమబద్ధం చేయబడుతుంది. ఈ ప్రాజక్టును 5 సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రాథమిక అంచనా. అయినా రాయలసీమ ప్రజలకు వరప్రసాదం లాంటి ఈ బ్యారేజీని రెండు సంవత్సరాలలోనే పూర్తి చేయాలని మా సంకల్పం. అందుకు దృఢతర దీక్షతో ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. కరువు పీడిత మహబూబ్‌నగర్ జిల్లాకు నీరందించడానికి ప్రియదర్శినీ జూరాల ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్నది. ఈ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు హెచ్చు మోతాదులో నిధులు సమకూరుస్తూ చురుకుగా పనులను కొనసాగిస్తున్నది. 1983 వరకు నత్త నడక నడుస్తున్న ఈ ప్రాజెక్టు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి క్రమేపీ నిధుల విడుదలను పెంచుతూ సాలుకు 20 కోట్ల రూపాయలు వినియోగించుకునే సామర్థ్యాన్ని చేకూర్చడం జరిగింది. ఇప్పుడు 1990లో 40,000 ఎకరాల రబీ పంటకు నీరివ్వగలమనే నమ్మకంతో ఈ ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నది .....

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:— మంత్రిగారు చాలా సమర్థంగా జవాబు ఇస్తారనే నమ్మకం నాకు ఉంది. మంత్రిగారు చదివినట్లయితే–హి కేన్ రిప్లయి అని ఉంది చదివే ప్రొవిజిన్ లేదు–వారు ఎంతవరకు చదువుతున్నారు? అరగంటా, గంటా, ఎంతసేపు చదువుతారు నాకు అర్థం కావడం లేదు–మంత్రిగారు నాలుగు ముచ్చట్లు చెపితే క్లారిఫికేషన్స్ ఇస్తే సరిపోతుంది.

శ్రీ జి. నాగిరెడ్డి:— రెండు నిమిషాల్లో అయిపోతుంది తరువాత సభ్యులు అడిగిన అన్నింటికి సమాధానం చెపుతాను

అలాగే అలగనూరు కర్నూలు జలాశయం. ఇది కర్నూలు కడప కాలువ క్రింద రైతులకు ఎంతో మేలు చేస్తుంది. ఎంత కాలం నుంచో కలలు కన్న రాయలసీమ వాసులకు ఈ ప్రభుత్వం కల్పించిన వసతి యిది. ఈ అలగనూరు జలాశయం పూర్తి స్థాయిలో సంతృప్తికరంగా రూపకల్పన చేయబడి త్వరలోనే ప్రారంభించబడుతున్నది. ఇందుకు అవసరమైన పరిపాలనామోదం కూడా ఇవ్వబడింది. అంచనాలు తయారవుతున్నాయి. త్వరలోనే టెండర్లు పిలవబడుతాయి.

కృష్ణా నది పైన పులిచింతల ప్రాజెక్టువల్ల నాగార్జునసాగర్ క్రింద నుంచి వృధాగా సముద్రంలోకి పోయే నీటిని, నిలువచేసి ఆయకట్టుకు సకాలంలో నీరు అందించడం జరుగుతుంది. దీనివల్ల శ్రీశైలం వద్ద మిగిలే నీటిని రాయలసీమకు తరలించడానికి వీలు కలుగుతుంది. పులిచింతల రిజర్వాయర్‌కు ప్రభుత్వం పరిపాలనామోదాన్నిచ్చి ఒక సర్కిల్ కూడా ప్రారంభించాలని అనుకుంటున్నది. అల్లాగే ఏలేరు ప్రాజెక్టు, వంశధార మొదలైనవి.

అనంతపురం, ధర్మవరం, యాడికి ప్రాంతాలలో దీర్ఘకాలంగా అనావృష్టికి గురయ్యే ప్రాంతాల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని, లక్ష ఎకరాల సాగు నిమిత్తం కాలువల ప్రత్యక్షం ప్రారంభించబడింది. పెన్న ఆహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు పున: ప్రారంభించబడినవి. టి. బి. పి., హెచ్. ఎల్. సి. నుంచి పి. ఎ. బి. ఆర్‌కు

నీరందించే లింకు కాలువ ప్రత్యేకం పనులు వెనువెంటనే చేపట్టడం జరుగుతుంది. ధర్మవరం కాలువ, మధ్య పెన్నార్ ఉత్తర కాలువ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. రాయలసీమకు కృష్ణ జలాలను విడుదల చేసేందుకు, మిట్టకండాల డీప్ కట్‌ను ప్రత్యేకించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కృష్ణానదీ జలాలను కుందు లోయలోకి మళ్లింపు చేయడం జరిగింది.

చిన్నతరహా నీటి పారుదల రంగంలో అనేక రకాల అభివృద్ధిని సాధించాలనే కృత నిశ్చయంతో ఉన్నాము. గత ప్రణాళికాంతం కంటే నాలుగు రెట్లు అభివృద్ధి సాధించాము. 594 ఊట చెరువులు, పెక్కు చెక్ డ్యాంల నిర్మాణంతో సాగు పద్ధతుల్లో నూతన అధ్యాయాన్ని ప్రారంభించటం జరిగింది.....

(ఇంటరప్షన్)

1989–90 సంవత్సరానికి 30 కోట్ల రూపాయలు చిన్ననీటి వనరుల కోసం అడగటం జరిగింది. రాగల సంవత్సరంలో 15,000 హెక్టార్లకు కొత్తగా వీరివ్వడం జరుగుతుంది. 9000 హెక్టార్లలో పారకం క్రమబద్ధం చేయబడుతుంది. యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ ఎయిడ్ క్రింద 7.437 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి. దీని క్రింద 17,700 హెక్టార్లు క్రొత్తగా సాగులోకి తీసుకురావడం జరుగుతుంది. 1983లో ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు వెనుకబడిన, క్షామపీడిత ప్రాంతాలకు అత్యంత ప్రాధాన్యత యిచ్చి తెలుగు గంగ, శ్రీశైలం, నుంకేసుల, అలగనూరు రాజోలిబండ కార్యక్రమాలను శీఘ్రగతిన పూర్తి చేస్తున్నాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— వీరు నూతన మంత్రులు కనుక మార్జిన్ ఇస్తాము. చదవకుండా నాలుగు ముచ్చట్లు చెప్పమనండి. లేకపోతే మీరు చెప్పినవి ఆచరణలో పెడ్తాం అనండి భగవంతరావుగారు ఆర్థిక మంత్రి ఉండేవారు ఒక్క వాక్యంలో జవాబు చెప్పేసే వారు చదవడం న్యాయం కాదు రాయలసీమ వారు ఇరిగేషన్ మీద ఎక్కువే చెప్పండి.

శ్రీ పి. వెంకటపతి:— ఇరిగేషన్ కోల్వంలోకి నీరు వచ్చినా రాకపోయినా ఈ ఉపన్యాసం వరదలో కొట్టుకపోయేట్లు ఉన్నాము.

శ్రీ జి. నాగిరెడ్డి:— పదకొండు మంది గౌరవ సభ్యులు మాట్లాడిన విషయాలు కొన్ని ఉన్నాయి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రింద 1990లో పాక్షికంగా వీరు ఇస్తారా అసంభవం అని సమరసింహారెడ్డిగారు అన్నారు. శ్రీశైలం ఎడమ కాలువ గురించి లిఫ్ట్, టన్నలా అన్నారు. ఇలాంటి కామన్ పాయింట్స్‌ను ఆలోచిస్తూవస్తే ప్రభుత్వం ఏమి విధానంగా చెప్పిందో ప్రియదర్శిని ప్రాజెక్టు గానీ తెలుగు గంగ గానీ పాక్షికంగా వీరు ఇస్తామని చెప్పిందో తప్పకుండా అమలు చేస్తామని మనవి చేస్తున్నాను. శ్రీశైలం ఎడమ కాల్వ విషయంలో లిఫ్ట్, టన్నల్ రెండూ కన్సిడర్ చేస్తున్నది ప్రభుత్వం. కామన్ పాయింట్ వరకు ఎక్కడైతే రెండు ప్రారంభించాలో అక్కడి వరకు ప్రభుత్వం రెండూ సమదృష్టితో చూస్తుంది. టన్నల్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పోవి క్స్చేంజి విషయంలో వ్రాస్తే ఇంతవరకు అక్కడి నుంచి జవాబు రాలేదు. టన్నల్

చేయాలి లిఫ్ట్ చేయాలి అన్నప్పుడు లిఫ్ట్ అయితే వెంటనే చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అవసరమైన టర్బయిన్స్, బెండర్స్ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటున్నది. అక్కంపల్లి రిజర్వాయర్ విషయంలో కూడా ప్రభుత్వం ఏవిధంగా చొరవ తీసుకున్నది మీకు తెలుసు. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ గాలేరు నగిరి సుజల స్రవంతి ఎక్కడ ఉంది, గాలిలో నుంచి వచ్చింది అన్నారు. వాస్తవంగా ఆయనే గాలిలో నుంచి వచ్చింది అంటూనే గాలేరు నగిరి సుజల స్రవంతి మేము ఏనాడో ఈ శ్రీశైలం కుడి కాల్వ నుంచి మైలవరంకు లేగ్‌ఆన్ చేసి, అక్కడి నుంచి నగిరి వరకు తీసుకురావాలని అనుకున్నాము, అది మా కాంగ్రెసు సిద్ధాంతం, కాంగ్రెసు పాలసీ అని అంతకు ముందు ఆయన మాట్లాడుతూ చెప్పడం జరిగింది.....

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—ఆయన చదివే స్పీడు కంటే చెప్పే స్పీడు ఎక్కువయింది కాస్త స్పీడు తగ్గించమనండి.

శ్రీ జి. నాగిరెడ్డి:— చదవద్దు అన్నారు—చెపుతుంటే వద్దు అంటున్నారు పోనీ పాస్ చేద్దామంటే అందుకు సరే...

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— ఆగమన లేదు-స్పీడు తగ్గించమని చెపుతున్నాను—సభ్యులు ఏమీ చెప్పారో దానికి చెప్పమని అన్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:— గాలేరు నగిరి సుజల స్రవంతి విషయంలో మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ ఈ పథకం అసలు లేదు, గాలిలో పోతుందా, క్రింద గ్రేవిటీలో పోతుందా, ఇది సాధ్యమే కాదు అన్నారు. ఆయన ఇంకొక దశలో అదే ఉపన్యాసంలో మాట్లాడుతూ—రికార్డును తీసి చూస్తే తెలుస్తుంది-శ్రీశైలం కుడి కాల్వ నుంచి మైలవరం డ్యాం వరకు ఎక్స్‌టెన్షన్ తీసుకువెళ్లి అక్కడి నుంచి నగిరి వరకు తీసుకువెళ్లే ఒక పథకాన్ని మేము రూపొందించి పెట్టి ఉన్నాము, కాంగ్రెసు ప్రభుత్వం ఎప్పుడో 15 సంవత్సరాల క్రితం అని చెప్పడం జరిగింది.....

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి:— రాయలసీమ ఉద్యమం సందర్భంలో రాయలసీమ సంయుక్త కార్యాచరణ సంఘం తరపున ఇచ్చిన రిపోర్టులో ఉంది అది.

శ్రీ జి. నాగిరెడ్డి:— వాళ్ళు గంటసేపు మాట్లాడినా మేము ఓపికతో విన్నాము—కనీసం పది నిమిషాలు మాట్లాడడానికి ఇలా అడ్డం వస్తే ఎలా?

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి:— సత్యదూరమైన విషయాలు చెప్పవద్దు...

శ్రీ జి. నాగిరెడ్డి:— సత్యదూరం కాదు—రికార్డు తీసి చూడండి తెలుస్తుంది—ప్రతి దానికీ—ఇన్ని వేల కోట్ల రూపాయలు—ఆ పునాది వేశారు—ఇంత పెద్ద ప్రాజక్టు, అంత పెద్ద ప్రాజక్టు తీసుకున్నారు అంటే—ఈ ప్రభుత్వానికి ఉన్న వనరులు ఏమిటి?—ఆ వనరులలో సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటుకు ఇతర పద్దులకు సమంగా కేటాయిస్తే మనకు ఎంత వస్తుంది—ఆలోచించాలి. గౌరవ సభ్యులకు ఇది వ్యవసాయ రాష్ట్రం, సాగునీరు ఎంతో ముఖ్యమని తెలుసు—ఇదే ఇచ్చంపల్లి, ఇదే గాలేరు నగిరి, తెలుగు గంగ ప్రాజక్టును రు 800 కోట్లు గాని 1000 కోట్లు గాని 2000 కోట్లు

పైచిలుకు గాని పెట్టుబడి అయ్యే ఈ పథకాలు ఉన్నప్పుడు ఎందుకు కేంద్రప్రభుత్వం తన స్వంత పథకాలుగా డిక్లేర్ చేసి, మొత్తం డబ్బు కేంద్రం ఇచ్చి చేపట్టకూడదు అని సభాముఖంగా అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి ఉన్న విధులు ఏమిటి? ఈ ప్రభుత్వానికి ఉన్న బడ్జెటు ఏమిటి? ఉన్న బడ్జెటులో ఏవిధంగా సమన్వయం చేసుకోవాలి, ఏవిధంగా ఈ ప్రాజక్టులు అన్నీ తీసుకోవాలి ఆలోచన చేయవలసిందిగా నేను గౌరవనీయ సభ్యులను కోరుతున్నాను. కొన్ని పథకాలు భారీ ప్రాజెక్టులకు సంబంధించి క్లియరెన్సు రావలసినటువంటి విషయమై ఎన్ని పెండింగులో ఉన్నాయో తమరికి తెలుసు. భారీ ప్రాజెక్టుల నిర్మాణము కేంద్ర ప్రభుత్వము తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అప్పుడే ఈ రాష్ట్రములో అనుకున్నదానికంటె ఎక్కువగా సత్వరంగా ప్రగతి సాధించడానికి వీలు వుంటుందని మనవి చేస్తున్నాను. శ్రీ సి. నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ భీమా ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వము దీని విషయం క్షుణ్ణంగా పరిశీలించి, రెండు చోట్ల లిఫ్ట్ విషయం ఆలోచించి ప్రిలిమినరీ రిపోర్టు తయారు చేసి సెంట్రల్ వాటరు అండ్ పవరు కమీషనుకు పంపడం జరిగింది. యిది తిరిగి వచ్చాక భీమా ప్రాజెక్టు గురించి ఆలోచించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు గారు మాట్లాడుతూ శ్రీరాంసాగరు ప్రాజెక్టు విషయంలో గత రెండు సంవత్సరాలుగా వరల్డ్ బ్యాంకు లోన్సు వచ్చినా టెండర్సు కాల్ఫర్ చేసినా—యింకా ఆ వర్కు పూర్తి చేయడానికి కేటాయించడానికి వీలు కలుగని పరిస్థితులున్నాయి, అని వారు చెప్పడం జరిగింది. టెండర్సు పిలిచిన తరువాత—బిడ్డింగ్సు విషయంలో వారు ఒప్పుకోవడంలో ఆలస్యము అవుతున్నది. వారు ఆమోదాన్ని తెలపడంలో ఆలస్యమయినదని కాబట్టి ఈ విషయంలో ఆలస్యమయినదని మనవి చేస్తున్నాము. సప్లిమెంటరీ స్కీము నివిషయంలో లోయరు మానేరు డాము అవర్కుములు చేయమంటున్నారు. టెయిల్ ఎండ్ భూములకు అందేలాగున చూడాలని గౌరవ సభ్యులు కోరడం జరిగింది. ప్రభుత్వము తప్పకుండా దీని గురించి ఆలోచన చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. పోతిరెడ్డిపాలెం రెగ్యులేటరు, తెలుగు గంగ, శ్రీశైలం ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ వాటి గురించి పాయింట్ అవుట్ చేయడం జరిగింది. వాటన్నింటి గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఏవి ఎప్పుడు తీసుకోవాలి, ఏ కార్యక్రమం అమలు జరపాలి అనే విషయాలు నిధుల మీద ఆధారపడి ఉంటుందని, దీని మీద తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను. నరసింహారెడ్డి గారు కరీంనగరు, వరంగల్లు, నల్లగొండ 2,20,000 ఎకరాలు సాగు అయ్యేందుకు ఎత్తిపోతల పథకాలు శ్రీరాంసాగరు ప్రాజెక్టు క్రింద అమలు చేయాలని చెప్పారు. దీని మీద ఇన్వెస్టిగేషను పూర్తి చేసి సెంట్రల్ వాటర్ అండ్ పవరు కమీషనుకు పంపడం జరిగింది. కాస్ట్ ఆఫ్ ఏకర్ ఎక్కువగా ఉంది, నీటి మునిగే భూములు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి దీని గురించి తిరిగి ఆలోచించమని మాకు తిరిగి పంపడం జరిగింది. దీని విషయంలో రీ సర్వే చేస్తున్నాము. గౌరవ సభ్యులు మాట్లాడిన విషయాలు మీద సప్లిమెంటరీ రూపములో వారు ప్రశ్నలు అడిగితే నేను వాటికి సమాధానం చెబుతాను ..... ..

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— నేను నా ఉపన్యాసం మొదట్లోనే ఫిగరును గురించి అడిగాను. వారు జవాబులో చెబుతారేమో అని చూశాను. కాని వారి జవాబులో దీని గురించి ప్రస్తావించలేదు... ..

శ్రీ జి. నాగిరెడ్డి:— ప్లాను, నాన్ ప్లాను గ్రాస్, నెట్ అని ఈ విధంగా ఉంటాయి. అవి ఒకొక్కసారి మారుతూ ఉంటాయి. గౌరవ సభ్యులకు దీని విషయంలో నాకంటే వారికే బాగా తెలుసు. దీనిని దయచేసి అర్థము చేసుకోవలసి ఉంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— నాన్ ప్లాను, ప్లాను బడ్జెట్‌లో ఒక భాగమే. 350 కోట్ల రూపాయలు ఒక్కసారి 750 కోట్ల రూపాయలుగా ఎట్లాగు మారిపోయింది. తీసి వేసినా, కలిపినా ఎట్లాగు ఆ ఫిగరు వచ్చింది? దయచేసి మంత్రిగారు దీని గురించి బ్రేక్ అప్ యివ్వాలి. మంత్రిగారికి తెలియకపోతే అధికారులను అడిగి యిమ్మనమండి.

శ్రీ జి. నాగిరెడ్డి:— శ్రీ సమరసింహారెడ్డి గారికి బాగా తెలుసు. నన్ను యిబ్బందిలో పెడుతున్నారు. ప్లాను, నాన్ ప్లాను మారుతూ ఉంటాయి. మీరు సమర్పించబోయే బడ్జెట్ యిట్లాగే ఉంటుంది. నేను సమర్పించిన బడ్జెట్ యిట్లాగే ఉంటుంది. మీరు సమర్పించబోయే బడ్జెట్ కూడా యిట్లాగే...

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:— వారు ఏ ఎమౌంట్‌ను శాంక్షను చేయమని అడుగుతున్నారు? బడ్జెట్ స్పీచ్‌లో ఉన్నదా? డిమాండులో ఉన్న దాని గురించి అడుగుతున్నారా? దేని గురించి అడుగుతున్నారు? దేనికి సంబంధించినది? ఎమౌంట్ ఎంతో చెప్పండి.. ...మా వూరుకు టిక్కెట్ యిమ్మంటే ఎట్లాగు?

శ్రీ జి. నాగిరెడ్డి:— బడ్జెట్ పుస్తకాలు టేబుల్ మీద ఉన్నాయి. వారికి ఏవిధంగా ఆ ఫిగరు మారిపోయిన విషయం తెలుసు. ప్లాను విషయం చెప్పమంటారా? నాన్ ప్లాను విషయం చెప్పమంటారా? ఏ ఫిగరును గురించి చెప్పమంటారు? మీరు దేని గురించి చెప్పమంటే దాని గురించి చెబుతాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ముందు పవరు మినిష్టరు గారిని మాట్లాడనీయండి. పవరు మినిష్టరు గారు మాట్లాడండి... ..

శ్రీ యం. రాజయ్య:— అధ్యక్షా, విద్యుచ్ఛక్తి డిమాండు మీద మాట్లాడినప్పుడు ఇరిగేషను పవరు కలిపి చాలామంది సభ్యులు మాట్లాడినారు. గౌరవసభ్యులు డా. యం. వి. మైసూరారెడ్డి, శ్రీ డి. కె. సమరసింహారెడ్డి, శ్రీ సిహెచ్. విటల్‌రెడ్డి, శ్రీ పి. నర్సిరెడ్డి, శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు, శ్రీ డి. చినమల్లయ్య మొదలైన గౌరవ సభ్యులు మాట్లాడుతూ పవరును గురించి చాలా ఆందోళన చెందుతూ...విద్యుత్ గురించి గ్రామాలలో చాలా యిబ్బందులు ఉన్నాయని చెప్పారు. బయట ఏమీ యిబ్బందులు ఉన్నాయో తెలియదు గాని యిక్కడ మాత్రము గౌరవ సభ్యులు చాలా

ఆందోళన వ్యక్తము చేస్తూ కొన్ని పాయంట్సు రైజు చేశారు. అందులో పవరు సెక్టారుకు పరియైన కేటాయింపులు జరుగలేదని ఒకటి, అంతా జల విద్యుత్ మీద ఆధారపడి ఉంటున్నారు, తప్ప థర్మల్ మీద ఎక్కువ కాన్సెంట్రేట్ చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వము నుంచి ఏ రేషియో నుంచి వస్తున్నదీ తెలియదు కాని యింకా ఎక్కువ పెంచుకోవాలని, రిసోర్సుబుల్ టర్బన్స్ ఉపయోగించుకోవడం లేదని, రాష్ట్ర విద్యుత్ మండలిలో అవినీతి, లంచగొండితనం గురించి మొదలైన విషయాలు గురించి చాలావరకు చాలామంది గౌరవ సభ్యులు విపులీకరించడం జరిగింది. సాధ్యమైనంత వరకు పూర్తిగా చెప్పలేక పోయినప్పటికి-సభ్యులు రైజు చేసినటువంటి పాయింట్సుకు సమాధానం చెప్పాలని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా ఈ పవరు డిమాండు విషయంలో జనరేషను విషయంలో ఆ సంవత్సరములో ఎంత ఉంది, ఆ సంవత్సరము ఎంత ఉంది అనే విషయాలు గురించి చాలామంది సభ్యులు చెప్పినప్పుడు పవరు జనరేషను విషయం తీసుకున్నప్పుడు అయిదవ పంచవర్ష ప్రణాళిక అంతము వరకు ఇన్స్టాల్డ్ కెపాసిటీ 1979-80 సంవత్సరానికి 1818 మెగావాట్స్ అని తమరి ద్వారా గౌరవ
మ 12-50 సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇదే 1988-89 లో 3,615 మెగావాట్స్‌కు పెరిగింది. ఈనాడు సెంట్రల్ సెక్టారు నుండి మనకు వచ్చే దాన్ని కలుపుకుంటే, 4,053 మెగావాట్స్‌కు పెరిగిందని మనవిచేస్తున్నాను. ఈ డిమాండు ప్రతి సంవత్సరము పెరుగుతూనే వుంది. 1982-83 లో దాదాపు 5 లక్షల పంపుసెట్స్‌కు విద్యుచ్ఛక్తి ఇస్తే, ఈనాడు 10 లక్షలకు పెరిగింది. ప్రతి సంవత్సరము లక్ష కనెక్షన్స్ ఇస్తున్నాము. ప్రతి సంవత్సరము డిమాండు 10 శాతం పెరుగుతూనే వుంది. అందులో భాగంగానే థర్మల్ స్టేషన్స్‌ను కూడా పెంచుకొన్నాము. హైడల్స్‌ను కూడా పెంచుకొన్నాము. దాన్ని గురించి ఒకసారి ఆలోచన చేస్తే, విజయవాడలో ఏదయితే నెలకొల్పబడుతున్నదో అది థర్మల్ పవర్ స్టేషన్ 210 మెగావాట్స్‌తో సెప్టెంబరు 1989 లో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ అక్కడ కూడా హైడల్ ద్వారా 66 మెగావాట్స్ శక్తితో రెండు యూనిట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు సభ్యులు చాలా ఆందోళన చెందారు. ఓంకార్ గారు తప్ప, తక్కిన గౌరవ సభ్యులు థర్మల్ స్టేషన్స్‌ని ఇంప్రూవ్ చేయాలని అన్నారు. హైడల్ మీద ఎక్కువ కాన్సెంట్రేషన్ చేస్తున్నారని అది లాభం కాదని చాలా మంది గౌరవసభ్యులు చెప్పారు. ఓంకార్ గారు జల విద్యుత్తును ఇంప్రూవ్ చేయడం వల్ల ఆదా పెరుగుతుందని వారు సలహా ఇచ్చారు. విజ్జేశ్వరం వద్ద గ్యాస్ (ఇంటరస్టన్) ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషను విషయంలో గౌరవ సభ్యులు ఆందోళన చెందినప్పుడు నేను చెప్పాను ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషన్ త్వరలోనే మంజూరు కానున్నదని మనవి చేస్తున్నాము. థర్మల్, హైడల్ ఉత్పత్తిని పూర్తిగా సాధించినప్పుడు, ఈ హైడల్ అండ్ థర్మల్ 52:48 రేషియోలో వుంటుందని మనవి చేస్తున్నాను. థర్మల్ పవర్ స్టేషన్స్‌ని పూర్తి చేసుకొని మనము ఏదయితే ప్రపోజల్ పెట్టుకొన్నామో వాటిని పూర్తి చేస్తే, 8 వ పంచవర్ష ప్రణాళిక అంతానికి థర్మల్ పవర్‌ను పెంచుకొని, హైడల్ పవర్‌ను తగ్గిస్తే 40:60 రేషియో అంటే 2:3 రేషియోలో ఉత్పత్తి అవుతుందని మనవి చేస్తున్నాము. 8 వ

ప్లాన్‌లో మన రాష్ట్రములో 1,493 మెగావాట్స్ థర్మల్ పవర్, 650 మెగావాట్స్ జల విద్యుచ్ఛక్తి పెంచే ప్రతిపాదన వుంది. ఇది కేంద్రానికి వ్రాయడం జరిగింది. పర్మిషన్ వస్తే ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 4,124 మెగావాట్స్, థర్మల్ కాక, 3,107 మెగావాట్స్ జలవిద్యుత్తు నుండి ఉత్పత్తి వస్తుందని మనవి చేస్తున్నాను. అది 57:43 రేషియోలో వుంటుంది. ఎక్కువ మంది గౌరవ సభ్యులు పవర్ సెక్టారుకు ఎక్కువ కేటాయింపులు చేయలేదని, మన విద్యుత్తు ఇప్పడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నప్పుడు, ఒకసారి మన యొక్క ప్లాన్ బడ్జెటును మీ దృష్టకి తేవాలని అనుకుంటున్నాను. 7 వ ప్లాన్ బడ్జెటు ఎలక్ట్రిసిటీ కొరకు రు. 5,200 కోట్లు. దానిలో మనము ఇంతవరకు ఫయినాన్స్ కార్పొరేషన్ నుండి పవర్ ఫయినాన్స్ కార్పొరేషన్‌కు తీసుకొన్న లోను కలుపుకొని, 7వ ప్లాన్ ఎండింగ్‌కు రు 1,511.80 కోట్లు ఖర్చు చేయడానికి అంచనా వేయబడిందని మనవి చేస్తున్నాను. అంటే 1988-89 సంవత్సరానికి 28 శాతం గాని, 1989-90కి 27.7 శాతం గాని వుంటుందని మనవి చేస్తున్నాను. కేంద్ర రంగసంస్థల నుండి ఎన్. టి. పి. సి. నుండి మనకు వచ్చేది 438 మెగావాట్స్. 7వ ప్రణాళిక ఎండింగ్‌కు మనకు సెంట్రల్ సెక్టారు నుండి వచ్చేది 577 మెగావాట్స్‌కు పెరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. మన రాష్ట్రములో మణుగూరు సూపర్ పవర్ థర్మల్ స్టేషను ఏర్పాటుకు కేంద్రాన్ని అర్థించి, స్థలాన్ని కూడా ఎన్. టి. పి. సి. వారికి హ్యాండోవర్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. మొట్టమొదట 1976లో రాష్ట్ర రంగములో థర్మల్ ప్రాజెక్టును చేపట్టే ఉద్దేశముతో ప్రపోజల్ పంపినప్పటికీ, దక్షిణాది ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని,స్థలాన్ని ఎన్,టి. పి. సి. వారికి హ్యాండోవర్ చేయడం జరిగింది. ఈమధ్య ఎన్. టి. పి. సి. వారు గ్రవుండ్ అడిగారు. 800 మెగావాట్స్ ఇస్తామని కేంద్ర మంత్రిగారు చెబుతున్నారు. ఇది ఎన్. టి. పి. సి. వారికి పంపినటువంటి ప్రపోజల్ అని మనవి చేస్తున్నాను. ఆఖరులో మరి ముద్దనూరు ఒకటే అయిపోగా మణుగూరు గురించి కూడ చాల మంది మ 1-00
సభ్యులు ఈ థర్మల్ పవరును ఇంప్రూవ్ చేయాలని ఉద్దేశంతో తొందరపడ్డ విషయాన్ని కూడ గౌరవసభ్యుల దృష్టికి తెస్తూ 1976 లో మణుగూరు ప్రాజెక్టు కొరకు పంపించినప్పుడు మరి కోల్ లింకేజి కొరకు ఈ థర్మల్ స్టేషనుకి దానికి సంబంధాలు ఉన్నాయి కాబట్టి మన ప్రాంతంలో కోల్ లింకేజి ఉన్నదా లేదా అన్నది సెంట్రల్ గవర్నమెంటు వారే ఇవ్వవలసి ఉన్నది. మరి సెంట్రల్ గవర్నమెంటుని క్రిటిసైజ్ చేయడం కాదు గాని ఇక్కడ మన ఫిగర్సుని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ముద్దనూరుకి మనం అడిగినప్పుడు మన దగ్గర సింగరేణి కోలరీస్‌లో వస్తున్న కోలు 7 వ ప్లాను ఎండింగు వరకు 22మిలియన్ టన్నులు, అది 8 వ ప్లాను ఎండింగు వరకు 33 మిలియన్ టన్నులకు పెరుగుతుందనే అంచనా ఉంది, మరి అలాంటప్పుడు థర్మల్ స్టేషనులు ఇంప్రూవ్ చేసుకోవాలి అంటే ఈ కోలు చాల అవసరం కాబట్టి ఈమణుగూరుకి ప్రపోజ్ చేసినప్పుడు కోల్‌లింకేజి లేదని వ్రాసిన విషయాన్ని గురించి గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను. అదే సమయంలో పర్లీకి మన సింగరేణి కోలరీ నుంచి బొగ్గు ఇచ్చారు. తమిళనాడులోని మెట్టూరుకు ఇచ్చారు. 1976 లో

ఈ విషయాన్ని ప్రస్తావించినప్పుడు 1981-82 లో పర్లీకి కోల్ లింకేజి ఎలవ్ చేశారు. మణుగూరుకి ఇవ్వలేదు. సౌత్‌జోన్‌లో ఉన్నప్పటికి. దానికి థర్మల్ స్టేషన్ ఇచ్చారు. మన మణుగూరుకి ఇవ్వలేదు. ఆ రకంగా చూసినా ఇప్పుడు మన దగ్గర కోలు 7 వ ప్లాను ఎండింగు వరకు 22 మిలియన్ టన్నులు అయితే 1988-89 లో కోలు ఇప్పుడు 20 మిలియన్ టన్నులు అయితే దింట్లో మనకు ఇచ్చేది 5.27 మిలియన్ టన్నులు అని మనవి చేస్తున్నాను. ఇది కాకుండా ఎన్. టి. పి. సి. కూడ దీనిని యుటిలైజు చేస్తున్నది. మన స్టేటు కాకుండా అవుట్‌సైడు 4.15 మిలియన్ టన్నులు పోతున్నది అని మనవి చేస్తున్నాను. ఈ 4.15 మిలియన్ టన్నులు బయటికి పోకుండా మన రాష్ట్రంలోనే యుటిలైజు చేసినట్లయితే గౌరవసభ్యులు చెప్పినట్లు పూర్తిగా మన థర్మల్ స్టేషన్లు ఇంప్రూవ్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. మన కరెంటు సమస్యలు తీరిపోయే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా బి. జె. పి. నాయకులు విద్యాసాగరరావుగారు 1965 లో జవహర్‌లాల్‌గారు పేరుతో రామగుండంలో థర్మల్ స్టేషన్ పెట్టాలి అని ప్రభుత్వం చేశారు. అది కాకుండా పోయింది. దానిని గురించి ఎందుకు పట్టించుకోలేదు అని గౌరవసభ్యులు అడిగారు. అది అంతకు ముందు ఉన్నటువంటి ధర్మతేజ అనే మహానుభావుడు చేక్ ఇస్తానని ప్రపోజల్ ఇచ్చి అప్పుడే తన ఆర్థిక పరిస్థితులు మారినందువల్ల ఫిల్‌డ్రా చేసుకున్నారు. ఎన్. టి. పి. సి. వారు 2100 మెగావాట్ల శక్తి గల థర్మల్ స్టేషన్ అక్కడ స్థాపించడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదే మాదిరి ఎన్. టి. పి. సి. కేంద్ర రంగం సంస్థ. దాని నుంచి మీరు ఎందుకు సరి యిన సాయం పొందలేకపోవడం లేదు అని చాల మంది సభ్యులు అడిగారు. ఆ థర్మల్ స్టేషనులు స్థాపించినప్పుడు దాంట్లో కొంత పెర్సంటేజిలు ఫిక్సు చేసి మనకు గైడు లైన్సు ఇచ్చిన మాట కూడ మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. నరసింహారెడ్డి:- మంత్రిగారు జవహర్‌లాల్ నెహ్రూ అనడానికి జవహర్‌లాల్ అని ఎందుకు నేసేశారు, ధర్మతేజ అచ్చేప్పటికి ఆయనను మహానుభావుడు అన్నారు.

శ్రీ ఎం. రాజయ్య :- పండిత జవహర్‌లాల్ నెహ్రూ గారు ఈ థర్మల్ స్టేషనులు వారు స్థాపించుకుంటే అప్పుడు అవి కేంద్రం ఆధీనంలో ఉంటుంది కాబట్టి 15 పర్సంటు మరి వాళ్ళు వాళ్ల దగ్గర రిజర్వు చేసుకుని 10 వర్సంటు మాత్రం స్వంత స్టేటుకి వాడుకోవచ్చు. అంచె చాల మంది గౌరవసభ్యులు చెప్పారు, నైవేలి నుంచి ఇతర ప్రాజెక్టుల నుంచి ఎందుకు అడగడం లేదు అని చెప్పినప్పుడు దానికి కొన్ని గైడ్ లైన్సు కేంద్రం ఫిక్సు చేస్తుంది అని మనవి చేస్తూ మరి ఈ 10పర్సంటు స్వంత స్టేటుకి వాడుకుని మిగతాది దక్షిణాదిరాష్ట్రాలకు అన్నిటికి అది పంపకం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. మరి ఇక్కడ నైవేలీ, కల్పాకం స్టేజి అని పూర్తికాగా తమిళవాడు నుంచి ఒక పెర్సంటేజి మాత్రమే మనకు ఇవ్వడం జరుగుతుంది, ఈ విషయంలో అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయడం కూడ జరిగిందని మనవిచేస్తున్నాను. ఇక విద్యుత్ సరఫరా రంగానికి వస్తే గత 6 1-10 సంవత్సరాలలో గణనీయమైన ప్రగతి సాధించాము. ఇక విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

ఆలోచనచేస్తే దీనిని కట్టుదిట్టంగా యింప్రూవ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఈ విధంగా ఇంప్రూవ్‌మెంటు చేయడానికి నెం. 220/132 కె. వి. సబ్ స్టేషన్స్, 52 132/33 కె. వి. సబ్ స్టేషన్స్, 432 33/11 కె. వి. సబ్ స్టేషన్స్ 925 ఎం. వి. ఏ. కెపాసిటర్స్ యివన్నీ పెట్టి యీ కరెంటును రెగ్యులరైజు చేయడం జరుగుతోంది. అదే కాకుండా 220 కె. వి. సబ్ స్టేషన్స్ 9, 132 కె. వి. సబ్ స్టేషన్స్ 23, 33/11 కె. వి. సబ్ స్టేషన్ 100, 395 ఎం. వి. ఏ. కెపాసిటర్స్ పై మార్చి 1990 నరకూ ఏర్పాటు చేయాలని యీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ విధంగా సంపిణి రంగంలో అనేక చర్యలు తీసుకుంటున్నాము.

(ఇంటరప్షన్)

ఇక నర్సిరెడ్డిగారు యీ డిమాండ్స్ మీద మాట్లాడుతూ ఏలేరు నుంచిపోయే హైటెంక్షన్ లైన్సు వేసినపుడు అవకతవలు జరిగాయని దానిపైన రంగాచారిగారి అధ్యక్షతన ఒక కమిటీని వేసారని వారు ఇచ్చిన రిపోర్ట్‌మీద ఏమి చర్య తీసుకున్నారని అన్నారు. మేము ఆ రిపోర్టును కూలంకషంగా చర్చించిన తరువాతనే బాధ్యులైన అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక శ్రీ విరల్ రెడ్డి గారు మాట్లాడుతూ యీ కరెంటుకు ఎగవేతకు బాధ్యులైన వారి దగ్గర డబ్బు వసూలు చేసి యీ సంస్థను బలవత్తరం చేస్తారా అని అడిగారు. దీనికి సంబంధించి చాలా వరకు కేసులు బుక్ చేయడం జరిగింది. ఎపుడు అయితే యీ కేసులు బుక్ చేస్తామో అపుడు వారు కోర్టుకు వెళ్లడం డైరెక్షన్స్ తీసుకోవడం జరుగుతుంది. దొంగతనంచేసి కరెంటు వాడుకుంటున్నారు కాబట్టి శిక్షవేయకూడదా అంటే కోర్టుకు వెడుతున్నారు. దాని వల్ల ఎల్. టి, సైడు నుంచి 78.1 లక్ష రూపాయి, హెచ్.టి., లైన్సు క్రింద 205,6 మొత్తం కలిపి 283.7 కోట్ల రూపాయలు వసూలు చేయవలసి ఉంది. ఈ 283.7 కోట్ల రూపాయలు తప్పకుండా వసూలు చేసి యీ విద్యుత్ సంస్థ ఇంప్రూమెంటు కొరకు పాటుపడతామని మనవి చేస్తున్నాను. ఇక పోతే చాలా మంది గౌరవసభ్యులు కట్ మోషన్స్ యిచ్చారు. ప్రజలకొరకు చేసే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని చాలామంది సభ్యులు మాట్లాడారు. కట్‌మోషన్ నెం. 317, 325లో స్థాపిత శక్తి పెంపుదల కొరకు, కట్ మోషన్ మూవ్ చేసారు. గత 6 సంవత్సరాల కాలంలో 438 మె. వా. స్థాపిత శక్తి కేంద్ర రంగ ధర్మల్ ప్రాజెక్ట్సులనుంచి వచ్చింది. యివే కాక యు. టి పి. సి. పెకెండు స్టేజి 2×210 మె. వా. 1990 నాటికి పనిచేయడానికి నిర్దేశింపబడింది. కాబట్టి సభ్యులు యిచ్చిన కట్ మోషన్ ఉప సంహరించుకోవాలని కోరుతున్నాను. ఇంకా 318, 320, 324, 331, 332 నుంచి 335 కట్‌మోషన్స్‌లో సరిపోని పవర్ సరఫరా, గురించి కట్‌మాషన్ మూవ్ చేసారు. ఇపుడు యీ విద్యుచ్ఛక్తికి డిమాండు తీవ్రంగా పెరిగింది.

శ్రీ పి. వెంకటపతి.— దేనికైనా ఒక ప్రాసీజరు ఉంటుంది. కట్‌మోషన్స్ దగ్గరకు వచ్చినపుడు వాటిని ప్రెస్ చేసినపుడు మంత్రిగారు వాటిగురించి చెప్పాలి. అలా కాకుండా యిపుడే చెబితే ఎట్లాగు?

శ్రీ యం. రాజయ్య:— ఈ విద్యుచ్ఛక్తి సరఫరా సరైన ఆర్డరులో పెట్టి రైతాంగానికి యిబ్బందులు లేకుండా చేయడానికి యీ ప్రభుత్వం కృషిచేస్తుందని గౌరవ సభ్యులు యిక క్లారిఫికేషన్స్ ఏమైనా ఉంటే అడగవలసినదిగా కోరుతున్నాను. ఇక నమరసింహారెడ్డిగారు అడిగినది చివరిగా ముఖ్యమైనది. బడ్జెటులో దీనికి రు. 220 కోట్లు అని చెబుతూ డిమాండులో ఈ175 కోట్లు 54 లక్షల, 25 వేల రూపాయలకు మూవ్‌చేసారన్నారు. ఇది వారికి తెలియక అడిగింది కాదు వారికి తెలిసే అడిగి ఉంటారు. మ 1-20 మేము బడ్జెటులో పెట్టింది రు. 220 కోట్లు ఏదైతే ఉందో అందులో పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి వచ్చేది రు. 80.1 కోట్లు కాగా ప్రభుత్వం ఇచ్చిన డబ్బు 175.54.25 వేలు అని మనవి చేస్తున్నాను. ఇక ఈ డిమాండ్స్‌ను పాస్‌చేయ వలసిందిగా గౌరవ సభ్యులను కోరుతూ ఏమైనా క్లారిఫికేషన్స్ ఉంటే అడగాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు:— అధ్యక్షా, ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ ఎలాటుమెంటు చూస్తే అడలేక మద్దెల కురుచ అన్నట్టు ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు రాక, క్లియరెన్స్ రాక అనేక ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయన్నారు. కాని ప్రాజెక్టులకు ఎంత డబ్బు కేటాయిస్తున్నారో మంత్రిగారికి తెలుసు. ప్రపోజల్స్ పంపిన ఒక్క ప్రాజెక్టును కూడా తిసుకోకపోవడం వాస్తవమేనా? ఉదాహరణకు పా జిల్లాలోని ఈస్టర్న్ సెక్టారులో నాన్ ప్లాన్‌లో రిపోర్సెన్ లేక ఖర్చు పెట్టని తీగలవాగు, ఆరపాగు మొదలైనవి వున్నాయి. ఇలా రు. 10, 15 లక్షల ఎస్టిమేటు వేసినవి ఉన్నాయి. ఉదాహరణకు అన్నారం టాంకుకు సాంక్షన్ ఇవ్వకుండా డబ్బులేదని ఫైనాన్స్‌నుంచివాపసువస్తున్నాయి అలాంటప్పుడు కేంద్రాన్ని విమర్శించడం ఏమిటి? ఆడలేక మద్దెల కురుచ అంటే ఏమి లాభం? ఇక 1982-83లో 5 లక్షల ఎగ్రికల్చరల్ పంపెట్సుకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ ఇస్తే ఆ తరువాత 1987-88 వరకు 10 లక్షల కనెక్షన్స్ ఇచ్చామన్నారు. 1982-83లో 6 కోట్లు జనాభా వుంటే ఇపుడు జనాభాను 9 కోట్లకు పెంచామని చెప్పినట్లుగా వుంది మీ సమాధానం. పవర్ సప్లయి పరిగా లేకపోవిన్ని పంపుసెట్లు కాలిపోయాయో మీరు పల్లెటూళ్లకు వెళ్లి చూస్తే తెలుస్తుంది. కార్యక్రమాల అమలుకు కావలసిన రిసోర్సెస్ పెంచుకోకుండా కేంద్రం ఇచ్చిన డబ్బు మీద ఆటలు ఆడుతూ కేంద్రాన్ని బద్‌నామ్ చేయడం హాస్యాస్పదంగా కాకపోతే మానాకే పోతేపాం అన్నట్టుగా ఉంది.

శ్రీ జి. నాగిరెడ్డి:— నాన్ ప్లాన్‌తో జనరల్‌గా మెయింటెనెన్స్ మీద లేక కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ మీదనే ఎక్కువగా ఉంటుంది. గౌరవ సభ్యులు చెప్పినవి స్క్రీన్‌షాట్ కూడా 1. 2 పరిశీలించబడతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు:— ఫైనాన్స్ వున్నపుడు తీసుకుంటామని వారను చేశారు.

శ్రీ యం. రాజయ్య:— అధ్యక్షా, శ్రీపాదరావుగారు అడిగినదానికి జవాబు చెప్పవలసి ఉంది. పొల్యూషన్ ఏ కేటగిరీలో పెరిగిందో వారికి తెలియదు అయితే

డిమాండ్ ఏ రేషియాలో పెరిగిందో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆల్-ఇండియా లెవెల్లో ఒకవేళ డిమాండు 9 పర్సెంటు ఉంటే రాష్ట్రంయొక్కడిమాండు 12 పర్సెంటుకు పెరిగిందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో డిమాండు ఎక్కువగా వుంది కాబట్టి ఆ డిమాండును మీట్ కావడానికి ఈ సంస్థ కృషిచేస్తున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:— సరస్వతీ ప్రసన్నం గురించి చెపుతున్నారు, లక్ష్మీ ప్రసన్నం చెప్పడం లేదు. ఫిగర్స్‌కాదు కావలసింది, నిజంగా ఎంత యుటిలైజ్ చేశారో చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఇరిగేషన్ మంత్రిగారు ఈ సంవత్సరం ఎడమ కాలువకు ఎంత కేటాయించారో చెప్పాలి.

శ్రీ జి. నాగిరెడ్డి:— ఈ సంవత్సరం రు. 20 కోట్లు కేటాయింపు జరిగింది

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారిని రెండు నిమిషాలు మెంటరీన్ మాత్రం అడుగుతున్నాను. మొదటిది ఏమిటంటే శ్రీశైలం రైటు కెనాల్‌కుగాని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకుగాని ప్రపంచ బ్యాంకు అప్పు ఇచ్చింది. అప్పు ఇచ్చిన రేషియాలో బడ్జెటు కేటాయించకపోవడానికి కారణం ఏమిటి? మీరు కేటాయించిన డబ్బులు కేవలం ల్యాండు ఎక్విజిషన్‌కు, జీతాల మందం సరిపోతాయి, కేవలం 10, 20 వేలు మాత్రం మిగులుతుంది. వరల్డ్ బ్యాంక్ ఎంత లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందో ఆ మేరకు బడ్జెటులో కేటాయింపులుచేసే అవకాశం ఉందా? ఇక రెండవది శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌నుంచి టనల్ ద్వారాగాని లిఫ్ట్‌ద్వారాగాని నీళ్లు తేవడానికి సిద్ధంగా ఉన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు గేట్లు పెట్టారు కాబట్టి హెడ్‌రెగ్యులేటర్ సంవత్సరంలో ఒక నెల రోజులు మాత్రం తెలుతుంది.మిగతా 11 నెలలు హెడ్‌రెగ్యులేటర్ నిర్మించే అవకాశం లేదు. దానికి ప్రత్యామ్నాయంగా ఏమిచేస్తారు? అక్కడ ఫ్లడ్ వాటర్ తీసుకొనే అవకాశం ఉంటుంది. కాని శ్రీశైలంనుంచి టనల్‌ద్వారాగాని, లిఫ్ట్ ద్వారాకాని నీరు తేవాలంటే ఎస్యూర్డ్ వాటర్ ఉంటేనే తీసుకుపోగలుగుతారు. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు 30 టి. ఎమ్. సి. లు ఇస్తామన్నారు కాని అది ఎస్యూర్డు వాటర్ కాదు, ఎస్యూర్డ్ వాటర్ అయితేనే సి. డబ్ల్యూ. సి. ల క్లియరెన్స్ ఇచ్చే ఆస్కారం ఉంటుంది. అందువల్ల శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు 30 టి. ఎం. సి ల ఎస్యూర్డ్ వాటర్ ఇవ్వడానికి ఒప్పుకుంటున్నారా లేకపోతే ఎందుకు ఒప్పుకోవడంలేదని అడుగుతున్నాను. ఇకపోతే పవర్ మంత్రిగారు ఇంతకుముందు మెజిస్టేటుగా పనిచేశారు. వారికి వినడం తప్ప చెప్పే అవకాశం లేదు. కేవలం విన్నది వ్రాశారు వారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— విన్న తరువాత చెప్పే అలవాటు కూడా ఉంది,

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— విన్న తరువాత వ్రాసిన తీర్పు చదివే అలవాటు వుంది కాని చెప్పే అలవాటు లేదు. రాష్ట్రంలో ప్రస్తుతం వున్న పరిస్థితులలో పవర్ జనరేషన్‌ను పెంచే అవకాశంగాని, మంత్రిగారి హైటును పెంచే అవకాశంగాని లేదు.

స్పష్టమవుతున్నది. కాబట్టి వారిని సప్లిమెంటరీస్ అడగవలచుకోలేదు. ఇరిగేషన్ మంత్రిగారిని మాత్రం నేను అడిగిన దందు సప్లిమెంటరీస్‌కు జవాబు చెప్పమనండి

శ్రీ ఎం. రాజయ్య :- అధ్యక్షా, మెంబర్ గారు చాలా పవర్‌ఫుల్ క్వశ్చన్ మ 1-30 అడిగారు వారు. నేను కూడా వారికి పనని చేస్తున్నాను. విద్యాసాగరరావు గారు కూడా అడ్వకేట్‌గా ఉన్నాడు. అడ్వకేట్ కాకుండా జడ్జిని కాలేదు. 5 సంవత్సరాలు మీలాగే వాదించి వాదించి జడ్జిని అయ్యాను. జడ్జిగా ఉండడంతో నాకు చాలా అనుభవం ఉన్నది. వారు చెప్పనవసరం లేదు. వరదను పెంచడానికి ఖచ్చితంగా యూ ప్రభుత్వం చర్య తీసుకుంటుందని పనని చేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి :- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గాని, శ్రీశైలం రైట్ కెనాల్ గాని దీనికి ఇచ్చే మొత్తం 75 పర్సెంట్ రియింబర్సు చేస్తుంది మనం పెట్టే డబ్బులో. ఈ మొత్తం తక్కువ కాకుండా ఈ పథకం పూర్తి చేయడానికి కృషి చేస్తుంది. ఎలొకేషన్స్‌లో కూడా పొరపాటు రాదని మేము చెప్పుతున్నాము. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ బ్రాంచిలో ఏమ్యార్డ్డి వాటర్ నవ్వయి తేడంటున్నారు. ఏమ్యార్డ్డి వాటర్ పవ్వయి తెలుగు గంగ విషయంలో గాని ఇంకా చాలా విషయంలో గాని ఏమ్యార్డ్డి వాటర్ లేదు, అయినా కూడా సర్‌ప్లస్ వాటర్ ఉన్నందున వీటిని, ఈ నిర్మాణాలను చేపడుతున్నాము. నీటి మీద చర్చ ఎక్కువ చేయడం కాకుండా—

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఫ్లడ్ వాటర్ వచ్చినప్పుడల్లా పోతిరెడ్డిపాళెం హెడ్ రెగ్యులేటర్ ద్వారా వాటర్ తీసుకుని పోయి రిజర్వాయరులో నింపుకుని తెలుగు గంగ ప్రాజెక్టుకు తీసుకునే అవకాశం ఉన్నది. ఫ్లడ్ డేస్‌లోనే వాటర్ తీసుకువెళ్ళే అవకాశం ఉన్నది. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు వాటర్ స్టోర్ చేసుకునే అవకాశంలేదు. 835 ఫ్లడ్ లెవెల్ ఉన్నది. అక్కడ నుంచి టన్నెల్ పోయే అవకాశం ఉన్నది. నికర జలాలు తీసుకోవాలి. ఫ్లడ్ వాటర్ 2, 3 నెలలు మాత్రమే ఉంటుంది. సంవత్సరాంతం లిఫ్ట్ చేయాలన్నప్పుడు నికర జలాలు కావాలి. టన్నెల్‌ద్వారా, లిఫ్ట్ ద్వారా అయినా కూడా ఏమ్యార్డ్డి వాటర్ తీసుకోవాలి. ఫ్లడ్ వాటర్ ఎన్నిరోజులు లిఫ్ట్ చేస్తారు? ...

ఎక్కడో ఆకాశంలో రిజర్వాయరు పెట్టలేము కదా?...

శ్రీ జి. నాగిరెడ్డి :- శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ పూర్తి సర్వేలో ఉన్నది. ఇంకా ఎక్కడ రిజర్వాయరు కావాలో, ఎక్కడ ఏమి చేయాలో యూ విషయం అంతా కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. నికర జలాలు ఎక్కడ ఉంటాయో అక్కడ నుంచి లిఫ్ట్ చేయడం, టన్నెల్‌కు పంపే ఆలోచన చేయడంజరుగుతుంది. ఈ విషయంలో అపోహపడవలసిన అవసరం లేదు. దీనికి అనుగుణంగా పూర్తి సర్వే జరిగిన తరువాత ఒక నిర్ణయం తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మీరు కన్‌ఫిన్స్ కావాలి. అవసరమైనంతగా ఉంటే ఇవ్వకపోతే లేదు. ఎలా చెప్పమన్నా చెప్పుతున్నాము. మిగులు జలాలను లిఫ్ట్ ద్వారా

తీసుకుపోలేము. వర్షాలు ఎక్కువ ఉన్నప్పుడే మిగులు జలాలు వస్తాయి. సంవత్సరాంతంనాటికి లిప్ట్ చేసుకునే అవకాశం ఉండదు మిగులు జలాల మీద శ్రీశైలం లెఫ్ట్ టన్నెల్ పుట్‌కు పడలడానికి వీలులేదు. మీకు తెలిసిన విషయమే. కనీసం ఎస్యూర్డ్ వాటర్ ఇవ్వడానికి ఆలోచిస్తారా? ఆలోచించండి. అందువల్ల మనం సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌ను అడిగే హక్కు లేకుండా ఉంది.

శ్రీ జి. నాగిరెడ్డి :— గౌరవసభ్యుల బాధ నాకు అర్థమయింది. కాని ఈ విషయాన్ని బాధాకరంగా సభ్యులు డిబేట్ చేయకుండా, ఆ ప్రాంతానికి న్యాయం చేయాలని కృతనిశ్చయంతో ప్రభుత్వంఉన్నది. ఏ విధంగా ఎస్యూర్డ్ వాటర్ సప్లయి చేయాలని ఆ పంథాలో ప్రభుత్వం అనుసరిస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఒక మాటింగు లో విషయంలో కన్‌ఫీన్ చేయండి?

శ్రీ జి. నాగిరెడ్డి :— తప్పకుండా.

శ్రీ సి. నర్సిరెడ్డి :— చాలా సింపుల్ క్వశ్చన్స్ అడుగుతాను. జూరాల ప్రాజెక్టు— 1990లో రైతులకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రిగారు ఇక్కడే వాగ్దానం చేశారు. డబ్బులు కేటాయింపు చూస్తే లో సంవత్సరం రు. 26 కోట్లు మాత్రమే. గత సంవత్సరం, అంతకంటే పూర్వం కేటాయించినది చూస్తే డబ్బులు పూర్తిగా ఖర్చుచేయలేదు. చాలా మిగిలిపోయింది. ఇప్పుడు కేటాయించినవి కూడా ఖర్చు అవుతాయనే నమ్మకంలేదు. దీనికి కావలసిన డబ్బు రు. 200 కోట్లు ఉన్నది. ఏవిధంగా 1990 వరకు నీరు వదులుతారో, అది మీ దృష్టిలో ఉందా? భీమా ప్రాజెక్టులో అంతర్భాగం అయిన సంఘంబండ రిజర్వాయరు, పెద్ద వాగుపై నిర్మాణం చేస్తామని లో సంవత్సరం పునాదిరాయి వేస్తామని ముఖ్యమంత్రిగారు లో సభలో వాగ్దానంచేశారు. దాని గురించి ఏమి ఆలోచించారు? ఒక్క పైసా కూడా కేటాయించలేదు. అది చేస్తారా? లేదా? విద్యుచ్ఛక్తి గురించి — రంగాచారి ఎంక్వయిరీ రిపోర్టు ఏది అయితే ఉందో, దాంట్లో కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు రిపోర్టులో చెప్పబడింది. దానిపై ఎలాంటి చర్య ఎలక్ట్రిసిటీబోర్డు తీసుకోలేదు. ఎందుకని తీసుకోలేదు. ఆ రిపోర్టును సభముందు ఉంచుతారా లేదా? టీకవేళ న్యాయంగా మంత్రిగారు చేస్తారు. ఇప్పుడు కూడా మంత్రిగారు న్యాయం చేస్తారని నమ్మకం ఉన్నది. తరువాత— శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో బిగించినటువంటి టర్బయిన్లు (రివర్సబుల్) ఉన్నాయి. అవి పని సనిచేయడంలేదు. అవి పనిచేయడానికి వీలు కల్పిస్తూ, నీటిని ఉపయోగించే సద్వినియోగ కార్యక్రమం చేపడతారా అని అడుగుతున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి :— జూరాల ప్రాజెక్టు విషయంలో ప్రతి సంవత్సరం దాని కన్‌సంప్షన్ కెపాసిటిని పెంచుకుంటూ వచ్చి లో సంవత్సరం రు 20 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించడం జరిగింది. చెప్పిన కాలపరిమితిలో నీరు ఇస్తామని, గౌరవ సభ్యులు అనుమానపడవలసిన అవసరం లేదని నేను వారికి మనవి చేస్తున్నాను.

సంగంబండ జలాలు — ప్రతి సంవత్సరం ముద్దనూరు వాగు 890 చ. కి. మీ పరి వాహక ప్రాంతం కలిగిన 1. 621 శతకోటి ఘనపుటడుగుల పాగు నీరు కలదని అంచనా వేయబడింది. 15900 ఎకరాల వరకు ఆయకట్టు ఆవుతుంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రాజయ్య :— అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ నర్సిరెడ్డిగారు రంగాచారి హవుస్ కమిటి రిపోర్టు గురించి అడిగారు. అందులో కొందరు అధికారులు అవక తవకలకు తోడ్పడినట్లుగా, ఇల్లీగల్‌గా సంపాదించినట్లుగా ఆరుగురిని — అధికారులను పేర్కొనడం జరిగింది. వారిపై చర్య తీసుకోవడం జరిగింది. వారి పేర్లు — 1. శ్రీ కె. రామకృష్ణారావు (సిఇ) 2. కె. ఆది శేషారెడ్డి (ఎస్ఇ) 3. శ్రీ వై. ప్రభాకరరావు (డిఇ) 4. శ్రీ ఎం. సుందరరావు (డిఇ) 5. శ్రీ సుబ్రహ్మణ్యం (ఎవో) శ్రీ పి. ఎస్. ప్రభాకరరావు (ఎఎవో) వీరిలో కొందరు రిటైర్ అయ్యారు. కొందరు రిటైర్ అయి చనిపోయారు.

మ 1-40 శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా మీ నుంచి క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, నా ప్రశ్నకు జవాబు రాలేదు. రిపోర్టు సభ ముందు వుంచుతారా అని అడిగాను. రెండు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో రివర్స బుల్ టర్‌బైన్స్ ఉపయోగిస్తారా? రివర్సబుల్ టర్బయిన్స్ పని చేసే పద్ధతి మీరు అవలంభిస్తారా? నీరూ మిగులుతుంది, సంవత్సరాంతానికి కరెంటు పోయే పరిస్థితి వుండదు. ఎప్పటికి ఈ టర్బయిన్సు పనిచేసే విధంగా చేస్తారు? రిపోర్టు టేబుల్ పైన పెడతారా?

శ్రీ యం. రాజయ్య :— అధ్యక్షా, రివర్సబుల్ టర్బయిన్స్ గురించి నర్సిరెడ్డి గారు అడిగారు. ఆ విషయంలో వారే నివ్వ సలహా యిచ్చారు. రివర్స్‌గా వాటర్ పంప్ చేయడానికి లో ప్లేస్‌లో పుల్ లాంటిది కన్‌స్ట్రక్ట్ చేయాలని వారు అన్నారు. అది తప్పకుండా చేసి సరిచేస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాము. రిపోర్టు విషయంలో, అది ఎగ్జామినేషన్‌లో వున్నది. కాగానే మీకు సబ్‌మిట్ చేస్తాము

శ్రీ యం. బి. చౌహాన్ (దేవరకొండ) :— ఇరిగేషన్ శాఖా మంత్రిగారిని రెండు విషయాలు మాత్రం అడగదలచాను.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, నేను మంత్రిగారిని అడగదలచుకోలేదు. దాని వల్ల ఫలితం లేదు. దయచేసి తమ ద్వారా కోరేది ఏమిటంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రాష్ట్రం అంతటా, అనేక స్కీముల విషయంలో ఎంతో శ్రద్ధతో హెలికాప్టర్‌లో వెళ్లి, మన నూజీ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తితో సహా వెళ్లి ఎన్నోరాళ్లు పాతారు. బడ్జెట్ డిమాండ్ కంటే విలువ అయింది యింక ఏదయినా వుందా? అంత శ్రద్ధ తీసుకొని హెలికాప్టర్‌లో వెళ్లిన ముఖ్యమంత్రి ఈ సమయంలో [illegible] వుండి, డిస్కషన్‌లో పాల్గొంటే ఎంతో హుందాగా వుండేది.

శ్రీ కె. వి. నారాయణరావు :— అధ్యక్షా, ...

శ్రీ కె. బాపిరాజు :— ఆగవయ్యా, యిక్కడ భజన కొట్టడానికి కాదు ఎన్నిక అయింది. ఫ్లోర్‌లో the Miniter for Minor Irrigation is answering us. He is a good man.....కాని మాకు కావలసింది a man with powers. తన చేతిలో పవర్ పెట్టుకొని వున్న వాడు వీధిలో వున్నాడు. పవర్ లేని వాడు మా ఎదుట ఎందుకు?

శ్రీ యం. రాజయ్య :— అధ్యక్షా, మేము మంత్రి పదవుల్లో వుండే జవాబులు చెబుతున్నాము.

శ్రీ యం. బి. చౌహాన్ :— అధ్యక్షా, నాకు అనుమతి యిచ్చి నిలబెట్టారు. యిది మంచిది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఒకరి తరువాత ఒకరు చొప్పున అందరికి క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం వుంటుంది. సభను డివైర్పోట్ చేయవద్దు. ఇప్పటికే 1.45 నిమిషాలు అయింది.

శ్రీ యం. బి. చౌహాన్ :— అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చారు. వారికి సమయంలో అవకాశం యిస్తే అప్పటి నుండి ఓపికతో నిలబడి వున్నాము.

శ్రీ కె. బాపిరాజు :— ఒక్క నిముషం నాతో సహకరించండి. ముఖ్యమంత్రి గారు వుం... అన్న పనికి మీరు ఏమి సమాధానం చెప్పారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇరిగేషన్ మినిష్టర్ గారికి డెలిగేషన్ ఆఫ్ పవర్స్ యిచ్చినం... వారు ఆన్సర్ చేస్తున్నారు.

శ్రీ కె. బాపిరాజు :— రాష్ట్రం అంతటా, ఎంతో శ్రద్ధ తీసుకొని ఫవుండేషన్లు వేసిన ముఖ్యమంత్రి గారు, అధికారం సంపూర్ణంగా చేతిలో వున్నవాడు ఎదురుగా కూర్చొని వుంటే, మా కష్టసుఖాలను విని రియాక్ట్ అయి వుండేవాడు.

( శ్రీ కె. వి. నారాయణరావు :— అధ్యక్షా,... )

మేము భజన కొట్టీ కొట్టీ ముఖ్యమంత్రిని పోగొట్టుకున్నాము. మళ్ళా పోగొట్టడానికి సిద్ధంగా వున్నాము ( శ్రీ కె. వి. నారాయణరావును వుద్దేశించి ).మాకు యన్ టి. ఆర్. మీద మోజు ఎం... ముఖ్యమంత్రి గారి మీద గౌరవం వుంది. అటువంటి బాధ్యత గల ముఖ్యమంత్రి వుండి సమాధానం చెబితే ఎంతో హుందాగా వుండేది. ఈ విషయంలో మాకు స్పీకర్ గారి రూలింగ్ కావాలి.

శ్రీ సి. ఆనంది వు... — పవర్ ఎక్కడ వుంటుంది అ... క్యాచ్‌న్. పవర్ మనిషి దగ్గర వుంటుంది.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, యస్ ఆర్ నో అనేది ఏదో ఒకటి మీరు మాకు నిజంగా సమాధానం కావాలి. ముఖ్యమంత్రి గారు లేకపోవడం వల్ల యిబ్బంది ఏమీ లేదు. ఔనా, కాదా? ఒక్కమాట చెబితే నోరు మూసుకొని కూర్చుంటాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఇబ్బంది ఏమీ లేదండీ. ఇరిగేషన్ మినిష్టర్ గారు జవాబు చెబుతున్నారు.

శ్రీ కె. బాపిరాజు :— ఏ కష్టం వచ్చినా 6 కోట్ల నుంచి పంచుకోవాలి. ఇటు వంటిని ఏమీ పంచుకోరు.

శ్రీ యం. బి. చౌహాన్ :— ఈ సభలో మాజీ ఇరిగేషన్ శాఖా మంత్రి గారు 4 దఫాలు నాకు వాగ్దానాలు చేశారు. దిండి ప్రాజెక్టుపై 3 ఆయకట్టులు స్థిరీకరిస్తామని 6-10-1987 న నాటి ముఖ్యమంత్రి గారు దిండిలో ప్రకటించారు. అదే విధంగా మూసీ నదిపై రామన్నపేట వద్ద 30 లక్షల రూపాయలతో లిఫ్ట్ యిరిగేషన్ స్కీమును పెడతామని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు దేవరకొండలో వాగ్దానం చేశారు. బడ్జెట్‌లో ఈ రెండూ యిన్‌క్లూడ్ చేయలేదు. మన ఇరిగేషన్ శాఖామాత్యుల వారు లిఫ్ట్ మరియు సొరంగం రెండూ కూడా నమ్మకంతో ఈ ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. చాలా సంతోషం. మీరు లిఫ్ట్ యిరిగేషన్, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 1 టీయంసి కి కట్టి కుడువుకు శాశ్వతంగా గురి అయ్యే ప్రాంతంలో 3 లక్షల ఎకరాలకు మీరు యిస్తామని చెప్పి 1 టీయంసి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నుండే మొదటాబాదుకు త్రాగు మీరు యిస్తామని చెప్పి, అటు నా నియోజక వర్గ ప్రజలలోను, ఇటు వీరి నోళ్ళల్లోను మీరు మీరు కాదు, మట్టి కొడుతున్నారు. మీరు ఒక్క టీయంసి ద్వారా మొదటాబాదుకు మీరు ఇవ్వలేరు. మీరు సొరంగం ద్వారా తెస్తే అన్ని యిది జరగదు మని దాని గురించి చెప్పండి.

శ్రీ జి. చిన్నయ్య :— శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచి కెనాల్ విషయంలో లిఫ్ట్, లేక టన్నెల్ అనేది ప్రభుత్వ నిర్ణయమే కాకుండా, ప్రజా ప్రతినిధులు అందరితోను కలిసి సమావేశాలు చేసి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. మొట్టమొదటిలో లిఫ్ట్ పద్ధతి. టన్నెల్ విధానం కూడా మేము మరచిపోలేదు. టన్నెల్ కూడా దాంట్లో తీసుకురాచామని మనవి చేస్తున్నాను. గౌరవనీయులైన సభ్యులు అర్థం చేసుకోవాలిందిగా కోరుతున్నాను. రెండో ప్రాజెక్టు విషయంలో, జాతీయ జల సర్వేషణ పథకంలో చేర్చుటకు పరిశీలనలో వున్నది. మూసీ ప్రాజెక్టు కూడా అదే లిస్టులో వున్నది. లిస్టులోనికి వచ్చినప్పుడు తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ యం. బి. చౌహాన్ :— గౌరవనీయులైన మంత్రిగారు [illegible] కూడా [illegible]

గారి దగ్గర కూడా వుంది. ఎస్టిమేట్ చేయబడింది. కాని మీరు డబ్బు కేటాయించలేదు.

శ్రీ జి. నాగిరెడ్డి :— ఈ విషయంలో డిటెయిల్డ్‌గా రిపోర్టు నేను తెప్పించుకుంటాను. మీరు మా చాంబర్‌కు వస్తే డిస్కస్ చేద్దామని గౌరవంగా మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బి. చౌహాన్ :— చాంబర్‌కు వచ్చి మాట్లాడితే తప్పని సరిగా డబ్బు కేటాయిస్తారా? నేను కేటాయింపు విషయం చెబుతున్నాను. మీరు ఈ బడ్జెట్‌లో కేటాయింపు చేయలేదు. ఇప్పుడు కేటాయిస్తారా? చాంబర్‌కు పిచ్చాపాటీ మాట్లాడడానికి రావాలా?

శ్రీ మహమ్మద్‌జాని :— అధ్యక్షా, నాకు అవకాశం యివ్వాలి. ఇందాకటి నుండి అడుగుతున్నాను.

మిష్టర్ డెప్యూటి స్పీకర్ :— ఒకరి తరువాత ఒకరికి అవకాశం వస్తుంది కూర్చోండి.

శ్రీ యన్. గాది లింగప్ప (గుత్తి) అధ్యక్షా, రాయలసీమ ప్రాంతంలో నగరి గాలేరు కాల్వ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ కాల్వద్వారా అనంతపూర్ జిల్లాకు కూడా ఏదైనా యిరిగేషన్ సౌకర్యం కలుగుతుందా? రెండు — ఆ కాల్వ ద్వారా నీరు తీసుకువచ్చినవ్వుడు, తీరుపతి, కడప మొదలగు ముఖ్యమైన పట్టణాలకు త్రాగు నీరు వచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా? మూడు — అనంతపురం జిల్లాలో హెచ్ఎల్‌సి స్టేజి వన్‌కు కాల్వ మెయిన్ టెనెన్స్‌కు డబ్బు లేక శిధిలావస్థలో వుంది. ఆ కెనాల్ అవస్థచూసి, ప్లానింగ్ బోర్డులో రెయిజు చేస్తే రూ. 65 వేలతో రిపేయిర్స్ చేయించడం జరిగింది. దానికి రూ. 68 వేల ఎస్టిమేషన్‌ను అధికారులు పంపించారు. ఆ నిధులను కెనాల్ మెయిన్‌టెనెన్స్ కొరకు గ్రాంట్ చేస్తారా?

శ్రీ జి. నాగిరెడ్డి :— గాలేరు, నగరి సుజల స్రవంతి ద్వారా మైలవరం డ్యామ్‌కు 6 టి యం సి కృష్ణా నీరు యివ్వబడుతుంది. డ్రాట్ వల్ల తుంగభద్ర నుండి 6 టి యం సి అనంతపూర్‌కు యివ్వబడుతుంది. గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారా 6 టియంసి నీరు అనంతపూర్‌కు [illegible] త్రాగు నీటి విషయంలో [illegible] త్రాగునీరు యివ్వబడుతుంది. [illegible] అవసరం లేదు. [illegible] వధకం [illegible]

[illegible]

పంప్ సెట్స్‌కి ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ఇస్తే సబ్సిడీ ఎక్కువ అవుతుంది కనుక డీజిల్ పంప్‌సెట్స్ పైన సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. ఈ రెండు హామీలు ఇచ్చారు. ఆ ప్రకారం టేరిఫ్ పెంచే ఆలోచన ఉందా? డీజిల్ సెట్స్ తీసుకోవాలని ఉందా? 8 వ మెమోరీలో ఇది గవర్నమెంటు నుంచి ఏర్పాటు అయింది. 27-2-1984 న నాదెండ్ల భాస్కర రావు గారు కౌన్సిల్ ఒక హైపవర్ కమిటీ వేస్తామని చెప్పారు. హామీఇచ్చారు. నాగార్జున సాగర్ డెల్టా నీటి నుంచి వెళ్లే 3, 4 ఇన్‌స్టాల్ చేయడానికి హిటాచి నుంచి కాంట్రాక్టు చేసుకున్నారు. వారికి జెర్ వారు స్పెషల్ కాంట్రాక్టర్స్. వారు ఇన్‌స్ట్రుమెంట్స్ సప్లయి చేయడానికి ఒరే అయింది. కాంట్రాక్టు రూ 1.50 కోట్లు లిక్విడేట్ డామేజెస్ ఇవ్వాలని ఉంటే ఎ. పి. ఎస్. ఇ. బి. గారు ఇచ్చారట. అట్లాగే భానూ కన్‌స్ట్రక్షన్స్ వారు 1000 టన్నుల స్టీలు ఎక్స్‌ట్రూడ్ చేస్తే, దానికి ఎకౌంట్ చూపకపోతే దానికి రు. 60 లక్షల కుంభకోణం అయింది. పైన రెండిటికి సంబంధించి హైపవర్ కమిటీ- అవినీతి ఆరోపణలపైన వేశారు. దానిని ఎప్పుడు వేస్తారు? గాలేరు-నగరి సుజల స్రవంతి గురించి మంత్రిగారు చెప్పారు. అసుజల స్రవంతేమో నాకు తెలియదు కానీ దానికి నీరు ఎక్కడ నుంచి తెస్తారు? సమాధానం చెప్పాలి. శ్రీశైలం కుడి కాలువ అన్నారు. శ్రీశైలం కుడికాలువ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్‌కి వస్తుంది. ఆ కనెక్షన్ ఉంది. రాయలసీమ కార్యాచరణ సమితి ఒక బుక్ ప్రచురించింది. ఆ ప్రకారం ఇవ్వాలని అడిగాము. ఆ కాలువకు నీరు ఎక్కడనుంచి వస్తుందో చెప్పాలి. ఆ లెవెల్సు పర్మిట్ అవుతాయా లేదా? శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కి జి. వో. జారీ చేశారు. రేట్స్ రివైజ్ చేశారు. కాంట్రాక్టు రద్దు చేయాల్సిందిపోయి, రేట్స్ రివైజ్ చేశారు. దాదాపు రు. 60 లక్షల కుంభకోణం జరిగింది. సాంబయ్య, ఈశ్వరరావు అని వివరించాను. ఆ కుంభకోణంలో జి. వో. ఇచ్చారు. దాని మీద ఏ చర్య తీసుకున్నారు? ముఖ్యమంత్రిగారి పెద్దల్లుడు, ముఖ్యమంత్రిగారితో సంతకం చేయించి జి. వో. ఇచ్చామన్నారు. నేను బడ్జెటు ప్రసంగంలో కూడా చెప్పాను. రివ్వయి రాలేదు. సమాధానం చెప్పించండి.

శ్రీ జి. నాగిరెడ్డి :-ఈ గాలేరు-నగరి సుజల స్రవంతి గురించి అడిగారు. అది కూడా తెలుగుగంగ ఏ గ్రౌండ్స్‌లో జరుగుతుందో అట్లాగే పని జరుగుతోంది. ఎంతో కాలం ఈ పథకాల గురించి ధర్నాలు చేస్తున్నాము. తీరా పథకాలు చేపట్టడం జరిగితే, ఇవి అమలు కావు, రావుపోవుఅంటారు. కేవలం నిరాశావాద దృక్పథంతో గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. వారు ఆ వంధాను మార్చుకోకపోతే అసలు పథకాలే మొదలు పెట్టడం జరగదు. శ్రీశైలం కాలువ రేట్లు క్రమంగా పరిశీలించిన తరువాతే, ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటేనే, ఆర్థిక శాఖ అనుమతితో ఎగ్రిమెంటుకి రావడం జరిగింది. అంతకుముందు వారు బడ్జెటు స్పీచ్‌లో చెప్పినట్లుగా ప్రాసీజరల్ మిస్టేక్సు లేవు. రెగ్యులర్‌గా, ప్రాసీజర్ ప్రకారం జరిగింది. అవ్వి డిపార్టుమెంట్స్ ఆమోదం పొందింది అని మనవి చేస్తున్నాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :-నిరాశ నిస్పృహలతో, దయనీయ స్థితిలో పునాది రాళ్ళు ఎన్నో వేసిన ఈ ప్రభుత్వమే ఉన్నది. గాలేరు-నగరి కాలువకు నీరు ఎక్కడ

నుంచి వస్తుందంటే సమాధానం చెప్పకుండా మంత్రిగారు ఉపన్యాసం ఇస్తే మా కెందుకు? నాకు అంతా తెలుసు. వారి ఉపన్యాసం నాకు అవసరం లేదు. నీరు ఎక్కడ నుంచి వస్తుందో చెప్పమనండి.

శ్రీ జి. నాగిరెడ్డి :—ఎస్యూర్డ్ వాటర్ లేదు అన్నది వారికి తెలుసు. సర్ప్లస్ వాటర్ నుంచే తీసుకోవాలి. అదీ వారికి తెలుసు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—ఏ నది నుంచి వస్తుంది?

శ్రీ జి. నాగిరెడ్డి: —కృష్ణా ప్రాజెక్టు నుంచి అని కూడా వారికి తెలిసిందే, అది 'మా ప్రాజెక్టు, అని కూడా వారు చెప్పకున్నారు. ఒక దశలో గాలేరు కాదు, గాలి అవి కూడా అన్నారు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—ఆయన చాలా అమాయకుడు. వీరు ఏ నది నుంచి వస్తుందో చెప్పలేకపోతే ఎట్లా? అందుకే అన్నాము. ముఖ్యమంత్రిగారు ఉంటే ఈ ప్రశ్నలకు సమాధానం వస్తుంది. మంత్రిగారు సమాధానం చెప్పలేరని అన్నాను. ఏ దారిలో నీరు వస్తుంది, ఏ ప్రాజెక్టు నుంచి అంటే ఊరికే ఉపన్యాసం ఇస్తే ఎట్లా? చెప్పలేము అంటే సరే.

(ఇంటరప్షన్)

బయటంతా అంతర్ రాష్ట్ర వివాదాల గురించి మాట్లాడతారు. అసెంబ్లీలో సభ్యులకు చెప్పలేకపోతే ఎట్లా? పవర్ మినిస్టరుగారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—సి.ఎం. గారు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కి సంబంధించి, ఆ ప్రాంత సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఎప్పుడు?

శ్రీ జి. నాగిరెడ్డి :—విద్యాసాగర్ గారు ఇంతకుముందు అడిగినట్లు, ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పడమైంది. సభలో చెప్పిన మాటకు భంగం ఉండదు ఏప్రిల్ 20 వ తేదీ లోగా ఏర్పాటు చేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ :—రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఉంది. స్టేట్‌కి కావలసిన పవర్ డిమాండ్ ఎంత? ప్రొడ్యూస్ చేస్తున్నదెంత?

శ్రీ ఎం. రాజయ్య :—మనకు పర్ డే డిమాండ్ 63 వేల మిలియన్ యూనిట్స్. ప్రొడ్యూస్ అయ్యేది 54 వేల మిలియన్ యూనిట్స్. మైసూరారెడ్డి గారు టేరిఫ్ పెంచే అవకాశం ఉందా అన్నారు. ఎ. డి. బి. వారు టేరిఫ్ పెంచాలని సలహా ఇచ్చారా అన్నారు. పైనాన్సింగ్ ఏజెన్సీలు కానీ, బ్యాంకులు కానీ ఇతర ఏజెన్సీలు కానీ, ఈ బోర్డుకి సలహా ఇస్తూనే ఉన్నాయి. అయితే ఈ టేరిఫ్ పిరియాడికల్‌గా అప్పుడప్పుడు పెంచడం అవుతూనే ఉంది. కాని ఈనాడు టెరిఫ్ ఇంక్రీజు చేయాలా లేదా అనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :—నోట్ ఆన్ ఎకౌంట్‌లో ఎస్యూరెన్స్ ఇచ్చారు. వారి గురించి చెప్పలేదు.

మ. 2-00 శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి :—అధ్యక్షా, గత ఏడు సంవత్సరాలుగా కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి, అనంతపురం జిల్లాలో మరొక పేరలల్ హైలెవల్ కెనాల్‌ను తీసుకువస్తామని ముఖ్యమంత్రిగారు ప్రతిసారీ చెపుతున్నారు. ఇప్పటికి ఎన్నిసార్లు కర్ణాటక ప్రభుత్వంతో సమావేశమైనారు? అది ఈ సంవత్సరమైనా భూమిపైకి వస్తుందా? ఇక ముద్దనూరు గురించి ఓ. ఇ. పి. ఎఫ్. కు రికమండ్ చేయండి అని మేము భారత ప్రభుత్వానికి వ్రాసాము, కాని వారు ఒప్పుకోలేదని చెప్పారు. ఇది చాలా నత్తదూరమైంది. ప్లానింగ్ కమీషన్‌కు పంపేముందు లెటర్ వ్రాశారా? ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు సభలో పెడతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యం. రాజయ్య :—అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ ఒప్పుకోలేదని నేను చెప్పినట్టు గౌరవసభ్యులు అంటున్నారు. నేను ఇలా చెప్పాను. ఓ. ఇ. పి. ఎఫ్. వారి ప్రపోజల్స్‌లో ఈ ప్రాజెక్టును ఇంక్లూడ్ చేయాలని మన ప్రభుత్వం కోరింది. కాని వారు సంవత్సరానికి ఓకేసారి సమావేశమై ఈ స్కీమ్స్ అన్నీ సెటిల్ చేస్తారు. జూన్‌లో వారు సమావేశమయ్యారు, అప్పటికి ఇది వారికి అందలేదని మనవిచేశాను.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :—మీరు వ్రాసిన లెటర్ ప్లానింగ్ కమిషన్ ఆ ప్రపోజల్‌కు పోయేముందు వ్రాసిన లెటర్ అవునా, కాదా?

శ్రీ యం. రాజయ్య :—దానిని ఇంక్లూడ్ చేయమని వ్రాసిన లెటర్ గౌరవ సభ్యులు ఇది గమనించాలని కోరుతున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి :—అధ్యక్షా, తుంగభద్ర పేరలల్ హైలెవల్ కెనాల్ విషయంలో ఒక్క ఆంధ్ర ప్రభుత్వానిదే బాధ్యత కాదు. ఆంధ్ర ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వం రెండూ కలిసి ఆలోచించవలసిన అంశం ఇది. కర్ణాటక ప్రభుత్వంతో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు, ఇంకా ఏమి తేలలేదు. ఇప్పటికి 2, 3 పార్లు మాట్లాడారు.

Mr. Deputy Speaker:—The question is:

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Non-payment of compensation and providing rehabilitation to the ryots whose lands have been submerged under Singur Project on par with other such irrigation projects.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Failure of the Government in bringing 40 thousand acres for irrigation under Singur Project.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Less allotment of Budget for irrigation compared to the previous (1988-89) year.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్టెంపాడు ప్రాజెక్టు నిర్మాణము చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

అలంపూర్ నియోజక వర్గములో సుంకేసుల బ్యారేజి నుంచి లెఫ్ట్ కెనాల్ ప్రవ్వడానికి ఎస్టిమేట్‌లో చూపించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

భీమా ప్రాజెక్టు నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

జూరాల ప్రాజెక్టుకు తగినన్ని నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పెబ్బేరు మండలములో గుమ్మడం దగ్గర కృష్ణానది మీద లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్ శాంక్షన్ యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

ఆర్. డి. యస్. ప్రాజెక్టు క్రింద ఆయకట్ మరియు 'కాడా' రోడ్లకు నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

ఆర్. డి యస్. ప్రాజెక్టులో అక్రమ రంధ్రాలు మూయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Not providing Lift Irrigation Scheme under Srisailam Left Bank Canal.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not allocating assured water to the Projects taken up in drought prone areas of Telangana and Rayalaseema areas.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్లూరు జిల్లా కనిగిరి రిజర్వాయరు నుండి పారుతున్న దగదర్తి – రాచర్లపాడు కాలువ శిధిలమై పోయి నీరు పారనందున రైతుల పొలాలకు నీరు పారించలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్లూరు జిల్లా పెన్నానదిలో జొన్నవాడ వద్ద భూగర్భజలాలు సముద్రములో కలిసి పోకుండా నివారించుటకు గాను, అంతర్గత చెక్ డాంను నిర్మించుటకు అవసరమైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

తెలుగు గంగలో భాగంగా, ఉదయగిరి, సీతారాంపురం, పామూరు, నందిపాడు, వింజమూరు మండలాలలోని మెట్టప్రాంతాల భూములకు నీరందించుటకుగాను, సీతారాంపురం రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

దగదర్తి – మంగమూరు కాలువను మరమ్మత్తు చేసి నీరు పారించుటలో (నెల్లూరుజిల్లా కనిగిరి రిజర్వాయరు క్రింద) విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నెల్లూరు జిల్లా పెన్నాడెల్టాలోని కనుపూరు కాలువ పూడిపోయి దానిక్రింది చెరువులకు నీరు సరిగా పారనందున, అవసరమైన నిధులను కేటాయించుటలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing Lift Irrigation Scheme under Nagarjunasagar Left Canal.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing sufficient funds to Srisailam Left Bank.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing sufficient funds for Telugu Ganga.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For not providing sufficient funds to Sriram Sagar Project.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

కేంద్రప్రభుత్వము అనుమతినిచ్చిన శ్రీశైలం కుడిగట్టు కాలువ, శ్రీరాంసాగర్ కాలువలు జారాల ప్రాజెక్టు నిర్మాణములో జరుగుచున్న జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పోతార్లంక, దీవిలోని లంక గ్రామముల నీటిపారుదల పథకమును చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

డెల్టాప్రాంతములలో నీటిపారుదల నిర్వహణ గ్రాంటును పెంచనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

రేపల్లె కాలువపై వల్లభాపురం, చిలుమూరు వంతెనలు నిర్మాణము చేపట్టుటలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నాగార్జునసాగర్ కుడి కాల్వ ఏరియాలో నక్కా వాగుపై డైవర్షన్ స్కీము పూర్తి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని కాల్వ చివరిభూములకు ఉద్దేశించిన ప్రత్యామ్నాయ స్కీములు మూడేండ్లు గడిచిపోయినా, యిప్పటివరకు పూర్తిచేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

1984 వ సంవత్సరం ఆగష్టు వెలలో నాగార్జున సాగర్ కుడికాలువ కట్టకు 11 వ కిలోమీటరు వద్ద సొరంగం పడిన విషయంలో విచారణ నివేదికను యింతవరకు సభముందు వుంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నాగార్జున సాగర్ కుడికాల్వ నుండి చీలుగుంటూరు బ్రాంచి కాల్వ, తక్కెళ్లపాడు – వీరగుండ్లపాడు మధ్య పిమెంట్ లైనింగ్ అవకతవకలను గురించి నివేదిక ప్రకటించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

For meagre allotment of Jurala Project and slow progress of the work.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

Failure of the Government to include the Bheema Lift Irrigation Scheme I and Bheema Lift II in Annual Plan of 1989-90.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

To allot funds to complete the non-world Bank works at S R S P for 267 Km. to 284 Km. to provide field channels and Bridges.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

To provide funds to start the 2nd phase of Pochampad for 284 K.M. to 349 (65 K.M.) up to Musi river to provide water to 4.00 lakhs acres of Backward districts of Warangal, Karimnagar, Nalgonda and Khammam.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

To provide proper Budget to High Level Canal of SRSP at Jangoan of Warangal district, which was promised by late Prime Minister Smt. Indira Gandhi in the year 1983 and also Hon'ble Chief Minister N. T. Ramarao in the year 1983 promised to take up, to provide same irrigation facilities to permanent drought hit areas of Karimnagar, Nalgonda and Warangal districts.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

జూలెమూడి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మరొక ట్రాన్స్‌ఫారం కొనుగోలు జేసి ఆయకట్టుకు నీరు అంటించుటకు, 4 సంవత్సరముల నుండి జాప్యం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పశ్చిమ గోదావరి జిల్లాలోగల నక్కల డ్రైన్‌వల్ల ప్రధానంగా ఆచంట, నర్సాపురం, పాల కొల్లు, పెనుకొండ నియోజక వర్గాలలో కొద్దిపాటి వర్షాలు వస్తే వేలాది ఎకరాలు ప్రతి సంవత్సరం ముంపుకు గురియగుతున్నప్పటికీ, 1986 లో వచ్చిన వరదలలో పూర్తిగా పూడిపోయినప్పటికి యింతవరకు పూడికలుగాని, మరమ్మత్తులుగాని చేసి, మిత్రా కమిటీ సూచనల ప్రకారం సదరు డ్రైన్ సముద్రంలోకి కలుపుటకు తగు చర్యలు తీసుకోకుండా రైతులను యిబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

పశ్చిమగోదావరి జిల్లా నక్కల డ్రైన్‌పై లక్ష్మిపాలెం వద్దగల అవుట్‌ఫాల్ స్లూయిస్ 3 షట్టర్లు పాడయి మొత్తం కూలిపోవడానికి అవకాశమున్నప్పటికి ఇంతవరకు సదరు అవుట్ ఫాల్ స్లూయిస్ పునర్‌నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద ఖమ్మం జిల్లాలో సేద్యం అవుతున్న భూములను రీక్లేకరై జ చేయుటకల్గిన అవసరాన్ని గుర్తించుటలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs 746,49,98,000 for Irrigation by Rs. 100.

వరంగల్లు జిల్లాలో తరచుగా కరువు కాటకాలకు గురవుతున్న జనగామ ప్రాంతానికి ఉద్దేశించబడిన శ్రీరాంసాగరు, ఎత్తిపోతల పథకాన్ని (ఫ్లడ్‌ఫ్లో కెనాల్) జనగామకు రాకుండా ప్రత్యామ్నాయంగా రూపొందించినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100.

ఇచ్చంపల్లి, జూరాల, శ్రీశైలం, ఎడమకాల్వ శ్రీరాంసాగర్ రెండవ దఫా కాల్వల లాంటివి మిగతా మొత్తం ప్రాజెక్టులు కనీసం 9వ ప్రణాళికా కాలంలోనైనా పూర్తిచేసుకోగల ఆలోచన దృష్ట్యా ప్రణాళిక, ప్రణాళికేతర కేటాయింపులు లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 746,49,98,000 for Irrigation by Rs. 100.

నియోజకవర్గంలోని గోదావరి, శబరి, సుక్లేరు, నదులపై లిఫ్ట్ ఇరిగేషన్ ఎన్. సి. కార్పొరేషనువారు సర్వే చేసినారు. కాని ఇంతవరకు మొదలు పెట్టనందుకు నిరసనగా (ప్రాంతములు శబరిలోయుకనూరు, గుండుగూడెం, గోదావరి కోయరిసాని గుండుగూడెం)

To reduce the allotment of Rs 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

అలంపూర్ నియోజకవర్గములో కృష్ణా మరియు తుంగభద్ర నదులపై ఎత్తిపోతల పథకాలు (ఎల్. ఐ. స్కీమ్స్) నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

మెదక్ మండలములోని తొంటూరు చెరువు కట్టు కాల్వ సర్వే అయి చాలా రోజులు అయినను కట్టుకాల్వ నిర్మాణ పనకు నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

మెదక్ జిల్లాలోని వెల్దుర్తి మండలములోని హల్దీ ప్రాజెక్టు క్రింద హకీంపేట, అచ్చంపేట కొప్పులపల్లి, ధరిపల్లి గ్రామాల్లో రెండవపంటకై తైబందీ చేయగా, అక్రమంగా ప్రాజెక్టులో పంపులు పెట్టి సైపులైన్లు వేసి వందల ఎకరాల అక్రమసాగు చేస్తున్న వారిని నిరోధించలేక తైబందీ అయిన ఆయకట్టుదారులు నష్టపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

రాష్ట్రములోని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్లకు 6 పాయింట్ ఫార్ములా ప్రకారము సిటీజన్‌లో తెలంగాణా ఇంజనీర్లకు ప్రమోషనులో అవకతవకలు న్యాయంగా యివ్వనందుకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

నెల్లూరుజిల్లాలో 1987 సంవత్సరం నవంబరులో సంభవించిన తుఫానులో తెగిన చెరువులను గండ్లు పూడ్చడంలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

To provide "Dwamsa Cheruvu" as a reservoir at Akeru Project—Wardhannapet, a survey was made and sufficient funds to be provided to provide irrigation to 20 villages up to 4,000 acres.

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

For marginal allotment to Minor Irrigation sources under the control of Panchayat Raj Department.

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

విదేశాలు అందించుచున్న సహాయమును పూర్తిగా వినియోగించుకోలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

గుంటూరు జిల్లాలో వడ్డాలంపాడు జలాశయం పేరుతో నిర్మాణమైన మైనరు యిరిగేషన్ ప్రాజెక్టు అవకతవకలకు కారకులైనవారిపై చర్య తీసుకోనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

చిత్తూరు జిల్లా నర్సిగూడెం మంగళం సెగభోవిలెం చెరువు అలుగుకు షట్టర్స్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఎన్ని సంవత్సరాలయినా నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100.

ముదిగొండ మండలంలోని గందశిరి గ్రామ హరిజనులకు "లిఫ్ట్ ఇరిగేషన్" పూర్తి చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For the past 6 years, the Telugu Desam Government has not added a simple unit of energy under Thermal Power Schemes.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For not supplying continuous power to the Agricultural Pump-sets.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For not appointing the staff in 33 KV. Power Sub-Stations.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

Failure of maintenance of Transformers.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For not providing sufficient funds to the Muddanoor Thermal Station.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

కార్వాన్ నియోజకవర్గములోని రామ్‌సింగ్ కాలనీ, అన్నపూర్ణ దేవాలయం వద్ద 33 కె. వి. సబ్-స్టేషన్ నిర్మాణం గత మూడుసంవత్సరాల నుండి పనిని ప్రారంభించనందు లకు నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

నెల్లూరు జిల్లా, కృష్ణాపట్నం రేవువద్ద తీరప్రాంత ధర్మల్ విద్యుత్ కేంద్రాన్ని 8 వ ప్రణాళికలో నెలకొల్పుటకు గాను అవసరమైన ప్రతిపాదనలు చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

విద్యుత్ సరఫరాలో 1988 నవంబరు నుండి కోత విధించినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

ధర్మల్ విద్యుత్ ఉత్పాదన పెంచడంలో విఫలమైనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

వైరా, బోనకల్లు మండల కేంద్రాలలో విద్యుత్ సలహా సంఘ సమావేశంలో పై రెండు కేంద్రాలలో సబ్-స్టేషన్ నిర్మాణ నిమిత్తం తీర్మానం చేసినప్పటికీ, అందుకవసరమైన స్థలాన్ని యివ్వడానికి సిద్ధపడినప్పటికీ, సబ్-స్టేషన్స్ నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

ప్రతి సంవత్సరం శాసనసభ్యులు ఒక్కొక్క మండల కేంద్రంలో ఒక హరిజన, ఒక్క బి. సి. కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించే అవకాశమున్నప్పటికీ, 1988-89 సంవత్సరంలో ఆ హరిజనకాలనీల విద్యుద్దీకరణ గురించి, నిరాకరణకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 20.

వరంగల్ జిల్లాలో, వాగపురి, సంస్థానుపల్లి, గుడవన్నపేట మరియు రఘునాథపల్లి గ్రామాలలో డీఫారెస్టు చేసిన మామూలు భూములను వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేని కారణంగా ట్రాన్స్ ఫార్మర్ ఆయిల్స్ కేటాయించనందులకు ఎరుపగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 50.

జనగాము ఎస్-స్టేషన్ పరిధిలో కరెంటు నిలిచి ఎస్-స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో ప్రపోజ్డ్ ఇన్ గ్రావేమెంట్ (లాస్ ఫారమ్స్) చేయబోవడంవల్ల వోవర్ లోడ్ వుండి రైతుల కరెంటు మోటార్లు తరచుగా కాలిపోయున్నవి. వైయుంటు రక్షణ కల్పించ లేకపోతున్నందుకు విరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

వరంగల్ జిల్లాలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో ఎస్. ఎమ్. ఆర్స్ కొంతమందినే పర్మనెంట్ చేయడం, అందరినీ పర్మనెంట్ చేయకపోవడానికి నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

వ్యవసాయానికి, ఎటీఎస్ సర్వీసులకు కరెంటుకోత విధించడమును నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

హుస్నాబాదులో 132 కె.వి. ఫ్లో స్టేషన్ చేయవలసినది రద్దు చేసినందుకు నిరసనగా

To reduce the allotment of Rs 175,54,25,000 for Power Development by Rs. 100.

సర్వీసు కనెక్షన్లు ఇస్తూ, ఇవ్వకుండా విద్యుత్తు ఇవ్వలేకపోవడమును, అందువల్ల పంటలు ఎండిపోవడానికి సర్వీసులు ఇవ్వకపోవడానికి రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగడానికి దారి తీసిన చర్యలు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

కరెంటు కోతవలన వేలాది బోర్ల సర్వీసులు ఎండిపోవడందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

For miserable failure of the Board to ensure un-interupted supply to Agriculture Consumers in Mahaboobnagar district.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

గుంటూరుజిల్లా పిరంగిపురం మండలం 113 తాళ్ళూరు హరిజనవాడకు అప్లైచేసి మూడేండ్లయినా యింతవరకు కరెంట్ సప్లై చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

నా పాలేరు నియోజక వర్గములో హరిజనులకు ప్రభుత్వంవారు సాంఘికాభివృద్ధి బావులు యిచ్చినారు. యిట్టి బావులకు ఎలక్ట్రిసిటీవారు కరెంటు యివ్వడంలేదు, ఉదా:— చిరుమర్రి, కమలాపురం, బాణాపురం మొదలగు గ్రామాలకు కరెంటు సప్లై చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

భద్రాచలం నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు కరెంటు స్తంభములు వేసినను, కరెంటు సప్లై చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100.

To provide sufficient funds to ryots if their Agriculture metres will burn due to Low Voltage problems in the villages.

Mr. Deputy Speaker:—All the Cut Motions were negatived.

Mr. Deputy Speaker:—The question is:

"That Government be granted a sum not exceeding Rs. 746,49,98,000 under Demand No. XXXVII—Irrigation."

"That Government be granted a sum not exceeding Rs. 2,10,23,000 under Demand No. XLV—Science Technology and Environment."

"That Government be granted a sum not exceeding Rs. 61,26,34,000 under Demand No. XXXVIII—Minor Irrigation.
and

"That Government be granted a sum not exceeding Rs. 175,54,25,000 under Demand No. XXXIX—Power Development."

The Motions were adopted and Demands were granted.

Mr. Deputy Speaker:—The House is adjourned to meet again tomorrow at 8-30 a.m.

(The House then adjourned at 2-05 p.m. to meet again at 8-30 a.m. on Tuesday, the 21st March, 1989.)